ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(మూడవ సమావేశము : ఏడవ రోజు)

శనివారము, 6 అక్టోబరు, 1990.

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది.)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

స్వయం ఉపాధి పథకాలు

81-

* 1894 - శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రములో స్వయం ఉపాధి పథకములు అమలుపరచు విధానములను రూపొందించుటకు ఏదైనా కోర్ గ్రూప్‌ను నియమించారా :

(ఆ) అయినచో, ఆ గ్రూపు నివేదిక సమర్పించిందా?

ముఖ్యమంత్రిగారి తరపున సమాచార పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ.సి.హెచ్. వెంకట్ హరిరామజోగయ్య) :- (అ) అవునండీ. (ఆ) అవునండీ.

8-30 ఉ. శ్రీమతి జి. అరుణ :- అధ్యక్షా స్వయంఉపాధి కల్పన క్రింద ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్‌లో రిజిష్టర్ చేసిన నిరుద్యోగులు 30 లక్షలు వున్నారు. ఇంకా రిజిష్టర్ చేయని వాళ్లు చాలా మంది అన్‌ఎంప్లాయిడ్‌గా వున్నారు. వీరందరికి ఈ స్వయం ఉపాధి కల్పనలో ఏ, ఏ ప్రోగ్రామ్స్ తీసుకున్నారు? కోర్ గ్రూప్‌లో వున్న ముఖ్యమైన అంశాలు ఏమిటి?

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- ఈ ప్రశ్నకు సమాధానం నా దగ్గర వున్నది. అయితే చెప్పాలంటే చాలా వున్నది. కావాలంటే టేబుల్ మీద కోర్ గ్రూపు రిపోర్టు పెడతాను. సబ్‌మిట్ చేయాలంటే 10 పుస్తకాలు సబ్‌మిట్ చేస్తాను. వారు చెప్పమంటే చెప్పడానికి సిద్ధంగా వున్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :- చాలా సమయం పడుతుంది కాబట్టి మెంబర్స్‌కు సమాచారం అందజేయండి.

Sri P. Asoka Gajapathi Raju (Vizianagaram) :– Sir, whenever a lengthy answer is there, the convention is that the Minister will have to place it on the Table of the House. I do not know why they are not doing it now?

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- నాకు చెప్పడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. నా దగ్గర జవాబు ఉన్నది. ఇప్పుడు చెప్పమంటే చెబుతాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- ఇది పద్ధతి కాదు.

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- తమరు చెబితే నేను టేబుల్ మీద పెడతాను లేకపోతే చెప్పమంటే చెప్పడానికి సిద్ధంగా వున్నాను.

Sri M. Raghuma Reddy (Nalgonda) :– What is this hypothetic answer?

Sri P. Ashoka Gajapathi Raju :– My request is, please postpone this question to place the answer on the Table of the House.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామ జోగయ్య :- వారు అడిగిన దానికి నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాను. క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయడానికి వీలు లేదు.

Sri P. Ashoka Gajapathi Raju :– My submission to you is, Sir, the moment the question is put and answered, it becomes the property of the House. All the members are entitled to know it.

Sri Ch. Venkata Hari Rama Jogaiah :– Sir, I am prepared to answer. వారు ఏ ప్రశ్నలు అడిగితే దానికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :- ఏదయినా దీర్ఘమైన జవాబు వున్నట్లయితే తప్పనిసరిగా టేబుల్ మీద పెట్టాలని వున్నది. ఇప్పటి దాకా పెడుతూ వస్తున్నారు. మరి మంత్రిగారు ప్రత్యేకంగా పెట్టమంటే పెడతానని చెబుతున్నారు. వద్దంటే వురుకుంటాను అంటారు. స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. ఆ రూలింగ్ ప్రకారం పెట్టి తీరాలి.

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- అధ్యక్షా, ప్రతి సబ్జెక్ట్ మీద జవాబు టేబుల్ మీదనే పెట్టాలని లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ప్రతి సబ్జెక్ట్ కాదండీ. వారు దీర్ఘమైన జవాబు వున్నదని, ఇప్పుడు చదవడం మొదలు పెడితే చాలా ఆలస్యం అవుతుందని అన్నారు గనుకనే దయచేసి అలాంటివి టేబుల్ మీద పెట్టాలని, ఆ విధంగా స్పీకర్ గారి రూలింగ్ వున్నదని చెబుతున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- స్పీకర్ గారు ఏ రూలింగ్ ఇస్తే దాని ప్రకారం నడుచుకుంటాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- బ్రీఫ్‌గా జవాబు చెప్పండి.

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- అలాగే అధ్యక్షా. ఈ స్వయం ఉపాధి పథకాన్ని అమలుపరచడానికి 15-12-1989న ఒక కోర్ గ్రూప్‌ను ప్రభుత్వం నియమించడం జరిగింది. దీనికి మన ముఖ్యమంత్రి గారి సలహాదారు అయిన రామమూర్తిగారు కన్వీనర్‌గా ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ గ్రూప్ 1990వ సంవత్సరం ఫిబ్రవరికి తన రిపోర్ట్ ప్రభుత్వానికి అందజేసింది. దానిని ప్రభుత్వం కూడా ఆమోదించడం జరిగింది. ఈ రిపోర్ట్‌లోని ముఖ్యాంశాలు సంవత్సరానికి రు. 12 వేల లోపు ఆదాయం కలిగిన బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనేది దీని లక్ష్యం. ఈ లబ్ధిదారులు ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లు మరియు ఇ.బి.సి.లు మాత్రమే. దీనిలో 30 శాతం ప్రతి కేటగరీలో ఆడవారికి కూడా ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ నిర్ణయం. 5 శాతం హ్యాండీకాప్డ్‌కు ఉపాధి కల్పించాలని, దీనిలో వున్న రికమెండేషన్లు. ఎస్.సి.లకు 40 శాతం, ఎస్.టి.లకు 10 శాతం, బి.సి.లకు 25 శాతం, ఇ.బి.సి.లకు 35 శాతం ఆ విధంగా బైఫరికేట్ చేసి ఈ ఆర్థిక సంవత్సరంలో అందజేయాలనేది కూడా ఈ రికమెండేషన్‌లో వున్న ముఖ్యమైన లక్ష్యం. తరువాత ఈ లబ్ధిదారులకు నాలుగు రంగాలలో ట్రయినింగ్ యిచ్చి వారికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వున్నాము. ఆ నాలుగు రంగాలు (1) పారిశ్రామిక రంగం, (2) వ్యాపార రంగం, (3) సేవా రంగం (4) ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్. ఈ స్కీములో లబ్ధి పొందేవారు కనీసం 10వ క్లాస్ అయినా పాస్ కావాలి. వయస్సు కనీసం 20 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వరకు వుండాలి. తరువాత ఒక్కొక్కరికి ఒక్కొక్క స్కీముకు రు. 2 లక్షలకు మించకుండా ప్రాజెక్టు తయారుచేయాలి. అలాగే పారిశ్రామిక రంగంలో 20 శాతం కానీ లేక రు. 50 వేలకు మించకుండా దీనిలో ఏది తక్కువ అయితే అదివారికి సీడ్ మనీగా ప్రభుత్వం అందజేయాలని వుంది. సర్వీసు రంగంలో రు. 25 వేలకు మించకుండా, తరువాత వ్యాపార రంగంలో రు. 20 వేలకు మించకుండా, ఇక ఈ ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌కు 50 శాతం కానీ, లేకపోతే రు. 5 వేలకు కానీ మించకుండా సీడ్‌మనీ యివ్వాలని వారు రికమెండ్ చేసిన దానిలో వున్న లక్ష్యం. అట్లాగే ఈ సీడ్ మని 6 సంవత్సరాలలో తీర్చుకోవాలని ఉంటుంది. దీనికి 6 1/2 పర్సెంటు ఇంటరెస్ట్‌ను మాత్రము వారు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఈ సీడ్

8.40 మనీకి ఎకనామిక్ సపోర్టు స్కీము వారికి మాత్రము 10 వేల రూపాయల వరకు కూడ

ఉ. ఎటువంటి సెక్యూరిటీ కూడ అవసరము లేదు అనేటటువంటిది కూడ వారు చెప్పినటువంటి రికమెండేషనులో ఉంది. మరి ఈ సీడ్ మనిని ప్రభుత్వం అందజేస్తుంది. ఈ స్కీముకు కావలసినటువంటి మిగిలిన అప్పులు ఎఫ్.ఎన్.సి. ద్వారా గాని కమర్షియల్ బ్యాంకుల ద్వారా గాని లభింపచేయాలని ఈ రికమెండేషనులో ఉంది. ఈ స్కీము ద్వారా మొదటి సంవత్సరం ప్రభుత్వ పరము గాను ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు పరముగాను వంద కోట్ల రూపాయల వరకు ఖర్చు పెట్టాలి అనేది లక్ష్యముగా పెట్టుకోవాలి అని ఈ రికమెండేషన్సులో ఉంది. ఒక లక్ష మంది వరకు లబ్ధిదారులకు ఉపయోగపడాలి అనేటటువంటిది లక్ష్యముగా పెట్టుకున్నారు. ఈ స్కీము అమలుపరచడానికి హైదరాబాదులో పెట్వీన్‌ని జిల్లాలలో స్టెప్ అనే సంస్థలను జిల్లా కలెక్టరుని ఉపయోగించాలని ఆ విధంగా ఈ ఆర్గనైజేషన్ వారి ద్వారా నడపాలి అనేటటువంటిది ఈ రికమెండేషనులో ఉంది. ఈ కోర్టు యొక్క అభిప్రాయం వీటిని కోఆర్డినేట్ చేయడానికి స్టేటు లెవెలులో ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఒక కమిటీ కూడ ఏర్పడాలి అనేది ఆ రికమెండేషనులో ఉంది. ఇకపోతే లబ్ధిదారులకు ట్రెయినింగు

ఇవ్వడానికి మనకు ఉండేటటువంటి పోలో టెక్నిక్స్. ఐ.టి.ఐ.లను ఉపయోగించుకోవాలని కూడ రికమెండేషను చేయడం జరిగింది. మరి దీనికి ఎస్.ఎఫ్.సి. ద్వారా గాని కమర్షియల్ బ్యాంక్సు ద్వారా గాని పరపతి అందివ్వాలని ముఖ్యంగా ఎస్.ఎఫ్.సి.ని గతములో ఈ బలమీన వర్గాలకు ఉపాధి ఇచ్చేటటువంటి పరిస్థితిలో పూర్వం ఎస్.ఎఫ్.సి. ఎక్కువగా దీంట్లో కలగజేసుకుని చేయలేదు. ఈ స్కీము ద్వారా ఎన్.ఎన్.సి.ని ఎక్కువ ఇన్‌వాల్వుమెంటు తీసుకురావాలనేటటువంటిది కూడ ఇచ్చినటువంటి రిపోర్టులో ఉంది. దీనికి గాను 8వ పంచవర్ష ప్రణాళికలో 175 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని లక్ష్యముగా పెట్టుకున్నారు. దీంట్లో ఈ సంవత్సరం 25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగింది. దీనికి 12 1/2 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం రిలీజు చేయడం జరిగింది.

శ్రీ ఎం. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు ఈ సెల్ఫు ఎంప్లాయిమెంటు స్కీము కోసము అని యువతకు ఆ విధంగా నిరుద్యోగ సమస్యను తీర్చడంతోబాటు చేయూతను ఇవ్వాలనే సదుద్దేశముతో ఈ సంవత్సరం ఒక వంద కోట్ల రూపాయలు ఈ సెల్ఫు ఎంప్లాయిమెంటు కోసము కేటాయించినటువంటి విషయం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి యువకులకు చాల సంతోషకరమైనటువంటి విషయము. కాని అధ్యక్షా, ఈ రోజు ఉన్నటువంటి ఈ లైసెన్సింగు విధానం వల్ల స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టుకోవాలి అనేటటువంటి యువకులు నూటికి 75 మంది వెనక్కు తిరిగి వెళ్లేటటువంటి పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఉన్నటు వంటి లైసెన్సింగు విధానం మిగతా రాష్ట్రాలలో లేక ప్రక్కన ఉన్నటు వంటి తమిళనాడు రాష్ట్రములో మాదిరిగా గాని లేక పంజాబులో మాదిరిగా గాని సరళీకృతం చేసేటటువంటి ఆలోచన ఏదైనా ఈ ప్రభుత్వానికి ఉందా? పెద్ద పెద్ద పరిశ్రమలు, సోకాల్డు బిగ్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. వీటితో ఈ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ద్వారా బయటికి వచ్చే సరుకు మార్కెట్ చేసుకోవడానికి చాల ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వంలో పేపరు మీద అయితే ఉంది గాని ఈ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ద్వారా వచ్చినటువంటి ప్రోడక్టును ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని. అది జరగడం లేదు. నూటికి నూరు పాళ్లు వాళ్లకు గ్యారంటీ ఇచ్చే ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- ఇది సెల్ఫు ఎంప్లాయిమెంటుకి సంబంధించిన క్వశ్చను కాదు. ఇది సెపరేట్ క్వశ్చను.

శ్రీ ఎం. రఘువీరారెడ్డి :- ఇది దానికి సంబంధించిన ప్రశ్నే. దానికి డైరెక్టుగా కనెక్టెడ్. స్వయం ఉపాధి అంటే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ రాదా.....

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :- వేరే ప్రశ్న వేయండి. మీకు అప్పుడు రిప్లయి వస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇప్పుడు మంత్రిగారు సెలవిస్తూ హరిజనులు, గిరిజన తదితర బలహీన వర్గాలకు సంవత్సరానికి 12 వేలు కన్న తక్కువ ఆదాయం వచ్చేవారికి మాత్రమే ఇది కేటాయించినాము అని చెప్పినారండి. అలాంటప్పుడు 20 శాతము అంటే 2 లక్షలకు మించకుండా 20 శాతము వరకే మేము నీడ్ మని ఇస్తాము అని. 20 శాతము అంటే 40 వేలు. లక్షా 60 వేలకి వాళ్లు సెక్యూరిటీ తెస్తేనే ఇస్తాము అంటున్నారు. అలాంటి బలహీన వర్గాలకి

లక్షా 60 వేల సెక్యూరిటీ ఇచ్చే నాధుడు ఎవరు ఉంటారో కాస్త దయచేసి మంత్రిగారిని ఆలోచించమని నేను కోరుతున్నాను. అందుకని మీరు ఇచ్చిన కేసులలో చాల భాగము వృధాగా పోతున్నాయి. ఆ సెక్యూరిటీ అనే పదాన్ని మీరు పెట్టకపోతే తప్ప లేకపోతే అది బలహీన వర్గాల దాక పోదు. అందరికి అయినా కేటాయించండి. బలహీన వర్గాలకి అని చెప్పినప్పుడు సెక్యూరిటీ అయినా తీసివేయండి కాని ప్రభుత్వమే సెక్యూరిటీ ఇచ్చే పద్ధతి అయినా పెట్టండి. మీరు "తిను కూడు, మెతుకు ముట్టకు" అన్నట్లు ఉంది. అందుకని ఈ సెక్యూరిటీ అనే విధనం తీసివేసి వారికి ఇవ్వడానికి ప్రయత్నిస్తారా? లేకపోతే కూడ ఏ బ్యాంకు ముందుకు రావడం లేదు బలహీన వర్గాలకు, మీరు తెలుసుకోండి. ఎన్ని స్కీములు సెలెక్ట చేసి ఇస్తున్నారో దయచేసి తెలుసుకోమని కోరుతున్నాను, మంత్రిగారిని. అందుకని సెక్యూరిటీ తీసివేసే విధానం ఏదైనా అనుసరిస్తారా?

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- నిన్ననే చెప్పాను నేను. పది వేల రూపాయల వరకు నీడ్ మని ప్రొవైడు చేసే ప్రతి స్కీముకి కూడ సెక్యూరిటీ లేదు. అంటే పది వేలు దాటి 50 వేల రూపాయల వరకు ఇచ్చేటటువంటి స్కీమ్సు ఉన్నాయి. దీనికి కొల్లేటరల్ సెక్యూరిటీ అడుగుతున్నాము. ఒక్క నీడ్ మనీ కోసమే. ఇంక బ్యాంకర్సు ఇచ్చే అప్పు మరి సెక్యూరిటీ లేకుండా ఏ బ్యాంకర్సు కూడ అప్పు ఇవ్వరు. ఇది స్టేటు గవర్నమెంటు చేతిలో ఏమీ లేదు. వాళ్ల చేత ఏదో రకంగా ఈ స్కీమ్సుకి మనం ప్రొవైడు చేయించడం కష్టముగా ఉంది. వారికి సెక్యూరిటీ మనం తీసివేసేటటువంటి విషయం మాత్రం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- సెక్యూరిటీ లేకుండా పది వేలు ఇస్తే పది వేల లోపల ఏ కుటుంబం బ్రతకగలుగుతుంది? ఏ కుటుంబం స్వయం ఉపాధి కలిగించుకోగలుగుతుంది? అనలు రాష్ట్రములో 35 లక్షలకు పైన నిరుద్యోగులు ఉంటే ఆ నిరుద్యోగులు అందరికి ఏమీ లేకపోగా మీరు చెప్పే బలహీన వర్గాలకు కూడ 10వేలు రూపాయలతో ఏ ఉపాధి కల్పిస్తారో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- కాని అధ్యక్షా, పది వేల రూపాయల నీడ్ మనితో 50 వేల రూపాయల ప్రాజెక్టు మనం శాన్‌క్షన్ చేయగలుగుతాము. ఆ 20 పర్సంటు నీడ్ మని ఇచ్చిన మిగిలిన ఎమవుంటు లోనుగా తీసుకుని పది వేల రూపాయలు ఇచ్చే దానికి 50 వేల రూపాయల స్కీము పెట్టుకోడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- సెక్యూరిటీ అండి నేను అడిగింది. వారు ఒక దానికి ఒకటి చెబుతున్నట్లు ఉంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- ఈ సెల్ఫు ఎంప్లాయిమెంటు స్కీములో భాగము అయినటువంటి సెట్విన్‌లో ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో చేసిన దానికంటే మళ్లీ తరువాత అధికంగా ఎలాట్ చేసిన మాట వాస్తవమా? అంటే బడ్జెట్ కేటాయింపులో కొంత ఎమవుంటు ఎలాట్ చేసి దానిని మళ్లీ ఎన్‌హాన్సు చేశారు. తరువాత, ఈ మాట వాస్తవమా? చేస్తే ఎంత చేశారు? మరి ఈ సెట్విన్ ఏ ఉద్దేశముతో ఏర్పరిచారు? మరి అక్కడ అవకతవకలు జరుగుతున్నాయి అనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే వాటిపై ఏమి చర్య తీసుకున్నారు? ఈ విషయాలు సమగ్రంగా విచారించి సభకు తెలియచేస్తారా?

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- అధ్యక్షా, బడ్జెట్‌లో 25 కోట్ల రూపాయలు దానికి ప్రొవైడు చేయడం జరిగిందని నేను చెప్పాను. ఇకపోతే సెట్విన్ వ్యవహారం వచ్చేసరికి హైదరాబాదు సిటీలో ఏ ఇన్‌స్టిట్యూషన్ ద్వారా ఈ కార్యక్రమాలు జరపాలి అనేటటువంటిది ఈ కేర్ గ్రూప్ ఆలోచన చేసిన దాని మీద రెవ్యూ కూడ చేయడం జరిగింది. వీరు అన్నట్టుగా గత సంవత్సరాలలో సెట్విన్‌లో కొన్ని లోపాలు జరిగిన మాట వాస్తవమే. ఈ లోపాలు ఎందుకు జరిగాయి అని ఈ గ్రూప్‌లో వారికి, డెప్తులోనికి వెళ్లి పరిశీలిస్తే ప్రభుత్వపరంగా గతంలో ఈ సీడ్ మని గాని గ్రాంట్సు ఇన్ ఎయిడ్ గాని సరిగా వారికి కావలసినంత ఇవ్వలేకపోవడం వల్ల సెట్విన్ సరిగా పనిచేయలేకపోయింది, ఎఫెక్టివ్‌గా పనిచేయలేకపోయింది అనేది కూడ కేర్ గ్రూప్ వారు డెప్త్ లోనికి వెళ్లిన తరువాత వారు తెలుసుకున్న విషయం. తరువాత ఇంకొకటి ఏమిటి ఈ సెట్విన్ ఎందుకు సెలెక్ట్ చేసుకోవడం జరిగింది అంటే వారి దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉంది ట్రయిన్డ్ పెర్సనెల్ ఉన్నారు అధ్యక్షా. వాళ్లకు ఉండేటటువంటి పెర్సనెల్ ఎక్కువ, ఫండ్సు తక్కువ అయిపోయింది. వారికి ఉన్నటువంటి మని తక్కువ అయిపోయింది కాబట్టి వాళ్లకు ఉన్నటువంటి స్ట్రెంతు అంతా కూడ ఉపయోగించుకుని ఈ కార్యక్రమాలు ఈజీగా నడపడానికి అవకాశం ఉంటుంది కాబట్టి వారికి ఏమైనా డబ్బు అదనంగా సహాయం చేస్తే తప్పనిసరిగా సెట్విన్ ఎఫిషియంటుగా మనం రన్ చేయడానికి వీలు ఉంటుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వారికి అప్పజెప్పడం జరిగింది అధ్యక్షా. అందుకని ఈ సంవత్సరం 25 కోట్లలో 5 కోట్ల రూపాయలు సెట్విన్ ఇవ్వడం జరిగింది అధ్యక్షా.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఎలాట్‌మెంటు కంటే అదనంగా ఇస్తున్నారా అని అడుగుతున్నారు,

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామ జోగయ్య :- బడ్జెట్‌లో ప్రొవైడు చేసింది 25 లక్షలు బడ్జెట్ కంటే అదనంగా ప్రొవైడు చేయడానికి ఇదివరకు ఏమీ ప్రపోజల్సు లేవు.

JOINT IRRIGATION PROJECTS ON GODAVARI RIVER

.82-

*** 1694 - (C) - Q - Sarvasri P. Nageswara Rao, Md. Rajab Ali, K. Biksham, C. Vittal Reddy, G. Yadagiri Reddy, T. Purushothama Rao, G. Mukunda Reddy, S. Chandrasekhar, G.M. Geddenna and D.S. Redya Naik : Will the Chief Minister be pleased to state :–**

(a) the names of the Irrigation Projects contemplated as joint projects with the neighbouring States on river Godavari; and

(b) the stage of execution of these projects and the reasons if any for the prolonged delay in execution of these projects?

Minister for Medium Irrigation (Sri R. Changa Reddy) :-

a) Lendi Project, and Lower Penganga Project are contemplated jointly with Maharashtra State, and Inchampalli Project with Maharashtra and Madhya Pradesh States.

b) (i) LENDI PROJECT :

Project reports of both Andhra Pradesh State and Maharashtra State have been sent to the Government of India, Central Water Commission for clearance, and the clearance is awaited.

(ii) LOWER PENGANGA PROJECT :

The Project Report which has been prepared by the Maharashtra Government is to be finalised in consultation with that Government and the matter is being pursued with that Government for convening a joint meeting of the Chief Engineers of both the States.

(iii) INCHAMPALLI PROJECT :

Inchampalli Project is a Joint Project with Maharashtra and Madhya Pradesh. As per the Tripatriate Agreement, 1978, Survey, Planning, execution of work, operation and maintenace have to be undertaken under the directions of Tripatriate Inter-State Control Board, which is to be constituted. Secondly, Andhra Pradesh Government have agreed to the suggesstion made by Maharashtra Government for setting up a Task Force consisting of Chief Engineers of the three States, for the purpose of investigation, preparation of the Project Report and also to obtain Clearance of the Central Water Commission, and the matter is under consideration. Meanwhile Ministry for Environment and Forest, Government of India informed us that this Project is not environmentally acceptable to them but offered to hear our views on their decision.

8-50 శ్రీ సి.హెచ్. విరల్ రెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్షా యీ లెండీ ప్రాజెక్టు యొక్క ఎస్టిమేటు
ఉ. ఎంత? సెంట్రల్ వాటర్ కమిషన్‌కు క్లియరెన్సు కొరకు ఎప్పుడు దాని ఎస్టిమేట్సు పంపించారు? దానికి యింకా ఎందుకు అనుమతి లభించడం లేదు? ఆ విధంగా అనుమతి లభించడానికి యీ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో మంత్రిగారు చెబుతారా? రెండవది యీ లోయరు పెనుగంగ ప్రాజెక్టు ఎస్టిమేటు ఎంత? దానిని సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ క్లియరెన్సుకు పంపించారా? కన్సిడరేషన్‌లో ఉంటే యీ ప్రాజెక్టు ఎస్టిమేట్సు ఎప్పుడు చీఫ్ ఇంజనీరు ప్రిపేర్ చేస్తారు? ఎపుడు సి.డబ్ల్యు.సి. వారికి పంపిస్తారు? ఎపుడు యీ ప్రాజెక్టు పని ప్రారంభిస్తారు? సెంట్రల్ వాటర్ అండు పవర్ కమిషను అనుమతి పొందేందుకు యీ రాష్ట్ర ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నది? ఇకపోతే ఇచ్చంపల్లి ప్రాజెక్టు పరిస్థితి కూడా మూడు రాష్ట్రములకు సంబంధించిన ప్రాజెక్టు అది. ఇప్పటికీ దాని పని ఎక్కడ వేసిన గొంగళీ అక్కడనే ఉన్నట్లు ఉన్నది. అసలు దానికి ఎంత ఎస్టిమేటు అయింది? 1978 సంవత్సరం నుంచీ కూడా యిప్పటి వరకు కూడా ఆ ప్రాజెక్టు విషయం కన్సిడరేషన్‌లోనే ఉందా?

దానికి కారణాలు ఏమిటి? ఇందులో రాజకీయాలు ఏమైనా ఇన్‌వాల్వ్ అయినాయా? ఈ మూడు ప్రాజెక్టుల గురించి వెంటనే యీ రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుని కేంద్రప్రభుత్వం అనుమతి కొరకు యిక్కడ నుంచి ప్రత్యేక బృందంగా వెళ్లి అనుమతి తెచ్చేందుకు ఆ విధంగా యీ మూడు ప్రాజెక్టులు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తారా? మన రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా యీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అనుమతి తేవడానికి తగు చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- అధ్యక్షా, యీ ప్రాజెక్టులు 1975 నుంచి ఇంటర్‌స్టేటు ప్రాజెక్టులు. వీటికి 1975 సంవత్సరంలో ఎస్టిమేట్సు తయారు అయి 1980 సంవత్సరంలో ఫైనల్‌గా ప్రాజెక్టు రిపోర్టు 3912 లక్షల రూపాయలకు ఎస్టిమేట్సు శాంక్షను చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సెంట్రల్ వాటర్ అండ్ పవరు కమీషన్ వారికి పంపించారు. మరల ఆ ఎస్టిమేట్సు రివైజ్ చేయమని అడిగినపుడు 1668 లక్షల రూపాయలుగా ఎస్టిమేట్సు వేసి 1990 సంవత్సరంలో సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారికి పంపించడం జరిగింది. దీనిలో 22,000 ఎకరాలకు ఆయకట్టు ఉంది. మరొకదానికి 39,000 ఎకరాలుగా ఉన్న ఆయకట్టును తగ్గించడం జరిగింది. ఆ ఆయకట్టును యిపుడు 27,000 ఎకరాలకు ఆయకట్టు యిచ్చారు. లోయరు పెనుగంగ ప్రాజెక్టు విషయంలో 1975లో ఎస్టిమేట్సు తయారుచేసి పంపించారు. అది ఇంటర్‌స్టేటు ప్రాజెక్టు కాబట్టి మహారాష్ట్ర ప్రభుత్వం వారు 16,384 లక్షలకు యీ ప్రాజెక్టుకు ఎస్టిమేట్సు వేయడం జరిగింది. ఇంత వరకూ దాని ఆయకట్టు యుటిలైజేషన్ జరగలేదు. మనం మొత్తం 40,000 ఎకరాలకు ఆయకట్టుగా యివ్వలని 11.5 టి.ఎం.సి. వాటర్ కావాలని కోరడం జరిగింది. కాని దాని మీద యుటిలైజేషన్ ఆఫ్ వాటర్ విషయంలో ఉంది. ఇపుడు చీఫ్ ఇంజనీరు మహారాష్ట్ర వారు వారికి నీరు ప్రాపోర్షనేటుగా కావాలని అడిగారు. ఇందుకొరకు చీఫ్ ఇంజనీరు మహారాష్ట్ర, వారితో మనం సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరడం జరిగింది. దానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నది. మన ప్రభుత్వం వారు మహారాష్ట్ర ప్రభుత్వం వారిని ఆ మీటింగు ఏర్పాటు చేయడం కోసం పర్స్యుయేడ్ చేస్తున్నాము. ఇక ఇచ్చంపల్లి ప్రాజెక్టు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లకు సంబంధించిన ప్రాజెక్టు. దీని యొక్క ఎస్టిమేటెడ్ కాస్ట్ మూడు రాష్ట్రాలు భరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి గాను ఆంధ్రప్రదేశ్‌కు 7.8, మధ్యప్రదేశ్‌కు 11.4 మహారాష్ట్రకు 10.5 పర్సెంటు అని చెప్పి నిర్ణయం తీసుకోబడింది. కాని దీనిలో పవర్ కాంపొనెంటు 27 శాతం ఆంధ్రప్రదేశ్‌కు, 36 శాతం మధ్యప్రదేశ్‌కు, 35 శాతం మహారాష్ట్రకు అని చెప్పి నిర్ణయించడం జరిగింది. ఇక వాటర్ యుటిలైజేషన్ విషయంలో 1,57,048 వేల ఎకరాల ఆయకట్టును మూడు రాష్ట్రాలు కలిగి ఉంటాయి. ఇందులో లిఫ్ట్ ఇరిగేషన్ కూడా ఉంది. మనం 5 టి.ఎం.సి. వాటర్, మహారాష్ట్ర 4 టి.ఎం.సి., మధ్యప్రదేశ్ 3 టి.ఎం.సి. ఈ విధంగా పంచుకోవాలి. ఇక స్టాఫ్ పాటరన్‌లో కూడా దీనికి జాయింటుగా ఒక కంట్రోలు బోర్డు ఉండాలని అడిగాము. దాని కొరకు సెంట్రల్ వాటర్ మరియు పవర్ కమిషన్ వారికి వ్రాసాము. దానికి సమాధానం రావాలి. దీని మీద ఒక టాస్క్ ఫోర్సును ఏర్పాటుచేయాలనే సూచనకు ఒప్పుకోవడం జరిగింది. సెంట్రల్ వాటర్ మరియు పవర్ కమిషన్ వారు ఒక డ్రాఫ్ట్ మెమోరాండము అడిగారు. దాని మీద గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారికి, సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ వారికి ఒక డ్రాఫ్ట్ రిపోర్టు ప్రాజెక్టుకు సంబంధించి పంపడం జరిగింది. ఎస్టిమేట్సు ప్రకారం వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు

దీని వాటర్ ఉపయోగపడుతుంది. ఒక లక్షా ఏభై ఏడు వేల నూట ఏభై రెండు ఎకరాలకు నీరు అందుతుంది. అంతేకాకుండా 975 మె.వాట్ల విద్యుచ్ఛక్తి యీ ప్రాజెక్టు క్రింద ఉత్పత్తి అవుతుంది.

శ్రీ బి. జనార్ధన్ (చెన్నూరు) :- అధ్యక్షా, యిపుడు యీ ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి అది నా నియోజకవర్గములో ఉంది. కాని అక్కడ చాలా గ్రామాలు కొండలు పగలిపోవడం వల్ల వరదనీరు వచ్చి మునిగిపోతున్నవి. దానికి కారణం అక్కడ భూకంపం వచ్చి కొండలు పగలిపోయినాయి. అందువల్ల నదులలో నీరు కూడా కాలుష్యము అవుతున్నాయి. అందువల్ల యీ ప్రాజెక్టు ప్రదేశమును మార్చి ప్రభుత్వం వారు కొత్త అంచనాలను తయారుచేస్తారా? ఈ ప్రాజెక్టుకు అనువైన ప్రదేశం చూసి ఇన్‌వెస్టిగేషన్ చేయించి సెంట్రల్ గవర్నమెంటు వారికి ప్రపోజల్స్ యీ రాష్ట్ర ప్రభుత్వం పంపుతుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- సభ్యులు చెప్పిన సూచనలను పరిశీలించి దానికి కావలసిన చర్యలను యీ ప్రభుత్వం తీసుకొంటుంది.

ఉ. 9-00 శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- ఎప్పుడు పూర్తి చేస్తారు, ఏ విధంగా చేస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- నేను ఒక్కొక్క ప్రాజెక్టు గురించి చెప్పాను. దానిలో కొన్ని వాటర్ యుటిలైజేషన్‌లో మనకు అగ్రిమెంట్ కుదరలేదని ఒక ప్రాజెక్టు చెప్పాను. కాబట్టి అన్ని ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా ఏ లెవెల్లో ఉందో చెప్పడం కూడా జరిగింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వివరాలు పూర్తిగా చెప్పారు. త్వరగా చేపట్టడానికి, పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అప్పటికీ, ఎప్పటికీ అంటే ఎట్లా చెపుతారు. They are all major Projects.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- ముఖ్యమైన ప్రాజెక్టులు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందాలి కదా ?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఎన్విరాన్‌మెంట్ మినిస్టర్‌గారు ముఖ్యమంత్రి గారికి లెటర్ వ్రాశారు. ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్‌ను బట్టి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. దీనిని ఆలోచన చేసి మరల సలహా ఇవ్వండని కోరడం జరిగింది. దాని మీద మనము మరల పంపించవలసి ఉంటుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు) :- ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయములో మీరు ఫారెస్ట్ క్లియరెన్స్ కొరకు ఏ తేదీన ఉత్తరం వ్రాశారు? దానిపైన కేంద్ర ప్రభుత్వం చెప్పిన అబ్‌జెక్షన్స్ ఏమిటి? అబ్‌జెక్షన్స్ క్లియర్ చేయడానికి మీరు వ్రాసిన సమాధానాలు ఏమిటి, ఇప్పుడు ఏ స్టేజ్‌లో ఉంది. రెండవది, ఆ టాస్క్ ఫోర్స్ ఏదయితే వ్రాశారో దానిని మీరు వేయడానికి ఆలోచించారా? ఇప్పటివరకు దానిని వేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? ఏ తేదీ లోపల వేస్తారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు క్రింద మొత్తం ఎన్ని ఎకరాలు సాగవుతుంది. దానికి పని మీ అంచనా ప్రకారం ఎప్పటి వరకు ప్రారంభమవుతుందని అనుకుంటున్నారు?

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- నేను ముందే చెప్పాను. సెప్టెంబరు 1987లో ఈ టాస్క్ ఫోర్స్ పెట్టాలని చెప్పి వారు అడిగారు. దానిలో చీఫ్ ఇంజనీర్స్ అందరూ మెంబర్స్‌గా ఉంటారు. దాని మీద మనము 1988లో టాస్క్ ఫోర్స్ పెట్టాలని చెప్పడం కూడా జరిగింది. తరువాత వారు అడిగినది ఇచ్చంపల్లి 1,57,048 ఎకరాల ఆయకట్టని ముందే చెప్పాను. ఇంకా ఎన్‌విరాన్‌మెంట్‌ల్ సంబంధించి మన ముఖ్యమంత్రి గారు కూడా ఉత్తరం వ్రాశారు. జూలై 16, 1990న నీలమణి రౌత్రాయ్ గారు మన ప్రభుత్వానికి ఒక ఉత్తరం వ్రాశారు. దానిలో ఈ ఎన్‌విరాన్‌మెంట్ పొల్యూషన్ ఉంటుంది. ఫారెస్ట్ క్లియరెన్స్ మీరు అన్నీ ఆలోచన చేయండి ఎందుకంటే వైల్డ్ లైఫ్ సాంక్చువరీని మనకు ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి దానిని ఒకసారి మరల ఆలోచన చేసి సలహాలు ఇవ్వండని వారు అడిగారు. మనము దానికి పంపిస్తున్నాము. తరువాత 1988లో సెంట్రల్ వాటర్ కమీషన్ వారు ఈ గవర్నమెంట్‌కి వ్రాశారు. దాని ప్రకారం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్, నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ 1988లో ఈ ప్రొజెక్టును సెంట్రల్ సెక్టర్ క్రింద తీసుకుంటారని, ఇన్‌వెస్టిగేషన్‌కు కాని ఎగ్జిక్యూషన్‌కు కాని అని వారు కూడా వ్రాయడం జరిగింది. దాని మీద మనము కూడా ప్రత్యుత్తరం వ్రాసి పంపడం జరగింది.

విద్యుచ్ఛక్తి ధర (రేటు)ను పెంచుట

83 -

* 232 - శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :- ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ధర (రేటు)ను పెంచుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి అనుమతినిచ్చిందా: అయినచో, ఏ మేరకు పెంచదలిచారు:

(ఆ) వినియోగదారులకు విద్యుచ్ఛక్తిని నిరంతరంగా సరఫరా చేయుటకు తీసుకోదలిచిన చర్య లేమి?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి (శ్రీ.కె.రోశయ్య) :- (అ) ప్రభుత్వం ఆమోదంతో విద్యుత్ రేట్ల సవరణ 1989 జూన్‌లో చేయడం జరిగింది.

(ఆ) వినియోగదారులకు అవిచ్ఛిన్నంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడమన్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ స్వతసిద్ధమైన కార్యకలాపం ఏమైనప్పటికి వివిధ కారణాలవల్ల కొన్ని సంవత్సరాలుగా విద్యుచ్ఛక్తి లభ్యతల తగ్గుదల కన్పిస్తున్నది. సంస్థ క్రొత్తగా ఉత్పత్తి, ట్రాన్సుమిషన్ ప్రొజెక్టులను ఆరంభించటానికి చర్యలు తీసుకొంటున్నది. ఇవి వినియోగదారులకు అవిచ్ఛిన్నంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే లక్ష్యాన్ని సాధించటానికి అవసరమయిన దీర్ఘకాలిక చర్యలు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- గౌరవ మంత్రిగారు చాలా ఇంటిలిజెంట్‌గా రిప్లయి ఇచ్చారు. నేను అడిగినది జూన్ 1989 గురించి కాదు. నేను స్పెసిఫిక్‌గా అడిగినది అక్టోబర్ 1990లో ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి టారిఫ్ రేట్లు పెంచవలసిందిగా ప్రభుత్వానికి ఏమైనా విజ్ఞాపన వచ్చిందా? విజ్ఞాపన వస్తే ప్రభుత్వం పెంచాలని నిర్ణయించిందా లేక పాత రేట్లనే

కొనసాగించాలని నిర్ణయించిందా? ఒకవేళ పెంచకూడదని ప్రభుత్వం నిర్ణయిస్తే కనీసం ఈ విద్యుచ్ఛక్తి రేట్లను పెంచమని ఈ హవుస్‌కి ఎస్యూరెన్స్ ఇవ్వగలుగుతారా అని మంత్రిగారికి చెప్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- వారు అడిగినటు వంటి ఉపప్రశ్నకు సమాధానం విద్యుచ్ఛక్తి బోర్డు ఈ రేట్లను సవరించాలని కొన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తున్నటువంటి మాట వాస్తవం. విద్యుత్ బోర్డుకు తీవ్రమైన నష్టాలు వస్తున్నాయి. దేశం మొత్తం మీద ఉండవలసిన 3 శాతం రెవెన్యూ రావడం లేదు ఈ రాష్ట్రములో, నష్టంగా ఉంది కాబట్టి పెంచవలసిన అవసరం ఉంది. లేకపోతే విద్యుత్ సరఫరా ఇప్పుడు ఉన్నటువంటి అరకొరా కాకుండా భవిష్యత్తులో ఇంకా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతుందనే మాట చెప్పారు. అది విద్యుచ్ఛక్తి బోర్డు పరిశీలనలో ఉన్నది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు) :- మొన్న జరిగిన కేబినెట్ మీటింగులో ఎ.పి.ఎస్.ఇ.బి.ని 15 టు 20 శాతం పెంచుకోమని చెప్పి కేబినెట్ డెసిషన్ చేసినట్లుగా కొన్ని పేపర్స్‌లో వచ్చింది. ఈ అసెంబ్లీ సమావేశం అయిన తరువాత పెంచుకోండి. ఇప్పుడు ప్రస్తుతానికి మాత్రం ఈ 15 టు 20 శాతం వద్దు అని చెప్పడం జరిగింది. అదే విధంగా వ్యవసాయ పంప్‌సెట్స్ మీద స్లాబ్ రేట్స్ కూడా రు. 250 కి పెంచాలని చెప్పి ప్రభుత్వం యోచన చేసినట్లుగా ఎలక్ట్రిసిటీ బోర్డు కూడా ప్రభుత్వాన్ని అర్థించినట్లుగా న్యూస్ పేపర్స్‌లో రావడం జరిగింది. ఇది ఎంత వరకు వాస్తవం? వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి రేటు ఈ 15 టు 20 శాతం పెంచుతున్నారా, లేదా? కేబినెట్ స్పెసిఫిక్‌గా డెసిషన్ తీసుకున్న మాట వాస్తవమా, కాదా?

శ్రీ కె. రోశయ్య :- నేను ఇందాకే సమాధానం స్పష్టంగా చెప్పాను. ఇది పరిశీలనలో ఉందనే మాట చెప్పాను. పరిశీలన వివిధ స్థాయిల్లో ఉంటుంది. కేబినెట్, ఎలక్ట్రిసిటీ బోర్డు మధ్య ప్రత్యుత్తరాలు జరగడం కానివ్వండి, చర్చలు జరగడం కానివ్వండి, ఇవి అన్నీ కూడా ఒక పెనాలిటీకి రాకుండా నేను సభ ముందు ఉంచలేను. రెండవది. అగ్రికల్చరల్ టారిఫ్ గురించి ప్రతిపాదన ఉన్నటువంటి మాట వాస్తవం. దాని మీద శాసనసభ్యులతో మాట్లాడుతున్నాము. మిగిలిన వారితో మాట్లాడుతున్నాము. బహుశా గౌరవనీయ సభ్యులతో ఒక సందర్భములో ప్రస్తావన చేయడం జరిగింది. రైతులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసే సందర్భములో ఈ దేశములో మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే మనము చాలా తక్కువ ధరకు సరఫరా చేస్తున్నాము. దీనిని ఇలాగే కొనసాగించాలా, మార్పు చేయాలా, మార్పు చేస్తే ఏ మేరకు చేయడం అనువుగా ఉంటుంది అనేటటువంటి విషయం వివిధ కోణాల నుంచి పరిశీలన మాత్రం జరుగుతోంది. పరిశీలనా స్థాయిలో మాత్రం ఉందనే మాట చెపుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- 15 టు 20 శాతం పెంచమని కేబినెట్ డెసిషన్ తీసుకుంది. అది వాస్తవం. ఎక్స్‌ట్ట అగ్రికల్చరల్ పంప్ సెట్స్ మిగతా వాటి మీద 15 శాతం పెంచమని చెప్పి స్పెసిఫిక్‌గా కేబినెట్ ఎలక్ట్రిసిటీ బోర్డుకి ఆదేశం ఇచ్చింది. అది వాస్తవం కాదా? నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. పరిశీలన అయిపోయింది. కేబినెట్ డెసిషన్ తీసుకున్నట్లుగానే మాకు వార్తలు అందాయి. విషయం తెలిసింది. అందుకనే మంత్రిగారిని స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. కేబినెట్ డెసిషన్ అయిపోయింది. డెసిషన్ అయిపోయిన తరువాత

అసెంబ్లీలో చెప్పడములో పొరపాటు ఏమి ఉంది? ఎటూ పెంచబోతున్నారు కదా ! పెంచుతున్నారా, లేదా అనేది అసెంబ్లీ సభ్యులకు చెప్పడములో వారికి ఇబ్బంది ఏమిటి?

శ్రీ కె. రోశయ్య :- గౌరవనీయులు ముద్దుకృష్ణమనాయుడు గారు కూడా మంత్రిగా పనిచేశారు, వారికి కూడా తెలుసు. వారే 15 టు 20 శాతం పెంచాలని డెసిషన్ అంటున్నారు. కేబినెట్ ఫైనల్ డెసిషన్ తీసుకుంటే ఫలానా కన్స్యూమర్‌కి ఈ పెంచడం జరుగుతుంది అనే ప్రతిపాదన ఉంటుంది. అలా కాకుండా వేగ్‌గా 15 టు 20 శాతం కాదా అంటే I said, there is nothing to hide. I am not trying also. ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి ఉన్నటు వంటి ఇబ్బందులు అన్నీ తెలియపరుస్తూ ప్రతిపాదనలు పంపించింది. అవి వివిధ స్టాయిలలో పరిశీలనలో ఉన్నాయి. No final decision has been taken. పైపెచ్చు వారు ఒక మాట అన్నారు. ఇవి 15 టు 20 శాతం పెంచాలని వారు కూడా అనుకుంటే We take his suggestion also.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- క్యాబినెట్ డెసిషన్ తీసుకున్నది మాత్రం వాస్తవం.

మంజీరా నదిపై వంతెన

84 -

* 1699 - (ఓ) - శ్రీ కె. గంగాధర్ (బాన్సువాడ), కెరయావాట్ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) :- పంచాయతీ రాజ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) పిట్లాం మండలంలోని రాంపూర్, కుర్తీ గ్రామాలను కలుపుతూ, మంజీరా నదిపై వంతెన లేనందున వానాకాలంలో కుర్తీ గ్రామస్థులు చాలా కష్టముల నెదుర్కొంటున్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

(ఆ) సదరు వంతెనను నిర్మించడానికి ఏదైనా ప్రతిపాదన గలదా;

(ఇ) అయినచో, ఎప్పటికి అది నిర్మించబడును?

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- (అ) అవునండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. గంగాధర్ :- అధ్యక్షా, యీ కుర్తి అనే గ్రామం బయటి గ్రామాలతో ఎటువంటి సంబంధాలు లేకుండా పోయింది. వర్షంలో గత 5 నుండి 10 సంవత్సరాల నుంచి మరియు గత సంవత్సరంలో ఒక నెల 15 రోజులు వర్షాలు పడడం వల్ల, నిజాంసాగర్ నుంచి మంజీరా నీటిని వదిలినప్పుడు ఆ గ్రామ ప్రజలకు బయటి ప్రాంతాలతో సంబంధం లేకుండా ఉన్నది. వారిని బయటకు తీసుకురావడానికి, వైద్య సౌకర్యం కల్పించడానికి ఎటువంటి సౌకర్యాలు లేనందువల్ల విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి గ్రామం యొక్క జనాభా 1,500 పైగా ఉన్నది. ప్రభుత్వం ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కూడా మంజూరు చేయబడింది.

ఆ గ్రామానికి కనీస సౌకర్యం క్రింద బ్రిడ్జి ఏదైనా మంజీరా నదిపై నిర్మించాల్సిన అవసరం ఉన్నది. అది అతి ముఖ్యమైన విషయం. మంత్రిగారు దీనికి ప్రతిపాదన లేదు అంటున్నారు. ఆ గ్రామాన్ని - ఆ గ్రామ ప్రజలు ఏ సౌకర్యానికి నోచుకోలేని పరిస్థితిలో ఉన్నది. దారుణమైన పరిస్థితి ఉన్నది. దయచేసి మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇది అత్యంత ముఖ్య విషయంగా భావించి యీ సంవత్సరం వెంటనే వంతెన నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వంతెన చాలా అవసరం. ఇది ప్రజానీకానికి సంబంధించినది అంటున్నారు, కన్‌సిడర్ చేయండి.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- ఇది జడ్‌పిపిలోనే రిజల్యూషన్ పాసు చేసి నిర్వహించాలి. అది అయినా వారు తీసుకోవలసినటువంటి కార్యక్రమం. కనుక జిల్లా ప్రజా పరిషత్తులో ఎస్.ఇ., సి.ఇ.కి కావలసిన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :- ఆర్థిక పరిస్థితులు బాగా లేవు కనుక.....

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీకు వంతెన కట్టించడం సాధ్యం కాదు. ప్రతిపాదన లేదు. ప్రతిపాదన వస్తే ప్రయత్నం చేస్తామన్నారు. మీకు సంపూర్ణమైన సమాధానం వచ్చింది. దయచేసి వదిలి పెట్టండి....

శ్రీ కె. గంగారామ్ (జుక్కల్) : -ఇది అత్యంత ప్రాముఖ్యమైన విషయం. నిజామాబాదుకు రు. 12 లక్షలు ఇచ్చారు. వంతెన నిర్మాణానికి డబ్బు లేదు అనడం ఏమిటి? మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- జిల్లా ప్రజాపరిషత్తు తీసుకోవలసిన నిర్ణయం ఇది. అక్కడ జిల్లా ప్రజాపరిషత్తు నిర్ణయం తీసుకుని చేయవలసినటు వంటి కార్యక్రమం.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :- కనీసం ఆదేశాలు ఇవ్వండి?... ఇంత ప్రాముఖ్యం కలది: 2, 3 గ్రామాలకు సంబంధించింది. అసలు వంతెన లేదు. వర్షం పడితే పోజాలరు. కాబట్టి ఆదేశాలు ఇవ్వవచ్చు కదా తీసుకోవడానికి...

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- ఆదేశాలు ఇవ్వడానికి ఆర్థిక పరిస్థితులు బాగా ఉండాలి కదా! అందుకే పరిశీలించడం జరుగుతుంది.

పంచాయతులకు ఎన్నికలు

85-

* 2265 - సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, పి. రామయ్య (నిడుమోలు) - పంచాయతీ రాజ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయతులెన్ని;

(ఆ) అట్టి ఏకగ్రీవ ఎన్నికల నిమిత్తం రూ. 5000/-ల గ్రాంటును ఎన్ని పంచాయతుల కిచ్చారు?

(ఇ) మిగిలిన పంచాయతులకు కూడా సదరు మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లిస్తారు?

శ్రీ ఆర్ చెంగారెడ్డి :- (అ) (ఆ) 4370 పంచాయతీలకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిన అన్ని పంచాయతీలకు గ్రాంటును ఇవ్వటం జరిగింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మంత్రిగారు అన్నిటికి ఇచ్చామన్నారు. ఏ తేదీన ఇచ్చారు. వట్టిమర్తి అనే గ్రామ పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. దానికి ఇప్పటి వరకు డబ్బులు రాలేదు. ఇటువంటి పంచాయతీలు చాలా ఉన్నాయి. మంత్రిగారు వెరిఫై చేసుకోవడం మంచిది. ఎందుకంటే, ప్రివిలెజ్ మోషన్ వచ్చే ప్రమాదం ఉన్నది. సభకు తప్పుడు సమాచారం ఇచ్చారనే పరిస్థితి ఉన్నది. దయచేసి ఏ తేదీన ఇచ్చారో చెప్పండి? ఎప్పుడు ఇచ్చారు?...

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- అధ్యక్షా, 1988-89కి 294 గ్రామ పంచాయతీలకు రు. 14 లక్షల 70 వేలు, ది. 4-3-89న ఇవ్వడం జరిగింది. సబ్సిక్వెంటుగా 1989-90లో రు. 2 లక్షల 10 వేలు, ది. 21-6-89న ఇవ్వడం జరిగింది. 1990-91లో ఒక లక్షా 70 వేలు ది. 1-9-90న ఇవ్వడం జరిగింది. మొత్తం 2 కోట్లు 18 లక్షల 50 వేలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఆయా పంచాయతీలకు ఎడ్జస్టు అయిందా, లేదా? ఎందుకు ఇవ్వడం లేదు. ఇప్పుడు ప్రత్యేకంగా అడిగాను, అటువంటి గ్రామాలు చాలా ఉన్నాయి. వివరాలు తెచ్చి ఇస్తాను. వెరిఫై చేయండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- వివరాలు ఇవ్వండి. మాకు ఇచ్చినటువంటి రిపోర్టు ఉన్నటువంటి రిపోర్టు ప్రకారంగా యీ డేట్లతో ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వట్టిమర్తి గ్రామానికి ఇప్పటికీ ఇవ్వలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అడ్జస్టు కాని గ్రామాలు ఉంటే చూడండి....

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- అట్లాగే అధ్యక్షా...

రాష్ట్రంలో క్రొత్త ఓడరేవులు

86-

*1479 - శ్రీ ఎ. మోహన్ రెడ్డి (మదనపల్లి) :- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో క్రొత్త ఓడరేవులను ఏర్పాటు చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా:

(ఆ) అయినచో, ఎన్ని ఓడరేవులు, చేపల రేవులు మరియు వాణిజ్య రేవులను ఏర్పాటు చేయనున్నారు:

(ఇ) ఆ రేవులు ఏవేవి; దీనిపై ఎంత ఖర్చు చేస్తున్నారు: ప్రపంచ బ్యాంకు నుండి గాని లేదా ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి గాని ఏదైనా ఆర్థిక సహాయం పొందుచున్నారా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి (రోడ్లు, భవనాల శాఖ మంత్రి):- (అ) లేదండీ.

(ఆ) (ఇ) ఈ ప్రశ్నలకు తావులేదు. అయినప్పటికీ, రాష్ట్రంలోని కోస్తా ప్రాంతంలో గల చిన్న రేవులన్నింటిని చేపలు పట్టే హార్బర్లతో కలిపి వేసి వాటిని ఏకీకృత రేవులుగా అభివృద్ధి పరచే నిమిత్తం కన్సల్టెంట్లను నియమించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. వీరు సాంకేతిక ఆర్థిక సాధ్యాసాధ్యాలను గురించి పరిశీలిస్తారు. టెండర్లను పిలువవలసిందిగా కాకినాడలోని రాష్ట్ర ఓడరేవుల డైరెక్టరును కోరడమయింది. సిఫార్సులతో పాటు సవివరమైన నివేదికను కూడా ప్రభుత్వ పరిశీలన నిమిత్తం పంపవలసిందిగా ఆయనను కోరడమయింది.

శ్రీ ఎ. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, వరల్డ్ బ్యాంకు లోన్ ఏదైనా తీసుకోవడానికి మీరు ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి :- అధ్యక్షా, కొత్త రేవులను గుర్తించడం జరగలేదు. కాని, పాతవి కొన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నాము. అక్కడి నుంచి నివేదికలు వచ్చిన తరువాత గవర్నమెంటు ఆఫ్ ఇండియాను అడగాలా, బయట నుంచి ఎక్స్‌టర్నల్ ఏడ్ తీసుకోవాలా అప్పుడు నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు) :- అధ్యక్షా, కొత్తగా ఓడరేవులు ఉన్నాయా అంటే లేవన్నారు. అయినప్పటికి, రాష్ట్రంలో కోస్తా ప్రాంతంలో చిన్న రేవులు అన్ని చేపలు పట్టే హార్బర్లతో కలిపి వేసి ఏకీకృత రేవులుగా అభివృద్ధి పరిచే నిమిత్తం కన్‌సల్టెంట్లను నియమించడానికి చర్యలు తీసుకోవడం జరుగతుందని అన్నారు.. వీరు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలను గురించి పరిశీలిస్తారని అన్నారు. టెండర్లను పిలువవలసిందిగా కాకినాడలోని రాష్ట్ర ఓడరేవుల డైరెక్టరును కోరడమయింది అన్నారు. అర్థం కావడం లేదు. చాలా కాంప్లికేటెడ్‌గా ఉన్నది. మొదట ఏమో పరిశీలిస్తామన్నారు. ఇది చాలా తికమకగా ఉన్నది. సరిగా చెప్పాలని కోరుతున్నాను. మార్చి మూడవ తారీఖున మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కాకినాడ పోర్టుకు శంకుస్థాపన చేశారు. ఇంతవరకు ఆ పోర్టు ఏమైందో తెలియదు.

9.20 ఉ. ఇక మూడవ ప్రశ్న గతంలో తెలుగుదేశం ప్రభుత్వం వున్నప్పుడు కాకినాడ పోర్ట్‌కు ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ వుండేవారు. ఇప్పుడు ఆ అధికారి లేడు. ఐ.ఏ.ఎస్. అధికారిని నియమించి, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ సహాయంతో ఆ పోర్ట్‌ను డెవలప్ చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం చేసే ఈనాడు ఐ.ఏ.ఎస్. అధికారి లేకుండా చేశారు. అందువల్ల ఐ.ఏ.ఎస్. అధికారిని వేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇది కొత్త రేవుల గురించిన ప్రశ్న : మీరు అడుగుతున్నది పాత రేవుల గురించి.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- ఆన్సర్ చాలా తికమకగా వుంది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి :- అంత తికమక పడవలసిన అవసరం లేదు. వీటిని డెవలప్ చేయడానికి కన్సల్టెంట్స్‌ను పిలవడానికి టెండర్ పిలిచాము తప్ప వర్క్సుకు కాదు, దయచేసి తమరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి, శ్రీ సి.హెచ్. రామచంద్రరావు గార్లు లేచి నిలుచున్నారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఈ ప్రశ్న కొత్త రేవుల ఏర్పాటుకు సంబంధించింది. This question pertains to new ports. This is not relevant. I have already allowed you to ask about Kakinada.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- కాకినాడ పోర్టుకు శంకుస్థాపన చేసిన తరువాత భయపడవలసిన అవసరం ఏమి ఉంది?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి :- భయపడవలసిన అవసరం లేదు. కాకినాడ రేవును కూడా 133.58 కోట్ల రూపాయలు ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వారిని అడగడం జరిగింది. ఈ మధ్యనే అంటే 6-5-90న ఎగ్రిమెంట్ కూడా జరిగిందని మనవి చేస్తున్నాను.

పారిశ్రామిక లైసెన్సులను మంజూరు చేయుటకు గ్రామ పంచాయతులకు అధికారములు

87-

* 1057 - శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల) : - పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) పారిశ్రామిక లైసెన్సులను మంజూరు చేయు మరియు భవనాల ప్లానులను అనుమతించు అధికారాలను సంబంధిత పట్టణాభివృద్ధి సంస్థల నుండి తీసివేసి గ్రామ పంచాయతులకు, పురపాలక సంఘాలకు తిరిగి అప్పగించుటకు ప్రభుత్వానికేదైనా ప్రతిపాదన గలదా;

(ఆ) ప్రస్తుత మా విషయం ఏ దశలో నున్నది;

(ఇ) లేనిచో, ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఇప్పుడు పరిశీలించెదరా?

పంచాయతీరాజ్, మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి (శ్రీ యం. నరసింహారెడ్డి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) కొన్ని గ్రామ పంచాయతీల నుంచి ప్రభుత్వానికి విన్నపాలు అందాయి. అవి పరిశీలనలో వున్నాయి.

శ్రీ జి. వెంకటరెడ్డి :- లైసెన్సులు ఇవ్వకపోవడం వల్ల చాలా మంది చిన్న రైతులు ఇబ్బంది పడుతున్నారు. చాలా సంవత్సరాలు పడుతున్నది. కాబట్టి హుడా నుంచి మునిసిపాలిటీలకు పంచాయతీలకు లైసెన్సులు ఇప్పించే అధికారం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ యం. నరసింహారెడ్డి :- అధ్యక్షా, ఇండస్ట్రియల్ లైసెన్సులు ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ ఇస్తుంది. ఇండస్ట్రీస్ లైసెన్స్ గ్రామ పంచాయతీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ ఇవ్వవు. పాత బిల్డింగ్స్ సాంక్షన్స్ గాని లేఔట్ సాంక్షన్స్ గాని గ్రామ పంచాయతీలు గాని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ గాని ఇస్తాయి. ఇండస్ట్రియల్‌గా గాని, రెసిడెన్సియల్‌గా గాని ఒక సిస్టమెటిక్‌గా డెవలప్ కావడానికి, అలాగే రోడ్స్ విడ్త్ యూనిఫామ్‌గా పెట్టడానికి అవసరాలను బట్టి కొన్ని గ్రామాలను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ క్రిందికి తీసుకురావడం జరిగింది. అర్బన్ ఎగ్లామరేషన్ క్రిందికి వచ్చే ప్రాంతాలను ఈ విధంగా తీసుకురావడం జరిగింది. అక్కడ లేఔట్స్ సిస్టమేటిక్‌గా వుండాలన్న ఉద్దేశంతో గ్రామ పంచాతీల అధికారాలను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు అప్పజెప్పారు. అయితే ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ కూడా గ్రామపంచాయతీలకు ఎగ్జిక్యూటివ్ అథారిటీగా పనిచేస్తున్నాయి. ఎలాంటి సమస్యలు వున్నా వాటిని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ద్వారా తీర్చడానికి ప్రయత్నం జరుగుతోంది. ఇప్పుడు మనం ప్రస్థావించేది పట్టణానికి దగ్గరలో నున్న గ్రామాల విషయం కాదు. కొన్ని దూరపు గ్రామాలను కూడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో కలపడం జరిగింది. దూరంగా వున్న గ్రామ పంచాయతీల వారు ప్రతి ఇంటికి పర్మిషన్ తీసుకొనడానికి గాని, ఇండస్ట్రియల్ ప్లాన్స్‌కు పర్మిషన్ తీసుకోవడానికి గాని ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వానికి తెలియజేశారు. ఆ పవర్స్‌ను మళ్లీ వారికి ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) :- అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోకి వచ్చే గ్రామాలలో ఇళ్లను కట్టుకొనేందుకు పర్మిషన్ ఇవ్వడం లేదు. అయితే పంచాయతీలకు అధికారం ఇస్తామని గతంలో ప్రభుత్వం చెప్పింది. నిబంధనల ప్రకారమే లేఔట్లు మంజూరు చేసే అధికారం గ్రామ పంచాయతీలకు ఇవ్వకపోవడం శోచనీయం. ఇప్పటికైనా గ్రామ పంచాయతీలకు ఆ అధికారం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ యం. నరసింహారెడ్డి :- చాలా దూరంలో ఉండి అర్బన్ ఎగ్జామరేషన్‌లోకి తేబడిన గ్రామాలు ఏవైతే వున్నాయో వాటి విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని చెప్పాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- గత అసెంబ్లీలో కూడా చెప్పారు. చెప్పిన మాట కూడ నిలుపుకోకపోతే ఎట్లా? ఇంకా ఎప్పుడు?

ఆర్.టి.సి. బస్సుల భీమా

88-

* 2360 - శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :- ఆర్థిక రవాణా శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రోడ్డు రవాణా సంస్థ బస్సులు భీమా చేయబడినవా; అయినచో, ఆ భీమా పథకంలో చేర్చబడిన ప్రమాణం లెట్టివి

(ఆ) తీవ్రవాదులు ఆందోళనకారులచే బస్సులకు కల్గు నష్టము కూడా ఈ భీమాలో చేరియున్నదా;

విద్యుచ్ఛక్తి, రవాణా శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :- (అ) లేదండి. భీమా చెల్లింపు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వాహనాలను మినహాయించడమయింది.

(ఆ) (ఇ) (ఈ) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, ఏ కారణాల వల్ల ఈ వాహనాలను మినహాయించడమైనది? సాధారణంగా రోడ్డు రవాణా సంస్థ వారి బస్సులు ఎక్కువ సంఖ్యలో వుండడం వల్ల భీమా చేస్తే నష్టం అనే దృష్టితో మొదటి రోజులలో ఊహించినట్టు మేము వింటున్నాం. కాని ఇటీవలి కాలంలో తీవ్రవాదుల వల్ల గాని, ఇతర ఆందోళనల వల్ల కాని అనేక రకాలుగా నష్టం జరుగుతున్నది. ఇది మొత్తంగా చూసినప్పుడు ఈ వాహనాలను భీమా సంస్థ క్రిందికి తీసుకురావడం అవసరం అవుతుందా లేక ఇదే విధంగా ఉండడం బాగుంటుందా? అన్న విషయంలో ప్రభుత్వ అంచనా ఏమిటి? దీనిని అంకెలతో చెపుతారా?

శ్రీ కె. రోశయ్య :- 'అధ్యక్షా' వారు చెప్పిన మాట వాస్తవమే. మొట్టమొదట ప్రీమియం ఎమౌంట్ చాలా ఎక్కువగా వుంటుంది మనకు వచ్చే నష్టం కంటే అనే భావంతో అలా చేయడం జరిగింది. ఇప్పటి వరకు కూడా మనం ఈ నష్టాలను భర్తీచేసే నిమిత్తం ఇన్సూరెన్సు కంపెనీ వారికి ప్రీమియం చెల్లించకుండా మన కార్పొరేషన్ ఆక్టులోని సెక్షన్ 10 (2) క్రింద ఇన్స్యూరెన్స్ (వెహికల్స్ అండ్ ప్రాపర్టీస్ ఫండ్) అనే పేరుతో ప్రత్యేకంగా ఒక దానిని క్రియేట్ చేసుకొని వస్తున్న నష్టాన్ని ఆ ఫండ్‌కు మనం జమచేస్తున్న ఖాతా నుంచి ఖర్చు వ్రాసుకుంటూ వస్తున్నాము. 1984-85లో అప్పుడు వచ్చిన ఇన్‌కంను దృష్టిలో పెట్టుకొని 10 లక్షల 80 వేల రూపాయలు ఈ ఫండ్ ఖాతాలో జమచేయడం జరిగింది. కాని ఆ సంవత్సరం నష్టం క్రింద రైటాఫ్ చేసిన ఎమౌంట్ 9 లక్షల 74 వేల రూపాయలు. అట్లాగే 1985-86లో 12 లక్షల 80 వేల రూపాయలు ఈ ఫండ్‌లో జమచేశాము. కాని ఖర్చు 15 లక్షల 47 వేల రూపాయలు అయింది. అట్లాగే 1986-87లో 12.48 లక్షలు జమచేశాము. ఖర్చు 15.5 లక్షలు అయింది. 1987-88లో 24 లక్షల 52 వేల పైచిలుకు జమచేశాము. ఖర్చు 23 లక్షల 89 వేలు అయింది. 1988-89లో డామేజెస్ పెరుగుతున్నాయన్న భావంతో, ఫ్లీట్ స్ట్రెంత్ కూడా పెరిగింది కాబట్టి మూడు కోట్లు జమ చేశాము. కాని ఖర్చు 149 లక్షల 37 వేలు అయింది. అట్లాగే 1989-90 వచ్చేసరికి మూడు కోట్లు జమచేయడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు దానిలో వ్రాయవలసిన నష్టం ఖర్చు 3 కోట్ల 48 లక్షల 39 వేల రూపాయలు అయింది. ఈ రకంగా ఖర్చు జరిగింది. అయితే ఇన్స్యూరెన్స్ చెల్లించవలసి వస్తే సుమారు 7 కోట్లు చెల్లించవలసివస్తుంది. అంటే డామేజెస్ ద్వారా అయ్యే నష్టం కంటే ఇన్స్యూరెన్స్ చెల్లించేది ఎక్కువ అవుతుంది. ఆర్.టి.సి.కి నష్టదాయకమవుతుంది. అదే సమయంలో మేము కేవలం చూస్తూ ఊరుకోవడం కాకుండా ప్రతి సంవత్సరం దీనికోసం ఒక ప్రత్యేకమైన ఖాతాను తెరచి ఆ ఖాతాకు డబ్బు జమచేసి ఖర్చు చేస్తున్నాము. పోతే ఈ సంవత్సరానికి సంబంధించినంత వరకు అంటే 1990-91కి సంబంధించి సెప్టెంబరు ఆఖరు వరకు వివిధ ఎజిటేషన్ల వల్ల వచ్చే ఎస్టిమేటెడ్ లాస్ 1.90 కోట్లు.

9-30 ఉ॥ శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, కార్పొరేషన్ వారే ఇన్స్యూరెన్స్ ఫండ్ ఒకటి క్రియేటు చేయడం మంచి ప్రయత్నం. శుభసూచకం. కానీ దీనికి కంట్రిబ్యూట్ చేసే

ఏజన్సీలేమిటి? కేవలం ఆర్.టి.సి.యేనా? మన ప్రభుత్వం కాని ఇంకా ఇతర సంస్థల నుంచి కానీ తీసుకుని స్ట్రెంగ్తెన్ చేసే ఆలోచన చేస్తారా?

శ్రీ కె. రోశయ్య :- ఇది కేవలం ఆర్.టి.సి. బస్సుల ప్రయోజనం కోసమే ఉద్దేశించబడింది. ఆ చట్టంలోగల ప్రావిజన్ ప్రకారం ఉంది. మనం ఇంత వరకూ కూడా జమ చేస్తున్న డబ్బు ఆర్.టి.సి. జమ చేయడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :- దీనిని స్ట్రెంగ్తెన్ చేయడానికి ఇతర ప్రయత్నాలు ఉన్నాయా? లేకపోతే ఆలోచిస్తారా?

శ్రీ కె. రోశయ్య :- ప్రస్తుతం లేవు. కానీ ఏమయినా ఆలోచిస్తాము.

EXPLOITATION OF TRIBAL WOMEN

89 –

***2511 - Q - Sarvasri Baddam Bal Reddy, R. Ravindranath Reddy (Alampur), V. Jayapal (Parkal) and Ch. Vidyasagar Rao (Metpalli) :– Will the Minister for Tribal Welfare be please to state :**

(a) whether the Government propose to create a machinery to provide instant justice to tribal women being exploited by non-tribal men, who live with them beget children and avoid maintenance treating them as concubines; and

(b) whether the Government are aware of the fact that there are scores of such cases of exploited women in Rampachodavaram in East Godavari District some of which are pending in the High Court for awarding maintenance to dependent children?

Minister for Tribal Welfare (Sri K. Bheem Rao) : - a) No Sir.

b) Maintenance cases under the provisions of Cr. P.C. are tried by the Court of Sub-divisional Magistrate for Rampachodavaram Division. In Rampachodavaram Division 48 cases for maintenance under provisions of Cr. P.C. have been filed. Out of these, 22 cases are filed by tribals and the remaining 26 are filed by non-tribals. One revision petition is pending before the Hon'ble High Court.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- ఇప్పుడు గిరిజన మహిళల జీవితంలో, ఎవరయితే గడిపిన గిరిజనేతరులున్నారో, వారు వారి యొక్క అక్రమ సంపాదనలతో, గిరిజనుల ఆస్తులను దోచుకుని, వారి భూములను ఆక్రమించుకుని, వారితో సంసారం చేసి, పిల్లలు పుట్టిన తరువాత వారిని వెళ్లగొట్టడం జరుగుతోంది. ఎస్.టి., ఎస్.సి.లకు ప్రత్యేకంగా మొబైల్ కోర్టులున్నాయి.

ఆ కోర్టుల ద్వారా వీరికి న్యాయం జరగదా? అవి ఇక్కడ వర్తించవా? వాటి ద్వారా సత్వరంగా పరిష్కారం చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? ఆ విషయం చెప్పలేదు. 'లేదు' అన్నారు. ఎందుకు? మొబైల్ కోర్టులు లేవా? లేకపోతే కోర్టులు పెట్టే ఆలోచన ఉందా? ఈ అన్యాయానికి గురి అయిన స్త్రీలకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ఏమయినా ఆలోచన చేస్తుందా? ఈ స్త్రీలకు కలిగిన పిల్లలు అనాధలు అవుతున్నారు. వారు బజారున పడితే, అటువంటి వారికి పునరావాసం కానీ, అనాథ శరణాయాలలో చేర్పించడం, వారి హక్కు గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? 22 కేసులు గిరిజనులు, 26 కేసులు గిరిజనేతరులు పెట్టారన్నారు. గిరిజనేతరులు పెట్టిన కేసులు గిరిజనుల మీదా? గిరిజనేతరుల మీదా? మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ కె. భీంరావు :- ఇటువంటి కేసులు చాలా ఉన్నాయి. గవర్నమెంటు ఆల్రెడీ డెసిషన్ తీసుకుంది. 9 మొబైల్ కోర్టులు ఆల్రెడీ శాంక్షన్ చేయబడ్డాయి. ఈ కేసులు ఇంతవరకూ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు డీల్ చేస్తూండేవారు. వారికి ఎక్కువ పని ఉంటున్నందు వల్ల, చేయలేరు అని మొబైల్ కోర్టును గవర్నమెంటు శాంక్షన్ చేసింది. త్వరలో అవి స్టార్ట్ అవుతున్నాయి. మెయిన్‌టెనెన్స్ గురించి ఆల్రెడీ ప్రొసీజర్ ఉంది. వారికి మెయిన్‌టెనెన్స్ కోర్టులు శాంక్షన్ చేస్తాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. రాజేశ్వర రావు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పేర్లున్న వారికే అవకాశం ఇచ్చేందుకు సమయం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- 22 కేసులు గిరిజనులు ఫైల్ చేశారని అన్నారు. అవి గిరిజన స్త్రీల మీద చేశారా? గిరిజనేతరుల మీద చేశారా అంటే చెప్పలేదు. లేక వారి భర్తలు గిరిజనులేనా? స్పష్టంగా చెప్పాలి. ఇది రెలవెంట్. సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ డీల్ చేస్తున్నారన్నారు. ఇది న్యూ సి.ఆర్.పి.సి. ఇది షెడ్యూల్ ఏరియాలకు ఎక్స్‌టెండ్ చెయ్యలేదు. వైట్ కాలర్డ్ మాత్రమే ఆ బెనిఫిట్ పొందుతున్నారు. షెడ్యూల్ ఏరియాలలో లేదు. కనుక న్యూ సి.ఆర్.పి.సి.ని ఎక్స్‌టెండ్ చేయాలి. లేదా సవరణ చేసి వెంటనే గిరిజన స్త్రీలకు భరనం ఇప్పించే ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. భీంరావు :- రంపచోడవరం ఏజెన్సీ ఏరియాలో టోటల్‌గా 48 కేసులు ఫైల్ అయినాయి. వాటిలో 22 కేసులు ట్రయిబల్స్, 26 కేసులు నాన్ ట్రయిబల్స్ ఫైల్ చేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- 22 కేసులు ట్రయిబల్ వుమెన్ ఫైలు చేశారన్నారు. ఎవరికి వ్యతిరేకంగా చేశారు? ట్రయిబల్స్‌కు వ్యతిరేకంగావా? నాన్‌ట్రయిబల్స్‌కు వ్యతిరేకంగావా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఎక్యూస్డ్ ఎవరో పర్టిక్యులర్స్ ఉన్నాయా?

శ్రీ.కె. భీంరావు :- టోటల్ కేసెస్ 48, ట్రయబల్స్ వేసినవి 22.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వివరాలు ఉంటే ఇవ్వండి లేదా లేవని చెప్పండి.

శ్రీ కె. భీంరావు :- చెబుతాను అధ్యక్షా. కన్ఫ్యూజ్ చెయ్యకండి.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :- ట్రయిబల్స్ విషయంలో అధికారులు కూడా సరైన సమాచారం అందించడం లేదు. ఇది చాలా సీరియస్ మేటర్. వారు ఎక్స్‌ప్లాయిట్ చేయబడుతున్నారు. ఎక్స్‌ప్లాయిటేషన్‌ని మనం కంట్రోల్ చెయ్యలేకపోతున్నాము. చాలా మంది నాన్ ట్రయిబల్స్, ట్రయిబల్ వుమెన్‌ని వివాహం చేసుకుని, ఆ తరువాత సినిమా థియేటర్స్ నిర్మించుకుంటున్నారు. ఫ్యాక్టరీలను నిర్మించుకుంటున్నారు. నాకు సమాధానం ఇప్పించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- నాకు అవకాశం కావాలి అధ్యక్షా. ఈ ప్రశ్న ఏమిటండీ? 'ఉంపుడుగత్తెలు' అంటే అర్థం ఏమిటండీ? సమాధానం కావాలి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- రూల్స్‌కి, విధానాలకు భిన్నంగా అడిగితే ఎట్లా? దయచేసి కూర్చోండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- మహిళలకు అన్యాయం జరుగుతోంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అయితే మీరెందుకు ప్రశ్న వేయలేదు? వారు అడిగేది కూడా మహిళల సంగతే. ఆయన వేసిన ప్రశ్నకు ఆయనకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- 'ఉంపుడుగత్తెలు' అంటే ఏమిటో సమాధానం చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- 22 మంది ట్రయిబల్ మహిళల తరపున కేసు వేశారు. అవతల ఎక్యూస్డ్ ఎవరు? ట్రయిబల్సా, నాన్ ట్రయిబల్సా అని అడుగుతున్నారు. వివరాలుంటే చెప్పండి. లేదా లేదు అని చెప్పండి.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి :- అధ్యక్షా, ఇది మహిళల సమస్య. మహిళలకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- క్వశ్చన్ అవర్ గంటలో పూర్తి చెయ్యమని గంట కాగానే క్లోజ్ చేయమని బి.ఎ.సి.లో మీరే అన్నారు. ఇప్పుడు మీరే అడ్డుపడుతున్నారు. ప్రతిదానికి ఏదో ఇంపార్టెన్స్ ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

ఆల్‌రైట్ సీతారామమ్మగారూ, ఏమిటమ్మా మీ ప్రశ్న? అడగండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- 'ఉంపుడుగత్తెలు' అంటే ఏమిటుంది? ఈ ప్రశ్న ఏమిటి? సమాధానం చెప్పమనండి.

శ్రీ చి. బాలిరెడ్డి :- అధికారులు కూడా లేరు. గిరిజనుల మీద అత్యాచారాలు జరిగితే ఎట్లా? మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. మంత్రిగారితో చెప్పిస్తాను. సీతారామమ్మ గారూ, మీ ప్రశ్న ఏమిటో అర్థం కాలేదు. చెప్పండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- నా ప్రశ్న కాకపోయినా, అదిగే హక్కు నాకు ఉంది. తెలుగుదేశం పార్టీ మహిళలకు మైకు ఇవ్వరాదని చెప్పారు కదా? మా పార్టీకి మైకు ఇవ్వరు కదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అది అనవసరం. అసత్య ఆరోపణ. అదగదలచుకుంటే ప్రశ్న అడగండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- బుద్ధ విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్‌లో పడేశారు. మమ్మల్ని ఇక్కడ ఈ మూల పడేశారు. అంతకు మించి ఏమీ చేయడం లేదు ఇక్కడ. 'ఉంపుడుగత్తెలు' అంటే ఏమిటి? మంత్రిగారిని సమాధానం అడుగుతున్నాను. వారు ఎట్లా ఉంటారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- ఆ ప్రశ్న మేము వేశాము కనుక మమ్మల్ని చెప్పమంటే చెబుతాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ప్రశ్న వేసింది మంత్రిగారు కాదు. బి.జె.పి. సభ్యులు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- 22 కేసుల గురించి మంత్రిగారిని చెప్పమనండి.

9.40 ఉ॥ శ్రీమతి ఇ. సీతారామమ్మ:- నాకు సమాధానం చెప్పమనండి. వాళ్ల బిడ్డలను వాళ్లనూ గాలిలో వదిలేసారా? ఈ 'ఉంపుడుగత్తెలు' అనే సమాధానం ఇచ్చిన దానికి....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సీతారామమ్మ గారూ ఈ ప్రశ్న రెలవెంటు కాదు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- స్వతంత్రం వచ్చి 45 సంవత్సరాలు అయిన తరువాత కూడ మహిళలను 'ఉంపుడు కత్తె' అనే ప్రశ్న వేసిన దానికి సమాధానం మీరే చెప్పాలి. వేసిన వాళ్లు ఎవరయినా కానీ సమాధానం మీరే చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నన్ను అడిగితే ఎట్లా?

శ్రీమతి ఇ. సీతారామమ్మ :- 54 మంది శాసనసభ్యులను సస్పెండు చేసే హక్కు మీకు ఉంది. కాబట్టి 'ఉంపుడు కత్తెలు' అన్నదానికి అర్థం కూడా మీరే చెప్పాలి. 54 మందిని ఏకగ్రీవంగా మీరు ఎందుకు సస్పెండు చేసారు? మేము చేసిన తప్పు ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నో మైక్ టు సీతారావమ్మ గారు. సంబంధం లేని విషయం. సబబయిన విషయం మాట్లాడడం నేర్చుకోండి. ఎప్పుడు పడితే అప్పుడు ఏది పడితే అది మాట్లాడితే ఎట్లా అమ్మా? 54 మందిని నస్పెండు చేసిన దానికీ ఈ ప్రశ్నకూ ఏ మాత్రం సంబంధం లేదు. అసందర్భమయిన విషయాలు లేవనెత్తి అనవసరమయిన అల్లర్లకు దారి తీయకండి. ఈ ఒక్కసారే కాదు మీరు అనేకసార్లు ఇలాగే చేస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- న్యూ సి.ఆర్.పి.సి. ది ఒకటి తరువాత 22 మంది మీద కేసులున్నాయి. వారు ట్రైబల్సా, నాన్ ట్రైబల్సా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మినిస్టరు గారూ విద్యాసాగర రావు గారు అడిగిన దానిలో రెండు కంప్లీట్ కాని అన్సర్స్ ఉన్నాయి. 2 మంది గిరిజన మహిళల మీద....

శ్రీ కె. భీంరావు :- సభ్యులు నన్ను చెప్పనిస్తే ఐ విల్ ఎక్స్‌ప్లెయిన్ ఎవిరిథింగ్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- 22 మంది గిరిజన మహిళల మీద కేసులు దాఖలు చేసామన్నారు. అది ఎవరి మీద? అది గిరిజనుల మీద ఉన్నదా? ఉన్నత వర్గాల వాం మీద ఉన్నదా? ఈ మహిళల మెయిన్‌టెనెన్సు ఉన్న సి.ఆర్.పి.సి. ఏజెన్సీ ఏరియాలకు అప్లయి కాదు కాబట్టి మెయిన్‌టెనెన్సు ప్రొవైడు చేసే దానికి అవసరం అయిన ఆ చట్టాన్ని ఏజెన్సీ ఏరియాకు కూడా వర్తించేలా చేస్తారా? అని అడుగుతున్నారు.

శ్రీ కె. భీంరావు :- మొత్తం రంపచోడవరం ఏజెన్సీ ఏరియాకు There are 48 cases. Out of 48 cases, 22 cases have been filed by tribal petitioners and 26 cases by the non-tribal petitioners. Out of them, in 12 cases there are tribal respondents and in 36 cases there are non-tribal respondents. Out of that 46 cases have been disposed off and two cases are pending. One case is pending with the District Judge, Rajahmundry and one is Pending with the High Court. In 17 Cases maintanance has already been granted. తరువాత 29 కేసెస్ డిస్‌మిస్ అయ్యాయి. 13 కేసులు కాంప్రమైజ్ మీద సెటిల్ అయ్యాయి.

Sri CH. Vidyasagar Rao :– Is the Government prepared to take steps to extend the new Cr.P.C. to that area?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మినిస్టర్ గారూ కొత్త సి.ఆర్.పి.సి.లో ఉన్న ప్రొవిజన్స్ ఏజెన్సీ ఏరియాలకు అప్లయి కాదు. అది అప్లయి చేస్తారా అని అడుగుతున్నారు. చేయడానికి వీలుంటే మెయిన్‌టెనెన్సు అధికంగా ఇవ్వడానికి వీలుంటుంది.

శ్రీ కె. భీంరావు :- అది ఎగ్జామిన్ చేస్తాను సర్.

శ్రీ ఎం. ఓంకార్ :- ఉప ప్రశ్న కాదు సర్. సీతారామమ్మ గారు కానీ ఎవరి ఆందోళన కానీ గమనించి ఇక నుంచీ భాషలో 'ఉంపుడు కత్తె' అన్న మాట వ్రాతలో కానీ వాడుకలో కానీ ఆ భాష రాకుండా చూడండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నోటెడ్.

వ్యవసాయ కార్మికుల కూలీలు

90 -

2348 - శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల) : కార్మిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) రాష్ట్రంలోని యితర ప్రాంతాలతో పోల్చినచో, రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ కార్మికులకిచ్చే కూలీలు తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా?

(ఆ) రంగారెడ్డి జిల్లాలో, ప్రస్తుతం, ఎందరు కార్మికులు వ్యవసాయపు పనులు చేయుచున్నారు?

(ఇ) కనీస కూలీల నిమిత్తం సదరు జిల్లా ఎన్ని విభాగాలుగా రూపొందించబడినది?

(ఈ) రంగారెడ్డి జిల్లాలోని వ్యవసాయ కార్మికులకు న్యాయమైన కూలీలు లభింపచేయుటకు తీసికున్న చర్యలెవ్వి?

కార్మిక శాఖ మంత్రి (శ్రీ జె. చిత్తరంజన్‌దాస్) :- (అ) లేదండి.

(ఆ) రంగారెడ్డి జిల్లాలో సుమారు 4 లక్షల 24 వేల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారు.

(ఇ) సాగునీటి సౌకర్యం, పంట దిగుబడి, వ్యవసాయ అవసరాల ధరలు మొదలగు వాటి ఆధారంగా రాష్ట్రాన్ని మూడు జోనులుగా విభజించడమయింది. రంగారెడ్డి జిల్లాలో 34 మండలాలు ఉన్నాయి. అందులో 15 మండలాలు రెండవ జోనులను, 19 మండలాలు మూడవ జోనులోను వున్నాయి. 1వ జోనులో ఒక మండలం ఏది లేదు. ఆయా జోనులకు నిర్ణయించిన వేతనాలను ఆ మండలాలలో చెల్లిస్తున్నారు.

(ఈ) కనీస వేతనాల చట్టం క్రింద ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ణయించే కనీస వేతనాలను కార్మికులకు చెల్లించేటట్లు చూసే పనిని కార్మిక శాఖకు అప్పగించడం జరిగింది.

శ్రీ బి. జనార్ధన్ :- మంత్రిగారు రంగారెడ్డి జిల్లాకు లేదని చెప్పడం జరిగింది. కానీ ఇది వాస్తవానికి విరుద్ధం. కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో కూలీ రేట్లు చూసినట్లయితే ఇక్కడ కూలి రేటు చాలా తక్కువ. దయచేసి మంత్రిగారు ఇప్పటికయినా గానీ పరిశీలన చేసి కఠిన చర్యలు తీసుకుంటారా? కార్మికులకు రు. 12 నుంచీ 15లు ఇస్తున్నారు. కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో రు. 15 నుంచీ 20 వరకూ, 30 లు కూడా ఇవ్వడం జరుగుతోంది. ఇప్పటికయినా కానీ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటారా? ఇక్కడి కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధ్యక్షా ఇంకో విషయం - ప్రస్తుతానికి రంగారెడ్డి జిల్లాలో ఆడవాళ్లకూ, మగవాళ్లకు ఎంతెంత కూలీ ఇస్తున్నారు.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ :- చట్ట ప్రకారంగా ఎంతెంత అన్నది గజెట్ నోటిఫికేషన్‌లో వచ్చింది. క్యాటగిరీస్‌ను బట్టి, జోన్స్‌ను బట్టి ఆల్‌రెడీ ఒక వేతనం నిర్ణయించబడింది. దాని

ప్రకారం ఇస్తున్నాము. అదంతా చదవాలంటే చాలా పెద్దగా ఉంది. నిర్ణయించిన దాని ప్రకారం ఇస్తున్నాము కనుక ఎక్కడా కూడా తక్కువ ఇచ్చే ప్రసక్తి లేదు.

శ్రీ వి. జనార్ధన్ :- అధ్యక్షా, తెలంగాణా జిల్లా అని కాకుండా అన్ని జిల్లాలకు సమానంగా వేతనం ఉండాలి. క్యాటగిరీస్‌ని బట్టి విభజించడం మంచిది కాదు. సమాన పనికి సమాన వేతనం అని చట్టాలలో ఉంది. సమాన పని చేసినప్పుడు సమాన కూలీ కట్టి ఇవ్వాలి. రంగారెడ్డి జిల్లాలో చూసినట్లయితే రు. 10 ల కూలీ ఉంది. అదే కరీంనగర్, అదిలాబాద్‌లలో రు. 15 నుంచీ 20 వరకూ ఇస్తున్నారు. వ్యత్యాసం చాలా ఉంది. ప్రస్తుతానికి రంగారెడ్డి జిల్లాలో ఆడవాళ్లకూ, మగవాళ్లకూ ఎంత వేతనం ఇస్తున్నారు?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ :- నేను మొదటే చెప్పాను. ఈ కనీన వేతనాలు వ్యవసాయ కూలీలకు జోన్స్‌ను బట్టి నిర్ణయించబడింది. మూడు జోన్స్‌లలో రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సౌకర్యాన్ని బట్టి, పంట దిగుబడిని బట్టి, వేసే అవసరాలను బట్టి ధర నిర్ణయించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా గురించి వారు చెప్పారు. మొదటి జోన్‌లో మొదటే చెప్పాను. ప్లయింగ్, త్రాషింగ్, సొయింగ్, ట్రాన్స్‌ప్లాంటింగ్, హార్వెస్టింగ్, వీడింగ్ ఎసీ అదర్ లైట్ ఆపరేషన్స్ వీటికి అన్నిటికీ కూడా ఒక్కొక్క ధర నిర్ణయించడం జరిగింది. చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. కాబట్టి మీకు ఆ నోటిఫికేషన్ సప్లయి చేస్తాను చూసుకోండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఒక సలహా ఇస్తాను. ఇప్పటికే మనం క్వశ్చన్ అవర్ దాటిపోయాము. లేబర్ చార్జెస్‌కు సంబంధించి చాలా వివరాలు ఉన్నాయి. చాలా మంది సభ్యులకు ఇంటరెస్టు ఉంది. మీరు ఎవరయినా నోటీసు ఇస్తే 1/2 గంట డిస్కషన్‌కు ఎలా చేస్తాను. దటీజ్ ప్రాపర్.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (భైరతాబాద్) :- ఈ సెషన్‌లో రాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఈ సెషన్‌లోనే వచ్చేట్లు చేస్తాను.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ :- ఇదేమిటి అధ్యక్షా? లేబర్ సాలరీస్‌కు సంబంధించి మా వద్ద సమాచారం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- లేబర్ శాలరీస్‌కు సంబంధించి మీ వద్ద సమాధానం లేదని కాదు. లోటు ఉందని కాదు. ఇప్పటికే సమయం దాటిపోయాము. ఇంటరెస్టింగ్ సబ్జక్టు. చాలా మంది సభ్యులు ప్రశ్నలు వేయడానికి ఉత్సాహంగా ఉన్నారు కనుక సభ్యులు నోటీసు ఇస్తే హాఫ్-ఏన్ అవర్ డిస్కషన్‌కు కన్సిడర్ చేస్తాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- ఒక్క రంగారెడ్డి డిస్ట్రిక్టు అని కాకుండా స్టేట్‌వైడ్ డిస్కషన్‌కు ఎలా చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మొత్తం స్టేట్‌కు సంబంధించి తీసుకుందాము. తరువాత ఇప్పుడు మనం జీరో అవర్‌లోకి వెళ్లబోయే ముందు రోశయ్య గారు ఒక స్టేట్‌మెంట్ చేస్తారు.

ఆర్థిక మంత్రి ప్రకటన

సంక్షోభంలో డీసెలు ఆయిలు, ఎ.పి.యస్.ఆర్.టి.సి.పై దాని ప్రభావము

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, మామూలుగా నేను తెలుగులోనే స్టేట్‌మెంట్ చేయడానికి ఇష్టపడతాను. వాకు అలవాటు కూడా. ప్రప్రథమంగా ఇలా జరుగుతున్నందుకు సభ్యులను క్షమించవలసినదిగా కోరుతున్నాను. ఇంగ్లీషులోనే వచ్చింది. ట్రాన్స్‌లేట్ చేయడానికి వ్యవధి లేక ఇంగ్లీషులో స్టేట్‌మెంట్ చేయవలసి వచ్చింది. ఆ కాపీలు సభ్యులకు కూడా అందజేస్తున్నాము.

Sri K. Rosaiah : –Sir Due to International oil crisis and problems in the Gulf, the Government of India decided to control the demand for petroleum products. The Government of India has issued orders reducing the supply of HSD Oil to the State Transport Undertakings effetive from 1st July, 1990. The reduction in supply is to the tune of 10% over the last year's consumption from 1st July, 1990 to 31 March, 1991. Hence, the extra consumption from July to September 1990 will have to be adjusted against the supplies from October 1990 to March, 1991. Normally, the Corporation augments operation by about 9% compared to the previous year. During this year, there has been nationalisation and introduction of new routes to the extent of 5%. The Corporation planned operation of 152 Crores of KMs during 1990-91. It has operated 36 Crores of KMs during April to June '90. Hence, the Corporation is required to operate 116 Crores of KMs between July '90 to March '91. For this operation the Corporation requires about 2.50 lakhs kilo litres. Against this requirement the Indian Oil Corporation is prepared to supply only 1.78 lakhs kilo litres. The quota of 1.78 lakhs kilo litres fixed from 1st July, 1990 was communicated to the Corporation only on 17th September, 1990. Hence, the reduced quota from July to September '90 will have to be effected during October '90 to March 91 since normal operation took place during July to September '90. Hence, unless the Corporation reduces the demand by about 30% during October 1990 to March, 1991, it will not be in a position to restrict its drawal of HSD Oil to the limit of 1.78 lakhs kilolitres fixed for the Corporation between July 1990 to March 1991.

The Corporation has been achieving the highest level in the diesel conservation in the Country from the amongst the Sate Transport Undertakings. It has won the Petroleum Conservation Research Association's awards for the highest level of KMPL and the best improvement awards continuously during the last 7 years. The Corporation's average KMPL of 4.90 including city operations is the best in the Country. Hence, there is very

limited scope to further improve HSD Oil conservation and operate extra KMs from the saved diesel as far as APSRTC is concerned.

Instead of reducing the operation uniformly by about 30% for the entire period from October 1990 to March 1991, it was decided to have a higher reduction of about 35% during the present slack season upto December, 1990 and a reduction of about 18% during the peak period from 1 January 1991 to 31 March, 1991.

Hence, against the existing average of about 40 lakhs KMs operated daily, the Corporation will be operating about 26 lakhs KMs per day from 1st October, 1990 to 31 December 1990 and about 34 lakhs KMs per day during the period 1 January, 1991 to 31 March 1991. In order to reduce the inconvenience to the passengers, reduction in operation is planned in high frequency routes where more than 3 or 4 buses operate on the same route or the routes parallel to Railways, special operations, late-night operations and long distance operations. There will be no augmentation of services and no new routes will be introduced during this period. The Managers have been instructed to cut down some of the un-remunerative operations. However, no village route with single bus operation will be curtailed.

Keeping in view the Railway operations, higher reduction of KMs is planned for Satavahana, Vikramasimha and Raja Raja Narendra Regions of the Corporation.

FACTS AND FIGURES OF FUEL CRISIS IN APSRTC

The facts and figures about the plan of operation by each Region during the slack period i.e., October, 1990 to December, 1990 and peak period from January, 1991 to March, 1991 are furnished below :-

Sl. No.	Region	Particulars of KMs to be operated during the period oct. 90 to Dec.90	Particulars of KMs to be operated during the Period Jan. 91 to Mar. 91
		(in lakhs per day)	
1.	Satavahana	4.25	5.70
2.	Raja Raja Narendra	3.10	4.20
3.	Vikramasimha	3.80	5.20
4.	Sri Krishnadevaraya	4.00	5.20

5.	Kakatiya	4.15	5.70
6.	Golconda	3.45	4.70.
7.	Bhagyanagar	2.70	3.00
		25.45	33.70

The information about the supply and consumption of diesel oil (HSD Oil) for the year 1990-91 is detailed below :-

1. Volume of operation 1989-90 : 133.80 Crore KMs.
2. Fuel consumed 1989-90 : 2,75,942 KLs.
3. KMs Planned for 1990-91 : 152 Crores.
4. KMs actually operated between April, 90 to June, 90 36 Crores
5. Expected fuel supply from July 1990 to March 1991 : 1,78, 640 KLs.
6. Fuel already consumed from April '90 to June '90 73, 589 KLs.
7. Fuel already consumed from July to September '90 : 73,291 KLs.
8. Balance fuel avilable for operation during October '90 to March '91 : 1,05,349 KLs.
9. Existing level of operations per day : 38.71 Lakhs KMs.
10. Maximum kilometerage that could be operated with the availble fuel during October '90 to March '91 : 52.89 Crores.
11. Proposed operations during slack season period October '90 to December '90 at 25.45 lakhs KMs per day : 23.41 Crores.
12. Proposed operations during the peak season (Jan. 91 to Mar..91 at 32.76 lakhs KMs per day : 29.48 Crores.
13. Proposed cancellation of KMs due to fuel shortage in the slack season : 13.26 lakhs KMs(35%) per day.
14. Proposed cancellation of KMs due to fuel shorage in peak season : 5.95 Lakhs KMs (15%) per day.

The Hon. 'ble Chief Minister of Andhra Pradesh desires to discuss this issue with the Hon. 'ble Minister for Petroleum & Chemicals and if necessary with the Hon. 'ble Prime Minister during his forth-coming visit to New Delhi in connection with National Development Council Meeting on 11th October, 1990 and seek exemption for APSRTC from the diesel cut.

9.50 శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- నేను డిస్కస్ చేయడం లేదు. ఆర్.టి.సి. బస్ క్రయిసెస్‌లో ఉ॥ పడినందున దుర్మార్గాలు జరుగుచున్నాయి. ప్రజానీకం చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి అందరి అభిప్రాయాలను తీసుకొని, అవసరమయితే ఈ సభలో ఒక తీర్మానాన్ని అయినా పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపవలసిన అవసరం ఎంతయినా వుంది. చర్చకు ఒక గంట కేటాయించి సభ తీర్మానము చేసి పంపితే ముఖ్యమంత్రి గారికి కూడా ఎక్కువ బలం వుంటుంది. ఈవాళ మొత్తం ప్రయివేటు వారికి ఎవరికి పెట్టకుండా ప్రభుత్వ సంస్థలకు పెట్టి, ప్రజలను ఇబ్బంది పెట్టడం ఇదెక్కడి సాంప్రదాయమండీ. నిన్న హెవీగా ఎక్కినందున ఒక కండక్టరు చచ్చాడు. ఇటువంటివి చాలా దుర్మార్గాలు జరుగుచున్నాయి. దీన్ని అత్యవసర విషయంగా పరిగణించి టైం కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- రాఘవరెడ్డి గారు చేసిన సూచన చాలా మంచి సూచన. సభ దీనిపైన ఆందోళన వ్యక్తము చేస్తే, చర్చకు తీసుకొని, ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి వారి అనుమతి తీసుకొని చేస్తే, ఇతోధికంగా బలం వస్తుంది. దానిలో సందేహము లేదు. తప్పకుండా చేస్తాము. మాకు సంబంధించినంత వరకు కార్పొరేషన్ వైపు ఇంతవరకు వీలున్న ప్రయత్నాలన్నీ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వానికి చెప్పాము. మొత్తం కంట్రీలో కన్‌స్యూమ్ అయ్యే డీజెల్‌లో, నేషనలైజ్‌డు ట్రాన్స్‌పోర్టు అండర్‌టేకింగ్స్ అన్నీ కలిపి 20 శాతం మాత్రమే కన్‌స్యూమ్ చేస్తున్నాయి. వాటిని కోత నుండి మినహాయించమని చెప్పాము.

10-00 వారు అంగీకరించలేదు. కనీసం బెస్ట్ కార్పొరేషన్సును అంటే ఆయిల్ యుటిలైజేషనులో ఉ॥ టాప్‌లో వున్న మన కార్పొరేషనును గాని మరో అలాంటివి రెండు మూడు వుంటే, వాటికి అయినా మినహాయింపు ఇవ్వమని అడిగాము. దానికి కూడ అంగీకరించ లేదు. కనుక వారు చెప్పినటు వంటి సలహా ప్రకారము తమరు ఏదైనా టైము కేటాయిస్తే Government will come forward with a resolution and we will adopt it.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- చేద్దాం, అలాగే.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం 10 పర్సంటు ఆయిల్‌లో తగ్గించినట్లు పేపరులో వార్తలు రావడం జరిగింది. మిగతా రాష్ట్రాలలో, కర్నాటకలో గాని తమిళనాడులో గాని వారు ఏమీ కట్ చేసుకోలేదు యిప్పటివరకు. ఆయిల్ తగ్గింది అనే నెపముతో - మిగతా రాష్ట్రాలలో ప్రైవేటు డీలర్సు నుండి తీసుకుంటున్నారు. బంక్స్ నుండి తీసుకోడానికి పర్మిషను యిచ్చారు. ఇప్పుడు 40 టు 50 పర్సంటు కట్ చేశారు బస్సులను కొన్ని డిపోలలో - సింగిల్ రూటు బస్సులను కట్ చేయమని చెప్పారు. కాని సింగిల్ రూటు బస్సులను కూడ కట్ చేశారు. దయచేసి వాటిని రెక్టిఫై చేయమని చెప్పండి. దాదాపు 40 టు 50 పర్సంటు

కట్ చేశారు. ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. మీరు ప్రైవేటు డీలర్సు నుండి తీసుకోడానికి ప్రయత్నం చేయండి. గవర్నమెంటు ఆఫ్ యిండియా పది పర్సంటు కట్ చేశారు. మంత్రిగారు ఏమో ఎక్కువ కట్ చేసినట్లు ఫిగర్సు యిచ్చారు. ఏది వాస్తవమో తెలియడం లేదు. ప్రక్కన వున్న కర్నాటక, తమిళనాడులలో అటువంటిది జరుగలేదు. మన రాష్ట్రములో ఎందుకు చేయవలసి వచ్చిందో చెబితే మంచిది.

శ్రీ కె. రోశయ్య :- దీని మీద చర్చకు అవకాశం లేదు. కాని వారు అడిగిన ఒక పాయింటుకు జవాబు చెబుతాను. పది పర్సంటు అనే మాట కరెక్ట్. కాని విత్ ఎఫెక్ట్ ఫ్రం 1-7-1990. అది గుర్తు పెట్టుకోవాలి. మనకు కమ్యూనికేషను ఎప్పుడు వచ్చింది? 17 సెప్టెంబరు 1990 నాడు. అంటే దాదాపు మూడు మాసాల తరువాత. గత మూడు మాసాలకు కూడ 10 పర్సంటు అన్నారు. రెండవది, 40 టు 50 పర్సంటు అనేది కరక్ట్ కాదు. ఎక్కడైనా సింగిల్ రూటు బస్సులకు కట్ చేసి వుంటే బై మిస్టేక్ - I will get it rectified. రెండవది, ప్రైవేటు బస్సులను తీసుకోమన్నారు. ఇప్పుడు మన కార్పొరేషనుకు రోజుకు యావరేజ్ రెండు కోట్ల ఆదాయం రావలసి వుంటే యీ కట్ యింపాక్ట్ చేయడం వల్ల రోజుకు 60 లక్షల నష్టం రాబోతున్నది. బస్సులు ఐడిల్‌గా వుంటాయి, వాటిలో వుండే క్రూను వుపయోగించుకోకుండా వారి సర్వీసెస్ లేకుండా జీతం యివ్వవలసి వస్తుంది. బహుశః ఆర్.టి.సి. గతములో ఎన్నడూ ఎదుర్కొనటువంటి తీవ్రమైనటువంటి పరిస్థితి ఏర్పడింది.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- మేము చెప్పింది - ప్రైవేటు బంక్‌ల నుండి డీజిల్ కొనడానికి మేనేజ్‌మెంటుకు పర్మిషను యివ్వమన్నాము.

శ్రీ కె. రోశయ్య :- ఆ అవకాశం ఏదైనా వుంటే తప్పకుండా చూద్దాము.

శ్రీ వి. కృష్ణమూర్తి (బందరు) :- అధ్యక్షా, మంత్రి గారిని అడిగే క్లారిఫికేషను ఏమంటే - నా డౌట్ ఏమంటే - జాబ్స్ గురించి ఎస్యూరెన్స్ యివ్వాలని మంత్రిగారు. స్టాఫ్‌ను రిట్రెంచ్ చేస్తామని, క్యాజ్యుల్ ఎంప్లాయిస్‌ను తగ్గిస్తామని రకరకాల స్టేటుమెంట్సు వింటున్నాము. మంత్రిగారు స్టాఫ్‌కు సంబంధించినంత వరకు అందులో కట్ లేదని ఎస్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను. We have got our apprehensions.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఎన్ని చిక్కులు పడి అయినా సరే, రిట్రెంచ్‌మెంటు అనేది మా ఆలోచనలో లేదు. కాని ఫర్థర్ రిక్రూట్‌మెంటు చేయలేకపోతున్నామనే ఆవేదన మాత్రము పడుతున్నాము. జరుగుతున్నటువంటి రిక్రూట్‌మెంటును మొన్నటితోనే ఎక్కడికక్కడ ఆపు జేశాము. There cannot be any scope for further retrenchment. I assure to this House that there will not be any further retrenchment.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ఈ సమస్యను చర్చకు పెట్టండి, ఒకటి రెండు గంటలు టైము కేటాయించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- రిజుల్యూషను చేద్దాము. సంప్రదించి టైము కేటాయించుకుందాము.

శ్రీ పి. కనక సుందర రావు (తాడేపల్లిగూడెం) :- అధ్యక్షా, ఆయిలు కొరత వల్ల బస్సులను ప్రభుత్వం త్రిప్పలేకపోతున్నది. ప్రైవేటు యజమానులకు యిచ్చి ప్రజల యిబ్బందులను ఆదుకోడానికి ప్రయత్నం చేస్తారా? గ్రామాలలో ప్రైవేటు వారికి రూట్సును యిస్తారా? తప్పనిసరిగా యివ్వాలని కోరుతున్నాను. ఆర్.టి.సి. నడపలేనప్పుడు గ్రామాలలో ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య :- ప్రైవేటు వారికి తాత్కాలికంగా యిస్తే యీ సమస్య పరిష్కారం కాదు. కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడి మనకు ప్రయోజనకరంగా వుండే విధంగా, యిబ్బంది లేకుండా సర్దుబాటు చేసుకోవడం ఉత్తమమని ప్రభుత్వం భావిస్తున్నది. అలా గాకుండా ఒకసారి ప్రైవేటు వారిని బస్సులు ఆపరేట్ చేయమని ప్రారంభిస్తే, చాలా ప్రమాదములో పడుతాము. చాలా చిక్కుల్లో పడుతాము, అది మంచిది కాదు. పోతే, యిందాక కృష్ణమూర్తి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తాను. There won't be any retrenchment అని. బట్ వన్ థింగ్ సర్. క్యాజ్యువల్ లేబరు ఎవరైతే వుంటారో, వారికి సంబంధించి కాదు. దానిలో వున్న పర్మనెంటు ఎంప్లాయిస్‌కు వారికి పని వున్నా లేకపోయినా They will be continued.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, ...

Mr. Deputy Speaker :– You cannot go on like that, Discussion is not permissible under the Rules. Once a Minister made a statement, there is no scope for discussion. Let us go to Zero Hour.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అధ్యక్షా, వారు చెప్పింది సరిగా లేదు. దీనిని చర్చకు పెట్టండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- చర్చకు పెట్టి తీర్మానం చేద్దాం.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి) :- మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. వారు చెప్పిన సమాధానం బాగా లేదు. ఎందుకంటే గ్రామాల్లో బస్సులు బందు అయిపోయినవి. డ్రైవర్సు, కండక్టర్సు అందరిని యిండ్ల వద్ద కూర్చోబెట్టారు. ఇవన్ని ప్రాబ్లమ్స్ వున్నవి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మాధవరెడ్డి గారు, దయచేసి దీనిని ఇక్కడ వదిలిపెట్టండి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర) :- అధ్యక్షా, ఏదో ఒకసారి దీనిని చర్చకు పెడుతామని చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఈ ఆర్.టి.సి. బస్సుల ఆయిల్ కట్ మీద చర్చకు అనుమతిస్తాను ఏదో టైములో. చర్చ చేసి ఒక తీర్మానం చేయడం జరుగుతుంది.

సభా కార్యక్రమము

శ్రీ సి. హెచ్. జయరాం బాబు (గుంటూరు-II) :- అధ్యక్షా, గుంటూరులో బజరంగ్ జర్నాట్ మిల్లు వున్న సంగతి మీ అందరకు తెలుసు. గత తెలుగు దేశము ప్రభుత్వములో కూడ

ఆ మిల్లును మూడు సంవత్సరాలు మూసివేయడం జరిగింది. కాని ఆ మిల్లును 1989 నుండి ఓపెన్ చేసిన తర్వాత గత పది రోజుల నుండి కూడ కొన్ని యిబ్బందుల వల్ల తిరిగి దానిని మూసివేయడం జరిగింది. దాని వల్ల దాదాపు రెండు వేల మంది కార్మికులు రోడ్డ పాలైనారు.

10-10 ఉ॥ ఈ బజరంగ్ జ్యూట్ మిల్లులో ఉన్నటువంటి రెండు వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డ పాలైనారు. ఆ మేనేజ్‌మెంటు కరంటు బిల్లు కట్టలేక పోవడం వల్ల కరంటు డిస్‌కనెక్టు చేయడం జరిగింది. అట్లాగే సేల్సుబాక్సు కూడా రాయితీలు కావాలని మేనేజమెంటు కోరుతున్నది. కనుక ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ జ్యూట్ మిల్లును తెరిపించడానికి ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను. గత వారం రేపల్లె నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ అంబట్ల రాంబాబు గారి విషయం గురించి మేము 304 ఇచ్చాము. అది ఏమి అయింది? గుంటూరులోని బజరంగ్ జ్యూట్ మిల్లు విషయం గురించి లేబరు మినిష్టరుగారు స్టేట్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- శ్రీ అంబటి రాంబాబు గారి మీద జరిగిన ఎటాక్ గురించి ఇచ్చిన 304 నోటీసును ఎలా చేస్తాము.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ :- అధ్యక్షా, గుంటూరులోని బజరంగ్ జూట్ మిల్లు మూతపడింది. దానికిగాను గత 3 రోజుల నుంచి అక్కడున్నటు వంటి కార్మిక నాయకులను, మేనేజిమెంటును పిలిపించి నా ఛాంబరులో చర్చలు జరుపుతున్నాము. అవసరమైనటువంటి చర్యలు తీసుకొని త్వరలో దానిని తెరిపించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, రాత్రి మా ఇంటి మీదకు 10 మంది వచ్చి దాడిచేసి తలుపులు విరగగొట్టడానికి ప్రయత్నం చేసారు. ఆ తలుపులు విరగక పోయేసరికి తలుపులు తీస్తారా లేదా అని ఇంటిలో నుంచి కాల్పులు చేసారు. నిన్న నేను వచ్చినప్పుడు గన్‌మాన్‌ను అక్కడ వదిలిపెట్టి వస్తే ఆ గన్‌మాన్ ఎదురు కాల్పులు చేసిన తరువాత వారు వెనుకకు పోయారు. వారు ఎవరైండీ - నక్సలైట్లా ఎవరైండీ ఇంకా తేలలేదు. నేను వెళ్లి తెల్చుకొని వచ్చి తమకు నోటీసు ఇస్తాను. ఇది ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. చివరకు ఈ రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేని పరిస్థితి కలుగుతున్నది. ఇటువంటి పరిస్థితిని ప్రభుత్వం తీవ్రంగా తీసుకొని ఏ విధమైన రక్షణ కలుగజేస్తుందో ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ఏమైనా సమాచారం ఉంటే హోం మినిస్టరు గారిని చెప్పమని కోరుతున్నాను. ఇళ్లమీద దాడి జరిగే పరిస్థితి వచ్చిన తరువాత ఇంక ఎక్కడ నిలబడడం అనేది సమస్య.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు నోటీసు ఇవ్వండి. మేము ఎడ్మిట్ చేస్తాము.

శ్రీ డి. శ్రీనివాస్ :- ఇంతవరకు మాకు సమాచారం అందలేదు. మాకు అటువంటి సమాచారం ఏమీ రాలేదు. గౌరవ సభ్యులు శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినట్లు అది సీరియస్ ఇస్యూ. దానిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- అధ్యక్షా, ఇది కోఆపరేటివ్ డిపార్టుమెంటుకు సంబంధించిన విషయం. అగ్రికల్చర్ డెట్ రిలీఫ్ క్రింద మన రాష్ట్ర ప్రభుత్వం కూడా 1989 అక్టోబర్ 2వ తేదీకి ముందు ఉన్న బాకీలు రైట్ ఆఫ్ చేయడానికి తీర్మానించినట్లు పేపర్లలో చూసాము. ఈ మధ్య ఇక్కడి నుంచి డిస్ట్రిక్టు లెవల్ సొసైటీలకు కేవలం 1986-87 సంవత్సరం వరకు మాత్రమే పరిమితం చేయాలనే ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. అది ఎంతవరకు నిజం? మీరు నిజంగా 1989 అక్టోబరు 2వ తేదీవరకు ఉన్న బాకీలన్నీ రైట్ ఆఫ్ చేస్తారా లేదా అనే విషయం తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి (దెందులూరు) :- అధ్యక్షా, జనవరి 1986 నుంచి 2-10-1989 వరకు ఉన్న లోన్సును కట్టకుండా ఉన్నవారికి ఆ లోన్సు రాయితీ అని మేము ఆలోచిస్తున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :- 2-10-1989వ తేదీకి ఉన్న బకాయిలన్నింటిని రద్దు చేస్తామని సెంట్రల్ గవర్నమెంటు వారు చెప్పారు. దానికి అనుగుణంగా వీరు కూడా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్లు పేపర్లలో చదివాము. ఇప్పుడు ఇంకొక విధంగా చెబితే ఎలాగ? దానికి కట్టుబడి ఉండాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- (దెందులూరు) 2-10-1989 వరకు లోన్సు కట్టనివారికే రాయితీ అని నిర్ణయం చేయడం జరిగింది. దానికి మళ్లీ ఒక సంవత్సరం క్రాప్ అనేది సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చిందనే ఉద్దేశంతో ఆలోచిస్తున్నాము. మేము క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నది 2-10-1989 వరకు కట్టనివారికే రాయితీ అని.

శ్రీ పి. పురుషోత్తం రావు :- అధ్యక్షా, పోయిన నెల 29వ తేదీ ఉదయం 4 గంటలకు సిరిపూర్ మండలం హీరాపురం గ్రామంలో సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ తిరుమల రెడ్డి గారు, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ లింగారెడ్డి గారు అరిగడి శంకర్, వేకం రామయ్య, దావిద దుర్గయ్య అనే షెడ్యూల్డ్ ట్రయిబు వారి, గాదిరెడ్డి సత్తెయ్య, నందిన గంగయ్య, దోని లచ్చయ్య, కమ్మరి జగయ్య అనే ఏడుగురి ఇళ్లపై దాడి చేసారు. అలాగే గ్రామస్థులపై కూడా దాడిచేసారు. సబ్‌ఇనస్పెక్టరు శ్రీ లింగారెడ్డిగారు దోపిడి పోచెం అనే ఆయన భార్యను ఇంటిలో నుంచి పిలిచి కుతికట్టును కూడా తెంపి నానాభీభత్సం చేసి ఆ ఏడుగురిని పట్టుకొని పోయారు. నిన్న, మొన్నటి వరకు ఎస్.పి. గారికి చెప్పడం జరిగింది. వారందరినీ చిత్రహింసలకు గురిచేస్తూ నానాభీభత్సం చేస్తున్నారు. ఎప్పుడో ఎక్కడో ఏదో రాడికల్సు చేసారని, వారు సానుభూతిపరులని పట్టుకొని చిత్రహింసల పాలు చేస్తున్నారు. అసలు వారిని, దళాలను పట్టుకోవడం చేతగాక అమాయకులైన ప్రజలను పట్టుకొని చిత్రహింసల పాలుచేస్తున్నారు. నేను ఇంటర్‌ఫియర్ అయిన తరువాత ఏదో కేసులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిని గురించి ఎస్.పి. గారికి టెలిగ్రామ్సు ఇవ్వడం జరిగింది. టెలిఫోనులో చెప్పడం జరిగింది. కాని వారిని ఇంతవరకు విడిచి పెట్టలేదని ఇన్ఫర్మేషను వచ్చింది. అసలు వారిని పట్టుకొనడం చేతకాని పోలీసులు వారి సానుభూతిపరులని అమాయకులైన గిరిజనులను పట్టుకొనిపోయి 8, 10 రోజులు చట్టవిరుద్ధంగా పోలీసు స్టేషన్సులో అక్రమంగా నిర్బంధిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు, హోం మినిస్టరు గారు ఒక

మంత్రిగారిని ఆ గ్రామానికి పంపించి దాని మీద ఎంక్వయిరీ చేయిస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, అదిలాబాద్ ఎస్.పి. గారి నుంచి మేము సమాచారం తెప్పించుకొని తగుచర్య తీసుకుంటాము.

శ్రీ పి. పురుషోత్తం రావు :- సమాచారం తెప్పించుకుంటామంటే ఎలాగ? అధికారుల నుంచి ఎటువంటి సమాచారం వస్తుందో మీకు తెలుసు. పోలీసు డిపార్టుమెంటు ఎలాగ సమాచారం ఇస్తుందో మనకు తెలుసు. అందుచేత దానిమీద ఎంక్వయిరీ వేయించాలి. అక్కడికి వచ్చి మీరు ఎంక్వయిరీ చేయండి. ప్రూఫ్ చేసే బాధ్యత నాది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీ ఆందోళన అర్థం అయింది. దానికి తగినట్లుగా గవర్నమెంటు రియాక్టు అవుతుంది.

శ్రీ పి. పురుషోత్తం రావు :- అధ్యక్షా, మంత్రిగారు దానికి రిప్లయి ఇవ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జీరో అవర్‌లో రిప్లయి ఇవ్వవలసిన అవసరం లేదు. ఉన్నంత వరకు చెప్పారు, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.ఇ. కృష్ణయ్య (సిరిసిల్ల) :- అధ్యక్షా, నేను చాలా ముఖ్యమైన విషయాలు మీ ద్వారా హోం మినిస్టరు గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట దగ్గర వేటపాలెం అనే గ్రామం ఉంది. ఆ గ్రామ చెరువు లోతట్టు భూమిలో చాలా మంది గిరిజనులు ఆక్రమించుకున్నారు. దీనిమీద ఆర్.డి.ఓ. గారు కూడా సంప్రదించి పీస్ కమిటీ వేయడం జరిగింది. నిన్న ఉదయం ఆ ప్రాంతంలో ఉన్నటువంటి 200 మంది భూస్వాములు, భూస్వాముల గూండాలు అక్కడున్నటువంటి గిరిజనుల ఇళ్లమీద దాడిచేసి 40 ఇళ్లను తగలబెట్టారు. 40 ఇళ్లు తగలబెట్టడమే కాకుండా 40 మందిన కొట్టారు. అందులో 30 మంది ఇప్పుడు కాకినాడ హాస్పిటల్‌లో ఉన్నారు. ముగ్గురు ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారు. అందుచేత ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలి.

అదే ప్రాంతంలో శీతానగరం మండలంలో చిన్నకొండేపూడి దగ్గర షెడ్యూల్డు భూమిలోని చెట్లు గిరిజనులు కొట్టారు. అది ఏమైనా చట్టవిరుద్ధం అయితే కేసులు పెట్టాలి కాని 400 మంది భూస్వాములు, భూస్వాముల గూండాలు సైన్యంగా ఏర్పడి 50 మంది గిరిజనులను కొట్టి గందరగోళం చేసారు. దానికితోడు రాజమండ్రి నుంచి పోలీసులు వెళ్లి అక్కడ పోలీసు క్యాంప్‌లు పెట్టారు. 50 మంది గిరిజనులను అరెస్టు చేసారు. అక్కడ క్యాంప్‌లు పెట్టడం చాలా తీవ్రమైన విషయం. ఈ ప్రాంతంలో - తూర్పుగోదావరి జిల్లాలో భూస్వాములు, భూస్వాముల గూండాలు సైన్యంగా ఏర్పడి గిరిజనుల మీద దాడి చేస్తున్నారు. నేను 304 నోటీసు ఇచ్చాను, మీరు ఎలా చేయలేదు.

అధ్యక్షా, పోయిన నెల 21వ తేదీన మేము - మూడు విప్లవ పార్టీలు ఏకమై చీఫ్ మినిస్టరు గారికి మెమోరాండం ఇవ్వడానికి 10 రోజుల ముందు నేను చీఫ్ మినిస్టరు గారికి లెటరు వ్రాసాను. చీఫ్ మినిస్టరు గారి దగ్గర నుంచి నాకు ఏమీ రాలేదు. 21వ తేదీ ఉదయం

చీఫ్ మినిస్టరు గారి ఇంటికి నేను, ఇంకొక శాసనసభ్యుడు, రైతు కూలీ సంఘం ముఖ్య నాయకుడు వెళ్ళి ఆయన ఇంటర్వ్యూ కోసం ఉన్నాము. 2 గంటలు అయినా మాకు ఇంటర్వ్యూ ఇవ్వలేదు. 21వ తేదీన అనేక ప్రాంతాల నుంచి - కరీంనగర్, అదిలాబాద్, వరంగల్ జిల్లాల నుంచి హైదరాబాద్ వస్తున్నటు వంటి అనేక వాహనాలను పోలీసులు నిర్బంధంగా ఆపడమే కాకుండా వారిని కొట్టడం కూడా జరిగింది. వారి మీద విపరీతమైన దాడి చేసారు. లీగల్ ఉద్యమం మీద ప్రభుత్వం ఈ రకంగా దారుణ నిర్బంధాన్ని కొనసాగించడం సబబేనా? కొట్టడం, లోపల పెట్టడం, చిత్రహింసలకు గురి చేయడం, మా మీటింగులకు ప్రజలు రాకుండా చేయడం సబబేనా? గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు పదేపదే ప్రకటిస్తున్నారు. చట్టానికి విరుద్ధమైన చర్యలకు పాల్పడితే మేము చర్యలు తీసుకుంటాము. చట్టబద్ధమైన చర్యలకు మేము ఆటంకం కలుగజేయము అని అన్నారు. అయినా ఈ విధంగా చేయడం సబబేనా? దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

10.20 ఉ॥ శ్రీ డి. శ్రీనివాస్ :- దాని గురించి సమాచారం తెప్పించుకుంటాను. సమాచారం తెప్పించిన తరువాత వారి సప్లిమెంటరీస్‌కు సమాధానం చెబుతాను.

శ్రీ జె. రామమోహనరావు (కడియం) :- అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను బట్టి యితర శాసనసభ్యులు రాలేదు. అప్పన్న దొర గారు, పంతం పద్మనాభం గారు రాలేదు. రైతును కాల్చి చంపివేశారు. అక్కడ టెన్షను ఉంది. టెలిగ్రాం వచ్చింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు సభ దృష్టికి తీసుకుని వచ్చేందుకు ఒక పద్ధతి ఉంది. దయచేసి పెడమార్గాన్ని పెట్టవద్దు. సీరియస్ మ్యాటరు తీసుకుని రావడానికి అనేక పద్ధతులు ఉన్నాయి. పద్ధతి ద్వారా రండి. ఎలా చేస్తాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కుట్ర అనే మాటను రికార్డు నుంచి తీసి వేస్తున్నాను.

(యం ఐ యం పార్టీ గౌ. సభ్యులందరు లేచారు)

మీ దగ్గర పాకిస్తాన్ నుంచి టెర్రరిస్టులు వచ్చినట్లుగా సమాచారం ఉంటే దానిని నోటీసు యివ్వండి. ఏమిటండి.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీలో ఒకరు మాట్లాడండి. మీలో ఒకరు మాట్లాడడానికి అవకాశం యిస్తున్నాను. యిస్తున్నానయ్యా....

(బి.జె.పి గౌ. సభ్యులు అందరూ లేచారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారి ప్రస్తావన వచ్చింది కాబట్టి వారికి అవకాశం యివ్వాలి కదా.

Sri D.K. Samarasimha Reddy :– Sir, Point of Order. The remarks just made by Sri Baddam Bal Reddy and Sri Amanullah Khan are to be expunged. Otherwise, they would unnecessarily go on record.

Sri CH. Vidya Sagar Rao :– Let him first quote the Rule. This he should do before rising on a Point of Order.

Sri D.K. Samarasimha Reddy :– I am not in the habit of speaking something irrelevant. I am coming to it.

Under Rule 20 : A member while speaking SHALL NOT :

(vii) utter unreasonable, seditious or defamatory words;

Some Where is a case, where unnecessary debate has been started just because three people met at a dinner. If they have met at a dinner. there is nothing wrong. What is the worry? All those utterances should not go on record. these should be expunged.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఎక్స్‌పంజ్ చేస్తరా ఆల్‌రెడీ డైరక్షను యిచ్చినాను. కుట్ర చేశారు అనే మాటలను నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఎక్స్‌పంజ్ చేశారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- కుట్ర పన్నారు, కుట్ర చేశారు అనే మాటలు ఎక్స్‌పంజ్ చేశాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- నిన్న యన్.టి. రామారావు గారి యింటలో జరిగిన దానికి మీరు జవాబు యిప్పించారు. ఈ రోజు కూడా అదే విధంగా జవాబు యిప్పించండి.

Sri CH. Vidya Sagar Rao :– We want to know what type of talks were held between the three, out of whom one person is a Pakistani National.

Yesterday, you were pleased to allow Sri Purushotham Rao to raise the issue of talk between Sri N.T. Rama Rao and Mr. Advani. Now, with the same yardstick you may allow us to seek clarification. The Home Minister or the Chief Minister may clarify. We apprehend something.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అద్వాని గారు కుట్ర చేశారంటే అది ఎలా చేయలేదు. ఇప్పుడు పాకిస్థాన్ మినిష్టరు *** చేశారు అంటే ఇది కూడా ఎలా చేయడం లేదు.

(INTERRUPTIONS)

Sri MD. Amanullah Khan:- I will prove Sir.

Mr. Dy. Speaker :- I am not allowing.

Sri MD. Amanullah Khan :- I am challenging Sir. How can this matter be raised. You have allowed them. You allow us also.

Mr. Dy. Speaker : - Don't make allegations against parties. మిగతా మీ వారిని కూర్చోబెట్టండి. మీరు మాట్లాడండి. No counter allegations please. You

can deny the allegation. You deny the allegations made against you. But you cannot interpret further allegations.

Sri MD. Amanullah Khan :- No, Sir, I will challenge with the proof. I will prove it Sir. I stand by it. I will prove మా పార్టీ వారిని గురించి చెప్పారు. వారి మాటలను రికార్డు నుండి తొలగించండి. లేదా మాకు అవకాశమివ్వండి మాట్లాడటానికి.

شری محمد امان اللہ خان :۔ ہندوستان کیلئے ایوب خان تو پچی اور عبدالحمید بریگیڈیر نے لڑتے ہوئے اپنی جان دے دی۔

Mr. Dy. Speaker :- I stop it there. I want to hear Mr. Samarasimha Reddy.

Sri D.K. Samarasimha Reddy :- Sir, in the best interest of the very subject as well as the rules, my submission is, let none of the things either said by Mr. Bal Reddy and Mr. Vidhyasagar Rao or Shri Mohd. Amanullah Khan – let none of the things go into the records in the very best interest of the very country itself.

(INTERRUPTIONS)

Mr. Dy. Speaker :- Mr. Amanullah Khan, please resume your seat. I withdraw the mike. Please resume your seat.

(INTERRUPTIONS)

Mr. Dy. Speaker :- In the interest of the country and the State and in the interest of the communal harmony, we said that వారిద్దరు మాట్లాడినవి రికార్డు నుండి తొలగిస్తున్నాను.

(INTERRUPTIONS)

Mr. Dy. Speaker : - All these things are removed from the records. Because they are not in the interest of the State or in the interest of the country or in the interest of the communal harmony. The speeches of both Mr. Bal Reddy and Mr. Amanullah Khan are deleted from the records. The "Zero Hour mention" now made by Mr. Bal Reddy and Mr. Amanullah Khan is with mutual attributions and also attributes unsavoury things which are not in the interest of the State or the country or communal harmony. Because they are leading to unnecessary complications, I remove the entire speech of Mr. Amanullah Khan from the records.

---

* * * Expunged as ordered by the Chair.

Mr. D.K. Samarasimha Reddy :- Sir, even what Mr. Vidyasagar Rao has said must not also go into the records.

Mr. Deputy Speaker :- Yes, what Mr. Vidyasagar told is part of it. Therefore it is also removed from the records.

(INTERRUPTIONS BY MR. K. VIDYADHARA RAO)

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :- వాళ్లు చెప్పింది రికార్డులోకి వెళ్లకూడదని సమరసింహారెడ్డి గారు చెప్పడంతో మీరు రికార్డులోకి వెళ్లకూడదని చెప్పారు.

You are making a *** of the Assembly

సమరసింహారెడ్డి గారిని.....

Shri D.K. Samarasimha Reddy :- What do you mean by *** ? Come on, you please explain. .....

Sri K. Vidyadhara Rao :- Sir, Mr. Samarasimha Reddy has been making the *** of the House. ఎన్.టి. రామారావు గారి మీద సభ చర్చించాలంటే చర్చించాలి అన్నమాట. మీకు అధికారం వుందని మీ ఇష్టానుసారం చేస్తే, ఇదెక్కడి న్యాయమండీ?

Mr. Deputy Speaker :- I did not allow you Mr. Vidyadhara Rao.

(INTERRUPTIONS BY MR. MOHD. JANI, MINISTER)

Mr. Deputy Speaker :- I did not allow you Mr. Jani. The word *** does not go into records. Mr. Vidyasagar Rao's statement does not go into the records. I never permitted him. Mr Vidyasagar Rao, your statement does not go into records. I have never permitted you. The debate should be conclusive to the communal harmony. It must be in the interest of the State and the country. It should not participate matters or create complications.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- నేను ఆ కమ్యూనల్ టాపిక్‌లోకి పోవడం లేదు సార్. అది మాట్లాడినా మీరు రికార్డులోకి వెళ్లనీయడం లేదు. మంచిదే. కనీసం మంత్రి గారి మాటలయినా రికార్డులోకి పోనివ్వండి.

What about this Sir? Let him clarify. నిన్న మీరు స్టేట్‌మెంట్ ఇప్పించారు. మతానికి సంబంధించిన విషయాలు, రెచ్చగొట్టే విషయాలను రికార్డులోకి వెళ్లనీయకండి. Let the Hon'ble Home Minister reply to it. Whether there was a meeting or not? Or what transpired between you? ముఖ్యమంత్రి గారు పోవడం ఎంత విశేషమండి?

---

* * * Expunged as ordered by the Chair.

Mr. Deputy Speaker :- No – when both the things do not go into records, the question of Minister's reply does not arise at all.

(INTERRUPTIONS)

Sri CH. Vidyasagar Rao : - No – we are not at all jealous. We welcome it. Already you are together. Already you are together and our entire Indian History shows that alway you are together, Congress and Majlis. I need not emphasise it. Yesterday you were kind enough to say that the Home Minister would reply to the question.

(INTERRUPTIONS)

Sri CH. Vidyasagar Rao :- Sir, that is regarding the meeting between Rama Raoji and Mr. Advaniji?

Mr. Deputy Speaker :- This is a different issue.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అపోజిషన్ లీడరు గారిని మీరు ఎలా చేశారు. ముఖ్యమంత్రి గారు ఒక విందులో పాల్గొనడం ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీకేమైనా జెన్యూన్‌గా హారమ్‌పుల్ జరుగుతూ వుంటే ఏదో ఒక రూలు ప్రకారం రండి. జీరో అవర్‌లో వచ్చి, మతాలకు సంబంధించిన స్టేట్‌మెంట్స్ చేయవద్దని మనవి చేస్తున్నాను.

Sri CH. Vidyasagar Rao :- Sir, ***

Mr. Deputy Speaker : – That does not go into the record.

(INTERRUPTIONS)

Sri CH. Vidyasagar Rao : – Sir, much importance is attached to it. It is an important thing. Sir, how can you prevent it? You must come to our rescue.

Mr. Deputy Speaker :- You give notice under some rule or the other. If it is admissible or permissible or if it is in the interest of the public as well as the State, I will allow. Why all these wild allegations – and we cannot allow such things.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- ఎస్టర్‌డే నో రూలింగ్. ఈ రోజు మేము మాట్లాడింది రికార్డు నుండి తొలగించారు. We respect you Mr. Hon'ble Speaker Sir – what was

---

*** Expunged as ordered by the Chair.

the reason? He is our Chief Minister. I ask my Hon'ble Chief Minister, as to why should he attend the dinner given by a Pakistani national. రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి గారు విందులో ఎందుకు పాల్గొన్నారు? ఆ సందర్భంగా - what transpired?

(INTERRUPTIONS)

Mr. Deputy Speaker :- He has got every right and in some cases he has to attend dinners.

Sri Ch. Vidyasagar Rao :- What transpired between these people? What has forced him to attend the dinner? Sir, through you Hon'ble Speaker Sir, I am asking the Hon'ble Chief Minister. మీరు అధికార పార్టీని ఏదో సపోర్ట్ చేయాలని మీరు నిశ్శబ్దంగా వుండడం మంచి పద్ధతి కాదు. తమరు మా రెస్క్యూకు రావాలి.

Mr. Deputy Speaker :- It is more uncharitable allegation. నేను ఎంతో జెన్యూన్‌గా, నమ్మకంగా వున్నా ఎలిగేషన్స్ చేస్తున్నారు. Do you want to misuse the Zero Hour?

Sri Ch. Vidyasagar Rao :- No Sir, your silence is facilitating them. నేను మిమ్ములను ఆపాదించడం లేదు. సార్. నిన్న హోం మినిస్టరు గారితో జవాబు ఇప్పించారు. ఈవాళ కూడా ఇప్పించండి సార్. నిశ్శబ్దంగా వుంటాము. I am not attributing anything against you.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీ మధ్య వారి మధ్య ఇప్పుడే కనబడుతున్నది హేట్రెడ్. కమ్యూనల్ హేట్రెడ్ కనబడుతున్నది. దానికి ఈ సభ దోహదము చేయకూడదు. Therefore this should not be allowed in this House.

Sri Ch. Vidyasagar Rao :- This is the creation of Congress Party. This hatred is nothing but created by the Congress Party. This is the unfortunate thing in this country.

శ్రీ వి. వెంకటేశ్వర రావు :- ఈ చర్చను ఇంతటితో ఆపండి.

Mr. Deputy Speaker : - Please resume your seat – మీరు నోటీసు ఇస్తే. అది రీజనబుల్‌గా వుంటే పరిశీలన చేసి అడ్మిట్ చేస్తాము. జీరో అవర్‌లో హరమ్‌పుల్ థింగ్స్ రెయిజ్ చేయవద్దు. మీకు రియల్‌గా ఇంటరెస్ట్ వుంటే నోటీసు ఇవ్వండి. more than sufficiant time you both have taken. Mr. Bal Reddy, I did not allow you.

(INTURRUPTIONS)

శ్రీ వి. బాల్‌రెడ్డి : - ముఖ్యమంత్రి గారిని జవాబు ఇవ్వమనండి.

Sri Md. Amanullah Khan :– You are the ..... you are spoiling India ..... (INTURRUPTIONS AND SHOUTS FROM BOTH SIDES) జీరో అవకాశము నాకు ఇవ్వలేదు. నాకివ్వండి అవకాశము.

Mr. Deputy Speaker :– All of you please resume your seats.

(ఇంటరప్షన్సు)

10-40 ఉ॥ శ్రీ బి. జనార్ధన్ :- అధ్యక్షా, మీ ద్వారా ఈ సభకు రెండు శాఖలకి సంబంధించిన ముఖ్యమైన సమస్యలు తెలియజేయడానికి తమ పర్మిషన్ కోరుతున్నాను. ముఖ్యంగా అధ్యక్షా, మెదక్ జిల్లాలో పాపన్నపేట మండలం, టేకుపల్లి మండలాలలో అక్కడ ఇల్లిగల్‌గా రెండు డిపోలు పెట్టి ఇల్లిగల్‌గా దాడి తాడీ తయారుచేస్తూ 12 గ్రామాలకు సప్లయి చేస్తున్నారు. ఈ 12 గ్రామాలు దాదాపు టి.సి.ఎస్. టి.ఎఫ్.సి.లు ఉన్నాయి. లైసెన్సు ఉన్న షాపులు కాకుండా గ్రామాలలో షాపు పెట్టి అక్కడ స్థానికంగా ఉన్న శాసన సభ్యుడు తమ స్వంత ఇంటిలోనే ఒక డిపో పెట్టుకుని ఉత్పత్తి చేస్తున్నాడు. ఈ డిపోకి లైసెన్సు లేదు. ట్రాన్సుపోర్టు చేసుకునేందుకు కూడ లైసెన్సు లేదు. అదే విధంగా విలేజిలో అంతా ఈ షాపు పెట్టి అమ్ముతున్నారు. ఆ షాపుకా కూడ లైసెన్సులేదు. దీనివల్ల దాదాపు 12 గ్రామాలలో 500 కుటుంబాలు నష్టపోతున్నాయి. టాపర్సు ఇది వరకు దానిమీద జిల్లా కలెక్టరుకి కంప్లయింటు ఇవ్వడం జరిగింది. కాని ఇంతవరకు ఏమి ఏక్షను లేదు. మా పార్టీ నాయకుడు కూడ ముఖ్యమంత్రిగారికి ఒక అప్లికేషన్ కూడ రాయడం జరిగింది. కాని ఇంతవరకు ఏక్షన్ లేదు. కాబట్టి దయచేసి ఇప్పటికైనా గాని ఏదైతే ఇల్లీగల్ డిపోలు పెట్టి ఉత్పత్తి చేస్తున్న దానిని, సేల్ చేయడం, ట్రాన్సుపోర్టు చేసే వ్యక్తులను అరెస్టు చేసి, దానికి సంబంధించిన శాసన సభ్యుడు గాని ఎవరైనా గాని ఇల్లీగల్ ఉత్పత్తి చేస్తున్నారు కాబట్టి వారందరిని అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేయవలసిందిగా మీతో మనవి చేస్తూ దానికి సంబంధించిన విషయాలు మీకు పంపిస్తున్నాను.

(కాగితాలు అందజేశారు) మన రాష్ట్రంలో ఇప్పుడు ఎక్సయిజుకి సంబంధించి ఆక్షనులు జరుగుతున్నాయో వాటికి స్పెసిఫిక్‌గా చిత్తూరు జిల్లాలో ఎక్సయిజు ఆక్షనులు జరిగాయి, 4 కాన్‌స్టిట్యుయన్సీలలో, తెలుగుదేశం శాసన సభ్యులు ఉన్న కాన్‌స్టిట్యుయన్సీలలో 34 పర్సంటు ఎక్సెస్ ఇవ్వడం జరిగింది. మిగతా చోట్ల కాంగ్రెస్ శాసన సభ్యులు ఉన్న కాన్‌స్టిట్యుయన్సీలలో 20 నుంచి 40 శాతము లెన్‌కి తీసుకుపోవడం జరిగింది ఈ నాడు. దీనితో రాష్ట్రం ఆదాయం కోల్పోతుంది. చిత్తూరు జిల్లా ఇప్పుడు 2 పర్సంటు ఎక్సెస్ వచ్చింది. 5 పర్సంటు ఎక్సెస్ ఇవ్వడానికి కూడ ఆ జిల్లా వాళ్లు సిద్ధముగా ఉన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్ష మంత్రులు ఎవరైనా వింటున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వింటున్నారు. తొందరగా ముగించండి.

శ్రీ బి. జనార్ధన్ :- ఇప్పుడు ఏదైతే చిత్తూరు డిస్ట్రిక్టులో ఉంది. 2.5 పర్సెంటు ఎక్సెస్ వచ్చింది, జిల్లాకి. ఆ జిల్లా ఇప్పుడు దాదాపు 7 పర్సెంటు ఎక్సయిజు ఇవ్వడానికి కూడ సిద్ధముగా ఉన్నాము. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాళ్లు అవినీతి పాలుపడలేదు అని అనుకుంటే అది

ఇవ్వడానికి సిద్ధముగా ఉంచా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దీనిలో కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు మినిష్టర్లు అంతా కూడ ఇన్‌వాల్వు అయ్యారు. వాళ్ల వాళ్ల కాన్‌స్టిట్యుయెన్సీలలో లెవీకి తీసుకుని రాష్ట్ర ఆదాయానికి వాళ్లు తగ్గిస్తున్నారని. మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఎక్సయిజు మినిష్టరు గారూ వారు ఒక చోట ఇల్లీగల్‌గా జరుగుతోంది అన్నారు. మీరు చెబుతారా?

శ్రీ డి. శ్రీనివాస్ :- ఇప్పుడు వారు మెదక్ జిల్లాలో కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి అని చెప్పడం జరిగింది. దాని వల్ల మేము రిపోర్టు తెప్పించుకుంటాము. రిపోర్టు తెప్పించుకుని వారు చెప్పినది వాస్తవం అయితే దాని మీద తప్పనిసరిగా ఏక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

(ఇంటరప్షన్సు)

కాంగ్రెస్ వారు ఏదో చేస్తున్నారు అని వారు చెప్పిన మాటకి మాకు అటువంటి అలవాటు లేదు. ఇప్పుడు గౌరవ సభ్యులు వారి జిల్లాలో కంప్లెయింట్సు వచ్చినాయి అన్నారు. మరి వారి పార్టీకి సంబంధించిన ఒక పెద్ద మనిషి మేనేజి చేసుకుని తక్కువ పర్సెంటేజిలో తీసుకున్నారని మాకు కంప్లెయింట్సు వచ్చినాయి. మాకు అటువంటి పక్షపాత వైఖరి అనేది ఏ మాత్రం లేదు. ఆ దృష్టితో మాత్రం ఆక్షనులు చూడడంలేదు. సాధ్యమైనంతవరకు ప్రభుత్వానికి రెవెన్యూ ఎక్కువ రావాలనే దృష్టితోనే ఆక్షన్ పెట్టడం జరుగుతున్నది.

(ఇంటరప్షన్సు)

10.50 ఉ॥ శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా ధైర్యం ఉంటే యీ సారాయి కాంట్రాక్టులకు ఎవరు ఉపక్రమించారో ఎంత డబ్బు సంపాదించారో తెలుసుకోవాలంటే దీనిమీద ఒక హవుస్ కమిటీ వేయాలని కోరుతున్నారు. అపుడు అన్ని విషయాలు తేలుతాయి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా మెదక్ జిల్లాలో 150 ఎకరాల భూమిని పేద రైతులు, బలహీనవర్గాలవారు సాగు చేసుకుంటుంటే వారికి పట్టాలు యిచ్చినవి కూడా భూస్వాములు తిరిగి ఆ భూములను స్వాధీనం చేసుకున్నారు. దీనిమీద ఎసెంబ్లీ రూల్సు ప్రకారం 7.4 సావధాన తీర్మానం, 304 అత్యవసర ప్రజాప్రాముఖ్యతగల విషయంమీద చర్చకు సంబంధించి నోటీసులు కూడా యిచ్చి ఉన్నాము. ఆ నోటీసులను తమరు ఎడ్‌మిట్ చేసారు. క్రిందటి నెల 25వ తేదీన యిచ్చిన మా నోటీసులను తమరు ఎడ్‌మిట్ చేసినా దురదృష్టవశాత్తు దానిని ఎజెండాలో చేర్చడంలేదు. అది ప్రాముఖ్యత గల విషయం 200 ఎకరాల భూమి అక్కడ కబ్జా చేయబడింది. పేదరైతులనుంచి బలహీనవర్గాల నుంచి భూస్వాములు లాక్కున్నారు. దీనికి సంబంధించి మంత్రిగారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ రూలు 74, 304 క్రింద యిచ్చిన నోటీసులు చాలా సభముందుకు రాలేదు. అట్లాగ అని. రాకపోవడానికి ఎవరికీ సంబంధంలేదు. ఎసెంబ్లీ ప్రొసీజరు ప్రకారంగా అని పోస్టుచేయబడతాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, స్పెసిఫిక్‌గా అవి ఎపుడు ఎజెండాలో చేరుస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. స్పీకరుగారు యీ విషయం ప్రజాప్రాముఖ్యతగలదిగా తీసుకోవాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- దీనిమీద వత్తిడి తీసుకురావలసిన పని లేదు. ప్రాసీజరుబట్టి అవి పోస్టు అవుతాయని యిదివరకే చెప్పాను.

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా రాజ్యాంగ చట్టము ద్వారా యీ శాసన సభకు నియమనిబంధనలు హక్కులు సంక్రమించాయి. అధికారాలు సమకూర్చబడ్డాయి. మొన్న 25వ తేదీన ఒక స్ట్రేంజర్ మన ఎసంబ్లీ రూములోకి, ముఖ్యమంత్రిగారి రూములోకి ప్రవేశించడం జరిగింది. దీనిమీద నేను ఒక ప్రివిలేజ్ మోషన్‌ను యిచ్చాను. దానిని ఎపుడు పోస్టు చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- రూల్సు ప్రకారం పరిశీలించి ఎజెండాలో పోస్టు చేయడం జరుగుతుంది.

شری محمد امان اللہ خان :۔ اخبارات میں آیا ہے کہ وقف بورڈ کے چیرمن محمد خلیل الرحمٰن صاحب نے اپنی استعفیٰ دے دیا ہے ۔ اس تعلق سے وقف منسٹر صاحب کوئی جواب دیں ۔

شری محمد علی شبیر :۔ ڈپٹی اسپیکر صاحب میں ورنگل کے دورہ پر تھا۔ میں نے پرسوں رات ہی حیدرآباد آیا ہوں۔ ابھی ٹپہ نہیں دیکھ سکا ہوں ۔ چیرمن کا استعفیٰ ابھی مجھے وصول نہیں ہوا ہے ۔ ٹپہ دیکھنے کے بعد آپ کو جواب دونگا ۔

شری محمد امان اللہ خان :۔ نئی باڈی کب بنا رہے ہیں ۔

شری محمد علی شبیر :۔ وقف بورڈ ایک اٹانمی باڈی ہے ابھی انکا استعفیٰ قبول نہیں ہوا ہے ۔ دوسرے چیرمن کے انتخاب تک وہ اپنے عہدہ پر برقرار رہینگے ۔ ابھی انکی معیاد ۳ سال ۶ ماہ باقی ہے ۔

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా మనం బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో జీరో అవర్‌ను డిస్‌కస్ చేసినపుడు ఒక్కొక్క పార్టీనుంచి ఒకరు మాట్లాడాలని అనుకున్నాము. దానికి సభ్యులు కన్‌సైస్ అయి యింకా ఎక్కువ డిస్‌కషన్స్ యీ సభలో జరగడానికి అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :- సభ 15 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(The House then adjorned at 10-58 a.m.)

సభతిరిగి ఉదయము 11-20 గం॥లకు సమావేశమైనది (ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

రూలు -304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము విజయనగరం జిల్లా, గరుగుబిల్లి గ్రామంలో జరిగిన ఘర్షణలగురించి.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివాడ) :- 12వ తారీఖున విజయనగరం జిల్లాలో గరుగుబిల్లి గ్రామంలో దారుణ సంఘటన జరిగింది. 7 నుండు ప్రాణాలు బలిగొన్నాయి. అయితే దీనిని రాజకీయంగా ముడిపెట్టడం, ఆగ్రామంలో 1981-82 సంవత్సరం నుంచి కూడా గ్రూపు తగాదాలు ఉన్నాయి. 1983-84 సంవత్సరంలో ఎలక్షన్స్ వచ్చినప్పుడు మెజారిటీ వర్గము - చిరంజీవ నాయుడు వర్గము. తెలుగుదేశం పక్క ఉంటూ. రెండవ వర్గము సేనాపతి నిమ్మినాయుడు వర్గము కాంగ్రెసు పార్టీ సింపథైజర్స్‌గా ఉండడం జరిగింది.

(ఇంటరప్షన్సు)

తరువాత వారికి గ్రామంలో చిన్నచిన్న తగాదాలు రావడం అప్పటికప్పుడు సద్దు మణగడం కూడా జరుగుతుండేది. గత మూడు, నాలుగు మాసాల్లో కూడా మళ్లీ గ్రామంలో పరిస్థితులు కొన్ని తారుమారు అవడం మళ్లీ ఒకసారి కలిసి వచ్చి రెండువర్గాలు కూడా కొట్టుకోవడం జరిగింది. దాని తరువాత రెండు వర్గాలవారు నా దగ్గరికి వచ్చి చిరంజీవనాయుడు, సేనాపతినాయుడు తండ్రి వచ్చి ఏవిధంగానైనా గ్రామంలో రాజీచేయాలని చెప్పడంజరిగింది. అయితే, దీని వెనుక కొన్ని హస్తాలు ఉండడం వల్ల నేను కొంతవరకు రాజీ మాట్లాడి. ఆ తరువాత .....

(ఇంటరప్షన్సు)

అందుచేత రాజీ కుదరకపోవడం జరిగింది. అయితే, మొన్న సెప్టెంబరు మొదటి వారంలో మళ్లీ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి రావడం వల్ల అక్కడ పోలీసు పికెట్ పెట్టడం జరిగింది. ఏమి అయినప్పటికీ కూడా మళ్లీ రాజీ ప్రయత్నాలు ప్రారంభించడం 11వ తారీఖున అందరు కూర్చుని రాజీ చేస్తామనుకున్న సమయంలో ఇంకొక ఇన్‌సిడెంటు జరగడం వల్ల అక్కడి సి.ఐ.ని వేరే ప్రాంతానికి డెప్యూట్ చేయడం వల్ల 11వ తారీఖున రాజీ కుదర్చడం జరగలేదు. అయితే, 12వ తారీఖున ఉదయం 5 గంటలప్పుడు రెండు వర్గాలు - మళ్లీ అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పరచి మొట్టమొదటగానిమ్మి నాయుడు వర్గానికి చెందిన ఒక పెద్దమనిషిని నూతి దగ్గర మొఖం కడుకుంటుండగా చంపడం జరిగింది. అలాగే, రెండవ వ్యక్తిని పాలం గట్ల దగ్గర చంపడం జరిగింది. అది ఎప్పుడు అయితే జరిగిందో, ఇద్దరు చనిపోయారో ఆ గ్రామంలో కొందరు పారిపోవడం, కొందరు వెంబడించడం వల్ల ఇంకొక ఇద్దరు కూడా చనిపోవడం జరిగింది. మొత్తం ఏడుగురు చనిపోయారు. దీనికి ప్రధాన కారణం - అక్కడ గ్రామంలో టైబల్స్ ఉన్నారు. వారిని పాచికలుగా ఉపయోగించుకుని వారిని సిమ్మినాయుడు వర్గానికి కలబరచి ఇద్దరిని చంపడం జరిగింది.

11.30 అందుచేత, ఈ విధమైన క్లాషెస్ అక్కడ జరుగుతుండడం వల్ల ప్రజలు ఆందోళనతో ఉ. ఉన్నారు. ఇది పోలీసు వారి అసమర్ధత వల్ల జరిగిందని, పోలీసువారు సరైన టైంలో కలుగజేసుకోలేదని వారు ఆరోపణ చేయడం జరిగింది. కాని నిజంగా ఆనాడు - అంటే 11వ తారీఖు రాత్రి ఏ విధమైన టెన్షన్ లేదు, గ్రామంలో పోలీసులు వున్నారు. 12వ తారీఖు తెల్లవారుజామున ఊరికి బయట ఈ క్లాష్ మోదలుకావడం జరిగింది. పోలీసువారు తగిన చర్య తీసుకోకపోవడం వల్ల జరిగిందని మనవి చేస్తున్నాను. ఆ గ్రామానికి నేను వెళ్లడం జరిగింది. వారు చెప్పింది ఏమిటంటే ఇది కేవలం స్వల్ప తగాదా. ఈ తగాదాను పెద్దదిగా చేసుకొని గ్రామంలో కక్షలు పెరుగుతున్నాయని అక్కడ ఒక వర్గానికి చెందిన మహిళ నిష్పక్షపాతంగా వివరాలు చెప్పడం జరిగింది. ఏమైనప్పటికి జరిగిన సంఘటన విషయంలో మనం రాజకీయపరంగా పోకుండా పెద్దలందరూ కలిసి సుహృద్భావంతో ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అందుకు ప్రభుత్వం తక్షణం కొన్ని చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా అక్కడి తగాదాలో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌ను పాచికలుగా ఉపయోగించుకొంటున్నారు. వారిని ఆ గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి చైర్మన్ వాళ్లు ఒప్పుకొన్నారు. అందుకు ట్రైబల్స్ కూడా ఒప్పుకొన్నారు. మేము కూడా వెళ్లి అడిగాము. అక్కడ వారికి అక్కడ ఆస్థిపాస్తులేమీ లేవు కాబట్టి ఇంకోచోట కాలనీ కట్టించి పునరావాసం కల్పించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. ఆ గ్రామంలోని పెద్దలు, అట్లాగే అక్కడి పరిస్థితి గురించి ఈ వేళ ఆవేదన వ్యక్తపరుస్తున్నవారు అందరూ కూర్చుని కలిసికట్టుగా ఆ గ్రామంలోని తగువు తీర్చడానికి పనిచేయాలని మనవి చేస్తున్నాను. ఇక దీనిని రాజకీయం చేయాలని ఇక్కడి నుంచి పెద్దలు, శాసనసభ్యులు ఎంతో మంది లారీలు, బస్సులు, కార్లు వేసుకొని ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. వీరు వెళ్లినప్పుడు అక్కడ గ్రామస్థులు ఎవరూ లేరు. ఎవరిమటుకు వారు భయపడి పారిపోవడం జరిగింది. అందువల్ల ఇలాంటి రాజకీయం లబ్ధి కోసం ప్రయత్నించకుండా గ్రామంలో కక్షలు లేకుండా సుమృద్భావ వాతావరణం నెలకొనడానికి కలిసికట్టుగా పనిచేయాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వారు చనిపోయిన కుటుంబాల వారికి సానుభూతి ప్రకటించడమే కాకుండా పునరావాసం కల్పించాలి లేక నష్ట పరిహారం ఇప్పించాలి. అక్కడ చనిపోయిన వారిలో ఇద్దరు ట్రయిబల్స్. మిగతా ఐదు మంది బ్యేక్‌వర్డ్ క్లాసెస్‌కు చెందినవారు. కాబట్టి ఆ కుటుంబాల వారికి పునరావాసమైనా కల్పించాలి లేక నగదు నష్టపరిహారం గాని ఇప్పించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. జయప్రకాశ్ (తెర్లం) :- అధ్యక్షా, క్రిందట నెల 12వ తారీఖున విజయనగరం జిల్లా గరుగుబిల్లి గ్రామంలో జరిగిన దారుణ సంఘటన గురించి ఇంతవరకు మిత్రులు సాంబశివరాజుగారు చెప్పారు. అక్కడ వర్గ తగాదాలు తప్పిస్తే ఏమీ లేవని వారు అన్నారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. 1982వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటయినప్పుడు ఆ గ్రామంలోని మెజారిటి ప్రజలు తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై ఆ పార్టీలో చేరడం జరిగింది. మొదటి నుంచి ఆ గ్రామంలో తగవులు వున్నాయన్న మాట వాస్తవమే. అంతవరకు కూడా మన రాష్ట్రంలో, ముఖ్యంగా మా ప్రాంతంలో ఇంకొక పార్టీ లేకపోవడం వల్ల అంతా ఒకే

పార్టీలో వుండడం యదార్థమే. 1982లో తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పుడు ఆ గ్రామ ప్రజలలో చాలామంది తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై ఆ పార్టీలో చేరడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక 12వ తారీఖున జరిగిన గలాటాలో ఏడుగురు చనిపోవడం జరిగింది. అయితే నూతి దగ్గర మొహం కడుక్కొంటుంటే ఒకరిని చంపారనీ, టీ త్రాగుతుంటే ఒకరిని చంపారని మిత్రులు సాంబశివరాజు గారు చెప్పారు. అయితే అసలు వాస్తవం ఏమిటంటే 12వ తారీఖు తెల్లవారుజామున 61/2 గంటలకు తెలుగుదేశం పార్టీకి చెందినవారు వేరుశనగ వేయడానికి వెడుతుండగా వారిని కాంగ్రెస్ పార్టీవారు అడ్డగించడం, అక్కడ కొట్లాట జరగడం, స్పాట్‌లోనే ఇద్దరు చనిపోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. రాజుగారు చెప్పినట్టు అప్పటికే వారం రోజుల క్రితం నుంచి ఆ గ్రామంలో ఆర్మ్‌డ్ పోలీస్ పికెటింగ్ వుంది. ఆ గ్రామంలో 144వ సెక్షన్ కూడా ఉంది. అక్కడ ఎనిమిది మంది ఆర్మ్‌డ్ పోలీస్ కానిస్టేబుల్స్, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ వుండగా ఇట్లాంటి కొట్లాట జరిగింది అంటే దీనిని అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. అక్కడ ఇద్దరు వ్యక్తులు చనిపోయిన తరువాత చాలా మంది అక్కడి నుంచి పారిపోతే తరువాత డిఫరెంట్, డిఫరెంట్ ప్లేసెస్‌లో మరొక ఐదుగురిని చంపడం జరిగింది. అంతేకాక మొత్తం 22 ఇళ్లను లూటీ చేయడం జరిగింది. దాని ఫోటో కాపీ కూడా మీకు పంపిస్తున్నాను. ఈ దహనకాండ జరగడానికి కనీసం నాలుగు గంటల టైం పట్టిందని మనవి చేస్తున్నాను. అయితే అక్కడ ఆర్మ్‌డ్ పోలీస్ వుండి కూడా ఏమి చేస్తున్నారు. అక్కడ 144వ సెక్షన్ కూడా వుండింది. ఏదో అనుకోకుండా ఒక సంఘటన జరిగింది, అందులో ఒకరిద్దరు చనిపోయారు అంటే వారు ఏమీ చేయలేకపోవచ్చు కాని నాలుగు గంటల పాటు దహనకాండ జరిగితే వారు ఏమిచేశారు? కనీసం పోలీసులు గాలిలోకి తుపాకి పేల్చినా ఇలాంటి అనర్థం జరిగివుండేది కాదని మనవి చేస్తున్నాను. ఇక రెండవది ఈ తగవుకు కారణం ముఖ్యంగా మిత్రులు సాంబశివరాజుగారు చెప్పినట్టు అక్కడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీ అని వుండేవారు ఆయన 11వ తారీఖున గ్రామంలో రాజీ చేస్తానని చెప్పి అక్కడి వారిని రమ్మనడం జరిగింది. ఆ రోజు నేను కూడా వెళ్లడం జరిగింది. అతను మొత్తం తెలుగుదేశం పారీవారికే నోటీసు పంపించారు. కాంగ్రెస్ పార్టీ వారికి నోటీసులు పంపించడం జరగలేదు. 11వ తారీఖు సాయంత్రం 5 గంటల వరకు మేము అక్కడ వుండడం జరిగింది. అయితే బాలాజీగారు మాకు తిరిగి కబురు కూడా చేయకుండా ఎస్కార్ట్‌లో ఎడిషనల్ ఛార్జ్ వుందని అక్కడి నుంచి వెళ్లిపోవడం జరిగింది. మేము అక్కడ సాయంత్రం 5 గంటల వరకు వుండి ఎస్.ఐ. గారిని కలిసి గ్రామంలో పరిస్థితులు బాగాలేవని, వెంటనే రాజీ చేసేందుకు చర్య తీసుకోవాలని చెప్పడం జరిగింది. అప్పుడు ఎస్.ఐ. గారు ఈ రోజు రాజీ లేదు. మీరు మీ గ్రామానికి వెళ్లిపండి అని అనడం జరిగింది. అయితే మా తాలూకు వారు ఏమి చెప్పారంటే అప్పటికే రాత్రి ఆరున్నర అయిపోయింది. పరిస్థితులు బాగాలేవు కాబట్టి గ్రామానికి వెళ్లలేము అని చెప్పి ఆ రాత్రి చీపురుపల్లిలో వుండిపోవడం జరిగింది. అయితే 12వ తారీఖు తెల్లవారి 61/2 గంటలకు ఈ దుర్ఘటన జరిగిపోయింది. మావారు అంతా చీపురుపల్లిలో వుండిపోయారు. దీనికి కారణం సి.ఐ. ఎందుకంటే ఆయన రాజీకి పిలిచారు అది పేపర్లో కూడా వచ్చింది, మీకు ఆ కాపీ కూడా పంపిస్తాను. ఆయన రాజీకి పిలిచి తప్పించుకొన్నారు. రాజీకోసం అవతల

కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రం నోటీసులు ఇచ్చారు. మాకు వున్న అనుమానం ఏమిటంటే పోలీసువారు కాంగ్రెస్‌వారితో కుమ్మక్కయి ప్రీప్లాన్ ప్రకారం ఇది జరిగిందనిపిస్తోంది. తరువాత 12వ తారీఖు రాత్రి సుమారు 9 గంటలకు మాకు ఈ భోగట్టా తెలిసి 13వ తారీఖు తెల్లవారి మేము విజయనగరం వెళ్లి అశోక్‌గజపతిరాజు, చైర్మన్. మేము అందరం కలెక్టరు దగ్గరకు 12 గంటలకు వెళ్లి కలవాలనుకొంటే ఆయన అప్పటికే గరుగుబిల్లికి వెళ్లిపోయారని చెప్పారు. వెంటనే హుటాహుటిన మేము బయలుదేరి వెళ్లి సాయంత్రం 5 గంటల వరకు గరుగుబిల్లిక్ చేరుకొన్నాము. అయితే మేము గరుగుబిల్లిలో వున్నా అక్కడికి ప్రభుత్వాధికారులు ఎవరూ రాలేదని, వారు రావడం లేదని చెప్పారని సభాముఖంగా మనవి చేస్తున్నాను.

11-40 ఉ. సాయంత్రం 5 గం॥ల తరువాత చీపురుపల్లి వచ్చి ఎస్.పి., డి.ఎస్.పి. గార్లను కలిసి ఆ విషయం అంతా చెప్పడం జరిగింది. అదే రోజు సాయంత్రం 6 గం॥లకు అప్పుడు చీపురుపల్లి, విజయనగరం ఫోన్ చేసినప్పటికి కలెక్టర్ ఆఫీసు నుంచి ఇప్పుడు బయలుదేరి పోయారు. 10 నిమిషాలు అయిందని చెప్పారు. ఏడు మార్లు ఫోను చేస్తే ఏడుమార్లు కూడా ఇదే రిప్లయి వచ్చింది. తిరిగి. మేము అంతా ఇక్కడ నుంచి బయలుదేరి విజయనగరం వెళ్తుంటే దారిలో కలెక్టరుగారు వెళ్లడం జరిగింది. కలెక్టరు గారిని కలవడానికి అశోకగజపతిరాజు గారు, చైర్మన్ గారు వెళ్లిపోతే, నేను ఆ రోజు కలెక్టరుగారిని కలవాలని అక్కడే ఉండిపోవడం జరిగింది. కలెక్టరు గారు తిరిగి గరుగుబిల్లి సందర్శించారు. రాత్రి 8-00 గంటలకు గెస్టుహౌసులో ఆయనను పట్టుకుని, బాబూరావు గారు ఇది అంతా కూలంకషంగా చెప్పడం జరిగింది. అయ్యా, 12వ తారీఖున ఉదయం జరిగింది. మగవారు లేరు - ఆడవారు ఉన్నారు - వారు ఆకలితో బాధపడుతున్నారు - కనీసం నిత్యావసర వస్తువులు సప్లయి చేయమని రిక్వెస్టు చేయడం జరిగింది. స్త్రీలను కొట్టరాని చోట కొట్టారు. మాకు బాధగా ఉందని చెప్పితే దాని విషయంలో కలెక్టరుగారిని రిక్వెస్టు చేశాము. ఇద్దరు లేడీ డాక్టర్సును పంపించండని చెప్పాము. వారు చెప్పలేని పరిస్థితులో ఉన్నారని చెప్పాము. తప్పకుండా పంపిస్తానని కలెక్టరుగారు చెప్పారు. అయినప్పటికి అక్కడ ఏమీ జరగలేదు. నిత్యావసర వస్తువులు గాని, లేడీ డాక్టర్సును గాని పంపించలేదు. అదే విషయంలో 15వ తారీఖున మా జాయింటు సెక్రటరీ గారు గరుగుబిల్లి సందర్శించడానికి వస్తే మేము అంతా కలిసి బయలుదేరి వెళ్లడం జరిగింది. ఆ రోజు వరకు కూడా ఎవరికి కూడా నిత్యావసర వస్తువులు గాని డాక్టర్లు గాని పంపించడం ఏమీ జరుగలేదు. అక్కడ ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తున్నది అని మనవి చేస్తున్నాను. 15వ తారీఖున మేము అంతా తిరిగి వచ్చిన తరువాత ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం నుంచి అక్కడి ఆకలి బాధతో వస్తున్న పేదవారికి, గిరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి ఎటువంటి సౌకర్యం లేదని నేనూ, బాబూరావు గారు అక్కడ ఉండి మా నాయకులు, జాయింటు సెక్రటరీ గారు అశోకగజపతిరాజు గారు ఎంఎల్ఏలు అంతా కలెక్టరు గారితో కలవాలని వెళ్లారు. 15వ తారీఖు రాత్రి బియ్యం, వంట పాత్రలు సమకూర్చి తెల్లవారుజాము వరకు ఆ గ్రామంలో మా పార్టీ పరంగా చనిపోయిన వారిక్ ఒక్కొక్కరికి రు.

1,000 చొప్పున, 20 కిలోల బియ్యం, 10 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. అదే రోజు రాత్రి చంద్రబాబు నాయుడు గారికి కలెక్టరు గారు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో సహాసర శాసనసభ్యులు శ్రీ ఎల్.బి. దుక్కుదారు గిరిజన పేదలకు అన్యాయం జరిగింది దీనిపై ఎటువంటి చర్య తీసుకోలేదు ఎవరు కూడా. ప్రభుత్వ అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించారు అని అడిగినప్పుడు - కలెక్టరుగారు నియోజకవర్గాన్ని సక్రమంగా చూడడం లేదు, తిరగడం లేదు కాని ఇంకొకరి నియోజకవర్గం విషయం నీకు ఎందుకు? అని కలెక్టరు గారు అన్నారు. ఆ ఇమ్యూ పత్రికా ముఖంగా వచ్చింది. అది కూడా పంపిస్తున్నాను. దాని విషయంలో - ఒక శాసనసభ్యుణ్ణి 10 మందిలో అవమానపరిచారని మనవి చేస్తున్నాను. ఆ విషయం ప్రివిలేజ్ మోషన్ తమకు కూడా ఇవ్వడం జరిగింది. ఆ తరువాత, 16వ తారీఖున మేము అక్కడ పేదవారికి, ఇంతవరకు కూడా నిత్యావసర వస్తువులు సప్లయి చేయలేదు, డాక్టర్సును పంపించలేదు. చనిపోయాక మగవారు అంతా భయపడి పారిపోయారు. ఆడవారు ఆకలితో బాధపడుతున్నారు. 16వ తారీఖున మేము నిరాహారదీక్ష చేయడం జరిగింది. సాయంత్రం డిఎస్పి. గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఒక్క పైసా గాని, కిలో బియ్యం కాని ఎటువంటి సహాయం వారికి అందలేదు. తరువాత, 17వ తారీఖు ఉదయం మా జిల్లా మంత్రిగారు అయిన శ్రీ జగన్‌మోహనరావుగారు ఆ గ్రామాన్ని సందర్శించడం. మ॥ 2-00 గం॥లకు ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. వారితోపాటు జిల్లా యంత్రాంగం అంతా కదిలివెళ్లింది తప్పితే 12వ తారీఖు ఉదయం 6 గంటలకు జరిగితే 17వ తారీఖున మధ్యాహ్నం 2 గంటలకు అక్కడికి వెళ్లారు. అక్కడికి పోలీసులు తప్పిస్తే, కలెక్టరు గారు ఒక్కమారు తప్పిస్తే, జిల్లా నుంచి డాక్టర్సు వెళ్లడం జరగలేదు. అక్కడ ప్రభుత్వం ఉందా? జిల్లా యంత్రాంగం ఉందా యని అడుగుతున్నాను. మేము అడిగేది ఏమిటంటే - సంఘటనలను ఎవరు అడ్డుకోలేరు - కనీసం వారికి తిండి సౌకర్యం అయినా కల్పించలేని పరిస్థితిలో ఉందా యీ ప్రభుత్వం అని అడుగుతున్నాను. మేము అడిగింది ఏమిటి? ఆకలితో చచ్చిపోతున్నారు - కనీసం బియ్యం ఇవ్వండి, ఎక్స్‌గ్రేషియా ఇవ్వండని అడుగుతున్నాము. నాలుగు రోజులు అయినా కూడా వారికి ఏమీ సహాయం జరగలేదు. ఆ రోజు మంత్రిగారు వెళ్లి అక్కడ అంతా పరిస్థితి చూసినాక మంత్రిగారు బొబ్బిలి వెళ్లడం జరిగింది. ఆ పేపరు కట్టింగు పంపిస్తున్నాను. మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటు - ఇప్పుడు మీకు ఏమి ఫర్వాలేదు, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో లేదు. కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నదని చెప్పారు. ఇది పేపరులో వచ్చింది. ఆ విషయం మీకు మనవి చేస్తున్నాను. వారు అధికారంలో లేరు, ఎవరు ఏమి చేయలేరు, మీకు ఏమీ ఫర్వాలేదని చెప్పినట్లు పేపర్లో వచ్చింది. దాని గురించి ఖండించలేదు మంత్రిగారు. పేపరులో ఏమైనా పొరపాట్లు వస్తే ఖండించే బాధ్యత మంత్రిగారికి ఉన్నదా లేదాయని మనవి చేస్తున్నాను. ఎక్స్‌గ్రేషియా గురించి - కనీసం గిరిజనులకు, వెనుకబడిన వారికి ఇవ్వండి అంటే, ఆ రోజు కూడా ప్రొవిజన్ లేదు ఇవ్వడం లేదని చెప్పారు.

(ఇంటరప్షన్సు)

అధ్యక్షా, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ప్రభుత్వపరంగా చాలా ఆలోచించాలని చెప్పారు. రూల్సు ఉండవచ్చు - టైమ్ పట్టవచ్చు ఇవ్వడానికి - అదే రోజున మంత్రిగారితో కొందరు కాంగ్రెసు నాయకులు వెళ్లి తెలుగుదేశం వారు వచ్చారు. కాబట్టి మనం కూడా మృతుల కుటుంబాలకు రు. 1000 ఇస్తామని అన్నారు. ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా రావడానికి అడ్డంకులు ఉండవచ్చు - టైమ్ పట్టవచ్చు. వారు ప్రకటించినది అంతా ఇవ్వాలని సభాముఖంగా కోరుతున్నాను. ఈ ఇన్‌సిడెంటు జరిగిన తరువాత ముఖ్యంగా యీ ఇన్‌సిడెంటుకు ముందు కారకులైన సర్కిల్ ఇన్‌స్పెక్టరు - బాలాజీరావు వారి నెగ్లిజెన్సు వల్ల ఇది అంతా జరిగిందని చెప్పి, దానికి బాధ్యులు ఆయన అని మనవి చేస్తున్నాను. వెంటనే అతడిని సస్పెండు చేయాలని డిమాండు చేశాము. దానికి - ఒక వారంలో రోజులు పోయిన తరువాత ఎక్కడికో ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎక్స్‌గ్రేషియా విషయంలో మంత్రిగారు వచ్చినప్పుడు అ విధంగా చెప్పి మరునటిరోజు చనిపోయిన గిరిజన కుటుంబాలకు 10 వేలు చొప్పున డ్రా చేసి ఇవ్వడం జరిగింది. బిసిలకు, వారికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనికి సంబంధించిన నిందితులు ఎవరు అయినప్పటికీ కూడా పార్టీపరంగా భేదం లేకుండా కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను. ఇంతవరకు మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నారు? తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Ashok Gajpathi Raju :– I will not repeat what the Hon'ble Member has said. Vizianagaram district has been a very, very peaceful district. In fact, the Minister will know that least Police force is there in Vizianagaram district. Unfortunately, till the new Government took charge, murders were unheard of in Vizianagaram district. Why are people getting interested into swooping to this levels of political murders? If one tries to analyse, it is because of partisan protection, Sir. Even...

(INTERRUPTIONS)

Before this incident occured in Garukubilli village – one week approximately before that – despite of Police picket being there, a few Constables and the S.I. were beaten away by the Congress-I goondas in that village. That is why, the Police Force became inactive in that village. There was another incident also occured in the same district headquarters wherein the same Congress–2 sympathisers attacked the Police Station and taken away anti-social elements. This is the level of connivance that has led to this incident.

11.50 ఉ. శ్రీ కె. రోశయ్య :- ఆయాం నాట్ అబ్‌స్ట్రక్టింగ్ హిం.... గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు కొంచెం గౌరవప్రదంగా మాట్లాడితే బాగుంటుందని సబ్‌మిషన్ తప్ప - ఐ లీవ్ ఇట్ టు యు ....

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. వసుమాకెడ్డి :- మధ్య మధ్య ఒక పుల్ల వేసి డిస్టర్‌బెన్సు చేయడం తప్ప... ఒక వ్యక్తి మాట్లాడుతుంటే...

Sri P. Ashok Gajapathi Raju :- My submission to this –

(INTERRUPTIONS)

Sri. K. Rosaiah :- I have made an appeal. తెలుగుదేశం వైపు నుంచి మాట్లాడుతున్నప్పుడు కాంగ్రెసు గూండాలు అంటే - తిరిగి మళ్లీ ఒక పదం రావలసి ఉంటుంది కాబట్టి అది గౌరవప్రదంగా ఉండదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు :- జిల్లా మంత్రిగారు ఉన్నారు - అప్పీలు చేయడానికి లెజిస్లేటివ్ ఎఫీయిర్స్ మినిష్టరుగారు ఉన్నారు - హోం మినిష్టరు గారు ఉన్నారు. ఈయన ఎవరు? చీఫ్ మినిష్టరా?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- డి. విద్యాధరరావుగారు - 297 మందిలో అబ్జెక్షన్ చెప్పవచ్చును కాని... ఐడోంట్ ఎలో....

(ఇంటరప్షన్)

శ్రీ కె. రోశయ్య :- మంత్రిగా కాకుండా, శాసనసభ్యునిగా కూడా నాకు తోచిన అభిప్రాయాలు తమ పర్మిషన్‌తో ఎక్స్‌ప్రెస్ చేసే అధికారం నాకున్నది. ఈయన మంత్రా?... ముఖ్యమంత్రా?... ఇన్నాళ్ల నుంచి ఏమి అనుభవం ఉందండి?...

శ్రీ కె. విద్యాధరరావు :- ఇన్‌సిడెంటు మీద చర్చ జరుగుతుంటే, ప్రశాంత వాతావరణం వుండేట్లు చూడవలసిన అవసరం ఉన్నది. తమరు ఉన్నారు కాషన్ చేయడానికి - ప్రతి దానికి డి.కె. సమరసింహారెడ్డిగారు, రోశయ్యగారు లేవడం, ఇది ఎంతవరకు సమంజసమో చెప్పండి?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్రొవొకెటివ్ వర్డు వాడారు - అవతలివారు కూడా ఇటాగే వాడతారు - డిస్టర్‌బెన్సు అయిపోతుంది....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, My intention is not to raise any controversy. Infact ....

శ్రీ కె. బాపిరాజు :- అయాం నాట్ డిస్టర్‌బింగు యు... దయచేసి జస్టు క్లారిఫికేషన్ - హావ్ యువర్ ఫుల్ టైమ్... కె. విద్యాధరరావుగారు నా మీద సానుభూతి చూపినందుకు ధన్యవాదాలు - లెజిస్లేటివ్ ఎఫెర్స్ మినిష్టరు గారు ఉన్నారు - ఉన్నారు అని చెప్పవలసిన అవసరం లేదు. నేను అందరికీ తెలుసు. లెజిస్లేటివ్ ఎఫెయిర్ మినిష్టరు అని వెనకాల

కాన్‌ఫిడెన్సు తీసుకోవలసిన అవసరం లేదు. If you have got any respect to the Legislative Affairs Minister, మనం బిఎసిలో ఏది మాట్లాడుకున్నామో అది నడుపగలిగితే బాగుంటుంది. I am going to support fully. Kindly support the decisions taken in the B.A.C. హృదయపూర్వకంగా కోరుతున్నాను.

Sri P. Asoka Gajapathi Raju :– Sir, I have no intention to raise any controversy. In fact, my friend, one of the senior most Legislator, he himself said that the person was the Congress (I) sympathiser. We request our Minister, respected Minister, my Honourable learned friend, not to behave like a jack-in-the-box.

Mr. Deputy Speaker :– You have already used the term 'Congress Gundas'. Further you are using complicated and more provocative words. You are an experienced and a learned legislator. You will receive it in the same coin from the other side; thereby you are disturbing the House and wasting the time.

Sri P. Asoka Gajapathi Raju :– Sir, there is a teacher, about whom the Minster said that he is a Congress (i) sympathiser. He is the main instigator. He is a Government employee, a teacher. He is still on the rolls receiving salary from the Government. He is receiving support from the party which is in power with Government.

In this particular ghastly incident, the group that has sympathy to the Congress party, if I may be permitted to put it in that way because other are not accepting, is getting full protection from the Government. This is an unfortunate thing. Clashes have occured ; but the Government have taken grossly a partisan attitude and it has created problem recently.

In the Vizianagaram District, there are 12 Legislators 8 belong to T.D.P., 4 belong to Congress. In this particular village, any election you take, is advantageous to the T.D.P. The majority of the people are with the T.D.P. This is verifiable fact which anybody can verify. The unfortunate thing was that an incident occured on 11th. The Minister from the District visited the Village on 17th.

(INTERRUPTIONS)

Sri K. Bapi Raju :– In politics 49 X 0 : Zero .....

Sri P. Asoka Gajapathi Raju :–Sir, my good friend Mr. Bapi Raju is trying to divert me for reasons which he himself knows. I do not know whether this comes under the legitimate activities of the Minster for Legislative affairs. There was a 6 days gap between the incident and the minister's visit. The Minister was busy, ofcourse, with enthusiasm receiving garlends because he was recently came to that office. In fact, it is not only the Minister but the District administration also has failed. After visiting the village on 12th, we called on the Deputy Inspector-General of Police and the Superintendent of Police. The DIG listened sympathetically. The S.P. mentioned that 10 Constables were suspended. Why were the Constables inactive? Because, the C.I. has instructed them to remain inactive. He did not even report the matter to the S.P. The S.I and the Constables were assaulted. The S.P. was surprised to Know this. This is the level of Connviyance of the C.I. with the Congress sympathisers, as I may call it. That is why, 7 people were murdered in cold blood, in cold blood nothing short of it that too by Congress sympathisers. We are in inactive Government. 10 Constables were suspended and they were made scape goats. The officers responsible for it are going about happily and the politicians of the district were happened to be ruling party saying that nothing will come out.

I myself reached the district administration i.e., the wing of the Government seven times. I could not meet but my collegue, my friend Mr. Jai Prakash was able to meet the district adminstration and represented the problem. In the attack of the village, they put sticks in the veginas of the women fold. This is the level of atrocities that were conducted in the village. We requested that a medical team along with medicines be sent to the village. Besides that 22 houses were destroyed.

(INTERRUPTIONS)

The Congress sympathisers urinated in food items and saw that women and children eat it. This is unheard of even in Nazi Government but it is in the Channa Reddy regime. This is the level of atrocities that was done in the village.

(INTERRUPTIONS)

12.00 I have visited the village three times. We have brought everything to మ॥ the notice of the S.P. and the DIG also; but I could not reach the collector, my friend reached the Collector and he brought everything to the notice of the Collector. We have requested our Party High Command to send our General Secretary to this village. The Legislators of Vizianagaram and neighbouring districts Srikakulam and Visakhapatnam have also visited the village. We visited the village again on 12th and again on16th. I expected some improvement in the circumstances. Unfortunately, things were deteriorated. For four days, nobody had eaten food in the village. There was no food to eat, no water to drink. Houses were smashed. No body was in the village. Everybody left the village except old people and children. Not even the cattle and sheep were spared. They were decoited by the sympathisers of that party, you know to which party they belong. All the grain taken away by them. What happened after that? The respected ruling party Legislators went there and removed the tribals from that village. Two tribals were killed in cold blood by those sympathisers and they removed the tribals from that village. Is it one section of the people is getting protection from the constitution of the land? Instead of providing protection to the tribals, the great ruling party is there to displace the tribals. Tomorrow these tribals will be sent out from A.P. Is this the attitude of this Government ? Is this what our senior most Legislators in the Assembly tell us, it ought to be done? What a shameful act? This is what the Congress M.L.A. has said. The Minister should atleast rise to the occasion and protect the weaker section people who have the right under the constitution of India.

శ్రీ సాంబశివరాజు :- అధ్యక్షా .....

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- మీరు ఏమో మైల్డుగా, స్మూత్‌గా చెప్పారు వారు ఏమో వైల్డుగా,హేట్‌గా చెప్పుతున్నారు...

(ఇంటరప్షన్)

శ్రీ.కె. విద్యాధరరావు :- దయచేసి వైల్డు అనే మాటను తమరు ఆ ఒక్క పదాన్ని ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను. It is not wild.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- లేదండి...

శ్రీ.కె.విద్యాధరరావు :- 16 వరకు మంత్రిగారు వెళ్ళ లేదు అంటే ఇది మైల్డు అంటారా? ఇది కెనాడ్ అంటారా? అరాచకం అంటారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆయన చాలా ఎఫెక్టివ్‌గా చెప్పుతున్నారు.

(ఇంటరప్షన్)

It is perfectly parliamentary. The tone and tenor of the Member is like that. That is what I discribed that is all.

శ్రీ.కె. విద్యాధరరావు :- ఇది పార్లమెంటీరియన్ అంటే నాకు అభ్యంతరం లేదు.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- స్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.. రాజుగారిని చెప్పనీయండి?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సమాధానం చెప్పవలసిన మినిష్టరు ఉంటారు వారు చెప్పుతారు. మీరు ఉన్నత స్థానంలో ఉన్నవారు కామెంటు చేస్తె ఎట్లా?...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కామెంటు చేయడం నిఉద్దేశ్యంకాదు. కాని సభను కమక్షన్స్, ఏమోషన్స్ చేస్తె, కొంచెం స్మూత్‌గా పోయేటట్లుగా చేప్పాలని అనవసరంగా కమోషన్స్, ఎమోషన్స్ చేయవద్దని...

Sri. P.Asoka Gajapathi Raju :- I am in anguish. I am in pain. My brother and sisters...

Mr. Deputy Speaker :- But still there are some limits.

Sri. P.Asoka Gajapathi Raju :- They have urinated in the food items. So probably people like us get emotion. Being human may be my fault. I do not mean any disrespect. But when we visited the village on 16th, we found everything much more worst condition. Again, we called on the S.P. We told him the position. He said that as far as law and order was concerned, it was O.K. but for the rest of the things, he was helpless. We rang up to the district administration. Our Party General Secretary came there and gave us time. We went there and met him. We expressed our anguish on the issue. When Mr. Dukku met the district administration, The district administrtion said that Mr.Dukku, a tribal Legislator, was inefficient, inaffective, had not business to represent anything outside his constituency. This is how out Government is funning the district administration. We have given a representation to you a privilege motion, it is left to you to decide

whether the district administration ought to have said and ought to behave. but over all the unfortunate thing even not is that violence has.not come to an end in Vizianagaram district which is probably--just a beginning. Systematically, the Congress Party, they get angry if I say so, the congress sympathisers are going around, looting, murdering and creating untold misery on the people of the district because the people are happended more inclined and supported the TDP. This is the factual situation, Waht our demands were very simple. Medical attention should be reached to the victims. Besides medical attention, the culprits are to be boooked and the law should be permitted to take its own course. That has to be ensured. The C.I. should be suspended. The Government should behave like responsoble Government ought to behave and give some succor to all the victims. Above all the Government should tale the grip and behave like the Government and assire the people of Vizianagaram to whichever political party they belong that the village will be brought top the old status of peace-ful district and not become the violence-prone district that we are hearing day in and day out in the Assembly.

Thank you.

శ్రీ.పి. జగన్‌మోహన్ రావు:- వారు ఒక మాట అన్నారు. దాని గురించి కూడా క్లారిఫికేషన్ కావాలి

మిస్టర్ డిప్యూట్ స్పీకర్:- మీ వేరు ఎత్తలేదు కదా?...

శ్రీ.పి. జగన్‌మోహన్ రావు:- నా పేరు కూడా ఎత్తారుసార్ ఇందాక శ్రీ జయప్రకాష్‌గారు ఎత్తారు...

మ. 12.10 మిస్టర్ డిప్యూటీస్పీకర్ :- మీపేరు ప్రస్తావించలేదు కదా?

డా.పి.జగన్‌మోహన్ రావు:- నా పేరు తెచ్చారు.

(ఇంటరప్షన్)

శ్రీ.కె.విద్యాధరరావు :- 11నాడు ఇన్సిడెంట్ జరిగితే 15వ తేదీ వరకూ వెళ్ళలేదు. ఈ మాట అబద్ధమని చెప్పమనండి.

డా.పి. జగన్‌మోహన్‌రావు:-చంద్రబాబునాయుడు గారు అధికారంలో లేరు అని అన్నానని చెబుతున్నారు.

జయప్రకాష్ గారు ఎత్తారు నా పేరు

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :- మీ మీద పర్సనల్‌గా ఏమయినా ఉంటే చెప్పండి.

డా.పి. జగన్‌మోహన్‌రావు :- పర్సనల్‌గానే ఉంది. వారు ఏమన్నారంటే. చంద్రబాబు నాయుడుగారు అధికారంలో లేరని నేను ఆ స్పాట్‌లో అన్నానని అన్నారు. నేను అక్కడకు వెళ్ళినప్పుడు రెండు వర్గాల వద్దకు వెళ్ళి, ఆ మహిళలను అదగడం జరిగింది. మహిళల మీద అత్యాచారాలు జరిగాయని అశోక్‌గజపతిరాజుగారు చెప్పారు. దాని గురించి నా దృష్టికి వచ్చినత్తుడు, నేనుప్రత్యాకంగా, వేరేగా వాళ్ళని అడిగాను. వారు చెప్పింది. మాకు అటువంటివి ఎమీ జరగలేదు. అని చాలా వరకూ స్త్రీలు చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ.ఎ.మాధవరెడ్డి:- వారు స్టేట్‌మెంట్ ఇస్తారా?

డా.పి. జగన్‌మోహన్‌రావు :- ప్లీజ్ హియర్ మి.నిజం చెబుతుంటే భయపడతానేమిటి? వాస్తవం వినండి. నేను చెప్పేది వినడానికి భయం ఎందుకు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఫ్యాక్ట్స్‌లోకి పోకండి. కాంట్రడికక్ట చేయడానికి మీకు అవ్కకాశం లేదు. మినిస్టర్ గారు చెప్పాలి. పర్సనల్‌గా మీ మీద ఎట్రిబ్యూట్ చేసింది ఉంటే, దానికి చెప్పండి. మీ ప్రస్తావన వరకూ అవునో, కాదో చెప్పండి.

శ్రీ.కె. విద్యాధరరావు:- తమరికి రూల్స్ బాగా తెలుసెఉ. మాకూ తెలుసు వారికొక రూలు, మాకొకరూలు కాదు. వారికోన్యాయం మాకొక న్యాయం చేయరాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎట్రిబ్యూట్ చేసిన దాని గురించే చెప్పండి. మిగతావి కాదు.

శ్రీ.జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, ...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారు చెప్పిన తరువాత చెప్పండి.

డా.పి జగన్‌మోహనరావు:- నిజం చెబితే వినడానికి భయం ఎందుకండి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నిజమైనా, కాకపోయినా మీకు సంభంధం లేని విషయాలకు పోవద్దు.

డా.పి జగన్‌మోహనరావు:- అక్కడ రెండు చనిపోయిన వర్గాలు ఏవయితే ఉన్నాయో, అక్కడకు వెళ్ళిన సందర్భముగా ఆ మహిళలు బాబూ, చంద్రబాబునాయుడు గారు వచ్చి, ఇక్కడ బిల్డింగ్ కట్టుకుని, మాకందరికీ సహాయం చేసి 5 మంది చనిపూయిన వారికి సహాయం చేసి గుండాలను తెచ్చి చహాయం చేసి కొట్టిస్తామని అన్నారని" అండే నేను చెప్పాను. గత ప్రభుత్వంలో టి.డి.పి పరిపాలన చేసేది. ఇప్పుడు అది కాదు అని అంతవరకే అన్నాను. అది వేరేగా పత్రికలలో ప్రకటించారు. రెండవ విషయం. వెజినాలో స్టిక్స్ పెట్టారని ఆడవారు

చెప్పారని అన్నారు. ఎవరు చెప్పారో క్లారిఫై చేయాలి. ఎందుకంటే ఆ ఏరియాతో సంబంధం గల వ్యక్తిని నేను. ఆ చెప్పిన మహిళల పేర్లు ఇవ్వగలరా?

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :- అయన మీద పెడతారు. మీరు ఆయన మీద పెడతారు. ఇదే సరిపోతుంది.

(ఇంటరప్షన్)

ఇన్సిడెంట్ గురించి కాక, మీ మీద పెట్టిన ఎలిగేషన్ వరకూ చెప్పండి.

శ్రీ. ఎన్ చంద్రబాబునాయుడు:- మంత్రిగారు మాట్లాడుతూ, నేను ఆ గ్రామానికి వెళ్ళినపుడు, నేను బయట మనిషిని తెచ్చి, సపోర్ట్ చేస్తాను అన్నట్లుగా చెప్పారు. అది వాస్తవం కాదు. మేము ఆ గ్రామంలో సుమారుగా సాయంత్రం 4 గంటల సమయంలో అక్కడున్నాము. వారు బాధతో ఏడవడం జరిగింది. ఆవాల లక్ష్మీ అనే 16 సంవత్సరాల అమ్మాయి

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పేర్లలోకి పోవద్దు.

శ్రీ. ఎన్.చంద్రబాబు నాయుడు:- ఆయన ఛాలెంజ్ చేసినట్లుగా వేరు చెప్పమని అన్నాడు. నేను డాక్యుమెంట్స్ ఇస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ.కె.విద్యాధరరావు:- మహిళా మంత్రి అయితే చెప్పుకోడానికి ఉంటుంది కానీ...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- చంద్రబాబు నాయుడు గారూ, మీకు సంబంధించినంత వరకే చెప్పండి.

శ్రీ.బి. వెంకటేశ్వరరావు:- ఒక్క విషయం అధ్యక్షా. జిల్లా మంత్రిగారు కావడం వల్ల మీరు వారికి అవకాశం ఇచ్చారు. అదే మేము అప్పీల్ చేశాము. అంగీకరించారు. ఆ పలుసందర్భంలో కొన్ని చెబుతున్నప్పటికీకూడా, వారు "నేను ఆడవారిని అడిగాను, అటువంటిదేమీ జరగలేదు" అన్న సందర్భంలో ఆయన అన్సర్ చేసుకోకపోతే, న్యాయం కాదు. ఎక్కువ లోతుకు పోకుండా మాట్లాడాలి. వారికి అవకాశం ఇవ్వండి. 7గురు చనిపోయారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అందరికీ మాట్లాడనివ్వడానికి అవకాశమివ్వమంటారు. తరువాత లా అండ్ ఆర్డర్ చర్చకు టైము లేదు అంటారు. చివరకు దానికి టైము ఉండదు సరే చెప్పండి.

శ్రీ.ఎన్. చంద్రబాబు నాయుడు :- ఆవాల లక్ష్మీ అనే 16 సంవత్సరాల అమ్మాయికి చీకటి ప్లేసెస్‌లో కర్రపెట్టి నానా హింసలూ పెట్టారు. ఆడవారు ఇంట్లో ఉంటే, మగవారు భయపడి వెళ్ళిపోయారు. వారు తినే పదార్థాలలో యూరిన్ వేసి, పెంట వేసి, బలవంతంగా

తినిపించిన ఘనత వారికే దక్కింది. మేము వెళ్ళిన రెండవ రోజున వెళ్ళారు. మంత్రిగారు వెడితే, ఊరిలోకి కూడా రాకుండా చేశారు. అరగంట వారు ఉండలేకపోయారు. మేము వెళ్ళిన తరువాత కాంగ్రెస్ వారికి గూడ రు. 1000 వేలు యిచ్చారు. 25కేలోల బియ్యం పంచాము. ప్రభుత్వం వారి వద్ద నుంచి ఇంత వరకూ ఏమాత్రం రిలీఫ్ కూడా అందచేయలేదు. తిరుపతిలో ఏవరో పురుషోత్తం చనిపోతే రు.25వేలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. వెనుకబడిన తరగతుల వారు, ట్రయిబల్స్ చనిపోతే ఇంత వరకూ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. సమాధానం చెప్పాలి.

డా.పి జగన్‌మోహనరావు:- అధ్యక్షా, నాకు ఒక నిముషం అవకాశం ఇవ్వండి. నామీద ఎలిగేషన్ పెట్టారు. అరగంటలో కూడా ఉండనివ్వలేదన్నారు. ఇది సమంజసంకాదు. కరెక్ట్ కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఆ ఎలిగేషన్ మీమీద కాదు. గవర్నమెంటు మీద నో ఫర్‌ధర్ డిస్కషన్. హోంమినిస్టర్ రిప్లయ్ ఇస్తారు.

శ్రీ.ఎన్. చంద్రబాబు నాయుడు:- అందరినీ అదే మాదిరిడా చేశారు. ఇందులో చాలా పేర్లున్నాయి. గ్రామంలో భోరు భోరునఏడవడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నేను ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదు. హోం మినిస్టర్ రిప్లయ్ ఇవ్వాలి. మీరిద్దరూ ఏం మాట్లాడినా రికార్డులోకి పోదు.

12.20 మ॥ Sri. D.Srinivas:- Sir, There are two groups in Garugu billi village, Vizianagaram District,onelead by Sri. Chandaka, Chiranjeevi Naidu, S/o. Appala Naidu, Ex-Village Munsiff and the other headed by Senapathi Simmi Naidu and both the groups have been fighting for village supremacy and picking up quarrels now and then on petty issues. While the differences continued, the fictionist have taken up issue of un-authorised ayacut cultivating under various tanks to fight with each other. Inview of the tension in the village, an armed police picket consisting of 2 Head Constables and 4 Police Constables was posted in the village on 25.6.1990 and it was strengthened by posting 4 more Police constables from 6.9.1990.

2. As there was tension in the village, Section 144 Cr.P.C. was promulgated from 9.9.1990 for a period of two months. Action under section 107 Cr.P.C. was also initiated against 70 persons of Chiranjeevi Naidu group on 8.9.1990 and against 87 persons of Simmi Naidu group on 10.9.1990. the Circle Inspector of police, Cheepurupalli has called both groups for a compromise and a meeting was fixed on 11.9.1990 at Cheepurupalli but the meeting could not take place as the C.I. Was engaged in another case of suspicious murder.

3. On 12.9.1990 at about 6.00 A.M. there was a free fight and a clash between the two groups about harvesting of ground-nut crop. This resuted in the death of 5 persons viz. Valle Samba, Ithi Simhadrappadu, Thottora Lakshmi Naidu, Kallem Simmhadrappadu and Avala Sanyasappadu and injuries to three persons viz., Koti palli Sanyasi Dora, Podilapu Latchum Naidu and Polipalli Ramulu of Sri. Chandaka Chiranjeevi Naidu group. Two of the deceased are Tribals. similarly two persons belonging to the group of Sri. Senpathi Simmi Naidu Viz., Kottisa Sanyasappadu, Nadupuri Thaviti Naidu were killed and the others viz., Pathina Appala Naidu, Vavilappalli Sanyasi Naidu and Vavilappalli Appala Naidu were injured.

4. On receipt of information of 12.9.90, the C.I. Cheepurupalli along with his staff immediately rushed to the village. By the time C.I. reached village, all the affernees committed and expect the dead some of the injured and the police picket personnel, none of the male members was present in the village. After examining the injured, the C.I. has registered the cases in Cr. Nos. 99/90 and 100/90 and shifted the dead bodies and injured persons to Govt. Hospital cheepurupalli. The S.P. Vizianagaram. Addl. S.P. Vizianagaram, and Sub Divisional Police Officer. Vizianagaram along with staff rushed to Cheepurupalli and also to the village. The investigation was taken up by sub-divisional police Officer, Vizianagaram.

5.The investigation on diesel that both the groups got provoked over a petty issue and indulged in large scale violence resulting in the death of 7 persons. The armed picket posted in the village failed to take any action to prevent the violent activities and all the Police personnel in the picklet duty i.e. 2 H.C.s and S.P.Cs were, therefore, placed under suspension on 13.9.90.

6. In Cr. No. 99/90, 51 persons belonging to the group of Sri Senapathi Simmi Naidu including himself were identified as accused and 36 of them have so far been arrested and remanded. Sri. Simmi Naidu is still absconding. In the other Cr.No.100/90, 46 persons belonging to Sri Chandaka Chiranjeevi Naidu including himself were identified as accused and 25 of them have os far been arrested and remanded. Sri Chiranjeevi Naidu is till abscanding.

7.Police picket has been posted in the village and the situation is reported to be peaceful now.

శ్రీ. డి. శ్రీనివాస్:- అధ్యక్షా, ఈ విషయమే కాకుండా గౌరవ సభ్యులు వేరే కొన్ని విషయాలె కూడా సభ యొక్క దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ ఇస్యూస్‌లో ఏదయితే పొలిటికల్ పార్టీస్‌ను ఇన్‌వాల్వ్ చేస్తున్నారో, మరి అక్కడ సమస్య చూచినట్లయితే ఏమీ పొలిటికల్ పార్టీస్‌కు ఏమీ సంబంధం ఉన్నట్లు కనపడడం లేదు.

Sri. K. Vidyadhara Rao :- Sir, his own partymen have alleged.

Sri.D.Srinivas :- Once we are in the House, it does not make any difference whether we belong to this Party or that party. If somebody belongs to Congress or TDP we cannot help. However, it is a fact that the whole trouble started because of a petty quarrel. It is unfortunate that some honourable member says that the Government is partial or it is not talking severe action, to arrest the culprits.

As far as the word used by my friend Mr. Ashok Gajapathi Raju (goondas he said), and later withdrawn by him-I have nothing much to say about it. But, let me firmly say that the Government is committed to maintain peace and tranquility in the State. There is no question of favouring this party or that party, and the loyalties to any Party does not count. Government has already taken action, and it will take further action to trace and arrest the other culprits also and they would be brought to book. Regarding medical assistance, if it has not been provided, we will see that it is given. We will allow the law to take its own course.

Mr.Dy.Speaker :- They want stern action.

Sri. D. Srinivas :- There is no partiality. We will not interfere in the investigation or prosecution of the case. Some members have talked about the behaviour of Government. I may say that under the leadership of Dr. Channa Reddy this Government has the best image possible.

----laughter----

My friends on the other side may laught, but cannot deny the facts I once again reiterate we are quite impartial and the case would be dealt impartially.

శ్రీ.ఎన్. చంద్రబాబు నాయుడు :- ఇప్పుడు వీటి అన్నిటికీ కారణం

డాక్టర్ బి. సుందర రామిరెడ్డి :- (అత్మకూరు) ఆయన లీడరూ, డిప్యూటీ లీడరా? అంత అవకాశం ఇస్తున్నారు?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- చంద్రబాబు నాయుడు గారూ లా అండ్ అర్డర్ మీద డిస్కషన్ ఉంది.

శ్రీ.ఎన్.చంద్రబాబు నాయుడు :- చిన్న క్లారిఫికేషన్ సర్. నాకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తానూ అన్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- ముందే తీసుకున్నారు అవకాశం అంతకంటే రెట్టింపుగా. లా అండ్ అర్డర్ మీద డిస్కషన్ ఉంది ఇవ్వాళ.

శ్రీ.ఎన్.చంద్రబాబు నాయుడు:- అయన పేరు తెచ్చారు కాబట్టి క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

డాక్టర్ ఎం.వి.మైసూరా రెడ్డి :- (కమలాపురము) మా రాయలసీమను గురించిన డిస్కషన్ ఎప్పుడు వస్తుంది?

మిస్టర్ డిప్యూటి స్పీకరు:- రాయలసీమ కరువు విషయం రోజూ వాయిదా పడుతొంది.

శ్రీ.ఎన్. చంద్రబాబు నాయుడు : - ఓన్లీ క్లారిఫికేషన్.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- దీనికి ఎంత టైం అండీ మనం ఉపయోగించేది? బి.ఏ.సిలో 15 నిముషాలలో క్లోజ్ చేద్దాము అన్నారు. 15 నిముషాలూ పోయే. గంటపోయే - గంటన్నర పోయే .

శ్రీ. కె. విద్యాధరరావు :- ఆన్సర్ ఈజ్ ఇన్‌కంప్లీట్.

మిస్టర్ డిప్యూటి స్పీకరు:- మనకు ఎప్పుడూ అలాగే ఉంటుంది. దానికి ఏంచేద్దాం మనం?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నాకు అక చిన్న క్లారిఫికేషన్ కావాలి.

డాక్టర్ బి.సుందర రామి రెడ్డి గారూ, శ్రీ. ఏ.వీరన్న గారూ, మైసూరా రెడ్డిగార్లు లేచి నిలబడినారు

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- మీ ఆవేదన నాకు తెలుసు. అన్ని సబ్జెక్టులూ తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాను. మీ సమస్య నాకు తెలుసు. రాయలసీమ గురించి కూడా తీసుకు రావడానికి సకాలంలో ప్రయత్నాలు చేస్తాను. మీరు ఆబ్‌స్ట్రక్ట్ చేయకుండా ఉంటే ఆ సబ్జెక్టు తీసుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. మీరు దయచేసి కూర్చోండి.

డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి :- ఇలాంటివన్నీ తెలుగుదేశం పార్టీ వారికి మామూలేనండి

మిస్టర్ డిప్యూటి స్పీకరు:- ఇక వదిలేయండి.

శ్రీ.ఎన్.చంద్రబాబెనాయుడు :- అయ్యా మైసూరారెడ్డి గారూ ఎవరికీ మామూలా దేశంలో అందరికీ తెలుసు. నీవు మాకే చెప్పడం ఏమిటి? మీకూ మామూలే కానీ మాకూ కాదు.

(అంతరాయం)

శ్రీ.ఎం.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, లీడర్ కానీ. డిప్యూటీ లీడర్‌కానీ అడిగితే అవకాశం ఇవ్వవచ్చు. మాట్లాడితే చంద్రబాబు నాయుడు వైపు చూస్తున్నారు మీరు. ఇక్కడ ఇంతమందిమి ఉన్నా అటే చూస్తున్నారు. ఆయన లీడరా? డిప్యూటీ లీడరా? ఆయనకే అవకాశం ఇస్తే ఎట్లా? ఇటు కూడా ఇవ్వాలి.

శ్రీ. ఎన్. చంద్రబాబు నాయుడు :- 304 ఎవరికి ఇస్తారో కూడా తెలియదు నీకూ. రూల్స్ తెలియవు. ఏమీ తెలియవు. కూర్చోవయ్యా. రూల్సు చదువుకుని రావాలి.

(అంతరాయం)

డాక్టర్ ఎం.వి. మైసూరా రెడ్డి :- వారి కాన్‌స్టిట్యుయన్సీలో ఎన్ని రేపులు జరిగాయి అడగండి.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ.ఎన్.చంద్రబాబు నాయుడు :- 5వ తేదీన ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిన మాట వాస్తవం. కానిస్టేబుల్స్ నివారించడానికి పోతే ఒక హెడ్ కానిస్టేబుల్‌ని ఒక కానిస్టేబుల్‌ని క్రింద పడవేసి, కాళ్ళతో తన్ని విపరీతంగా కొట్టిన మాట వాస్తవమా? జిల్లా సి.ఐకు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. అయినా కూడా ఆ సి.ఐ ఏమాత్రం యాక్షన్ తీసుకోలేదు. అంతేకాదు. ఇది జరగలేదు కాబట్టి వీళ్ళు నలుగురూ 12వ తేదీ ఇన్సిడెంటు జరిగినప్పుడు వెళ్ళిపోయారు. మాకూ ఈ గ్రామంలో రక్షణ లేదని. మమ్ములను చంపినా ప్రభుత్వం పట్టించుకోదని వెళ్ళిపోవడం జరిగింది ఇది వాస్తవమేనా? అధ్యక్షా, ఇంకా రెండు. మూడు క్లారిఫికేషన్స్ కావాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- ఒక్కటయితే వస్తుంది కానీ. రెండు. మూడంటే అన్సర్ రాదండీ.

శ్రీ.ఎన్.చంద్రబాబు నాయుడు :- లేకపోతే తెప్పించి చెప్పండి సర్. 12వ తేదీన సుమారు 6 గంటల నుంచీ 12 గంటల వరకూ ఈ ఇన్సిడెంట్ జరిగింది. ఆ సందర్భంలో సలపాతి లక్ష్మణరావు అనే అయన 6 గంటలకు సి.ఐ దగ్గరకూ వెళ్ళి ఈ మాదిరిగా చంపుకుంటున్నారని ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోమని చెబితే. ఎటూ చంపుకుంటూ ఉన్నారు కాబట్టి చస్తారు. చచ్చిన తరువాత పోలీసు స్టేషనుకు వస్తారని చెప్పిన మాట వాస్తవమా? 6 నుంచీ 12 గుంటల మధ్య ఇన్సిడెంటు జరిగితే సి.ఐ అక్కడకు వెళ్ళలేదు. ఆయన గారు వెళ్ళని మాట వాస్తవమేనా ? ఆయన గారు వెళ్ళి ఉంటే ఇంత ప్రమాదం జరిగేది కాదు. ఇది పధకం ప్రకారం సి.ఐ కార్యక్రమం రూపొందించి దానిని ఇంప్లిమెంటు చేయించారు. అందుకని మంత్రిగారిని అడుగుతున్నాను ఇమీడియట్‌గా అయనను సస్పెండు చేస్తారా? ఇంతవరకూ చేయలేదు.

శ్రీ.ఎన్. చంద్రబాబు నాయుడు :- మూడవది క్రిమినల్ కేసులో మొదటి ముద్దాయి అయి సుమారు 7 మందిని చంపిన సిమ్మినాయుడు, నే టీచర్ యాంచి పోటరీ బెయిల్ తీసుకొని వేరే వూరిలో వుండి సంతకాలు పెడుతూ సాలరీ డ్రా చేస్తున్నాడు. ఇంతవరకు ప్రభుత్వం అతనిపైన ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు. ఒక వేళ ఇప్పటికీ యాక్షన్ తీసుకోకపోతే ఇప్పటికి అయినా సస్పెండ్ చేస్తారా? అదే మాదిరిగా మొత్తం ఆ గ్రామంలో వెనుకబడిన వర్గాలు అందులో గిరిజనులు, బి.సి.లు వున్నారు. సుమారు 7 మంది చచ్చిపోయినా ఇంతవరకూ ప్రభుత్వం ఏమి రిలీఫ్ ఇచ్చారు? వాళ్ళకు ఏమయినీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా? వారికి ఏమయినాటెంపరరీగా రిలీఫ్ ఇచ్చారా? ఈ విధంగా యివ్వకపోతే వారికి కొన్ని దృష్టాంతరాలు చెబుతాను. ముఖ్యమంత్రిగారు పురుషోత్తం అనే అతనికి కాళ్ళకు దెబ్బలు తగిలితే రు.20 వేలు ఇయ్యారు. సువారు 7 మంది వెనుకబడిన వర్గాల వారు చచ్చిపోయినప్పటికీ కనీసం రు.20 వే.లో, 30 వేలో ఎక్స్‌గ్రాషియా ఇప్పిస్తారా? వాస్తవాలు అన్నీ మరుగున వున్నాయి. జిల్లాల మంత్రిగారు ఒక విషయం చెప్పారు. అక్కడ ఏమీ జరగలేదని, ఆడవారిని ఏమీ చేయలేదని చెప్పారు. కాబట్టి నేను మంత్రిగారిని డిమాండ్ చేసేది మొత్తం జుడీషియరీ ఎంక్వయిరీ చేయండి. వాస్తవాలు అన్నీ బయటకు వస్తాయి. ఎవరు ఏమీ చేశారు, ఎంత వల్‌గర్‌గాబిహేవ్ చేశారో ఆ విషయాలన్నీ బయటకు వస్తాయి. ప్రభుత్వానికి నీతి, నిజాయితీ వుంటే, వారికి సంబంధం లేకపోతే జ్యుడీషియల్ ఎంక్వయిరీకీ ఒప్పుకోండి.

శ్రీ.డి. శ్రీనివాస్ :- 5వ తారీకున12వ తారీకున జరిగిన సంఘటనల గురించి చంద్రబాబునాయుడుగారు, కొందరు గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. అలాంటి విషయం ప్రభుత్వ నోటీసుకు ఎవరు తేలేదు. ఆది ఏమిటో మేము తెలుసుకుంటాము. ఎక్స్‌గ్రేషియా గురించి అడిగారు. గవర్నమెంట్ రూల్స్ ప్రకారం ఏదయితే పర్మిజబుల్‌గా వుంటుందో అది తప్పకుండా వారికి యివ్వడం జరుగుతుంది.

శ్రీ. కె. విద్యాధరరావు :- ఇచ్చారు.

శ్రీ.డి. శ్రీనివాస్ :- ఆ ఇచ్చిన సంగతి నా దగ్గర లేదు గనుక యియ్యకుండా వుండి.

ప్రతిపక్షాల నుండి షేమ్, షేమ్ అని కేకలు

(అంతరాయం)

శ్రీ.కె. విద్యాధరరావు :- గత 5 రోజుల నుండి పోస్ట్‌పోన్ అయినది ఇప్పటి వరకు సమాచారం లేదని బాధ్యత గల మంత్రిగారు చెబితే ఎలా?

శ్రీ.డి. శ్రీనివాస్ :- ఇద్దరు ట్రయబుల్స్‌కు రు. పది. పదివేల చొప్పున యివ్వడం జరిగింది. ప్రభుత్వరూల్స్ ప్రకారం ఎలిజిబిలిటీ వుంటే మాత్రం తప్పకుండా యివ్వడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ.ఎన్. చంద్రబాబునాయుడు :- జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయమనండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- మీరు డిమాండ్ చేస్తున్నారు. బాగానే వున్నది. ఇక్కడికి అయన జేబులో నుండి మీకూ ఇప్పించలేను. ఇలా గందరగొళం చేస్తే ఎలా?

(అంతరాయం)

You do not misuse the including of the chair please. Please resume your seat. I stop mike to Mr. Chandra Babu Naidu.

శ్రీ.. కె.విద్యాధరరావు:- వెనుకబడిన వర్గాల ప్రభుత్వం రిలీఫ్ యివ్వడానికి నిరాకరించింది.

శ్రీ.డి. శ్రీనివాస్:- నిరాకరించిందని మేము అనలేదే. ఇద్దరికి ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరిగింది. మిగతా వాళ్ళకూ ప్రభుత్వ రూల్స్ ప్రకారం వేరే చోట ఏ విధంగా జరుగుతున్నదో ఆ రూల్స్ ప్రకారం ఎంత వుంటే అంత యివ్వడం జరుగుతుంది.

శ్రీ.కె. విద్యాధరరావు:- 20 రోజులు అయినా ఇంకా పరిశీలిస్తునే వున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకరు: - శ్రీనివాస్ గారు ఆయన ఇంకా అడిగారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నెగ్లిజెన్సీగా వుండడం వల్ల కానీ లేకపోతే రొల్యూడ్ అయినారు కాబట్టి ఇది జరిగిందని అంటున్నారు. ఆయనను సస్పెండ్ చేస్తారా అని వారు అడుగుతున్నారు.

శ్రీ.డి. శ్రీనివాస్ : ఆయన చాలా అడుగుతున్నారు. జుడీషియల్ ఎంక్వయిరీ కూడా అడుగుతున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకరు :- ఒప్పుకుంటారా, లేదా అని అంటున్నారు.

శ్రీ.డి. శ్రీనివాస్ :- నన్ను వాళ్ళు చెప్పనిస్తే గదా.

(అంతరాయం)

శ్రీ.చి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గరుగుపల్లి గ్రామంలో జరిగిన ఇన్సిడెంట్ ఎవరు ఏ పార్టీకి చెందినప్పటికి అత్యంత దారుణంగా హత్య చేయబడ్డారు. అది ఏపార్టీకి చెందిన వారు అయినా ఇది మానవత్వానికి సంబంధించిన సమస్య, దీనితో బాటు అక్కడ చాలా అకృత్యాలు జరిగినాయి. ఆడవారిపైన దౌర్జన్యాలు జరిగాయి. ఆహార వస్తువులను అశుభ్ర పరచిన సంగతి చాలా మంది చెప్పారు. ప్రభుత్వం నిస్పాక్షికతను ఋజువు చేసుకోవాలంటే నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. (సెప్టెంబరు 11వ తేది క్రితమే ఆ గ్రామంలో విపరీతమైన ఘర్షణలు వున్నాయని ఒక కెట్ పోస్ట్ ఏర్పాటు చేయబడిందని. అక్కడ హెడ్ కానిస్టేబుల్‌ను, కానిస్టేబుల్‌ను కొడుదున్నారని అక్కడ ఒక రకమైన ఉద్విక్త పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వ యంత్రాంగానికి తెలుసు. ఈ దశలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రెండు గ్రూపుల వారికీ రాజీ చేయిస్తానని చెప్పి ఒక గ్రూపు వారినే పిలవనంపించి అక్కడే వుంచుకొని, రెండవ గ్రూపు వారిని అంటే కాంగ్రేసు సింపతైజర్స్‌గా చెప్పబడే వారిని గ్రామంలో వుంచిన మాట వాస్తవమేనా? రెండవది శెనగచేరు దగ్గర ఘర్షణ ప్రారంభమైనదని మంత్రిగారు చెప్పారు. ఈ శెనగచేను ఎవరికి చెందినది. ఏ గ్రూపు పైన ఏ గ్రూపు వారు దాడి చేశారు? దీనిని పెగ్‌గా వదిలి పెట్టకుండా కచ్చితంగా దయచేసి సమాధానం

చెప్పాలని మనవిచేస్తున్నారు. హెడ్ కానిస్టేబుల్స్‌పైన, కానిస్టేబుల్ పైన దౌర్జన్యం జరిగిందా అంటే తెలియదని అన్నారు. కనీసం విచారించి అయినా తెలుసుకొవాలి. తాను వుంచిన రక్షకభటులపైన దాడి జరిగిందని చెబితే మంత్రిగారు తీవ్రంగా స్పందించాలి. తెలుగుదేశం కానీ, కాంగ్రెస్ కానీ, సి.పి.ఎం. కానీ సి.పి.ఐ గానీ ఏ పార్టీ వారు అయినా సరే అక్కడి ప్రజల రక్షణ కోసం వుంచిన కానిస్టేబుల్స్ పైన ఒత్తిడి చేసిన వాళ్ళు ఏ పార్టీకి చేందిన వాళ్ళు అయినా కఠినంగా శిక్షించాలని సభ్యులు చెబుతున్నారు. అదే నిజమయితే వాళ్ళపైన యాక్షన్ తీసుకుంటారా? నిర్దిష్టంగా ఒక గ్రూపు వారినే ఓలవపంపించి అక్కడ వుంచి. రెండవ గ్రూపు వారిని గ్రామంలో వుంచిన మాట వాస్తవమా? దానితో పాటు శెనగచేను దగ్గర జరిగిన ఘర్షణ ఏ గ్రూపు వారి చేను దగ్గర జరిగింది? ఏ గ్రూపు వారు ఏ గ్రూపు వారిపైన దాడి చేశారు? కొంత మందికి ఎక్స్‌గ్రేషియా మిగతా వాళ్ళకు కూడా యివ్వాలని, యిచ్చామంటున్నారు. నేను మనవి చేసేది ఏమిటి అంటే ఆ ఎక్స్‌గ్రేషియా అనష్ట పడిన వాళ్ళకు ఇండ్లు కట్టించి యివ్వాలని మొత్తం కేసు అంతటిని విన్నప్పుడు మంత్రిగారు చెప్పిన దానిని బట్టి కూడా అక్కడ కూడ నా అనుమానం మరింత బలపడుతున్నది. అందువలన ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని నష్టపోయిన వారు ఏ కులం వారు అయినా సరే ఎక్స్‌గ్రేషియా యిప్పించాలని మనవిచేస్తూ నేను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ యం.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా,

మిష్టరు డిప్యూటీ స్పీకరు :- క్లారిఫికేషను అడగడానికి మీ పూరు యిందులో లేదు. ఇది ముగిసన తరువాప అడగండి. ఈ సబ్జక్ట్ క్లోజ్ చేసిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

డాక్టర్ యం.వి. మైసూరా రెడ్డి :- నేను ఆ సబ్జెక్టులో పోవడం లేదు. గ్రామ సమస్యలు నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. జిల్లాల్లో గ్రామ కక్షల వల్ల కొట్లాడుకున్న తరువాత మర్డర్లు జరుగుతున్నాయి ప్రతి చోట యీ విధంగానే - కాంపన్సేషను ఇస్తారా?

మిష్టరు డిప్యూటీ స్పీకరు :- వదలివేయండి మైసూరా రెడ్డి గారూ.

డాక్టర్. యం.వి. మైసూరా రెడ్డి :- మంత్రిగారిని క్లారిఫికేషను అడుగుతున్నాను. చాలా చోట్ల యిదే మాదిరి గ్రామాల్లో గ్రామ కక్షల వల్ల జరుగుతున్నాయి. మినిస్టరు గారిని రిప్లయి చెప్పమనండి. I am not going into the subject. Let it be c;arofoed Sir.

శ్రీ.డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, గౌరవనీయులు వెంకటేశ్వరరావు గారు చెప్పినట్లు 11వ తేదీనాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారు మీటింగు పిలిచిన మాట వాస్తవం. కాకపోతే అదే రోజు అనుకోకుండా యింకొక చోట మర్డరు జరిగిందనే యిన్ఫర్మేషను వచ్చేసరికి ఇన్‌స్పెక్టర్ అన్న దృష్ట్యా , అక్కడికి వారు వెళ్ళిపోవడం జరిగింది. కనుక అది క్యాన్సల్ కావడం జరిగింది. ఏదో ఒక వర్గాన్ని పిలిపించుకొని యింకొక వర్గాన్ని ఎవాయిడ్ చేయాలని ఆలోచన మాత్రము లేకుండెను. మీటింగు దానివల్ల క్యాన్సల్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ.చి. వెంకటేశ్వరరావు :- రెండవ గ్రూపు వారు రాని మాట వాస్తవమా? ఒక వర్గం వారిని పిలిచారు. కాంగ్రెస్ వారు రాలేదని నాకు వున్న యిన్ఫర్మేషను. ఔను అంటే ఔను అని చెప్పండి , కాదంటే కాదని చెప్పండి.

శ్రీ.డి. శ్రీనివాస్ :- కాంగ్రేస్‌వారు రాలేదంటున్నారా?

శ్రీ.వి.వెంకలేశ్వరరావు:- ఒక వర్గం వారే వచ్చారు.

శ్రీ.డి. శ్రీనివాస్ :- అట్లా ఏమీ లేదు. రెండు గ్రూపుల వారిని పిలవడం జరిగింది. పోతే సర్కిల్ యినస్పెక్టరు సస్పెన్షన్ గురించి అన్నారు. సర్కిల్ యినస్పెక్టరు చీపురుపల్లిలో వుంటే,యీ గ్రామంలో యిది జరిగినప్పుడు. అతని డైరక్ట్ యిన్‌వాల్వ్‌మెంటు ఉండదు. అయినా పోలీసు కానిస్టేబుల్స్ మీద అనండి, లేకపోతే అక్కడ ఎవరైతే రెస్పాన్సిబుల్ పర్సన్స్ వున్నారో, వారు మీద వెంటనే యాక్షను తీసుకోవడం జరిగింది. అయితే సర్కిల్ ఇనస్పెక్టర్‌కు డైరక్ట్‌గా సంబంధం వున్నట్లు కనబడడం లేదు - అంటే సూపర్‌విజన్ వున్నప్పటికీ కూడా కాని యిట్లా ప్రతి ఒక్కరిని సస్పెండు చేయాలి. ప్రతి ఒక్కరిని డిస్మిస్ చేయాలంటే అది జరిగే పని కాదు. కనుక వారిని సస్పెండు చేసే ఆలోచన ప్రభుత్వానికీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ.ఎ. మాధవరెడ్డి :- జ్యుడిషియల్ ఎంక్వయిరీ గురించి అడిగాము.

శ్రీ.వి. వెంకటేశ్వరరావు :- అసలు ఆ సెనగ చేను ఎవరిది? సెనగ చేను దగ్గర యీ తగాదా ప్రారంభం అయిందని మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. ఆ చేను ఎవరిది? ఎవరి చేను దగ్గర యి ఘర్షణ ప్రారంభం అయింది. ఆ ఘర్షణకు తలపడింది ఏ గ్రూపు?

శ్రీ.కె. విద్యాధరరావు :- ఆ ఇన్సిడెంటు జరిగిన పొలం ఎవరిది. ? ఏపార్టీ సింపథైజర్‌ది అనేది స్పష్టంగా చెప్పాలి. అధ్యక్షా, అక్కడ ప్రాంప్టింగ్ చేస్తున్నారు. అది బాగా లేదు సాంబశివ రాజు గారు సీనియర్ మెంబరు.

మిసర్ డిప్యూటీ స్పీకర్ :- మంత్రిగారు, మా ఆఫీసర్సు ద్వారాఏమైనా ఇన్ఫర్మేషను వస్తేచెప్పండి. లేకపోతే లేదు అనండి.

శ్రీ.డి. శ్రీనివాస్ :- ఆ సెనగ చేను ఎవరికి సంబంధించింది అనే యిన్ఫర్మేషను నా వద్ద లేదు, అది కనుగొని చెబుతాను.

శ్రీ.కె. విద్యాధరరావు :- అక్కడే వుంది కీలకము. ప్రభుత్వం దాస్తుంది ఆ సమాచారము వున్నప్పటికీ - ప్రభుత్వం కావాలని నేరస్తులను దాస్తున్నది. వెనకేసుకొస్తున్నది. సర్కిల్ యినస్పెక్టరును వెనకేసుకొస్తున్నారు. అందుకని మేము డిమాండు చేస్తున్నది జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయుమని. నేరస్తులను వెనకేసుకొస్తున్నారు. ఇది సిగ్గుచేటు.

మిసర్ డిప్యూటీ స్పీకర్ :- ఊరకనే నోరు పారేసుకోకండి విద్యాధరరావు గారు, ఏమి మాటలు అవి సిగ్గు లేదు అనడం, కొంత పొలైట్‌గా మాట్లాడండి, అంత పరుషంగా మాట్లాడితే ఎట్లా?

శ్రీ.కె. విద్యాధరరావు :- అధ్యక్షా, నోరు పారేసుకుంటున్నారనే మాట మీరు అనవలసి వస్తే, మేము తిరిగి అదే మాట అనవలసి వస్తుంది. మంత్రులే మీమీద అరోపణ చేశారు. వారి కంటే మీరే ఎక్కువ మాట్లాడుతున్నారని..

(ఇంటరప్షన్స్)

మిసర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు నిమిష నిమిషానికి అబ్‌స్ట్రక్షను క్రియేట్ చేయడం వల్ల నేను ఎక్కువ మాట్లాడవలసిన అవసరం ఏర్పడుతున్నది.

శ్రీ.బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, తమరు కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు, కాదనడం లేదు. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది ఒక ప్రశ్న. ఏడుగురి హత్య జరిగిన దాని గురించి సరైన సమయములో నోటీసు యివ్వబడింది. ఇంత సమయం వున్న తరువాత కూడా సెనగ చేను దగ్గిఱ ఘటన జరిగిందనే యిన్ఫర్మేషను యిచ్చిన అధికార్లు ఏ చేను దగ్గిఱ జరిగిందనేది చెప్పవలసిన బాధ్యత లేదా? దానినిబట్టి, కావాలని ప్రభుత్వము యీ విషయాన్ని దాచుతున్నదని అనవలసి వస్తున్నది. కాబట్టి దయచేసి మంత్రిగారు ఆ యిన్ఫర్మేషను యిప్పించాలి. ఎందుకంటే చాలా కీలకమైనటువంటి సమస్య. ఏడుగురి మర్డరు జరిగింది. టైము యిచ్చి నోటీసు యివ్వడం జరిగింది. ఏచేను దగ్గిఱ జరిగిందో ఎందుకు అధికార్లు దాస్తున్నారు? దానినిబట్టి అర్థం అవుతుంది. కేసును మాయం చేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి వుందని.

శ్రీ.డి. శ్రీనివాస్ :- చెండక అప్పారావుకు సంబంధించిన గ్రౌండ్‌నట్ ఫీల్డ్.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :- ఏ గ్రూపుకు సంభంధించినవారు, ఏ పార్టీకి సంబంధించిన వారు అనే యిన్ఫర్మేషను వుందా?

శ్రీ.డి. శ్రీనివాస్:- చిరంజీవి బాయుడు గ్రూపువారు చెండిక అప్పారావు గ్రూపుకు సంబంధించిన వారి ల్యాండు దగ్గఱకు వెళ్ళారు.

మిసర్ డిప్యూటీ స్పీకర్ :- మినిస్టరు గారు, ఈ వ్యవహారములో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని డిమాండు చేస్తున్నారు, మీరేమైనా ఒప్పుకుంటారా?

శ్రీ.డి. శ్రీనివాస్ :- జ్యుడిషియల్ ఎంక్వయిరీ సమస్య లేదు, ఆ అవకాశం లేదు.

శ్రీ.హెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, రెండు ప్రశ్నలు. అడుగుతాను, నా పేరు వుంది.

మిసర్ డిప్యూటీ స్పీకర్ :- నాగేశ్వరరావు గారి బదులు వెంకటేశ్వరరావు గారు అడుగుతారని మీరే చెప్పారు, అయిపోయింది విఠల్‌రెడ్డి గారూ No further clarification please. We have to go to another 304 notice, We have already taken half an hour more than the allotted time. There are other 304 notices please.

శ్రీ.హెచ్. విఠల్‌రెడ్డి :- మా పార్టీ తరపునుండి మా పేర్లు యిచ్చాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : - పార్టీ తరపున అనే ప్రశ్న లేదు. న్యాయంగా నాగేశ్వరరావు గారికి యివ్వాలి. మీరు, వారికి యివ్వమని చెప్పారు.

శ్రీ.హెచ్. విఠల్ రెడ్డి :- మా పార్టీ తరపున అడగడానికి లేదా?

మిసర్ డిప్యూటీ స్పీకర్ :- విఠల్‌రెడ్డిగారు, దయచేసి కోఆపరేట్ చేయండి.

Sri D.K. Samarasimha Reddy :– Sir, I have an appeal to make about this case. I am not going into the merits or facts of this case. Because after the Hon'ble Home Minister's answer, there is nothing for me to say. My only appeal is, when we discuss such nature of cases and when they are under subjudice and in regular Criminal Courts, it will go aginst the justice. So, Sir, let us not go further. That is my appeal.

(ఇంటరప్షన్సు)

శ్రీ. హెచ్. విఠల్ రెడ్డి :- వారిని అడుగనిస్తారు, మమ్ములను అడుగనివ్వరా?

Mr. Deputy Speaker :– I have already announced that this 304 is over and the matter is closed. విఠల్‌రెడ్డిగారూ మీరు అడిగితే మళ్ళీ అగదు. దీనికి అంతం ఎక్కడ? ఇన్వెస్టిగేషనులో వుండగా డీటేల్సులోకి వెళ్ళ కూడదు. అది అందరికి తెలుసు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- దయచేసి వినండి. నేను అడిగేవి రెండే ప్రశ్నలు. ఒకటి ఏమంటే, ఏడుగురిని చంపారు...

Mr. Deputy Speaker :– I have already announced that ఇన్వెస్టిగేషనులో ఉంది కాబట్టి డిటేల్సు లోనికి వెళ్ళ కూడదు, అది వారికి తెలుసు, అందరికి తెలుసు.

(ఇంటరప్షన్సు)

శ్రీ. సిహెచ్. విఠల్‌రెడ్డి : - ఇప్పుడు 7 మంది చనిపోయారు. వారికేమో ఆర్థిక సహాయం ఇచ్చారు. ఐదుగురుకి ఎందుకు ఆర్థిక సహాయం ఇవ్వడంలేదు? ఇవ్వాలి అని కోరుతున్నాను. ఒకటి. రెండవది హవుసు కమిటీ వేసినట్లయితే విస్పక్షపాతంగా విశ్లేషణ చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వానికి రిపోర్టు ఇస్తారు. ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు తోడ్పడుతుంది. కాబట్టి హవుసు కమిటి ఒప్పుకునేందుకు ఏమి అవరోధాలు ఉన్నాయి. ఎందుకంటే తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మనమా హవుసు కమిటీలు వేయించాము. నీరుకొండలోనే గాని ఇతర ప్రాంతాలలో ఎక్కడా దౌర్జన్యము జరిగివా వేయించాము. ఇప్పుడు కూడా హవుసు కమిటీ వేసినట్లయితే అందకు పాలక పార్టీకి సంబంధించిన వారే ఉంటారు. నిస్పక్షపాతంగా విచారణ చేసి మనం గవర్నమెంటుకి కిపోర్టు ఇచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి మంత్రి గారు అంగీకరించవలసిన విషయం. అందులో వారికి బేధాభిప్రాయం లేదు. ఎవరు తప్పు చేసినా శిక్షించవలసిందే ఏ గ్రూపు అయినా శిక్షించవలసిందే.

శ్రీ.డి. శ్రీనివాస్ :- నేను ఇదివరకే మనవి చేసినాను. ఇన్‌వెస్టిగేషన్ చక్కగా జరుగుతున్నది చాలమంది అరెస్టు అయిపోయినారు. కాబట్టి దీనికి హవుసు కమిటీ వేసే అవసరం లేదు. ఇంక ఎవరికైనా రిఫరు చేయడం గాని అవసరం లేదు.

శ్రీ.సి.హెచ్. విఠల్ రెడ్డి :- ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా. ఆ సంగతి చెప్పండి. 5 గురుకి ఎందుకు ఇవ్వడం లేదు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మిగతా వాళ్ళకు రూల్సు పర్మిట్ చేస్తే ఇస్తాము అన్నారు. దేశంలో చనిపోయిన వారందరికి ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? రూల్సు ఉన్నాయి. ఎస్.సి.లకు ఎస్.టి.లకు ప్రిఫరెన్సు ఉంది. వారికి ఇచ్చారు. మిగతా వారికి కూడ రూల్సు పర్మిట్ చేస్తే ఇస్తామన్నారు కదా.

శ్రీ. సి.హెచ్. విఠల్ రెడ్డి :- ఐదుగురుకి ఎందుకు ఇవ్వరు, ఇప్పించండి.

శ్రీ.డి.శ్రీనివాస్ :- ఐదుగురుకి ఇవ్వను అని అనలేదు. నేను ఇంతకు ముందు మొదలే క్లియరుగా చెప్పడం జరిగింది. ట్రయిబల్సుకి ఐ.టి.డి.ఏ. ఫండ్సు నుంచి ఇవ్వడం జరిగింది. ట్రయిబల్సుకి ఐ.టి.డి.ఏ. ఫండ్సు నుంచి ఇవ్వడం జరిగింది. తప్పితే ఈ గ్రూపు ఫాక్షన్సులో డెత్తులు-నార్మల్‌గా ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదు. అయినప్పటికి నేను చెప్పినాను అది తెలుసుకుని గవర్నమెంటు రూల్సు పర్మిట్ చుస్తు దానిని గురించి ఆలుచిస్తాము. అని క్లియరుగా చెప్పడం జరిగింది. ఇంక ఎన్ని సార్లు చెప్పమంటారు?

శ్రీ.కె. విద్యాధరరావు:- మీరు ట్రయిబల్సుకి ఇచ్చారుకదాండి. బి.సి.లకు ఎందుకు ఇవ్వరు?

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ట్రయిబల్సుకి, ఎస్.సి.లకు ఉంది అని తెలుసుకదా.

శ్రీ. కె.విద్యాధరరావు :- 25 రోజులు ఆయినా ఇంకా అలోచిస్తాము అంటారు. వాళ్ళు పేదవాళ్ళు. వాళ్ళ ఇళ్ళు లూటీలు జరిగాయి. 25 మంది ఇళ్ళు లూటీలు జరిగాయని వారే ఒప్పుకున్నారు. ఆయన బి.సి.మంత్రి. బి.సి.కోటాలో మంత్రి అయ్యారు.

శ్రీ.డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నేను ఒక మనవి చేస్తున్నాను గౌరవసభ్యులతో. ప్రభుత్వం కొన్ని రూల్సుతో నడవ వలసిన అవసరం ఉన్నది. గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఇటు వంటి ఇన్సిడెన్సులో ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగిందా అని నేను అడుగుతున్నాను. ఇది మాత్రం వాకు అవసరం 7 సంవత్సరాలు రూల్ చేసే నప్పుడు అది ఒక రూల్‌పాస్ చేసేనప్పుడు అది ఒక రూల్ పాస్ చేసి ఏళ్ళు క్రింద తెచ్చి ఉంటే చేసేవారము.

శ్రీ. ఎస్. చంద్రబాబునాయుడు :- ఇచ్చారు. 20 వేలు సి.ఎం.రిలీఫ్, ఫండునుంచి మదనపల్లిలో ఇచ్చారు. ఆయన కాలు పోతే ఇచ్చారు. కనీసం మీరు హామీ ఇవ్వండి. పురుషోత్తముడికి ఇచ్చారు. రికార్డు తెప్పించుకోండి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : - బాపిరాజుగారూ, మీరు ఏమైనా చెప్పండి మీరు లిబరల్‌గా అమలు చేస్తారేమో చెప్పండి.

శ్రీ. కె. బాపిరాజు :- ఆధ్యక్షా , ఇందాక సోదరులు విద్యాధరరావు కూడ అన్నారు. లెజిస్లేటివ్ ఎఫైర్సు మినిష్టరు ఎంతో సానుభూతి చూపించారు అని. 304 ని 15 నిమిషాలలో

క్లోజు చేయాలి. రెండు గంటలు అయింది. ఇంక ఎన్ని గంటలు పెట్టాలో మీరే చెప్పండి. ఒక రూలింగు ఇస్తే మంచిది.

శ్రీ. కె. విద్యాధరరావు :- విలువైన సమయాన్ని పాడు చేయాలి అనే ఉద్దేశం మాకు లేదు. నోటీసు ఇచ్చి ఎన్ని రోజులు అయింది ఇన్సిడెన్సు జరిగి ఎన్ని రోజులు అయింది? ఏడుగురు మరణించారు ఒక స్థలములో. ఆ సీన్ ఆఫ్ అఫెన్సు వేరు చెప్పమంటే మంత్రిగారు గంట నుంచి దాచారే. వారి అధికారులు ఏమి చేస్తున్నారు? మీ కాంగ్రెస్ వారిని ఎందుకు షీల్డు చేస్తున్నారు? He is Minister of Backward Classes also.

శ్రీ.డి. శ్రీనివాస్ :- విద్యాధరరావు గారూ ఊరికే స్పీచ్ ఇస్తే లాభంలేదు. మూడు నిమిషాలలో చెప్పారు. గంట కాదు.

Sri. P. Ashoka Gajapathi Raju : –When they were talking, I tried to mention about the attempt by this Government to displace the constitutionally protected people, viz., tribals from the villages. This is the Government that is jettisoning its responsibility. I want a categorical assurance from the Minister that the government will not jettison its responsibility and it will see that the tribals are rehabilitated in the village. The Government should make its policy very clear. In an attack on weaker sections, are you going to take them out and dump them at other place? Are you going to remove the Scheduled Castes, Scheduled Tribes and Backward Classes from Andhra ? The Minister is silent on this. If the minister answers properly, we will be satisfied and we will cooperate.

శ్రీ.పి. సాంబశివరాజు:- అధ్యక్షా, ఇప్పుడు ట్రయిబల్సుని బలవంతంగా రాచతయ పరంగా పంపించడం లేదు. వారు కోరితేని బాబూ ఈ తగువులో మేము పడలేము. మమ్మల్ని పంపండి అని చెబితేనే పంపడం తప్ప మరొకటి కాదు.

(ఇంటరప్షను)

Sri. P. Ashok Gajapathi Raju :– The Hon. Minister is misleading the House. He himself went and announced and the so called Congress - I Sympathiser has been blackmailing and threatening and the administration is going accordingly. Instead of giving protection they are going in the opposite direction.

శ్రీ. ఎన్. చంద్రబాబు నాయుడు :- మంత్రులు వారిని బెదిరిస్తున్నారు. సీనియర్ మెంబరు రాజుగారు చెప్పారు. అందుకనే మేము అడిగాము. జుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకోండి. మొత్తం వాస్తవాలు బయటికి వస్తాయి. జుడిషియల్ ఎంక్వయిరీ చేయండి. మొత్తం అన్ని వాస్తవాలు బయటకు వస్తాయి.

1.00 మి॥ మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అక్కడున్నటువంటి ట్రైబుల్స్‌ను రీహేబిలిటేట్ చేయడం మంచిదా ? అక్క డున్నవారిని అక్కడనే ఆ ఊరిలోనే వారికి వసతి కల్పిస్తే మంచిదా .....

శ్రీ డి. శ్రీనివాస్ :- ట్రైబల్స్ ఏవిధంగా ఉండదలచుకుంటే వారికి ఆవిధంగా ఏర్పాటు చేయదలుచుకున్నాము. We will consider as and how the tribals request.

Sri P. Ashok Gajapathi Raju :- What is this ? They are constitutionally protected people. What is the consideration the Government is going to give ? The Minister says he will consider. It is shame. It is the duty.

శ్రీ కె. విద్యాధరరావు :- కన్సిడరు అనే మాటను విత్ డ్రా చేసుకోండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- వారి కోరిక ప్రకారం ఎక్కడకు కావాలంటే అక్కడకు పంపుతారు.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- తరలిస్తారట. ఎక్కడకండి వారిని తరలించడం. వారికి కానిస్టిట్యూషనల్ రైట్ ఉందండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- మా ప్రభుత్వం అప్పట్లో నీరుకొండలోనే యిళ్ళు కట్టించి యిచ్చింది.

శ్రీ డి. శ్రీనివాస్ :- వారు ఎక్కడ కోరుకుంటే అక్కడ ఉంటారు.

Sri P. Ashok Ggajapathi Raju :- The tendency itself is wrong. they are constitutionally protected set of people . We have to protect them.

Mr. Deputy Speaker :- The subject is closed. let us go to another subject.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నెక్స్ట్ డేకి రెండవది పోస్టుపోను చేద్దాము. యిప్పుడు రెండు మూడు బిల్లులు ఉన్నాయి. అవి తీసుకుందాము. ఈవినింగు టైములో లా అండ్ ఆర్డరు తీసుకుందాము.

సభాకార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు :- ఇంద్రారెడ్డి గారు ప్రివిలేజ్ మోషను యిచ్చారు. వారు సబ్జెక్టు గురించి చెబుతారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇంద్రారెడ్డి గారు యిచ్చిన నోటీసు అండర్ కన్సిడరేషను

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ప్రివిలేజ్‌మోషను క్రింద 148, 149, 150 రూల్సు క్రింద శాసన సభకు లిఖితపూర్వకంగా యివ్వడం జరిగింది. 26వ తేదీన వెంకటరామిరెడ్డి గారు డక్కన్

క్రానికల్‌లో Hell look out in the legislative Assembly అని వ్రాశారు. అందులో
2 హక్కులకు సంబంధించి ఉంది. సభకు సంబంధించి హక్కుల ఉల్లంఘన క్రింద దీని గురించి చర్చించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- మీరు యిచ్చిన ప్రివిలేజ్ మోషను కన్సిడరేషనులో ఉంది. యిప్పటి 304 ను నెక్స్ట్ డే కు వాయిదా వేస్తున్నాము. 74 కూడా వాయిదా వేయవలసి వస్తున్నది. సోమవారం నాటికి వాయిదా వేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- సోమవారం బిఫోరు తీసుకోండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- ముందు తీసుకుందాము. డ్రాట్ సోమవారం తీసుకుందాము.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- రాయలసీమ కరువు గురించి కాలింగ్ ఎటెన్షను యిచ్చినాము. అది యిన్ని రోజులు పోస్టుపోను అవుతూ వస్తూంది. దీని గురించి రెండు గంటల డిస్కషన్‌కు ఎలా చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- 304 క్రింది మార్చి సోమవారం తీసుకుందాము.

శ్రీ సి.నర్సిరెడ్డి :- లా అండ్ ఆర్డరు మీద డిస్కషన్ సాయంత్రానికి పోస్టుపోను చేశారు. ఏదైనా యిటువంటిది డిస్కషన్ పెట్టినప్పుడు గవర్నమెంటు ముందుగా మాకు నోట్ యివ్వాలి. మాకు యింతవరకు దాని మీద నోట్ యివ్వలేదు. రూల్స్‌లో ఉంది. అది సాంప్రదాయం. నోట్ యింతవరకూ ఇవ్వలేదు. ఎప్పుడు ఇస్తున్నారు. సాయంత్రము యిస్తున్నారా?

శ్రీ కె. బాపిరాజు :- ఏదైనా స్టేటుమెంటు ఉంటే ముందు యిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- మా దృష్టికి తెచ్చారు కాబట్టి కన్సిడరేషను ఉంటుంది.

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూరు) :- ఏశాఖకు సంబంధించినదైనా హౌస్‌లో వచ్చినప్పుడు ముందుగా సర్క్యులేట్ చేసి ఆ సబ్జెక్టు మీద డిస్కషన్ తీసుకోండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అట్లాగే

ప్రభుత్వ బిల్లు :

1990 ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తు లు మరియు జిల్లా ప్రణాళిక అభివృద్ధి (సవరణ) (1990 సం. పు. 20. నెం. ఎల్..ఎ బిల్లు)

Sri R. Chenga Reddy :- Sir, I beg to move.

" That the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals (Amendment) Bill , 1990 be taken into consideration "

Mr. Deputy Speaker :- Motion moved.

1.10 మ॥ శ్రీ ఆర్. చెంగారెడ్డి :- అధ్యక్షా, ఇందులో Complications ఏమీలేవు. మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రణాళిక మరియు అభివృద్ధి సమీక్షా మండలుల చట్టం - 1986 యాక్ట్‌కు కొన్ని అమెండ్‌మెంట్స్ తీసుకొని రావెలనని నిర్ణయించడం జరిగింది. దీనిలోముఖ్యంగా మండల ప్రజా పరిషత్తు అధ్యక్ష పదవులకు, జిల్లా ప్రజా పరిషత్తు అధ్యక్ష పదవులకు రిజర్వేషన్ పెట్టినప్పుడు, కొన్నిచోట్ల మున్సిపల్ యాక్ట్ ప్రకారం నోటిఫయిడు ఏరియాస్‌లో వారికి ఓటు వేసే హక్కు లేకుండా వుంటే దానివల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమైనందున, ఆ నోటిఫయిడు ఏరియాస్‌ను మినహాయించడం కోసము జిల్లా ప్రజా పరిషత్తుల నుండి మినహాయించడం కోసము ఈ అమెండ్‌మెంటును తీసుకుని రావడం జరిగింది. రెండవది. ఇంతకు ముందు అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ 1959. జిలా ప్రజా పరిషత్తు యాక్ట్ వున్నప్పుడు అప్పుడు అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్. / for the implementation of the resolutions of the ZPP I will read. Only for administrative convenience. The Chairman of the Zilla Parishad has got administrative control over the implementation of the resolutions of the Panchayat Samithis or Zilla Parishads. అని పెట్టాము. దీనిని పెట్టడం కోసంమే ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకొని వచ్చాము. As the provisions in the present Act are leading to administrative difficulties, it is proposed to incorporate the provisions of the earlier Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959. కాబట్టి ఇది కూడా రొటీన్‌గా - ఇంతకు ముందు ఏమీలేదు. ఎందుకంటే, ఇంతకు ముందువున్నదే జిల్లా పరిషత్తులో, పంచాయితీ సమితులలో 1959లో వున్న వాటిని దీనిలో పొందు పరచాము. కాబట్టి దీనిలో ఇబ్బంది ఏమీ వుండదని మనవి చేస్తున్నాను. మూడవది పార్లమెంటు సెషన్ జరిగేటప్పుడు లేకపోతే ఎప్పుడయినా హాలిడేస్‌లో ఇక్కడ మండలాలలో సర్వసభ్య సమావేశము గాని, జిల్లా ప్రజాపరిషత్తులలో సర్వసభ్య సమావేశాలు జరగడానికి కొన్ని ఇబ్బందులు వచ్చే. అందువల్ల వారికున్న ఆ 60 రోజులు లీన్ పీరియడ్ ప్లస్ 30 రోజులు మండల్ లీన్ పీరియడ్ ఇదిమినహాయించారు. ఎందుకంటే వారికొక ఎగ్జెంప్షన్ ఇస్తూ అదొక అమెండ్‌మెంట్ తెచ్చాము.

అదేవిధంగా డిస్ట్రిక్ట్ డెవలెప్‌మెంట్ ఆఫీసరు ఎప్పుడయినా జిల్లా ప్రజా పరిషత్తుఅధ్యక్షులు గాని, మడంలాధ్యక్షులు గాని; వారు డిస్‌క్వాలిఫయి అయ్యే పరిస్థితిలో వుంటే, వారికి తెలియ చేయడానికై రూల్సులో ప్రావిజన్ లేదుకాబట్టి, ప్రత్యేకంగా దీన్ని ఇంక్లూడ్ చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా కలెక్టరు వారి అధికారాలు - కలెక్టరుగా జల్లా ప్రజాపరిషత్తులో వారు మెంబరుగా వుంటున్నారు. వారికి ఈ స్టాండింగ్ కమిటీలో గాని. వైస్ చైర్మన్ ఎలక్షన్సులో ఓటు వేసే హక్కుకు సంబంధించి ప్రావిజన్ లేకుండా వుండె ఇంతకుముందు. దీనిలో ఇపుడు అమెండ్‌మెంట్ తెచ్చాము. ఇక్కడ జిల్లా కలెక్టరు గారు

స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో గాని జెడ్.పి.పి. ఉపాధ్యక్ష పదవి ఎన్నికలలో గాని వారికి ఏ మాత్రం అవకాశం లేకుండా ఈ అమెండ్‌మెండ్‌ను తీసుకొని రావడం జరిగింది. కాబట్టి ఈరోజు 5-6 అమెండ్ మెంట్ తెచ్చాము. దీనిలో ఇబ్బంది ఏమీ లేదు. అడ్మినిస్ట్రేటివ్ సౌలభ్యము కోసము తీసుకొని వచ్చాము. దీన్ని పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యుల నందరిని కోరుతున్నాను.

శ్రీ ఎం. రమ్ముమా రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు ఈ అమెండ్‌మెండ్ బిల్లును రాజకీయ దురుద్దేశముతో తీసుకొని వచ్చారు. మొత్తం మెజారిటీలో జిల్లా పరిషత్తులు, మండల ప్రజా పరిషత్తులు తెలుగుదేశం పార్టీ కంట్రోల్‌లో వున్నాయనే దురుద్దేశముతో వారు ఇండైరెక్టుగా చాలా మంచి బిల్లు తీసుకొని వచ్చామని చెబుతూనే, సెక్షన్ 66- ఎ ఇన్‌కార్పొరేట్ చేసి, వారి యొక్క పబ్బాన్ని నెగ్గించుకోడానికి ఒక విధంగా జిల్లా అభివృద్ధి అధికారులను, మండల్ అభివృద్ధి అధికారులను బ్లాక్ మెయిల్ చేయాలనే ఉద్దేశముతో అధికారికంగా వారిని కంట్రోల్ చేయాలని చేయడం జరిగింది. వాళ్లు జిల్లా కలెక్టర్లను గురించి అన్నారు. మాకేమీ అభ్యంతరం లేదు. కలెక్టరు ఓటింగ్ చేసినా చేయకపోయినా గానీ, ఈ బిల్లులో సెక్షన్ 66-ఎ ను మంత్రిగారు చదివిన తరువాత చెప్పమనండి.

66.A (1) Notwithstanding any thing contained in this Act, it shall be cometent for the Government to issue such directions as they may consider necessary to the Mandal Dvelopment Officer or the District Development Officer for the proper working of the Mandala Praja Parishad or as the case may be the Zilla Praja Parishad or for the implementation of the resolutions thereof and the Mandal Development Officer or as the case may be, the District Development Officer shall implement those directions, failing which, he shall be liable for disciplinary action under the relevant rules. ఇదేమంటారు ? ఇది బ్లాక్‌మెయిల్ చేయాలనే కదా వారి ఉద్దేశము. వాళ్లను - You are liable for disciplinary action

ఇక్కడే భయపెట్టి, ఇక్కడ ఏ ఆదేశమిచ్చినా, ఏ డైరెక్షన్ ఇచ్చినా, ఎవరిని బదిలీ చేయాలన్నా, ఎవరి మీద స్టే ఇచ్చినా లేకపోతే ఫలాన ఆయనను ఇల్లీగల్‌గా బదిలీ చేయమని చెప్పినా, ఫలాన వర్కు ఇమ్మని చెప్పినా, లేదా ప్రభుత్వము ఏమి చెప్పినా దాని ప్రకారం చేయాలనే ఉద్దేశము కాదాయని నేను అడుగుతున్నాను. అక్కడ జెడ్. పిపి చైర్మన్ గాని, ఎం.పి.పి. చైర్మన్‌గా గాని డమ్మీగా పెట్టాలనే ఉద్దేశము అవునా, కాదా ? అక్కడి అధికారులను కాంగ్రెసు పార్టి వారి చెప్పుచేతల్లో పెట్టుకోవాలనే ఉద్దేశమా కాదా? ఎందుకు ఈ సెక్షన్ తీసుకొని వచ్చారు? ఇది రాజకీయ దురుద్దేశమా కాదా? గుండె మీద చేయివేసుకుని చెప్పమనండి.

57 సెక్షనులో సాటర్‌డే, ఎనీ పబ్లిక్ హాలీడే పెట్టవద్దని అన్నారు. లెజిస్లేటివ్ అసెంబ్లీ వున్నా పార్లమెంటు వున్నా అని అన్నారు. ఇక్కడ ఒకటి ఆలోచన చేయాలి. పార్లమెంటు సమావేశాలు 6 నెలలు, అసెంబ్లీ సమావేశాలు 45-46 రోజులు ఎన్ని రోజులు పడితే అన్ని రోజులు ఉంటాయి. ఈ రోజులలో పెట్టకూడదని అంటే అక్కడ మండలానికి ఇబ్బంది అవుతున్నది. కాబట్టి అప్పుడు ఏమి చేశారంటే, పార్లమెంటు సెషన్‌లో వున్నప్పుడు అసెంబ్లీ సెషన్‌లో వున్నప్పుడు సాటర్‌డే లోనో సండేలోనో పెట్టమని అప్పుడు చెప్పారు. ఇపుడు ఈ ఉద్దేశంగా పెట్టవద్దని అంటే పార్లమెంటు సభ్యులకు, శాసనసభ్యులకు మండల ప్రజా పరిషత్తు సమావేశాలలో అటెండ్ కాకుండా వారి యొక్క హక్కులను ఫోర్‌గో అయినట్లు అవుతుంది. కదా ? దీన్ని ఏ ఉద్దేశముతో పెట్టారు. దురుద్దేశము కాదా ! ఈ రెండింటిని నేను వ్యతిరేకిస్తూ రాజకీయ దురుద్దేశముతో అక్కడున్న మండల ప్రజా అభివృద్ధి. జిల్లా అభివృద్ధి అధికారులను భయపెడుతూ బ్లాక్‌మెయిల్ చేయాలనీ ఉద్దేశముతో డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటాము అనే మాటను విత్‌డ్రా చేసి, సెక్షన్ 66 - ఎ ను తీసివేయాలని మనవి చేస్తున్నాను.

ఇంకొకటి వారు చెప్పారు. ఎం.పి.పి. అధ్యక్షులు మీటింగు పెట్టకపోతే జెడ్. పి.పి. అధ్యక్షులు సకాలలో మీటింగులు పెట్టకపోతే, తెలియ చేయవలసిన బాధ్యత ఇదివరకు లేదు కాబట్టి. ఇపుడు మేము పెట్టామని అన్నారు. అది రిపోర్టులో వస్తుంది దాన్ని ఇన్‌కార్పొరేట్ చేవలసిన అవసరం లేదు. దాన్ని విత్ డ్రా చేసుకోండి. ఎందుకంటే ఇంటిమేట్ చేయాలంటే అది రాజకీయ దురుద్దేశమే అంటున్నాను. మనము చాలా రిజర్వేషన్స్ పెట్టాము. ఎస్. సి., ఎస్.టి.లు మండలాధ్యక్షులయ్యారు. 90 రోజులు అయిందా లేదా అనేది వారు చూడలేరు. ఇది చూడవలసిన బాధ్యత వారిని గైడ్ చేయవలసిన బాధ్యత అక్కడున్న మండల అభివృద్ధి అధికారిది కాని జిల్లా అభివృద్ధి అధికారిది కాని వుటుంది. 30 రోజులు రాలేదని మీటింగు పెట్టాలని మాకు రిజిస్టర్డు కవరులో ఇంటిమేట్‌చేయాలని అంటే, అప్పుడు ఉద్దేశము ఏమవుతుందంటే, ఆఫీసరు ఒకవేళ ఎం.పి.పి.ను రద్దు చేయాలని అనుకుంటే దురుద్దేముతో వారికి ఇంటిమేట్ చేయకుండా సరియైన విధంగా టైంలో గైడ్ చేయకుండా చేసే అవకాశం వుంటుంది. కాబట్టి ఇది నార్మల్‌గా పోతూ వుంటుంది. నేను అనేది ఏమిటంటే, సరియైన టైంలో గైడ్ చేయకపోతే, 30 రోజులలో ఆ మండలాధ్యక్షునినో, జిల్లా పరిషత్తు అధ్యక్షునినో గైడ్ చేయకపోతే, యాక్షన్ తీసుకొంటామని మండల అభివృద్ధి అధికారిని జిల్లా అభివృద్ధి అధికారిని అడిగే బాధ్యత ప్రభుత్వము మీదుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రెండు సెక్షన్స్ ప్రపోజ్ చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- ఓన్లీ అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్ కొరకని అన్నాను. ఇంతకుముందే మీ ప్రభుత్వంలో యిచ్చిన దానినే మేము ఇపుడు దానికి అమెండ్ మెంట్ తీసుకొని వచ్చాము. ఇంతకంటే ఎక్కువేమి లేదు. చదివి చూపిస్తాను. ఇంతకుముందు వారిచ్చిన ఆర్డరుకే మేము అమెండ్‌మెంట్ తీసుకొని వస్తున్నాము. రెండవది

(ఇంటరప్షన్)

చంద్రబాబు నాయుడు గారు మీరు చదవకుండా అడిగితే ఎట్లా. మీరు ఇచ్చిన జి.ఒ.నే బిల్లు రూపం ద్వారా ఇపుడు తెస్తున్నాము. అంతకంటే ఎక్కువేమి లేదు. కాబట్టి దీనికి పెద్దగా అనుమానపడవలసిన అవసరం లేదు. కాబట్టి మేము విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం లేదు. మీ మాగ్నానిమిటి చూపండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- నా ఉద్దేశము అది కాదు. ఇది రాజకీయ దురుద్దేశముతో చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులను బ్లాక్‌మెయిల్ చేసి దాని చేశారు. ఇన్నోసెంట్‌గా వుండే మండలాధ్యక్షుణ్ణి ఇండైరెక్టగా సీజ్ చేయించడానికి పన్నిన పన్నాగము కాబట్టి. ఈరెండు క్లాజులను తీసి వేయాలని కోరుతున్నాను. పార్లమెంటు సెషన్‌లో వున్నప్పుడు, అసెంబ్లీ సెషన్‌లో వున్నప్పుడు హాలిడేస్‌లో తప్పనిసరిగా సెషన్ పెట్టుకొనే ప్రొవిజన్ దానిలో వుండాలని కోరుతూ మీరు అప్పటి ప్రభుత్వము ఏదో చేశారని అదే ఇపు డు చేస్తామని అనడం - ఇపుడు మీరు ఏ ద్దేశముతో చేస్తున్నారు? ఎందుకు ప్రజలు మీకు ఓట్లు వేశారు ? మీరు ఏది చేస్తే మేము అదే చేస్తున్నామనే మాట అది మర్యాద కాదు. అట్లా అనుకొంటే ఇన్ టోటో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అన్ని కార్యక్రమాలను మీరు చేస్తే మాకు అభ్యంతరం ఏమీ లేదు. మీకు అనుకూలం వున్న చోట చేయడం లేని చోట చేయకపోవడం బాగులేదు. కాని అన్‌కండిషన్‌ల్ గా వేరే విధానాలు లేవు. మాకు చేసుకొనే శక్తి లేదు. మేముశక్తి హీనులము. మీ విధానాలనే ప్రకటిస్తామని అంటే మాకు అభ్యంతరం లేదు, మీ విధానాన్ని విత్‌డ్రా చేసుకొమ్మని కోరుతున్నాను. ప్రజా ప్రతినిధులకు అవమానం జరగకుండా వుండాలంటే అధికార వికేంద్రీకరణ జరిగింది.

1.20 లోకల్ బాడీ అధికార వికేంద్రీకరణ కొరకు వీటికి స్వయం ప్రతిపత్తి ఉండాలి మ॥ అని ఈ ప్రభుత్వం కనుక భావిస్తే దీనిని విత్‌డ్రా చేసుకోవాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- అధ్యక్షా, ఇంకొకటి కూడ చెప్పారు గౌరవ సభ్యులు, పార్లమెంటు సెషన్ అప్పుడు గాని అసెంబ్లీ అప్పుడు గాని మీటింగులు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. వారికి ఇబ్బంది కలుగుతూ ఉంది, కాని వాళ్ళకి అట్లా 90 రోజులు ప్లెస్ 30 రోజులు లీవ్ పీరియడ్‌లో 90 రోజుల వరకు వారికి ఉంది. దానిని మినిహాయిస్తున్నాము. అంతే మేము జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్‌కి మండల ప్రజా పరిషత్తు ప్రెసిడెంటుకి హెల్పు చేస్తున్నాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- నేను ఏమి చెప్పాను. అంటే ఆరు నెలలు పార్లమెంటు సెషన్ వడుస్తూ ఉంటుంది. మూడు నెలలు - 90 రోజులు అని నేను చెప్పాను.....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- అధ్యక్షా, ఈ మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తు. ఈ సందర్భంగా తెచ్చినటువంటి ఈ సవరణ బిల్లుని నేను ప్రత్యేకంగా దానికి

సంబంధించి నటువంటి వ్యాఖ్యానంలో వారు చేసింది వీరు తీసి వేయడము వీరు చేసింది వారు తీసి వేయడము కాకుండా ఈ గ్రామాలు, మండలాలు, జిల్లాలలు వీటి యొక్క ప్రమేయాన్ని తగ్గించడానికి అనేకానేక చట్టాలు చేయడం జరగుతూ ఉంది. వీటి ప్రమేయాన్ని పెంచినందువల్ల మనం శాసనసభలో చేసిన చట్టాలు అన్నిటికి కూడా ప్రజలకు అంకితము అయ్యేటటువంటి స్వభావముతో పని చేసే అవకాశం కలిగించాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉంది. దీన్ని తగ్గించడానికి 3 దొంతర్లు పోయి 4వ దొంతరని సమర్థిస్తూ ఉంది. ఈ ప్రభుత్వం అయినా ఏమైనా దీనిని ఆలోచించి పడుతుందేమో అని ఆశించాము. కాని అది చేయకపోగా ప్రజలకు అందుబాటు అయ్యే చర్యలు తమ అవసరాలకు అనుగుణ్యంగా ఉన్నాయని ఏవిధంగా దీనిని ఉపయోగించాలో. ఉపయోగించడానికి చేస్తున్నటు వంటి ప్రయత్నంగా మేము భావిస్తూ ఉన్నాము. మా పార్టీగా మేము చెప్పేది ఏమటంటే చక్కటి చట్టము ఏమిటి అని అంటే గ్రామాలను ప్రాతినిధ్యం వహించేది గ్రామ పంచాయతి మండలానికి ప్రాతి నిధ్యం వహించేది మండల ప్రజా పరిషత్తు. జిల్లాకి ప్రాతినిధ్యం వహించేది జిల్లా ప్రజా పరిషత్తు ఇవి మూడు ఉండగా నాల్గవ దొంతర కలిగించడం అనాడు కూడ వ్యతిరేకించాము. మే.ము , జిల్లా ప్రజా పరిషత్తును సంక్షేమ సంఘం. దానిని మీరు ఏదైనా సవరించాలని చట్టము తెస్తారేమో అనుకున్నాము గాని దానిని మీరు అదే విధంగా దానిలో ఇంకొకకటి క్లారిపై చేయడానికి అధికారం చేజిక్కించుకోడానికి ఆజమాయిషీ చెలాయించడానికి తెస్తున్న చట్టాన్ని మేము ఏ విధంగా బలపరచాలి మాకు అగమ్య గోచరముగా ఉంది కాబట్టి దానికి అనుకూలంగా చట్టము తెమ్మని నేను ప్రార్థిస్తున్నాను. ఎందుకంటే మళ్లీ ఇక్కడ శాసన సభకు ప్రాతినిధ్యం వహించేటప్పుడు సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంటుంది. సమావేశాలలో పాల్గొనే అవకాశం పోగా జిల్లా ప్రజా పరిషత్తు సమీక్షా సంఘం అనేటటువంటిది పెట్టి వాటి అధికారాలను కుంచించడం, తగ్గించడం అజమాయిషీ చేయడానికి చేస్తున్నటువంటిది ఇది చట్టములో ఉన్నది కాబట్టి తగ్గించమని కోరుతున్నాను. రెండవది ఇప్పుడు ఒక సవరణ తీసుకు వచ్చారు. ఈ సవరణ దుర్వినియోగం కాకుండా ఉండాలి. ఇదివరకు ఏమి అన్నారు అంటే మూడు మాసాలకో రెండు మాసాలకో సమావేశము జరిగి ఒక ఖచ్చితమైనటువంటి ఇదమిద్దమైనటువంటినిర్ణయం ఉండది. దానిని తగ్గించడం చేసి, అంటే మీరు చేయకున్న ఫరవాలేదు అనే అభిప్రాయం కనుక మీరు ఏమో గ్రామాలకు లేక మండలానికి ఆ జిల్లాకి ప్రాతినిధ్యం అవసరం ఉన్నప్పుడు చేసే అవసరం లేనప్పుడు చేయకుండా విడిచి పెట్టే దానికి అవకాశాలు కూడా వస్తాయి. అది కూడా వాళ్ళ ఇష్టా ఇష్టాల మీద ఆధారపడేది కాకుడా ఆ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేసే పరిస్థితి కలిగించాలి. రెండవది ఈ శనివారము ఆదివారము ఏదైతే అన్నారో ఇప్పుడు సమావేశాలు జరుగుతున్నపుడు శని, ఆదివారాలు జరుపుకునే అవకాశాలు కలుగజేస్తే అభ్యంతరం కూడా ఉండకూడదు. లేకపోతే అది చేయనందువల్ల తిని వేయడమో తొలగించడమో రద్దు చేయడమో అనేటటువంటి అవకాశం కూడా మనం కలిగించేది లేకుండా ఉండాలి అనేది మా అభిప్రాయంగా మీ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, దీనికి సవరణ ఏదైతే తీసుకు వచ్చారో, ఆదేశాన్ని జారీ చేయడానికి ప్రభుత్వానికి అధికారం 66 (ఎ) క్రింద ఒక భాగాన్ని తీసుకు వచ్చారో దానిని మా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తూ ఉంది. ఎందుకంటే ప్రభుత్వం తన చెప్పు చేతలలో లేనటువంటి మండల అధ్యక్షులను గాని, జిల్లా పరిషత్తు అధ్యక్షులను గాని బైపాస్ చేసే ప్రభుత్వం తనకు తానుగా ఇచ్చే ఆదేశాన్ని అమలు పరచడానికి శాశించేటటువంటి పద్ధతులలో అధికారం తీసుకుంటుంది. అది దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని చెప్పినా భయము. కాని ఇంత హడావుడిగా ఎందుకు తెచ్చారో నాకు అర్థము కావడం లేదు. కారణం ఏమిటంటే ఇప్పటికి రాష్ట్రంలో మెజారిటీ మండలాలలు గాని లేకపోతే పరిషత్తులు గాని ప్రతాపకాలచేతుల్లో ఉన్నాయి అనేటటువంటి దురుద్దేశం ఉందేమో అని నేను అనుకుంటున్నాను. నేను ఆపాదించడం కాదు, వాస్తవ పరిస్థితి అది, అందుకని దీనిని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. పోతే ఇంకో భాగము . ఆ భాగము ఏమిటంటే అది 57 కి సంబంధించినంతవరకు దానిలో కూడా 57 వ పరిశ్చేధం దానిలో ప్రభుత్వం శలవు దినంగా ప్రకటించడం గాని లేకపోతే శాసనసభ, పార్లమెంటు సమావేశాల సందర్భాలలో గాని, జిల్లా ప్రజాపరిషత్తు గాని, మండల ప్రజా పరిషత్తును గాని ఈ శలవు రోజులు కూడ దానిలో కలుపుకుని గడువు మీరినట్టుగా పరిగణించరాదు అనేది చాలా ప్రమాదకరమైనది అని నా అభిప్రాయం. ఎందుకంటే మన బడ్జెట్ సెషన్ రెండు నెలలు జరుగుతుంది. పార్లమెంటు బడ్జెట్ సెషన్ 6 నెలల దాకా జరగుతుంది. అయితే ఈ మధ్యలో దానితో కలుపుకుని దాదాపు వరుసగా ఐదు మాసాలపాటు ఈ మండల ప్రజా పరిషత్తు గాని జిల్లా ప్రజా పరిషత్తు గాని సమావేశము జరుగకుండా నిరోధించడమే అవుతుంది. ప్రజాస్వామికంగా డే - టు డే -

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- ఉద్దేశం అదికాదు . ఎందుకంటే మనం శనివారము ఆదివారముగా జరుపుకోవచ్చు. ఇంతకు ముందు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము గాని ఇక్కడ శాసన సభ్యులకు గాని పార్లమెంటు సభ్యులకు గాని కొంత ఇబ్బంది వచ్చింది. అందుకని వారు 60 రోజులలో గాని లేదా లీన్ పీరియడ్ 90 రోజులలో గాని వారు సమావేశాలు జరపాలని ఎందుకంటే వారికి కలిసి వచ్చేటట్లు మినహాయింపులు చేస్తున్నాము. అది జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్‌కి మండల ప్రెసిడెంటుకి ఎడ్వాన్‌టేజియన్‌గా ఉంటుంది. అంతేగాని వాళ్ళు ఏ టైములో అయినా జరుపుకోవచ్చు.

శ్రీ చి. వెంకటేశ్వర రావు :- ఇప్పుడు డిస్‌క్వాలిఫికేషన్ ఏదైతే ఉందో 90 రోజులలో గాని వారు సమావేశాలు జరపాలని ఎందుకంటే వారికి కలిసి వచ్చేటట్లు మినహాంపులు చేస్తున్నాము. అది జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్‌కి మండల ప్రెసిడెంటుకి ఎడ్వాన్‌టేజియన్‌గా ఉంటుంది. అంతేకాని వాళ్లు ఏటైములో అయినా మీటింగు జరుపుకోవచ్చు.

శ్రీ చి. వెంకటేశ్వర రావు :- ఇప్పుడు డిస్‌క్వాలిఫికేషన్ ఏదైతేఉందో 90 రోజులలో జరపక పోతే డిస్ క్వాలిఫికేషన్ కేవలం పార్లమెంటు సమావేశం జరుగుతూ ఉంటుంది. వరుసగా రెండు నెలలు జరుగుతుంది. ఈ రెండు నెలలు కూడ దానిలో కలుపుకుంటే

ఇంతరవకు రెండు నెలలు జరిగి ఉంటే దాదాపు 4.5 మాసాలబాటు ఆ సమావేశం జరగకుండా నిరోధించడం కాదా, అదిఅప్రజాస్వామికం కాదా, డేటు-డే పన్‌క్షన్‌లో ప్రజాస్వామ్య పద్ధతులను నిరాకరించడం కాదా కాబట్టి నేను ఈ రెండిటిని వ్యతిరేకిస్తున్నానని మనవి చేస్తున్నాను.

శ్రీ హెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, ఏ ఎమెండుమెంట్స్ అయితే ప్రతిపాదించి నారో దీనిలో వారికి ఎందుకైతే ఎమెండుమెంట్సు మూవ్ చేయవలసి వచ్చిందో అసలు అర్థము కాకుండా ఉంది. మవులికంగా ప్రజాస్వామిక వికేంద్రం అనేదానికి కట్టుబడి ఉండాలంటే అసలు ఇప్పుడు ఉన్నటువంటి అభిప్రాయం సమీక్షా మండలులు, ఆ సమీక్షా మండలులికి చైర్మన్‌గా ఒక మంత్రి గారిని పెట్టుకోవడం అది పంచాయతీరాజ్ వ్యవస్థలో ఖచ్చితముగా ప్రభుత్వం పరోక్షంగా దానిలో ఇంటర్‌ఫియర్ అయినట్టు అవుతుంది. దీనిని కూడా మేము వ్యతిరేకించినాము. కేవలం మండల ప్రజాపరిషత్తులు లేకపోతే జిల్లా ప్రజా పరిషత్తులు ఉండాలి వారికి స్వతంత్ర్య ప్రతిపత్తులు ఉండాలి, అంతేకాకుండా నిధులు సమకూర్చే వారికి స్వతంత్రం ఇచ్చి వాళ్ళ మండలాన్ని వాళ్లుపరిపాలించుకునే విధంగా అన్ని హంగులు కల్పించాలని అన్న ఉద్దేశం ఉన్నది. అది మవులికంగా ఉంది. గాని అంతస్థాయికి మేము చేరలేదు. అనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం సమీక్షా మండలిని పెట్టింది. అదిఇంకా కొనసాగుతుంది. అసలు ప్రజలు డైరెక్టుగా మండలప్రజా పరిషత్తులను జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్‌లను ఎన్నుకున్నప్పటికి అతను ప్రభుత్వం చేతిలో ఉండాల్సి వస్తుంది. మీరు ఏదైతే 66-ఎ పెట్టారో అధ్యక్షా అది ప్రత్యేకంగా డిస్‌క్వాలిఫికేషన్ ఎందుకంటే నేను ముందు సెక్షన్ 66 - ఎ మెండుమెంటుకి వస్తాను.

1.30 మ॥ "66.A (1) Notwithstanding anything contained in this Act, it shall be competent for the Government to issue such directon as they may consider necessary to the Mandal Development Officer or the District Development Officer for the proper working of the Mandal Praja Parishad or as the case may be the Zilla Praja Parishad or for the implementation of the Resolution there of and the Mandal Development Officer or as the case may be the district Development Officer shall implement those directions, failing which he shall be liable for disciplinary action under the relevant rules".....

2) The presedent of the Mandala Praja Parishad or as the case may be, the Chairman of the Zilla Praja Parishad shall ensure that the Mandal Development Officer as the case may be the Districit Development Officer implements the directions issued by the Government...

60 -ఎ లో ఇదివరకు ఉన్నటువంటి ప్రోవిజన్‌లో ఏమి ఉన్నదీ చెప్పడం జరిగింది. సర్, ఇపుడు రిజల్యూషన్ దానికి సంబంధించి వస్తే మంత్రిగారు చెప్పిన దానిని బట్టి మండల్

ప్రజా పరిషత్‌కు అధికారాలు రావడం లేదు. జిల్లా ప్రజా పరిషత్తులలో కలెక్టరు గారు ఏమీ చేయడంలేదు. జిల్లా ప్రజా పరిషత్తువారు పాస్ వేసిన రిజల్యూషన్స్‌ను పెద్ద బుట్టలో పారవేయడం లేదు. జిల్లా ప్రజా పరిషత్తు విషయంలో నిజంగా ప్రభుత్వం మేము చేయదలచుకుంటే.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్లు ప్రజాస్వామినికి వ్యతిరేకంగా ఉంది. ఎందుకు యీ విధంగా చెపుతున్నానంటే సె-ను 26 :అ ఏ మానుకుంటే

"...26 (1) Powers and functions of the chairman and vice - chairman (A) exercise administrative control over the Mandal Development Officer for the purpose of this Act . **

ఈ బిల్లు లోని 66 ఏ ప్రకారం ఏ రిజల్యూషన్ అయినా కాని దానిని ప్రజాపరిషత్ వారు స్వయంగా అమలు పరిచే వీలులేదు అని చెబుతున్నారు. అలా అయితే మనం యీ బిల్లు పాస్ చేసిన మనం అనుకున్న పరప్స్ సర్వ్ చేస్తుందా ? ఇప్పుడు ఈ బిల్లులు యాక్టులు కాగితాల మీద వ్రాసిపెట్టుకుంటే ప్రయోజనం లేదు.

For the purpose of implementing the resolution of the Mandala Praja Parisha It is only for the purpose of implementing the resolution.

ఈ విధంగా చట్టంలో ఉంటే బాగుంటుంది. కాబట్టి యివన్నీ మానుకొని మాత్రమే యా బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. యతి రాజారావు :- అధ్యక్షా సెక్షను 57 గురించి విద్యాసాగర రావు గారు వివరించారు. పార్లమెంటుకు సంబంధించి ఎక్కువ రోజులు సమావేశాలు జరుగుతాయి. కాని మన అసంబ్లీ సమావేశములు తక్కువ రాజులు జరగుతున్నాయి.

1.40 కాని శెలవు రోజులలో పెట్టడానికి మాత్రం మీరు ఉంచండి. శెలవు రోజులలో మ॥ పెట్టేదానికి ఉంచితే మీరు 90 రోజులు - ఇది వరకు ఆక్టులో ఉన్న ప్రావిజన్ ప్రకారం వారికి అవకాశం ఉంటుంది. శెలవు రోజులలో వారు పెట్టుకోడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దీనికి మీరు అంగీకరించాలని నేను కోరుతున్నాను. ఆ శెలవు రోజులనేది దీంట్లోంచి తీసివేయండి. రెండవది సెక్షన్ 66కి మీరు అమెండ్‌మెంట్ పెట్టారు 66-ఎ అని ఆయా మండలాలలో, జిల్లా ప్రజా పరిషత్తులలో చేసిన తీర్మానాలను ఎనల్ చేయడానికి నీకు అధికారం ఉంది. రివిజన్ ఉంది. రెవ్యూ ఉంది. ఏదైనా అక్కడ తీర్మనం జరగితే ఆ తీర్మానం విరుద్ధంగాఉందని లేకపోలే అడ్మినిస్ట్రేటివ్ ఇన్ కన్‌వీనియన్స్ ఉందని మీరు భావించి నట్లయితే ఆ తీర్మానం రద్దు చేయడానికి గవర్నమెంట్‌కు ఇదివరకే సంపూర్ణమైన అధికారం ఆక్టులో ఉంది సె- 75 అనుకుంటాను. అదే సెక్షన్ ప్రకారం అధికారం ఉన్నా తిరిగి ఇక్కడినుండి డైరెక్షన్స్ అంటే అది సరియనేది కాదని, ఒవేళ

మండలాలలో, జిల్లా ప్రజా పరిషత్తులలో ఇది చేస్తాము అన్నప్పుడు, అది సక్రమంగా లేకపోతే డి.డి. వో కాని కలక్టరు కాని మీకు రిపోర్ట్ చేస్తే, లేకపోతే మీరు న్యూ మోటోగా లేక ఎవరియాని ఎఫెక్టెడ్ వారి అప్లికేషన్స్ మీద ఎనల్ చేయడానికి మీరు అధికారం ఉంటుంది. ఆప్రావిజన్ ఇదివరకే పెట్టబడింది. అందుకని సెక్షన్ 66 - ఎ హక్కులను హరించే విధంగా ఉంది కాబట్టి దీనిని విత్ డ్రా చేయండి. దీనిని తప్పించండి. దానికి మాత్రం హలిడేస్‌లో పెట్టుకోడానికి వారికి అనుమతి ఇవ్వండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం) :- ఇప్పుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన చిన్నఅమెండ్‌మెంట్, శెలవు రోజులలోఅనేది శాసన పార్లమెంట్ సభ్యులకు చాలా అవసరం గతములో శాసనసభలో మీ దృష్టికి తెచ్చాము. శాసనసభ జరుగుతూ ఉంటే శాసనసభ స్పీకర్‌గా మంత్రిగారికి ఆదేశాలు ఇచ్చినప్పుడు ప్రభుత్వ ఆదేశాలు కూడా ధిక్కరించి - ఎందుకంటే ఎమ్. వి.వీస్ ఎలక్టె బై వేరియస్ పొలిటికల్ పార్టీస్ కాబట్టి ఇది చట్టములో పెట్టడం అనేది చాలా అవసరం. ఎందుకు అంటున్నాను అంటే చాలామంది - శాసనసభలలో ఇక్కడ ఉండేటప్పుడు మెయిన్‌రిజల్యూన్స్ ఏమైనా గ్రాంట్స్ మిగతా దగ్గర ఎప్పుడయితే శాసన సభ జరుగుతూ ఉందో అప్పుడు వారికి చట్ట పరిధిలో ఉండే అధికారాలను ఉపయోగించుకొని వారు సమావేశాలు పెడుతున్నారు కాబట్టి ఇది ఈ చట్టములో తేవడం అనవసరంగా నేను భావిస్తున్నాను కాబట్టి దీనికి పూర్తి ఏకీభావాన్ని తెలియ చేస్తున్నారు. ఇందాక ప్రతిపక్ష సభ్యులు కొంతమంది మాట్లాడారు 66- ఎ గురించి వారి తాలూకు సిద్ధాంతాలు. వారి తాలూకు అభిప్రాయాలు పెట్టారు. నేను తెలియ చేస్తున్నాను. ఇప్పుడు జిల్లా ప్రజా పరిషత్తులకు స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలనే దానిలో పూర్తి విశ్వాసం నాకు ఉంది. అయితే జిల్లా ప్రజా పరిషత్తు అధ్యక్షుల విల్‌పుల్‌గా ఇంటెన్షనల్‌గా చేయరు ఏమో అనేది మీ దృష్టికి నేను తెస్తున్నాను. ప్రభుత్వానికి ఆవకాశం లేనప్పుడు వారు చట్టానికి విరుద్ధంగా చేసినపుడు వారిని డిస్‌క్వాలిఫై చేయడం -గవర్నమెంట్‌నుంచి రివీవెడ్ ఇనష్ట్రక్షన్ ఇచ్చినప్పటికి జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షులు వాటిని అమలు చేయనప్పుడు అండర్ పర్‌వ్యూ ఆఫ్ సెక్షన్ 38, 67 లోకి తేనప్పుడు ప్రభుత్వానికి అధికారం ఉండదు కాబట్టి, గవర్నమెంట్ మంచి జరగాలి అన్నప్పుడు సపోజ్ ఒక గ్రామానికి ఒక రోడ్డు అత్యవసరంగా వేయవలిసి ఉంటుంది అనుకుందాము. జిల్లా ప్రజా పరిషత్తు అనేది వేరియస్ పొలిటికల్ పార్టీస్‌తో ఆర్జనైస్ అయి ఉంది. ఆ గ్రామానికి రోడ్డు కావాలి కాబట్టి ప్రభుత్వం మంచి ఒక డైరక్షన్ ఇస్తారు. ఆ గ్రామానికి తక్షణమే ఒక రోడ్డు వేయాలంటే జిల్లా ప్రజా పరిషత్తు తీర్మానం ద్వారా వేయాలి తప్ప న్యూ మోటోగా గవర్నమెంట్ అభిప్రాయం లేదు. దానికి డైరెక్షన్ ఇచ్చినప్పుడు అది నిబంధన క్రింద అమలు చేయడానికి గవర్నమెంట్‌కి పవర్ ఉండాలి. గవర్నమెంట్ ఏ ఉద్దేశంతో, ప్రజా సంక్షేమం క్రింద దీనిని మాత్రం ఉపయోగించుకోడానికి మంత్రివర్యులు చర్య తీసుకోవాలని దీనిని పూర్తిగా బలపరస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- ఇప్పుడు త్రీ వన్ - ఇందులో

"Provided that not meeting of the Mandala Praja Parishad shall be convenced on any day delcared by the Government as a public holidays and during the period in which the Legislative Assembly or either House of Parliament is in session." అంటే ఇది ఎందుకు పెట్టాము అంటే ఇంతకుముందు, ఉదయం కొంత మంది గౌరవనీయ ప్రతిపక్ష పభ్యులు నా దగ్గరకు వచ్చారు. వచ్చిరేపు మీటింగు పెట్టారు. మేము ఎట్లా పోతామని చెప్పి చెప్పడం జరిగింది. శాసనసభ్యులు చెప్పిన తరువాతనే ఇది పెట్టడం జరిగింది. లేకపోతే మాకు అభ్యంతరం లేదు. దీనిలో ఇబ్బంది కూడా లేదు. ఇంతకుముందు గౌరవసభ్యులు చిన్న మల్లయ్య గారు కూడా వచ్చి చెప్పారు. కాబట్టి ఎమ్ ఎష్. శాసన సభ్యులు అసెంబ్లీ జ.రిగేటప్పుడు సమావేశాలు పెడితే ఇబ్బంది అవుతుందని చెప్పారు. అంతమాత్రం చేత జిల్లాప్రజా పరిషత్తు చైర్మన్‌లను కాని లేకపోతే మండల ప్రజా పరిషత్తు చైర్మన్‌లను ఇబ్బంది పెట్టడానికి వారిని డిస్‌క్వాలిఫ్‌చేయడానికి తీసుకువచ్చిన అమెండ్‌మెంట్‌మాత్రం కాదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :- అసెంబ్లీ రోజులలో పెట్టకుండా హాలీడేస్ రోజులలో పెట్టండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- ఈవిధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము, మాకు అభ్యంతరం లేదు, ఎందుకంటే గౌరవ సభ్యులు Majority of the people have represented to me. Otherwise, I would not have come with this.

Mr. Deuty Speaker :- you give instructions like that.

Sri R. Charga Reddy :- We willgive executive instrucitons.

దానికి ఇది ఏమి లేదు. మాకు కూడా ఇబ్బంది పెట్టాంచాలని ఏమీ లేదు.

We will give executive instructions

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, తమ ద్వారా మంత్రి వర్యులకు ఒక ఆపీల్ చేయాలి అనుకుటున్నాను. మరి మీ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీగారు స్థానిక సంస్థలను బలపర్చాలని అయిదు సంవత్సరాలకు ఒక సారి ఎలక్షన్ జరపాలని, వారికి ఎక్కువగా అధికారాలు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఆనాడు జవహర్ రోజ్‌గార్ వంటి అనేక పథకాలు పెట్టారు. మరి ఈవాడు 66-ఎ అమెండ్‌మెంట్ తీసుకువచ్చి ఒక ప్రక్క జిల్లా ప్రజా ఎపరిషత్తు మండల ప్రజా పరిషత్తులలో ఆమోదించిన తీర్మానాలను అమలు పరచాలని చెబుతున్నారు. రెండవ ప్రక్కమీరు అమెండ్‌మెంట్ తీసుకువచ్చి మీరు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోతే వారి మీద ఏక్షన్ తీసుకుంటాంమంటున్నారు. డి.డి.వోస్. మీద కాని . ఎడమ్.డి.వోస్ మీద కాని, మరి ఈ రకమైన కాంట్రడిక్టరి పద్ధతులు మంచి కావు. కాంగ్రెస్ పార్టీగా మీ సిద్ధాంతం చెప్పారు.

You want to strengthen the local bodies you want to give more liberties.

ఒకవేళ గత ప్రభుత్వం ఏదైనా చేస్తే దానికి మీరు సవరణ చేయాలి.కేటగారికల్‌గా ఈ పంచాయతీ రాజ్ శాఖ మంత్రుల మీటింగ్ పెట్టి మీ ప్రధాన మంత్రి గారు, ఎలక్షన్స్ జరగాలి వారికి ఎక్కువ అధికారాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. మీరు ఈనాడు వాటిని హరించే విధంగా మీరు చేయడం మంచిది కాదు. మీ పార్టీ సిద్ధాంతం దీనినని ఉపసంహరించుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- గౌరవ సభ్యులు విద్యాధరరావుగారు ఏదో గట్టిగా చెప్పారు. ఏదో మేము రాజీవ్ గాంధీ గారు చెప్పిన దానిని హరించే విధంగా చేస్తున్నామని చెప్పారు. రాజీవ్ గాంధీగారు ఏ ఉద్దేశముతో చెప్పారో అదే మేము చేస్తున్నాము. పంచాయతీ సర్పంచులకు అధికారాలు ఇవ్వాలని అన్నారు. అభ్యంతరం లేదు. ఇక్కడ మా ముఖ్య మంత్రిగారు అదే ఉద్దేశముతో ఉన్నారు. గ్రామాలలో సర్పంచులకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలనే మండల అధ్యక్షుల అధికారాలు తీసివేయాలని కాదు. ఓనలీ అడీమినిస్ట్రేటివ్ కంట్రోలకి ఇంతకుముందు సమితుల, జిల్లా పరిషత్తుల 1959 ఆక్టులోఉన్నదానినే మేము తీసుకు వచ్చాము. అందుకని.....

శ్రీ కె. విద్యాధరరావు :- అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ అని ఇది పెట్టడం ఇది ఏమి సిద్ధాంతం ? ఇవన్నీ మీ పార్టీ సిద్ధాంతంలా?

శ్రీసి నర్సిరెడ్డి :- తక్కిన వాటికి సమాధానము చెప్పారు. దీనికి ఏమి సమాధానాము ఇస్తారు? 26-1 ఎవీనిలో మొదలు అధికారాలు ఏమి ఉన్నాయి అంటే

"exercise administrative control over the Mandal Development Officer for the purpose of this Act .....?

ఈ చట్టాన్ని అమలు పరచడానిని మొత్తం అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ ఆయన పైన ఉండాలి ఎమ్. డి.వో. పైన.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇందాక చెప్పారు.

శ్రీ నర్సిరెడ్డి :- దానికి మార్చినారు ఇప్పుడు. అధికారాలు తగ్గించారు. ఏమి అవసరం వచ్చింది ? దానికి ఏ విధంగా తగ్గించారు.

"... Exercies administrative control over the Mandal Development Officer for the purpose of implementation of the resolutons of the Mandal Praja Parishand..."

Only to implement the resolutions Sir.

1.50 మ॥ Sir, I point out to what the Government says : "Exercises administarive control over the Mandal Deveopment Officer. for the purpose of this Act,

అని అన్నారు. కేవలం రిజల్యూషను ఇంప్లిమెంటషన్స్ చేయడం వరకు మాత్రమే వారి అధికారాలను తగ్గించారు. అంటే అక్కడ ప్రెసిడెంట్ వున్నా అంటే లేకున్నా అంతే ఇది

చాలా ఆవ్యాయం, భరించరాని, విషయం అపారం అప్రజాస్వామికం అనిబభావిస్తున్నాను. దీనికి జవాబు చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నారు.

Sri R. Chenga Reddy :- I says, exercises administrative control over the mandal development Officer for the purposes of this Act. But now there is the implementation of the resolutions of the Mandal Praja Parishad. దానికి ఇంకొంత కూడ చేయడం జరిగింది.

ఎందుకంటే జిల్లా ప్రజా పరిషత్ లేక మండల ప్రజా పరిషత్ రెజల్యూషన్ బాగా ఇంప్లిమెంట్ చేయాలన్న ఉద్దేశంతో పెట్టామే కాని వేరే ఉద్దేశంతో కాదు. వీరి అధికారాలు తీసివేసేది ఏమీ లేదు.

శ్రీ కె. విద్యాధర రావు :- వారి పార్టీ సిద్ధాంతాకలకు వారి పార్టీ తరపున ప్రెసిడెంట్ రాజీవ్‌గాంధి గారి అభిప్రాయాలకు వ్యతిరకేంగా చేస్తున్నాము, వారికి తమ పార్టీ ప్రెసిడెంట్ అంటే గౌరవం లేదు. ఇప్పటికైనా దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

2.00 మ॥ **Mr. Dy Speaker** :- The question is :

"The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads. and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals Bill, 1990. taken in to consideration. (Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Dy. Speaker :- I shall now put the Clauses to vote.

There are not amendments to clauses 2 to 7, Clause 1, Enacting Formula and long title.

Mr. Dy. Speaker :- The question is : Clauses 2 to 7, Clause 1, Enacting formula and long title to stand part of the Bill the motion was adopted and clauses 2 to 7, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sir R. Changa Reddy :- Sir I beg to move

"The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads. and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals Bill, 1990.

The motion was adopted and the Bill was considered.

Mr. Dy. Speaker :- (The House then adjourned at 1.53 p.m. to met again at 4.00p.m.)

సభతిరిగి సాయంత్రం 4.00 గం॥లకు సమావేశమైనది
ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నది.

ప్రభుత్వ బిల్లు :

1990, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు(సవరణ) బిల్లు

MINISTER FOR MUNICIPAL ADMN. & COURTS :-
(SRI M. NARASIMHA REDDY):-Sir,

I beg to move:

"That the Andhra Pradesh Municipalties(Amendment) Bill 1990 be taken into consideration".

Mr. Dy. Speaker :- Motion moved. The Hon'ble Minister may explain the salient features of the Bills please.

Sri. M. NARASIMHA REDDY (Shyampet):- Sir, I will tell you the aims and objectives of the amendements to be brought about in the Municipalities Act - amendment 6 of 1965. This is with regard to the abolition of Municiaplities. Erarlier, in the Municipalities Act of 1920 we had this amendment. The Government by notification, abolished any municiapality to which this Act applies. Sir, this has been brought because the new municipalities have been brought by taking population into consideration. But, పాప్యులేషన్ కన్సిడరేషన్‌లోకి తీసుకున్నప్పుడు అక్కడ ఫైనాన్షియల్ పొజిషన్ సరిగ్గా లేక జిల్లా ప్రజాపరిషత్తులు, మండల ప్రజా పరిషత్‌లు, గ్రామ పంచాయతీలలో ఉన్న సర్వీసెస్ ప్రావిన్షియలైజ్ చేశారు. మునిసిపాలిటీ సర్వీసులను ప్రావిన్షియలైజ్ చెయ్యలేదు. ఆర్థిక స్థోమత లేకుండా, మునిసిపాలిటీ పాప్యులేషన్ బేసిస్ మీద తీసుకున్నాము కనుక, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేనందువల్ల we have empowered the Government that if they are not financial viable they could be reverted back to the status of gram-panchayats. This is one amendment Sir. The Second amendment is - we have taken up the Clause of Anti defection. కారణం ఏమంటే యాంటీ డిఫెక్షన్ క్లాజ్ పెట్టాము. కానీ ఎఫెక్టివ్‌గా లేదు. ఒకసారి డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ నోటీసు ఇచ్చి, డిస్ క్వాలిఫై చేస్తే, చైర్మన్ కానీ, కౌన్సిలర్ కానీ. కోర్టుకి అప్రోచ్ అయి, కోర్టు స్టే ఇచ్చినా, he continues as Member till the case is decided

దాదాపు మన స్టేట్‌లో, డైరెక్టర్, మునిసిపాలిటీస్ 27 డిస్‌క్వాలిఫై చేస్తే, ఒకటి కూడా ఇంతవరకూ యాక్చువల్‌గా డిస్‌క్వాలిఫై కాలేదు. వారు మెంబర్స్‌గా కంటిన్యూ అవుతున్నారు. ముఖ్యంగా చిన్న చిన్న మునిసిపాలిటీలలో లోకల్ ఇష్యూస్ ఇన్‌వాల్వ్ అయి ఉంటాయి. అటువంటప్పుడు లోకల్ కండిషన్స్‌ని బట్టి డెసిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. కనుక పార్టీ

ప్రమేయంగా కాకుండా, అక్కడ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చేయవలసి ఉంటుంది. ఈ డిస్ క్వాలిఫికేషన్ క్లాజును తీసివేస్తున్నాము. రెండు అమెండ్‌మెంట్స్‌ను మాత్రము ఈ బిల్లులో తెస్తున్నాము. దయచేసి ఎక్కువగా మాట్లాడవలసింది కూడా లేదు కనుక చర్చలేకుండానే గౌరవ సభ్యులు ఇది చిన్న విషయం కనుక పాస్ చేయాలని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- Sri, the financial viability in any institution...

[INTERRUPTIONS]

I thank the Minister for Legislative Affairs for this suggestions but Sir, we cannot go by default and our views should be expressed clearly and precisely.

Sir, the financial viability of any urban body depends more on the Governement than on the bodies itself. Because the body by itself cannot fix its own tax and most urban bodies in Andhara Pradesh depend on Entertainment Tax. The Entertainment Tax went up in the past few yerars but now it is showing a downward trend and I am sure the Hon'ble Finance Minister will agree with me because certain concessions were made available to Film Industries. Sir, I am not againest the concessions to film Industries-but the losses incurred by the Urban Bodies must be made up by the Government. Otherwise the Government is doing charity on others money. Besides that, population for an urban body has a criteria, which is very very important. Because the urban body has to give minimum service and if that criteria is not kept in mind-and only if the financial thing is kept in mind, than, those services will not be extended to the population. Financial viability is necessary and the Government should look to it, and try to make these institutions viable. With regard to these disqualitications, it is a matter of policy. Anti-defection- we have been requesting that it shoud be there. It does not work means, we should see how to make it work, rather than engineering defections. But these engineering defections have come in and it is not the first time. Even in the previous session also, I remember Sir, this clause, they were trying to bring such a thing, like, disqualification, onthe ground of defection. This should not be there. Now, this is being repeated Sir. This is politically unhealthy, it is un-ethgical for a Government to encourage this decision. We oppose that clause.

Sir, regarding the financial viability, we require more clarification from the Government that what are the steps, effective steps to be taken by the Government to make these bodies financially viable.

There is no point in abolishing them. If the Hyderabad Municipal Corporation is abolished, the problem will still/remain- probably instead of a May for, we will have a sarpanch.

That is the only difference. That does not solve the problem.

4.10 సా॥ శ్రీ పి. కృష్ణమూర్తి :- అధ్యక్షా ఈ బిల్లును హోల్ హార్టెడ్‌గా కాకపోయినా సపోర్టు చేయక తప్పదు. 16-ఏ, 16-బి, 16-సిలు అబాలిష్ చేయడం చాలా సంతోషమయిన విషయం. నేను మినిస్టరు గారిని అడుగుతున్నాను. మళ్లీ చైర్మన్లకు కూడా ఎమెండుమెండు తీసుకు రాకుండా చూడండి. సింగిల్ మెజారిటీ, 2/3 మెజారిటీ అన్నది ఎమెండుమెండు తీసుకురామని హామీ యివ్వాలని కోరుతున్నాను. వయబిలిటీ ఒక్క మునిసిపాలిటీ అనికాదు. మొత్తం నూట పది మునిసిపాలిటీలు కూడా పంచాయతీలుగా మార్చవలసిన తరుణం ఆసన్నమైనది. వయబిలిటీ లేని మునిసిపాలిటీస్ 4, 5 కాదు. పాప్యులేషన్ బేసిస్ మీద మన మునిసిపాలిటీస్ తీసుకుందాము. అప్పుడు ఆర్థిక పరిస్థితులు మనం పరిగణలోకి తీసుకోలేకపోయాము. ఇప్పుడు కష్టంగా ఉంది. ఈ ఎమెండుమెంట్సు తీసుకురావడం జరుగుతుంది. కానీ మన ఆర్థిక పరిస్థతులు గత 7,8 సంవత్సరములనుంచి కూడా సరిగా లేవు. మునిసిపాలిటీస్‌లలో కూడా జీతాలు కూడా యివ్వలేని పిరిస్థితి ఉంది. గత 4, 5 మాసాల నుంచి ప్రతి మునిసిపాలిటీలో కూడా జీతాలు ఇవ్వలేకుండా ఉన్న పరిస్థితి. దానికి కారణం ఈ 5, 6 నెలలనంచో, 7, 8 నెలల నుంచో వచ్చిన పరిస్థితి కాదు. గజపతి రాజుగారు చెప్పినట్లు మేము ఎప్పటి నుంచో కూడా మునిసిపాలిటీస్ తరపున ఒకప్పుడు పురపాలక సంఘ అధ్యక్ష మండలి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు 10 సంవత్సారాలనుంచి కూడా మేము గవర్నమెంటును అడుగుతున్నాము. వయబిలిటీ పోతుంది. మునిసిపాలిటీలు దివాలా తేసే పరిస్థితి ఉంది. గ్రామ పంచాయతీలుగా మారిపోయే పరిస్థితి కూడా ఉంది అని కూడా ప్రభుత్వానికి చెప్పాము. ఇప్పుడు ఈ ప్రభుత్వానికి చెప్పడానికి కూడా వెనుకాడడంలేదు. రూలింగ్ పార్టీ మెంబర్స్ మయినా చెప్పక తప్పదు. పట్టణాలు అభివృద్ధి చెందేలా చూడటం ప్రభుత్వ భాద్యత కూడా. ప్రభుత్వం డబ్బు ఇవ్వకపోయినా అది కలుగ జేసుకోకుండా ఉంటే చాలు. ప్రొఫెషనల్ టాక్సు మునిసిపాలిటీలో ఉన్న దానిని ప్రభుత్వమే తీసుకుని మీరు, వృత్తి పనులు సరిగా వసూలు చేయటం లేదు. కాబట్టి మేము తీసుకుంటాము అన్న పరిస్థితి. గత ప్రభుత్వం కూడా తీసుకోవడం జరిగింది. ఏ విధంగా తీసుకున్నారు అంటే మీరు సరిగా వసూలు చేయటం లేదు. కాబట్టి ఆ వసూలు చేసిన డబ్బు మేమేతీసుకుంటామూ అన్నారు. అది ఎట్లావుందంటే నా పాలము పండించుకోలేక పోతున్నాను. పండించి మీకు ఇస్తాను అంటే అది బాగానే వుంది. కానీ నీవు పండించుకోలేక పోతున్నావు కాబట్టి పండించి పంట మేమే తీసుకుంటాము అన్న వాదన బాగ లేదని అడగడం కూడా జరిగింది. సుతరామూ దానికి ఏ ప్రభుత్వము వినలేదు. ఆవిధంగా ఫండ్స్ పోగొట్టుకున్నాము. అదే విధంగా యాక్షన్ ప్లాన్ కూడా మునిసిపాలిటీస్‌తో సగం మీరు ఖర్చు పెట్టుకోండి సగం ప్రభుత్వం పరంగా చేస్తామని చెప్పడం వల్ల దానితో మునిసిపాలిటీస్ డబ్బు ఇక్కడే ఉండడం జరిగింది. ఎలక్షన్స్ అయిన తరువాత 1987లో మేము ఈ యాక్షన్ ప్లాన్ డబ్బు ఇవ్వడం జరిగింది. దానితో మునిసిపాలిటీస్ నడుము విరిగి పోవడం జరిగింది. ప్రొఫెషనల్ టాక్సు తీసుకున్నారు. పీరియాడికల్‌గా ఉద్యోగస్తుల జీతాలు, డి.ఏ. అలవెన్సులు

పెంచుతున్నాము. మేము ఇవ్వర్దు అని చెప్పడం లేదు. కానీ మునిసిపాలిటీస్‌కు దానిని రీ ఇంబర్స్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కానీ ఆ మునిసిపాలిటీస్ భరిస్తాయా లేదా అన్నది లేకుండా మునిసిపాలిటీ చైర్మన్లను కానీ. కమీషనర్లను కానీ అడగటంలేదు. యూనియన్ లీడర్స్‌తో, ఉద్యోగ ప్రతినిధులతో. నాయకులతో కానీ సంప్రదిస్తూ మీరు పెంచుతూ పోతున్నారు. కానీ మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి ఎలా వుందంటే జీతాలు ఇవ్వలేక, డి.ఏ. ఇవ్వలేక, 53 రోజుల సమ్మె సొమ్ము ఇవ్వలేక ఉన్నాయి. ప్రభుత్వం ఆదేశించింది కానీ సొమ్ము ఇవ్వలేని మునిసిపాలిటీలు కొన్ని ఉన్నాయి. మునిసిపాలిటీ ఉద్యోగస్తులకు డి.ఏ. పెరిగినప్పుడు 50 శాతం మేము పే చేస్తున్నామని క్లియర్ కట్‌గా నైన్త్ ఫైనాన్స్ కమీషన్‌కు ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం వ్రాయడం జరిగింది. కానీ డి.ఏ. 50 శాతం మునిసిపాలిటీస్‌కు ఇవ్వకుండా ఆ భారం కూడా మునిసిపాలిటీస్ మీద పెట్టడం జరిగింది. దానివల్ల అవి దెబ్బ తినడం జరిగింది. దానికి తోడు ఈ మునిసిపాలిటీస్‌కు వచ్చే డబ్బులు ఈ విధంగా మీరు తీసుకుంటూ మునిసిపాలిటీస్ త్రైవ్ కావాలి. మీ కాళ్లమీద మీరు నిలబడాలనే పరిస్థితి ఉంది. చాలా కష్టం అది సవతి తల్లి ప్రేమలా ప్రభుత్వం చూపిస్తున్నది. కానీ మొత్తం మీద ఉన్న ప్రజలలో దాదాపు ఆంధ్రప్రదేశ్‌లో 6 కానీ 6 1/2 కోట్లు కనీ ప్రజలలో 1/4 ప్రజలు పట్టణాలలో నివసిస్తున్నారు అనుకుంటే వాళ్లు మన వాళ్లు కాదు అని మీరు మునిసిపాలిటీస్ మీద పడేశారు. ఇవాళ మునిసిపాలిటీస్‌లో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. యాక్ట్‌లో 25 శాతం పాప్యులేషన్ పెరిగిన వాటిని మునిసిపాలిటీస్ చేయాలని ఉంది. కానీ అలా పెరగని వాటిని కూడా రాజకీయంగా చేశారు. ఉదాహరణకు పంచాయతీగా ఉన్న పెడనను మునిసాపాలిటీ చేయడం జరిగింది. అది త్రైవ్ కాలేక పోయినా చేసారు.

4.20 సా॥ ఇవాళ జీతాలు లేవు. రోడ్లు లేవు. కరెంటు లేదు. కరెంటు వున్నా ట్యూబ్ వేసుకోవడానికి శక్తి లేకుండా పెడన మునిసిపాలిటీ వున్నది. అదే విధంగా వేటపాలెం, కందుకూరు, నూజీవీడు. ఆముదాలవలస, ఇచ్ఛాపురం వీటిని మునిసిపాలిటీలో ఎందుకు చేర్చారు? అమెందుమెంటు చేయడం ఎలా? ఇవాళ ప్రభుత్వాన్ని కోరేది ఉద్యోగస్తుల జీతాలు ప్రభుత్వం భరించాలి. 10 సంవత్సరముల నుంచీ కూడా పదే, పదే మునిసిపాలిటీ చైర్మెన్‌లు గగ్గోలు పెడుతున్నారు. ఏదో మునిసాపాలిటీ పరం వాళ్లకు అనువర్తించి, మునిసిపాలిటీ వాడిలాగా ఉన్నాడని చెప్పి వారి ఆవేదన ఏమీ వినకుండా ఈ నాటి వరకు కూడా జరుపుకొస్తూ వుంటే చాలా కష్టం. ఇప్పటికయినా ఫైనాన్స్ మినిష్టర్, మునిసిపల్ మినిష్టర్ గారు మునిసిపాలిటీ ఉద్యోగస్థుల జీత భత్యాలు ప్రభుత్వమే భరించాల్సిందిగా చర్య తీసుకోవాలి. చిన్న, చిన్న గ్రాంట్లు ఫర్ క్యాపిటా ఇన్‌కమ్‌లు అక్కర లేరు. ఈ పంచాయతీలలోని అటెండర్లకు కూడా జీత, భత్యాలను ప్రభుత్వమే భరిస్తుంది. గ్రంధాలయాలకు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. చైర్మన్‌లకు డైరెక్ట్ ఎలక్షన్లు పెట్టమన్న మాట యదార్థమే. కౌన్సిలర్స్ నోటికి తాళ్లు వేసినట్లుగా వుంది. అక్కడ మినిష్టర్ గారు చెప్పినప్పుడు లోకల్ సమస్య మీదే వుంటుంది కానీ, పార్టీ రాజకీయం మీద వుండదు. ఏదయినా మురుగు కాలువ త్రవ్వాలంటే మా పార్టీ వారు ఏమంటారో, మా పార్టీ లీడరు ఏమంటారో, మురుగు కాలువ త్రవ్వవచ్చు అంటారో, లేదంటారో అని మనసులలో భావించే పరిస్థితి వుంది. అది బేసిక్ ప్రిన్సిపుల్ దెబ్బతీసే పరిస్థితిగా వంది. ఈ సెక్షన్‌లో ఈ యాంటీ డిఫెక్షన్ అన్నది రద్దు చేశారు. మునిసిపాలిటీ మినిష్టర్ గారు ఎన్ని అమెండ్‌మెంట్స్ చేసినా 112 మునిసిపాలిటీల తరపున మేము చెబుతున్నాము. వీటిని ప్రావిన్షియలైజ్ చేయాలని,

లేకపోతే మునిసిపాలిటీలన్నిటిని పంచాయతీలుగా మార్చాలని కూడా చెబుతున్నాము. ఫైనాన్స్ మినిష్టర్ గారు కూడా శ్రద్ధ వహించాలని చెబుతూ ఈ బిల్లును హృదయ పూర్వకంగా సపోర్ట్ చేస్తున్నాను. ఇందులో రాజకీయం ఏమీ లేదు. ఈ బిల్లును శ్రద్ధగా పరిశీలించి ఈ అమెండ్‌మెంట్ తీసుకువచ్చినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ మరొకసారి ప్రొవిన్షియలైజ్ చేయమని ప్రార్థిస్తు సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. విరల్ రెడ్డి :- అధ్యక్షా, ఈ మునిసిపాలిటీ బిల్లుకు మంత్రిగారు అమెండ్‌మెంట్స్ చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు ఆర్థిక పరిస్థితులు భరించే పరిస్థితిలో లేదని చెబుతూ రెండవ వైపు ఈ ప్రభత్వం మునిసిపాలిటీలను కూడా కబళించి మ్రింగివేయాలనే దురుద్దేశ్యంతో ఈ డిఫెక్షన్ బిల్లును తొలగించడం జరిగింది. డిఫెక్షన్ బిల్లు పార్లమెంట్‌లోను, అసెంబ్లీలోను వున్నది. దానిని ఆధారం చేసుకొని జాతీయ పార్టీలే కానీ, ఇతర పార్టీల తరపు నుంచి గెలిచిన అభ్యర్థులు (వాళ్ల పేరుతో గెలిచిన అభ్యర్థులు) వాళ్లకు 5 సంవత్సరాలు అవకాశం వుంటుంది గనుక ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం వుంటుంది. అలా గాకుండా ఈ డిఫెక్షన్ బిల్లును తొలగించి వేసి ప్రతిపక్ష పార్టీలు మునిసిపాలిటీలను కూడా కబళించి వేయాలని, వారి పరిపాలనను ఆధీనంలోకి తీసుకురావలనే ఉద్దేశ్యంతోనే అమెండ్‌మెంట్ తెచ్చారు. ప్రభత్వంలో వున్న పార్టీలు ఎన్నో ఆశలు చెబుతారు. మీరు మరి కలువనట్లయితే వనరులు యివ్వమని భయపెట్టారు. ఇదంతా చరిత్ర వున్నది. ఈ చరిత్రలోకి నేను పోవడం లేదు. కనీ 25 మునిసిపాలిటీలు వున్నాయి. ఇప్పుడు వారికి అధికారం ఇస్తున్నారు. ఆర్థిక స్తోమత లేదు. శక్తి లేదు. వాళ్లు తీర్మానం చేసుకున్నట్లయితే తిరిగి మరల పంచాయతీలుగా పునరుద్ధరణ చేసుకునే అవకాశం వాళ్లకు ఈ బిల్లు ద్వారా కల్పిస్తున్నారు. సుమారు రాష్ట్రంలో 50 సంవత్సరాల నాడు అయిన మునిసిపాలిటీలను కూడా ఎస్టిమేట్స్ కమిటీ ద్వారా భ్రతికించాము. వాళ్ల ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం యివ్వవలసిన నిధులు కూడా యివ్వడం లేదు. ఇస్తే సకాలంలో విడుదల చేయడం లేదు. ఆ రిపోర్టు మాకు వస్తుంది. తరువాత మేము చెబుతాము. సిబ్బంది జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. ఈ మధ్యలో మంత్రిగారు ప్రకటన చేశారు. మునిసిపాలిటీలకు వున్న సిబ్బందిని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుదని మొన్ననే స్టేట్‌మెంట్ యిచ్చారు. వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మరి వారు మాట నిటబెట్టుకొంటారో లేదో వారి చేతులలో వున్నదో లేదో మేము చెప్పగలము. అదే విధంగా నూతనంగా ఏర్పడ 25 నో, 30 నో మునిసిపాలిటీలకు ఆర్థిక వనరులు కల్పించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన వున్నది. నేను చిన్న ఉదాహరణ చెబుతున్నాను. వృత్తి పన్నును ఇన్‌కమ్ టాక్స్ శాఖ నుంచి వసూలు చేస్తున్నారు. వెంటనే వాళ్లకు డబ్బులు ఇస్తున్నారా అంటే యివ్వడం లేదు. నేను వైజాగ్ మునిసిపాలిటీని, అలాగే ఇతర మునిసిపాలిటీలను కూడా చూసినాను. హైద్రాబాద్ లోని కార్పొరేషన్‌లను విజిట్ చేశాము. ఇన్‌కమ్ టాక్స్ శాఖ నుంచి వసూలు చేస్తున్న వృత్తి పన్ను ఇప్పటికీ వాళ్లకు జమ చేయడం లేదు. అదే విధంగా ద్వంద విధానం వున్నది. మునిసిపాలిటీలు ఎలా బ్రతక గలుగుతాయి. వైజాగ్ కార్పొరేషన్ పరిశీలించాము. కానీ ఆ ప్రాంతంలో రెండు పరిపాలనలు వున్నాయి. వారు మునిసిపాలిటీల హద్దులు ప్రకటించారు. కానీ మునిసిపాల్ రెవిన్యూ శాఖ కొక్కెలు 10, 12 వున్నాయి. భూమి వుంటే రెవిన్యూ శాఖ వాళ్లు పర్మిషన్ యివ్వాలి. వాళ్లకు గృహ నిర్మాణం గురించి ఈ తగాదాలు వస్తున్నాయి. వీటి విషయంలో ఆలోచించమని మనవి చేస్తున్నాను.

4-30 పీటికి సోర్స్ ఆఫ్ యిన్కం కలుగుతుంది, కొట్ల రూపాయల యిన్కం సంపాదించుకునే సా॥ అవకాశం వుంది. మునిసిపాలిటి పరిధిలో వున్నటువంట్ వాటిని రెవిన్యూ వారు తమ ఆధీనములో వుంటే వారికి ఎట్లా యిన్కం వస్తుంది? వెంటనే మునిసిపాలిటిలలో వున్న రెవిన్యూ భూములను మునిసిపాలిటిలకు అప్పగించండి. వారు గృహ నిర్మాణాలు చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారు. ఇన్కం సంపాదించుకుంటారు. పోతే మునిసిపాల్ ఏరియాస్‌లో పెద్ద పెద్ద భవనాలు కడుతున్నారు, పరిశ్రమలు స్థాపిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- విఠల్ రెడ్డిగారు, మీరు చాలా ఎలాబొరేట్‌గా పాతున్నారు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- ఈ విషయాలు తెలుసుకోకుండా ప్రభుత్వం విఫలం అవుతున్నది, మునిసిపాలిటీలు విఫలం అవుతున్నాయి. మీ దృష్టికి తెస్తున్నాను. పెద్ద పెద్ద భవనాలు కడుతున్నారు. అయినా 500 రూపాయల కంటే ఎక్కువ టాక్స్ వేయడానికి లేదు. 20 లక్షల రూపాయల యిల్లు కడితే దాని మీద పన్నుపైనే అధికారం మునిసిపాలిటీకి లేదు. పెద్ద పెద్ద పరిశ్రమలు పెడుతున్నారు. కోట్ల రూపాయల పరిశ్రమలు పెట్టినా దానికి తగినట్లుగా పన్ను వేసే అధికారం మునిసిపాలిటిలకు లేదు.

మిష్టరు డిప్యూటీ స్పీకర్ :- ఆ విషయాలన్నింటిల్లోకి పోతే యీ ఒక్క బిల్లు కూడ కాదు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :- కొత్త మునిసిపాలిటీలు కావు, పాత మునిసిపాలిటీలను రద్దు చేయవలసిన పరిస్థితి వస్తుంది. కొత్త మునిసిపాలిటీ పోని. పాత మునిసిపాలిటీలను కాపాడాలి. కొత్తగా పరిశ్రమలు పెడితే విద్యుచ్ఛక్తి విషయములో నాలుగైదు ఏండ్లు రాయితీలు యిస్తారు. నూతనంగా ఏర్పడిన మునిసిపాలిటీలకు కూడా నాలుగైదు ఏండ్లు ఎగ్జంప్షన్ యివ్వండి. వనరులు సేకరించుకొడానికి వీలు కల్పించండి. ఇంకా చాలా సూచనలు వున్నవి. అరగంట అయితే సరిపోతుంది. ఎక్కువ టైము తేసుకోను. ఇంకొకటి. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన డబ్బును రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానాలో జమ పెట్టుకొని తన దయా దాక్షిణ్యాల మీద యిష్టం వుంటే మునిసిపాలిటీలకు యివ్వడం జరుగుతోంది. మునిసిపాలిటీలు ఎట్లా నడువాలి? ఇప్పుడు మునిసిపాలిటీల గురించి ఏదైతే అమెండుమెంటు తెచ్చారో అది సక్రమమైనటువంటిది కాదు. మునిసిపాలిటీలకు వనరులు కల్పించండి. రాయితీలు కల్పించాలి. అధికారాలు యివ్వండి. అప్పుడు మునిసిపాలిటీలు ఏ విధంగా బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతాయో తెలుస్తుంది. వాటిని అభివృద్ధి చేయవలసిన అవసరముంది. కాబట్టి యీ అమెండుమెంటు బిల్లు సక్రమమైనటువంటిది కాదని మనవి చేస్తున్నాను. పోతే వీటికి సంబందించి డిఫెక్షను బిల్లును తీసివేయడం చాలా ఘోరంగా వుంది. దానిని అసెంబ్లీలో ఎందుకు పెట్టారు? పార్లమెంటులో ఎందుకు పెట్టారు? కాంగ్రెస్ వారు కూడా అత్యధికంగా మునిసిపాలిటీలలో యీ సంవత్సరము గెలిచారు, కాదనడం లేదు. ప్రతిపక్షాల వారు గెలిచారు. కాని ప్రతిపక్ష పార్టీల చేతుల్లో వున్న మునిసిపాలిటీలను కాజేయాలనే వుద్దేశముతో యీ బిల్లును తెచ్చారు. గౌరవ నర్సింహా రెడ్డి గారు చాలా అనుభవజ్ఞులు. వారు జిల్లా పరిషత్తు చైర్మన్‌గా కూడా వుండినారు. వారికి వున్న డిఫికల్టీస్ తెలుసు. రాజకీయ పరిస్థితులు తెలుసు. ప్రభుత్వం తమ చేతిలో వున్నది. వారికి అన్ని తెలుసు. ఇప్పటికైనా యీ మునిసిపల్ అమెండ్‌మెంట్ బిల్లును గురించి కాస్త ఆలోచించి, కనీసం సెలెక్ట్ కమిటీకి పంపించినట్లయితే. వారు పరిశీలించి రిపోర్టు యిచ్చిన తరువాత మళ్లీ దానిని ప్రవేశ పెట్టడానికి వీలుంటుంది గాబట్టి ఆ విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తారని విశ్వసిస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చి. బాల్ రెడ్డి :- అధ్యక్షా, ఆనాడు, 25 వేల జనాభాకు మించి వుంటే ఒక గ్రామ పంచాయతీని మునిసిపాలిటీగా మార్చడానికి బిల్లును తీసుకురావడం జరిగింది. అయితే ఆ బిల్లు తేసుకు వచ్చినటువంటి సందర్భము, కేవలం జనాభా కాదని యిప్పుడు చెబుతున్నారు. ఆర్థిక వనరుల విషయములో ఏమిటీ అని అడుగుతున్నారు. ఇవాళ ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం వుంది. ఎక్కడైనా గ్రామ పంచాయతీ మునిసిపాలిటీగా ఏర్పడితే దానికి వనరులు సమకూర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. విఠల్ రెడ్డి గారు అన్నట్లుగా, ఒక అయిదు సంవత్సరాలు అయినా వారికి సహాయం చేస్తూ, వారి సిబ్బందికి జీత భత్యాలు యిస్తే తప్ప అవి మెరుగు పడవు. చాలా వరకు మునిసిపాలిటీలు అభివృద్ధి చెందుతున్న విషయం తెలుసు. ముఖ్యంగా హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ కార్పొరేషన్ను విషయం తెలుసుకున్నప్పుడు, అక్కడ పన్నులు వసూలు చేసే పద్ధతి ఆలోచిస్తే, ఎక్కువ మొత్తాలు వసూలు చేసిన రానిలో అక్కడి వారి జీతభత్యాలకే సరిపోతున్నాయి. అభివృద్ధి పనులు జరగడం లేదు. హైదరాబాదులో చూస్తున్నాము ఎక్కడి మురికి అక్కడే ఉంటున్నది. ఎక్కడి చెత్త అక్కడే వుంటున్నది. ఇవాళ మనమంతా బాధపడుతున్నాము. దానికి అంతటికి కారణం ఏమిటీ అనేది ప్రభుత్వం ఆలోచించాలి. దానికి అంతటికి కారణం, కార్పొరేషన్సులో మునిసిపాలిటీలలో వున్న కొంత మంది అవినీతిపరుల లంచగొండితనం వల్ల బొక్కసానికి రావలసిన డబ్బు రావడం లేదు. పన్నులు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల యీ దుర్గతి పడుతున్నది. ఇవాళ హైదరాబాదు కార్పొరేషనులో వన్ థర్డ్ ప్రాపర్టీ టాక్స్ కలక్ట్ చేయడం జరుగుతోంది, టు థర్డ్ వదిలి పెడితే ఏ విధంగా కార్పొరేషను జరుగుతుంది? అదే పద్ధతిలో మునిసిపాలిటీలు వున్నవి. మునిసిపాలిటీలు, పన్ను ఎక్కువ వేస్తే ప్రజలు బాధ పడుతారు అంటున్నారు. ఈ ప్రభుత్వం పన్నులు పెంచడం లేదా? సారాయి పైన ఎక్సయిజ్ డ్యూటి ఏ విధంగా పెంచుతున్నారు. ఎలక్ట్రిసిటి మీద ఏ విధంగా పెంచుతున్నారో మీకు తెలుసు. త్రాగేవాడి మీద పన్ను పెంచారు. ఈ రోజులలో రూపాయ విలువ పడిపోయిందని చెప్పి ప్రతి దాని మీద పన్ను పెంచుతూ పోతున్నారు. మునిసిపాలిటీ అయిన తరువాత పెంచవచ్చు. మేము వ్యతిరేకించినంత మాత్రాన మీరు ఏదైనా ఆపు జేస్తున్నారా? వాటరు టాక్స్, ప్రాపర్టీ టాక్స్ దేనిని ఆపారు? నీతి నిజాయితీతో, చిత్తశుద్ధితో, అడ్మినిస్ట్రేషన్ వుంటే యీ పనులు అన్ని జరుగుతాయి. ప్రజలు కూడా సహకరించాలి. అయితే ప్రభుత్వంలో వున్న పార్టీ రాజకీయంగా తమ పార్టీ ప్రభావాన్ని పెంచుకోడానికి ఏవో పద్ధతులను అవలంబించకపోతే అన్ని సక్రమంగా జరుగుతాయనే విశ్వాసం వుంది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. పార్టీ ఫిరాయింపుల శాసనమును మునిసిపాలిటీలకు సంబంధించి యిక్కడ తీసి వేస్తామంటున్నారు. జనతా పార్టీ దానిని తీసుకురాలేదు, రెండున్నర సంవత్సరాలు పరిపాలన చేయలేక పోయింది. అదే బిల్లు వచ్చిన తరువాత అయిదు సంవత్సరాలు రాజీవ్ గాంధీ గారు అధికారములో కొనసాగారు. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. దానిని మరిచి పోయి మునిసిపాలిటలకు సంబంధించి పార్టీ ఫిరాయింపుల శాసనమును తీసివేసి యీ బిల్లు ద్వారా, తమ యిష్టం వచ్చినట్లు చేసుకోవాలనుకుంటే, యిది ప్రజాస్వామ్యమును ఖూనీ చేసినట్లు అవుతుంది. అది మంచిది కాదు. ఈనాడు కాంగ్రెస్ అధికారములో వుంది. తెలుగు దేశము ఆధ్వర్యములో వున్న మునిసిపాలిటలను యీ బిల్లు ద్వారా పార్టి ఫిరాయింపుల శాసనమును తీసివేసి, మార్చడానికి ప్రయత్నం చేస్తారా? రాజకీయంగా చెప్పాలంటే - అది మాట్లాడవలసిన అవసరం లేదు - వారిని కొనడానికి ప్రయత్నం చేస్తారా? మీరు అధికారములో వున్నారు గాబట్టి

యితరులను కొనడానికి ప్రయత్నం చేస్తారా? అందుకని పార్టీ ఫిరాయింపుల బిల్లును కొనసాగించడానికి ప్రయత్నం చేయాలి. దానిని రద్దు చేయకూడదు. 25 వేల జనాభా గల గ్రామ పంచాయతీని యథాతథంగా వుంచాలి. ఇక హైదరాబాదు సిటి విషయానికి వచ్చినప్పుడు, దాని సరౌండింగ్స్‌లో తొమ్మిది మునిసిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ రోజు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దీనిని గ్రేటర్ హైదరాబాదు సిటీగా మార్చమని చెప్పాము. 25, 30 గ్రామ పంచాయతీలను, మునిసిపాలిటీలను అన్నింటిని కలిపి ఒక గ్రేటర్ హైదరాబాదుగా చేస్తే వనరులు మెరుగుపరచుకోడానికి వీలుంటుంది, ప్రపంచ బ్యాంకు నుండి వచ్చే రుణముతో, సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే సహాయముతో ఆర్థిక స్థామతను పెంచుకొని హైదరాబాదును బాగు చేసుకొందామని ఆ రోజు నుండి డిమాండు చేస్తున్నాము.

4-40 సా॥ నిజంగా ఆర్థిక స్థామత పెరగాలంటే ఈనాడున్న హైదరాబాద్‌ను గ్రేటర్ హైదరాబాద్‌గా మార్చి దానిని చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తారా? ఈ భాగ్యనగరాన్ని భాగ్యవంతంగా తీర్చి దిద్దడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను. ఈ చట్టమును దుర్వినియోగం చేయకుండా మంచికోసం ఉపయోగించాలని కోరుతున్నాను. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌ను బాగు చేయడానికి, గ్రేటర్ హైదరాబాద్‌ను చేయడానికి 9 మునిసిపాలిటీలను ఇందులో కలపాలని కోరుకొంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు దీనిని చర్చ లేకుండా ఆమోదించవచ్చునని మొదట అన్నారు. ఆ తరువాత రెండు మాటలలో అయిపోతుందని అన్నారు. గౌరవనీయులైన మంత్రిగారు స్థానిక సంస్థల వ్యవహారంలో చాలా అనుభవం కలిగినటువంటివారు. వారికి నేను చెప్పతగినది కాదు. కాని ఇది నిజంగా ఈ సభ అంగీకరించడానికి వీలు కాని అమెండుమెంటు బిల్లు. ఎందుకంటే 25 వేల జనాభాకు మించి ఉన్నవని అన్నారు. జనాభాను బట్టి చేసారే కాని ఆదాయం లేకుండా ఏమి చేయను అని అంటున్నారు. ఎవరిది ఆ బాధ్యత? ప్రభుత్వానికి ఆ బాధ్యత లేదా అని అడుగుతున్నాను. ఇందాకా గౌరవనీయులైన శ్రీ కృష్ణమూర్తిగారు చాలా ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన అనుభవం ఉన్నవారు. విషయాలు చెప్పారు కానీ చివరలో ఇది పనికి రాదని ఆయన చెప్పలేదు. విప్ వ్యవహారం అదంతా ఉందనుకోండి, అది వేరు. కాని దాని వ్యవహారం చూస్తే మాకు ఏమీ పట్టదు, మాకు సంబంధం లేదు, మీ ఏడ్పు మీరు ఏడవండి, ఏడవలేకపోతే మిమ్ములను రద్దు చేస్తాము అనే పద్ధతి ప్రభుత్వం అవలంభిస్తే ఇక స్థానిక సంస్థల పరిస్థితి ఏమిటి? వాటిని పరిపుష్టం చేసేది ఏమిటి? ఇది అర్థం కాకుండా ఉంది. అందువల్ల దీనికి వరవడి కల్పించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. అందువల్ల ఇది పరిపుష్టం చేయడానికి మార్గాలు అన్వేషించాలి కాని ఉన్నవాటిని తీసివేయడానికి వీలులేదు. రెండవది - ఈ పార్టీ ఫిరాయింపులకు సంబంధించి ఇది పూర్తిగా దురుద్దేశంతో చేసినటు వంటిది. ప్రభుత్వ పక్షం వారు ఒకటి అనుకొంటున్నారు. అంతా మేము తీసి వేసుకొవచ్చునని భ్రమ పడితే పడవచ్చు కాని అది వారికే ఎదురు తిరుగుతుందని తెలియదు. ఎవరికైనా ఇది పద్ధతి కాదు. ఇది పూర్తిగా స్వార్థపరులు, ధనవంతులు, పాలక పక్షం వారికి ఉపయోగించే అమెండుమెంటు తప్ప ఇంకొకటి కాదు. అందువల్ల ఇది పూర్తిగా ఆలోచించడానికి సెలటకు కమిటీకి పంపిస్తే వనరులు ఏ విధంగా సమీకరించుకోవాలనే మార్గాలు అన్వేషిస్తారు. యాంటిడిఫెక్షనులో కూడా

ఇబ్బంది లేకుండా చూడడానికి వీలుంటుంది. కనుక దయచేసి మంత్రి గారు దీనిని సెలటకు కమిటీకి పంపించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమ రావు (సిర్‌పూర్) :- అధ్యక్షా, ఈనాడు మునిసిపల్ శాఖామాత్యులు శ్రీ ఎమ్. నరసింహారెడ్డి గారు ప్రవేశ పెట్టిన బిల్లును సంపూర్ణంగా మేము ఏకీభవిస్తూ రెండు, మూడు సూచనలు చేయదలచుకున్నాను. ఇప్పుడు శ్రీ కృష్ణమూర్తిగారు చాలా విషయాలు చెప్పారు. శ్రీ అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామ పంచయతీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా ఏదైతే ఏర్పాటు చేసారో దానితో ఇప్పటికి అంజయ్యగారికి గ్రామాలలో ఎంతో పేరు ఉంది. వారు ఆర్థిక పరిస్థితులను ఆ విధంగా పెంచారు. అదే విధంగా ఇప్పుడు ఈ మునిసిపల్ ఉద్యోగులకు గవర్నమెంటు తరపునుంచి డబ్బు రీ ఎంబర్సుమెంటు చేయవలసిందిగా కోరుతున్నాను. 2, 3 సంవత్సరాల క్రితం ఎన్.సి., ఎస్. టి., వాడలకు కరంటు కావాలని అంటే మునిసిపాలిటీవారు తీర్మానంచేసి ఎలక్ట్రిసిటీ వారికి పంపిస్తే వారు పోల్సు కాని వైర్సు కానీ కాస్ట్ ఏమీ లేకుండా వేసే అచారం ఉండేది. కాని ఈ 2, 3 సంవత్సరాల నుండి వారు తీర్మానం చేసినా ఎస్.సి. కార్పొరేషను, ఎస్.టి. కార్పొరేషను వారు చేస్తేనే అక్కడ ఎలక్ట్రిసిటీ పనులు చేయాలని చెప్పడంవల్ల ఈ వేళ ఎన్నో స్లమ్ ఏరియాలు గాఢాంధకారంగా ఉంటున్నాయి. అందుచేత ఈ విధంగా కాకుండా దానిని తొలగించి పాత పద్ధతులను అమలు చేయాలని మనవి చేస్తున్నాను. నాకున్నటువంటి అనుభవంలో లోకల్ బాడీస్‌కు పార్టీ ప్రమేయం లేకుండా ఎలక్షన్సు జరిపితే మంచిది. వాడవాడకు రాజకీయాలు, గ్రామ గ్రామానికి రాజకీయాలు అవుతాయి. అందువల్ల లోకల్ బాడీస్‌లో రాజకీయ పార్టీల సింబల్సు లేకుండా వ్యక్తిగతంగా పోటీ చేసే అవకాశం కల్పిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి) :- అధ్యక్షా, కాంగ్రెస్‌కు ఎప్పుడూ డిఫెక్షన్సు అంటే ఎఫెక్షను. ఇంతకుముందు ఎక్స్‌పరమెంట్సు చేసారు. అప్పుడు కూడా ఏమి అయిందో తెలుసు. అయినా వారు అదేమార్గంలో పోవాలని అనుకొంటున్నారు. ఎక్కడనో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ పదవులు కూడా గ్రాబ్ చేసుకోవాలనే ఉద్దేశంతో చేసినటువంటి పథకం ఇది అని మనవి చేస్తున్నాను. మేము దీనిని అపోజు చేస్తున్నాము. వయబిలిటీస్ ఎట్లాగ అవుతాయి? ఢిల్లీ నుంచి లోకాస్ట్ శానిటేషను ప్రోగ్రాం - రిహెబిలిటీషన్ ఆఫ్ స్కావెంజర్సు అని డ్రయి టైప్ లాట్రిన్స్‌ని ఫ్లెష్ టైప్ లాట్రిన్స్‌గా కన్‌వర్టు చేయడానికి ఒక ప్రోగ్రాం 14 టౌన్సుకు వచ్చింది. వారు మార్చిలో 72 లక్షల రిలీజు చేసారు. మేము పబ్లిక్ హెల్తుకు పోయాము. మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషనుకు, సెక్రటేరియట్‌కు అంతా తిరిగాము. అది కేవలం ఫైనాన్సులో ఎక్స్‌పెండిచరుకు హెడ్ ఆఫ్ అక్కౌంటు రాలేదని ఆ అమౌంటు పెట్టలేదు. వారం వారం ఢిల్లీకి వారు రిమైండర్సు పంపిస్తున్నరు. How many scavengers have been rehabilitated under the scheme? అనేది పంపించండి, ఏమి ఖర్చు చేసారు అనేది పంపించండి అని చెబితే దానికి దిక్కులేదు. ఇటువంటి నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వానికి ఉంది. మునిసిపాలిటీస్‌లో చెత్తతీసే ఆలోచన మాత్రం లేదు. డిఫెక్షన్సు మాత్రం తెచ్చుకున్నారు. ఎఫెక్షన్సుతో, మంచిదే. నా నియోజక వర్గం శ్రీ కాళహస్తి. శ్రీకాళహస్తి ఫస్టు గ్రేడు మునిసిపాలిటీ. అక్కడ పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ఫండ్సు లేవని అంటున్నారు. ఫండ్సు ఎట్లాగ వస్తాయి. మా కాళహస్తి మునిసిపాలిటీనుంచి సంవత్సరానికి కోటి రూపాయలు ఎక్సయిజు డ్యూటీ కడుతున్నాము.

ఇప్పుడు ఎన్‌టర్‌టెయిన్‌మెంటు టాక్సు ఇచ్చినట్లుగా ఎక్సయిజు డ్యూటీ నుంచి వచ్చిన దానిలో 20% ఇవ్వండి, పంచాయతీలకు ఇవ్వండి. అట్లాగ చేస్తే వయబిలిటీ వస్తుంది. లోకాస్ట్ శానిటేషన్ కాకుండా నెహ్రూ రోజ్‌గార్ అనే పథకం ఉంది. దాని క్రింద పెట్టి ట్రేడర్సుకు, వాళ్లకు సబ్సిడీ ఐఆర్‌డిపి క్రింద ఇచ్చేట్లుగా ఇచ్చే పథకం ఉంది. అది వచ్చి 9, 10 మాసాలు అవుతూ వుంది. అది ఇంతవరకు మా కాళహస్తి మునిసిపాలిటీలో ఇవ్వలేదు. వాటికి టెక్నికల్ క్లియరెన్స్ ఇవ్వకుండా ఈ విధంగా చేయడం చాలా దారుణం. ఈ విధంగా 20 వేలు, 30 వేలు వచ్చేప్పుడు ఒక ప్లాన్డ్ గ్రోత్ వచ్చేదానికి మునిసిపాలిటీలు పెట్టుకుంటే బాగుంటుంది. దానివల్ల సెంట్రల్ అసిస్టెన్సు కాని వరల్డ్ బ్యాంకు అసిస్టెన్సు కాని తీసుకొనడానికి ఆస్కారం ఉంటుంది. అటువంటిది తీసుకొనిరావడం చేతకాక ముందే మునిసిపాలిటీలను మేము రద్దు చేస్తాము అనే విధానాన్ని - ఎలుకలు ఉన్నాయి కనుక ఇల్లు తగలబెట్టుకుంటామనేటువంటి విధానాన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తు మీరు ఇచ్చిన అవకాశానికి అభినందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. నరసింహారెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్లుమీద, ఏడుగురు గౌరవసభ్యులు మాట్లాడారు. శ్రీ అశోక్ గజపతి రాజుగారు, శ్రీ పి. కృష్ణమూర్తిగారు, శ్రీ విఠల్ రెడ్డి గారు, శ్రీ బాల్ రెడ్డిగారు, శ్రీ పి. రామయ్యగారు, శ్రీ పి. పురుషోత్తం రావుగారు, శ్రీ గోపాలకృష్ణా రెడ్డిగారు మాట్లాడారు. మునిసిపాలిటీయొక్క వయబిలిటీస్ పెంచాలి కాని మునిసిపాలిటీస్‌ను మళ్లి గ్రామ పంచాయతీలుగా మారిస్తే ఎట్లాగ అని శ్రీ అశోక్ గజపతి రాజు గారు అన్నారు. మన దగ్గర ఐదు రకాల గ్రేడ్సుగల మునిసిపాలిటీస్ ఉన్నాయి. 15 లక్షల రూపాయలు ఆదాయం లోపల గల మునిసిపాలిటీలన్ని తర్డుగ్రేడు మునిసిపాలిటీస్ క్రింద వస్తాయి. 30 లక్షల రూపాయల లోపలిగల మునిసిపాలిటీలన్నీ సెంకడుగ్రేడు మునిసిపాలిటీస్ క్రింద వస్తాయి. 50 లక్షల రూపాయల లోపల గల మునిసిపాలిటీలన్నీ ఫస్టు గ్రేడు మునిసిపాలిటీస్ క్రింద వస్తాయి. 80 లక్షల రూపాయల లోపలగల మునిసిపాలిటీలన్నీ స్పెషల్‌గ్రేడ్ మునిసిపాలిటీస్ క్రింద వస్తాయి 80 లక్షల రూపాయల పైబడిన మునిసిపాలిటీలన్ని స్పెషల్‌గ్రేడ్ ఫస్టుగ్రేడ్ క్రింద వస్తాయి. మొత్తం మీద 5 రకాల మునిసిపాలిటీస్ ఉన్నాయి. ఈనాడు రూపాయి విలువ ఎంత దిగజారిపోయిందో గౌరవ సభ్యులందరికి తెలుసు. ఈనాడు ఎంత డబ్బు వసూలు అయిన సరిపోని పరిస్థితులు వున్నాయి. ఈ బిల్లు పాత మునిసిపాలిటీలకు, ఇదివరకు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న మునిసిపాలిటీలకు కాదని మనవి చేస్తున్నాను, కొత్తగా గ్రామ పంచయతీలు పట్టణాల దగ్గర ఉన్నవి కూడా కాదు. అక్కడ సినీమా ధియేటర్సు కాని హోటల్సు కాని లాడ్జింగులు కాని - ఏ సదుపాయాలు లేనిచోట, ఎటువంటి వనరులు లేని మునిసిపాలిటీలలో జనాభా ప్రాతిపదికపైన ఏవైతే మునిసిపాలిటీలు అయినాయో వాటికి ఇది వర్తిస్తుంది. గ్రామ పంచయతీ ఉద్యోగుల జీతభత్యాలు అవన్నీ ప్రభుత్వమే భరిస్తుంది కనుక వారికి ఆ లాభం కూడా రాకుండా పోతుంది. కనుక అక్కడ ప్రజలలో పెద్ద నిరసన ఉంది. అటువంటి వాటిని మునిసిపాలిటీలు కోరితే We are empowering the Government. అదీ కాకుండా ఇది కొత్తది ఏమీ కాదు. ఇది మన పాత మునిసిపాల్ యాక్టులో ఉంది. 1920 మునిసిపాల్.యాక్టును మనం 1965 లో సవరించుకున్నము. 1920 యాక్టులో సెక్షను 5 లో అది ఉంది.

4.50 సా॥ దాని ప్రకారమే క్రొత్తగా తీసుకొని వస్తున్నాము. క్రొత్తదనము ఏమీ లేదు. We are empowering the Government. In case there is no financial viability and if the people want whatever municipality should be reverted back to Gram Panchayath.....

అటువంటి పరిస్థితుల్లో దీనిని చేయడం జరిగింది. వేర్పి కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ ప్రొఫెషనల్ టాక్సు మలేరియా హెల్త్ స్కీమ్సుకు రావలసినటువంటి డబ్బు, టి.ఏ., డి.ఏ., లలో 50 పర్సంటు గవర్నమెంటు చేస్తున్నటువంటి రీ ఇంబర్సుమెంటు బకాయిలు, స్పెషల్ ఆఫీసరు బకాయిలూ మొదలైన విషయాలు గురించి చెప్పారు. ఈ బిల్లుకు ఏమీ సంబంధం లేదు. వీటన్నింటికి సంబంధించి 304 రూలు క్రింద ముద్దు కృష్ణమనాయుడు గారు ఒక నోటీసు యిచ్చారు. దాని మీద వచ్చినప్పుడు నేను హౌస్‌లో అన్ని విషయాలు డిటెయిల్డ్ గా యిస్తాను. I will cover each and every item at that time.

యిప్పుడు ఈ మాటరుకు బిల్లుతో సంబంధం లేదు. మునిసిపాలిటీలను ఎండగట్టాలని కాని, ఆరంభెట్టాలని కాని, మునిసిపాలిటిల అర్బన్ డెవలప్‌మెంటును ఆపి వేస్తే ప్రభుత్వానికి వచ్చేది ఏమీ లేదు. మునిసిపాలిటలకు వనరులు ఎట్లాగు చేకూర్చాలా అనే విషయం గురించి ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ప్రొవిన్సియలైజేషను గురించి చెప్పారు. ప్రొవిన్సియలైజేషను చేయాలంటే 65 కోట్ల రూపాయల వరకు యిప్పుడు మన రాష్ట్రములో ఉన్నటువంటి 111 మునిసిపాలిటీల విషయంలో ప్రభుత్వముపైన భారము పడుతుంది. ఈ విషయం గురించి కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. విఠల్ రెడ్డిగారు ప్రభుత్వము చేస్తామని చెప్పారని అన్నారు. మేము ఎప్పుడూ అనలేదు. భరిస్తామని చెప్పలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారు ఆల్ రెడీ థ్యాంక్సు చెప్పారు.

శ్రీ యిం. నరసింహా రెడ్డి :- ఏంటీ డిఫెక్షను బిల్లు గురించి మాట్లాడినారు. చైర్మన్లకు, కౌన్సిలర్సుకు డైరెక్టు ఎలక్షన్సు ఉన్నాయి. వైస్ చైర్మను మీదనే అవిశ్వాస తీర్మానం తీసుకుని రావడానికి వీలు ఉంటుంది. మునిసిపాలిటీలలో నేషనల్ ఇస్యూస్ ఏమీ ఉండవు. లోకల్ ఇస్యూసే ఉంటాయి. దేశము గురించి అయితే యిటు వారు అటు మారుతారు, అటు వారు యిటు మారుతారు కాబట్టి ఏంటీ డిఫెక్షను బిల్లు అవసరం ఉంది. మునిసిపాలిటీలకు, గ్రామ పంచయతీలకు, మండలాలకు ఏంటీ డిఫెక్షను బిల్లుతో మాకు వచ్చేది ఏమా లేదు. యాకు ఏదో లాభం అని ఏమీ చేయడం లేదు. మెజారిటీ మునిసిపాలిటీలు కాంగ్రెసు పార్టీ అధీనములోనే ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వము హయాములోనే ఈ మునిసిపాలిటీలు కాంగ్రెసు హయాములో ఉన్నాయి. ఏవో చేయాలనే ఖర్మ మాకు ఏమీ పట్టలేదు. చైర్మనుకు డైరక్టు ఎలక్షను ఉండి. వైస్ చెర్మెనుకు మాత్రమే ఎలక్షను ఉంది. వారిని కొంతమందిని తీసివేసినా కొర్టుకు పోయి వారు స్టే ఆర్డర్సు తెచ్చుకుని యిప్పటికి కంటిన్యూ అవుతున్నారు. ఏంటీ డిఫెక్షను క్లాజు ఉన్నంత మాత్రాన ఏమీ లాభం లేదు. ఏంటీ డిఫెక్షను క్లాజును తీసివేయడానికి సభను అనుమతించాలని కొరుతూ క్రొత్తగా ఏర్పాటైన మునిసిపాలిటీలను గ్రామ పంచాయతీలుగా చేసి మార్చడానికి సభ అనుమతించాలని కొరుతూ ఈ బిల్లును పాసు చేయవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ యన్. వేణుగోపాలాచారి (నిర్మల్) :- ఏంటీ డిఫెక్షను క్లాజు ఒమిట్ చేయమని కోరుతున్నారు. టోటల్‌గా ఎన్ని మునిసిపాలిటీలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయబోతున్నారు. గవర్నమెంటు ఎన్ని మునిసిపాలిటీలకు ఎంత బాకీ ఉందో తెలియచేస్తారా?

శ్రీ యం.నరసింహారెడ్డి :- అన్ని దృష్టిలో పెట్టుకుని 30, 40 గ్రామ పంచాయతీలు చేయబడుతాయి. It is empowering the Government. Government should have the power to return their status as Gram Panchayath. అంతే కాదు 30, 40 మునిసిపాలిటీలు గ్రామ పంచాయతీలుగా చేయబడుతున్నాయనే ప్రశ్న లేదు. వైబులిటీ చూసి....

డాక్టర్ యన్. వేణుగోపాలాచారి:- వైబులిటీ లేదని చేస్తున్నామని చెబుతున్నారు. గవర్నమెంటు ఎన్ని మునిసిపాలిటీలకు ఎంత బాకీ ఉంది? వైబులిటీ లేని మునిసిపాలిటీలను గ్రామ పంచాయతీలుగా కన్‌వర్ట్ చేస్తున్నారా?

శ్రీ యం. నరసింహారెడ్డి:- గవర్నమెంటు బాకీ విషయంలో..... If they are not viable and in case the Municipalities request the Government..... ఈ సెషనులోనే 304 లో నేను అన్ని విషయాలు చెబుతాను. There are two things. I have read the entire file. దీనికి దానికి సంబంధం లేదు. We will have a very detailed discussion.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఏంటీ డిఫెక్షను బిల్లు ఎందుకు పెట్టారు?

శ్రీ యం. నరసింహారెడ్డి:- యిప్పుడు దీని వలన లాభం లేదు, దానిని తీసి వేస్తే బాగుంటుందని ఉద్దేశ్యం. Why should we have the anti-defection clause? కొన్ని కొన్ని విషయాలలో పార్టీ ప్రమేయం లేకుండా అటు వారితో పోయి ఆ వ్యక్తులతో కలవడం జరుగుతున్నది. మంచి విషయాలకైతే ఏంటీ డిఫెక్షను బిల్లు కాని, దీని వలన లాభం లేదు అని తీసి వేస్తున్నాము.

శ్రీ యం. రఘుమారెడ్డి:- రాజీవ్ గాంధీ గారు పార్లమెంటులో ఈ బిల్లును మొదట ప్రవేశ పెట్టారు. ప్రజాస్వామ్యంలో ఒక పద్ధతి ప్రకారంగా అప్పటి కాంగ్రెసు పార్టీకి చెందిన కేంద్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకొవడం జరిగింది. ఆ తరువాత రాష్ట్రాలలో అన్ని ప్రభుత్వాలు పార్టీ ప్రమేయం లేకుండా ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. యిప్పుడు ఈ బిల్లు వలన లాభం లేదు. అవకాశం లేదు అని అంటున్నారు.

శ్రీ యం. నరసింహారెడ్డి:- దాని వలన నేషనల్ పాలసీకి ఉపయోగపడుతుంది. కాని పంచాయతీలలో, గ్రామాలలో, మునిసిపాలిటీలలో లోకల్ ఇస్యూస్ ఉంటాయి. ఆ ఇస్యూను ఈ ఇస్యూతో కలిపితే ఎట్లాగు? లోకల్‌గా అక్కడ ఉండే ఇస్యూస్ గురించి ఈ బిల్లు అవసరం లేదు.....

Sri. M. Raghuma Reddy :- The anti-defection clause should be there.

Mr. Dy. Speaker :- No discussion. Please sit down.

شری سید سجاد :۔ منسٹر صاحب شہر حیدرآباد میں میونسپل کارپوریشن کی حالت بالکل ناگفتہ ہوگئی ہے۔ کل ہی دکن کرانیکل پیپر میں ایک خبر آئی کہ حکومت آندھرا پردیش اپنی نگرانی میں ۱۱ کروڑ روپیئے کے بجٹ سے اپنی نگرانی میں روڈس بنانا چاہتی ہے۔ جبکہ حیدرآباد میں بلدیہ کی ایک منتخبہ نمائندوں کی ایک باڈی موجود ہے۔ ان کی توہین ہورہی ہے۔ اس باڈی کو نظرانداز کرتے ہوئے حکومت اپنی نگرانی میں کام کروانا چاہ رہی ہے۔ یہ بالکل غلط بات ہے۔ یہاں پر منتخبہ نمائندہ ہیں اور اڈمنسٹریشن و کمشنر ہے۔ ان لوگوں کی نگرانی میں بلدیہ کا کام ہونا چاہیئے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ جو بھی حیدرآباد میں تعمیری کام ہوں یا سڑکوں کا کام ہو بلدیہ کے ذریعہ ہونا چاہیئے۔ آپ کی حکومت بھی آکر ایک سال کا عرصہ ہوچکا جبکہ آندھرا پردیش کا صدر مقام شہر حیدرآباد ہے۔ آج تک بلدیہ کو کوئی گرانٹ نہیں دیگئی جس طرح سابق حکومت نے بلدیہ کے سارے اختیارات چھین لیئے تھے آپ کی حکومت بھی وہی کام کررہی ہے۔ شہر حیدرآباد سے سالانہ ۱۰ ہزار کروڑ روپیئے آمدنی ہوتی ہے۔ اسکا ۲۵ فیصد رقم بلدیہ کو دینا چاہیئے۔ کل مسند مجلس اتحادالمسلمین پارٹی حکومت سے یہ مطالبہ کرتی ہے کہ شہر حیدرآباد میں کوئی بھی کام ہو وہ بلدیہ کے ذریعہ ہونا چاہیئے۔

شری ایم نرسمہا ریڈی :۔ معزز سید سجاد صاحب آپ سے کہنے کیلئے مجھ سے کوئی روک ٹوک نہیں ہے۔ گورنمنٹ ایک اچھا کام کرنیوالی ہے۔ چاہے وہ کام بلدیہ کے ذریعہ ہو یا روڈس اینڈ بلڈنگ کے ذریعہ ہو کیونکہ بلدیہ کے پاس کوئی بجٹ نہیں ہے۔

شری سید سجاد :۔ اگر مرکزی حکومت یہ کہے کہ ہمارے منتخبہ نمائندوں سے آندھرا پردیش کی حکومت چلاسکتے ہیں تو کیا آندھرا پردیش کے چیف منسٹر اور منسٹرس خاموش بیٹھ جائینگے۔ کیا آپ ہمارے منتخبہ نمائندوں کو نظرانداز کردیں گے۔

శ్రీ ఎం. నరసింహా రెడ్డి :— ఇంకా ఇది తేలలేదు. ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఏ రోడ్లు, డ్రైనేజీలకు ఎవరు పనులు చేయాలో ఆ పనులు చేయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

శ్రీ సయ్యద్ సజ్జాద్ :— ఈ విషయంలో ఒక పత్రికలో వచ్చిన వార్తను నేను చదివి వినిపిస్తాను.

శ్రీ ఎం. నరసింహా రెడ్డి :— ఏ పత్రికలో వచ్చినా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

5.00 సా॥ **Mr. Dy. Speaker :-** The question is: "That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1990 be taken into consideration."

The motion was adopted and the Bill was considered. (Pause)

CLAUSE 2

SRI M. NARASIMHA REDDY:- Sir, I beg to move: "That in sub-clause (a) of Clause 2 for the new Clause (22), substitute the following :-

"(22) 'municipality' means a Municipality of such grade as may be declared by the Government, from time to time, by notification in the Andhra Pradesh Gazette on the basis of its income and such other criteria, as may be prescribed."

Mr. Dy. Speaker :- Amendment moved.

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్దిపేట) :- మా ప్రతిపక్షాలకు ఒక హక్కు వుంటుంది. ఒక వేళ బిల్లును మేము వ్యతిరేకించే పరిస్థితి వున్నప్పుడు మీరు త్వర, త్వరగా మూవ్ చేస్తే ఎలా? డివిజన్ మేము ప్రెస్ చేసే అవకాశం వుంటుంది. ఉదయము కూడా అలాగే చేశారు. బిల్లును వ్యతిరేకించే పరిస్థితులు వున్నప్పుడు చర్చించే అవకాశం లేకుండా చేసినారు. ఒక అవకాశం మాకు వుంటుంది. దయచేసి మేము చేప్పేది వినాలి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- గంటల తరబడి వింటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- ఓటింగ్ కోసం కూడా మాకు అవకాశం లేకుండా చేస్తే ఎలా?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- ఓటింగ్ కు మీరు డివిజన్ ప్రెస్ చేస్తే పెడతాము.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- లేదు సార్. ఉదయం సెషన్ లో అది జరగలేదు. తమరు స్పీడ్‌లో చేసినారు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు డివిజన్ ప్రెస్ చేస్తే తప్పకుండా పెడతాము. నిన్న పెట్టలేదా? పెట్టాను గదా.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ (సుజాత నగర్):- నా ఆఖరు రిక్వస్ట్ ఏమిటంటే ఇన్ని ఒడిదుడుకులు వున్నాయని అనేక మంది సభ్యులు తమ అభిప్రాయాల ద్వారా తెలియజేశారు. అయినా మంత్రిగారు దీనిని కన్సిడరు చేసేటట్లు లేరు. అసలు దానివల్ల లాభం నష్టం లేనప్పుడు ఇంత వేస్ట్‌గా దానిని పాస్ చేయడంలో అర్థమే లేదు. సభ్యులు చాలా మంది సెలెక్ట్ కమిటికి పంపించమన్నారు. అధికారం వారి చేతులలో వున్నది. నరసింహారెడ్డి గారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఇంత వేస్ట్‌గా దీనిని ఆమోదింపచేసే దానికన్నా కనీసం సెలక్ట్ కమిటీకి పంపి విచారణ చేసిన తరువాత అందరు కలిసి కన్సిడర్ చేయవచ్చు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఇప్పుడు అవసరం లేదు. క్షుణ్ణంగా దీనిని పరిశీలించాను. చదివాను. సెలెక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదు. దయచేసి దీనిని ఆమోదించాల్సిందిగా కొరుతున్నాను.

Mr. Dy. Speaker :- Now, the question is: "That in sub-clause(a) of Clause 2 for the new Clause "(22), substitute the following:- (22) 'municipality' means a Municipality of such grade as may be declared by the Government, from time to time by notification in the Andhra Pradesh Gazette on the basis of its income and such other criteria, as may be prescribed."

(Pause)

The amendment was carried.

Mr. Dy. Speaker :- Now, the question is: "That Clause 2, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

CLAUSES 3 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Dy. Speaker :- There are no amendments to Clauses 3 to 5, Clause 1, Enacting Formula and Long Title, Now, the question is: "That Clauses 3 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M. NARASIMHA REDDY:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1990 be passed."

Mr. Dy. Speaker :- Motion moved. Now, the question is: "That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1990 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

1990, ఆంధ్రప్రదేశ్ న్యాయ వాదుల సంక్షేమ నిధి(సవరణ) బిల్లు.

(1990 సం.వ్ర. 21 నెం. ఎల్. ఎ. బిల్లు)

SRI M. NARASIMHA REDDY:- Sir, there is one small Bill.

I request you take it up also. I hope that no Member will oppose it.

Mr. Dy. Speaker :- (Pointing to Opposition Benches) the Bill is very very small one. Option is left to you.

SRI P. ASHOK GAJAPATHI RAJU:- If it is Advocates' Bill, we can pass it without discussion.

SRI M. NARASIMHA REDDY:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare fund (Amendment) Bill, 1990 be taken into consideration."

Mr. Dy. Speaker :- Motion moved.

SRI K. SUBBA REDDY(Koilakuntla) :- Sir, I have one submission to make. నేను పెద్ద గొడవ చేయబోను. చాలా రీజనబుల్ చెబుతున్నాను. ఇంతకు ముందు వున్న చట్టం మేరకు మూడు రీజియన్స్ నుంచి అంటే సర్కార్ నుంచి, తెలంగాణా నుంచి, రాయలసీమ నుంచి అడ్వకేట్స్‌ను ముగ్గురిని ఎన్నుకోవాలి.

The Chairman suggested some amendments to the Andhra Pradesh Advocates' Welfare Fund Act, which are mostly administrative in nature not involving any policy matter. In the working of the Act, some administrative difficulties that arose have been the basis for the amendments proposed. Why it is not practicable to implement?

ఆ క్లాజ్‌ను చైర్మన్‌గారు సజెస్‌టెడ్ అనే దానిలో చెబుతున్నారు. How is it not? అంత బ్రెయిన్ ఎక్సర్‌సైజ్ చేయకపోతే

I will see. I will explain that it can be implemented. If the officials have not been able to implement it, let them say why they are not able to implement. If they say, I will say how it can be implemented.

5.10 సా॥ శ్రీ ఎం. నరసింహారెడ్డి- అధ్యక్షా, ఇదివరకు ఉన్న బిల్లులో ఇది - Three Members of the bar Council, from among them, One Member shall be nominated. It is a single transferable vote. All the Advocates will participate. It becomes very difficult, it is regionwise. అని అన్నారు.

ఇప్పుడు ఉన్న బిల్లులో From each region, one representative will defintely come. ఎందు కోసం అంటే ఇక్కడ సింగిల్ ట్రాన్సఫరబుల్ ఓటు అండి. విన్నారా? It is only intended to remove the regional representation as far as possible. ఇప్పుడు అదే నేను చెబుతున్నాను. ఇప్పుడు ఎడ్వాకేట్సులో దానికి కన్‌సాలిడేటెడ్ ఫండు ఏదైతే ఉందో, వెల్ఫేర్ ఫండు ఏదైతే ఉందో దానికి మెంబర్‌షిప్ ఎంతమంది అయితే తీసుకుంటున్నారో అది సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు. అది ఎలక్షన్సు అప్పుడు ఇబ్బంది అవుతుందని రీజినల్ కన్సిడరేషన్సు వస్తుందని ఈ క్లాజు తీసివేయడం జరిగింది.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- మీ ఉద్దేశము రీజినల్ రిప్రజెంటేషన్ ఇవ్వాలని ఉందా, లేదా, చెప్పండి, మీకు ఇవ్వాలని ఉంటే I will suggest ways and means.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- లేదండి. రీజినల్ రిప్రజెంటేషనుకి బదులు అందరికి ఇవ్వాలని. మొత్తం ఎడ్వోకేట్సు నుంచి ముగ్గురు మెంబర్సు ఎలెక్ట అవుతారు. As far as possible we want to avoid, regional representation.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- ఇంక మీకు రీజినల్ రిప్రజెంటేషన్ ఇవ్వాలి అని లేదు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- వీలైనంతవరకు ఎవాయిడ్ చేయాలని.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- వాళ్ల ఉద్దేశం రీజినల్ రిప్రజెంటేషన్ వద్దు ఎబాలిష్ చేస్తున్నాము అంటే వేరు. అది ఇంప్రాక్టికబుల్ కనుక ఎవాయిడ్ చేస్తున్నాము అంటే వేరు. అది ఇంప్రాక్టికబుల్ కాదు. అన్ని రీజియన్సుకి అందరికి అవకాశం ఇవ్వాలి. దానిని వారు ఏమి అంటున్నారు. It is not impracticable, because it is single transferable vote, it can be implemented.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- చేయవచ్చు. ఇంపాసిబుల్, ఇన్‌ప్రాక్టికబుల్ కాదు.

5.10 సా॥ **SRI M. NARASIMHA REDDY:-** This can be possible, But we want to avoid regional representation. రీజినల్ అనేది ఉండకుండా ఉంటేనే బాగుంటుందని మా ఉద్దేశం.

శ్రీ కె. సుబ్బారెడ్డి :- అది ప్రాక్టికబుల్ కాదు అని చెబుతున్నారు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇంప్లిమెంటేషన్ లో కొంచెము డిఫికల్టీ వస్తుందనుకోండి.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- ఇంప్లిమెంటేషన్‌కి ఆ ఆఫీసరుని నాతో కూర్చోబెట్టండి. నేను అతనితో డిస్కస్ చేస్తాను. I will brain wash him. They are not using their brains at all. It can be implemented.

మా రీజియన్ లో సర్కార్సులో ఉన్నంతమంది ఎడ్వోకేట్సు లేరు. సర్కార్సులో ఉన్నంతమంది ఎడ్వోకేట్సు వేరే రీజియన్‌లో లేరు. అందరికి రిప్రజెంటేషన్ ఉండాలి.

SRI M. NARASIMHA REDDY:- These suggestions have come from the Chairman of the Bar Council, that these amendments have to be brought in. అని చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సుబ్బారెడ్డిగారూ, మీ పాయింటు వారి దృష్టికి తెచ్చారు కదా.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- ప్రాక్టికబిలిటీ ఉంది. అది ఇంప్లిమెంటు చేయగలము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- బైర్కెన్ ఆల్ ఇండియా బార్ కౌన్సిలు సజెస్టు చేశారు. ఇప్పుడు మీరు మంత్రిగారి అటెన్షన్ డ్రా చేశారు.

శ్రీ కె. సుబ్బారెడ్డి :- మాకు ఇచ్చిన హక్కుని మేము పోగొట్టుకోదలచుకోలేదు. దానికి తగిన సబ్‌స్టాన్షియల్ రీజన్సు ఉంటే పోగొట్టు కుంటాము.

Sri P. KISTA REDDY (Narayankhed) :- I congratulate the Minister for introducing the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987. దీంట్లో ఒక ఎమెండుమెంటు ఇచ్చినారు లేకుండా యావత్తు మొత్తం బార్ కౌన్సిలులో ఉన్నటువంటి ఎడ్వోకేట్సు ముగ్గురిని ఏ డ్రిస్ట్రిక్టు అనే పార్టియాలిటీ లేకుండా రీజినలిజమ్ అనేది లేకుండా రాయలసీమ, తెలంగాణా, కోస్టల్, అని లేకుండా బార్ కౌన్సిలులో ఉన్నటువంటి ముగ్గురు ఎడ్వోకేట్సు ను సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటుతో ఎలెక్టు చేయాలి అనే మంచి ఉద్దేశంతో ప్రాంతీయ భావాలు లేకుండా చేసినటువంటి ఈ బిల్లును తోటి ఎడ్వోకేట్ శాసన సభ్యులు పూర్తిగా సమర్థించాలని మనవి చేస్తున్నాను. అదృష్టవశాత్తు మంత్రిగారు కూడ ఎడ్వోకేటు. డిప్యూటీ స్పీకరుగారు ఎడ్వోకేటు. ఎడ్వోకేట్సు పరిస్థితి ఈ రోజు చాల అధ్వాన్నంగా ఉంది. ఎంతో మంది ఎడ్వోకేట్సు గా వస్తున్నారు. వారు ప్రొఫెషనల్‌గా పికప్ కానందువల్ల ఇన్‌కం లేనందువల్ల అన్ ఎంప్లాయిమెంటు ప్రాబ్లెమ్ వచ్చింది. ఎడ్వోకేట్సు రీహేబిలిటేషన్ అవసరం ఉంది కాబట్టి ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టి వెల్ఫేరు ఫండు అనేది చాల అత్యవసరమైన విషయం. నేను ఈ ఎమెండుమెంట్సుని పూర్తిగా ఒప్పుకుంటూ ఈ బిల్లుకి మద్దతునిస్తున్నాను. నేను మరొకసారి మంత్రి గారికి హృదయపూర్వకంగా అభినందనలు తెల్పుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- సుబ్బారెడ్డి గారికి నా మనవి. There is an official amenment -

"Three members nominated by the Bar Council from among its members as far as possible one each from the Coastal Andhra, Telangana and Rayalaseema".

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఇక్కడ ఒక్కటే విషయం. వకాలత్ కి పెట్టే రూ.3/- దానికి ఇంకో రూ. 3/- ఏడ్ చేస్తున్నారు. ఎవరైనా డినిజుడు పిల్లలకు ఎట్లా అనేది మెంబర్‌షిప్ పోయినప్పుడు మళ్ళీ ఆ మెంబరుషిప్‌ను ఎట్లా రివైవు చేసుకోవాలి అని. దీనిలో పెద్ద డిస్కస్ చేయవలసిన విషయం ఏదీ లేదు.

Sri K. SUBBA REDDY :- Governement is always interested to nominate.

Sri M. NARASIMHA REDDY:- Nomination will be done by the Bar council. Government is not interested to nominate.

Sri A. VEERAPPA (Nallamada) :- It is not necessary the words' as far as'. There should be representation from each region. The words' as far as' should be removed.

Mr. Dy. Speaker :- The question is --"That The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1990 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE-2

Sri M. NARASIMHA REDDY :- Sir, I beg to move-- "2. In the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 (hereinafter referred to as the principal Act), in section 4, in sub-section (3) for clause (g) the following shall be substituted, namely:-

"(g) three members nominated by the Bar Council from amongst its members. as far as possible one each from the regions of Coastal Andhra, Telangana and Rayalaseema, of whom one shall be nominated by the committee as the Treasurer of the Fund."

Mr. Dy. Speaker :- Motion moved.

The question is -- " 2. In the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987 (hereinafter referrred to as the principal Act), in Section 4, in sub-section (3) for clause (g) the following shall be substituted, namely:-

"(g) three members nominated by the Bar Council from amonst its members, as far as possible one each from the regions of Coastal Andhra, Telangana and Rayalaseema, of whom one shall be nominated by the committee as the Treasurer of the Fund."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Dy. Speaker :- The question is -- "That Clause 2. as amended, do stand part of the Bi:l."

(Pause)

The motion was adopted and clause 2, as amended, was added to the Bill.

CLAUSES 3 TO 6

Mr. Dy. Speaker :- There are no amendents to Clauses 3 to 6.

The question is --

"That Clauses 3 to 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 3 to 6 were added to the Bill.

CLAUSE-7

Sri M. NARASIMHA REDDY:- Sir, I beg to move--

"In Clause 7 for the opening paragraph, substitute the following:-

"7. In section 16 of the Principal Act, for sub-section (2), the following shall be substituted, namely."

Mr. Dy. Speaker :- Motion moved. The question is --

" In Clause 7 for the opening paragraph, substitute of following:-

"7. In section 16 of the Principal Act, for sub-section (2), the following shall be substituted, namely."

(Pause)

The motion was adopted and Clause 7, as amended, was added to the Bill.

Sri M. NARASIMHA REDDY:- Sir, I beg to move--

" Omit Sub-clause (ii) of Clause 7."

5-20 సా॥ **Mr. Dy. Speaker :-** Motion moved. The queston is -- "That omit sub-clause (ii) of Clause7."

(Pause)

The motion was adopted; and

Mr. Dy. Speaker :- The question is --

That Clause7, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 7, as amended, was added to the Bill.

Clause-8, Clause-1 Enacting Formula and long Title.

Mr. Dy. Speaker :- There are no amendments to Clause-8, Clause-1, Enacting Formula and Long Title.

The question is--

"The Clause-8, Clause-1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause-8, Clause-1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. NARASIMHA REDDY:- Sir, I beg to move--

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1990 be passed."

Mr. Dy. Speaker :- Motion moved. The question is --

"That the Andhra Predesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1990 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

శాంతి భద్రతలపై లఘు చర్చ

Sri P. ASOKA GAJAPATHI RAJU :- Sir, whenever a discussion on such subjects is going on, it is the practice of the Governemt that a note on the subject is made available to the Members. Unfortunately, no note on the subject is made available to the Members. This Government is taking this House every time in this way. Please instruct the Minister for Legislative Affairs that this type of bungling should not be done.

Sri K. BAPI RAJU:- We will abide by the Rules. We will prepare a note and circulate it to the Members. There is no compromise.

Sri P. ASOKA GAJAPATHI RAJU :- It is the convention that has been going on.

Mr. Dy. Speaker :- As far as I know, where a discussion is moved at the instance of the Government, they have to necessarily supply a note in advance but where a discussion is at the instance of the opposition parties, Government may not supply a note.

Sri P. ASOKA GAJAPATHI RAJU :- Government had supplied a note on the Flood discussion.

Mr. Dy. Speaker :- It will certainly facilitate the Members if a note is circulated. It is not a must if the discussion is initiated by the opposition Members.

Sri P. ASOKA GAJAPATHI RAJU:- My suggestion is that since the Members have to speak on a large number of subjects, where Government has the information, it has always come forward. But it was a kind of courtesy extended to the Members by the Government. If the Hon'ble Speaker does not pullup/ the Goverment, we can do nothing.

Mr. Dy. Speaker :- If it is suppplied, it will be helpful to the Members.

Sri P. ASOKA GAJAPATHI RAJU:- Please advise the Government.

Mr. Dy. Speaker :- The convention is, as far as I know, when the Government came forward for discussion in a subject, there is absolute necissity to supply a note and the Government had supplied it. But when the discussion has initiated at the instance of the Opposition Members, there is no such necessity.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) :- డిస్‌కషన్ మొదలు పెట్టే ముందు దీనికి సంబంధించిన నోట్సును సభ్యులకు సర్క్యులేటు వేయడం చాలా అవసరం.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇపుడు ముఖ్యమంత్రిగారు గాని, యితర మంత్రులు గాని యీ సభలో లేరు. అంతే కాకుండా దీనికి సంబంధించిన తుఫానుకు సంబంధించిన వివరాలు మాకు అందివ్వలేదంటే గవర్నమెంటుకు మా మీద ఎటువంటి ఇంటరెస్టు లేనట్లు కనపడుతున్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇపుడు ప్రభుత్వం వారు చేస్తున్న విధానం సత్ సాంప్రదాయంగా లేదు. ఇదివరకు లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీద కూడా నోట్‌ను సర్యులేట్ చేయలేదు. యీ విధంగా అయితే సభ్యులకు ఏమి బిల్లుల విషయంలో పాస్ వేయడానికి తోడ్పడడానికి వీలవుతుంది? కాబట్టి డిప్యూటీ స్పీకర్‌గారు ఏమైనా సరే ప్రభుత్వం వారిని తప్పకుండా యీ విధానాలమీద వారి నోట్స్ సర్కులర్ వేయవలసిన అవసరం చాల ఉంది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- ప్రభుత్వం వారు యీ డిస్‌కషన్ మొదలు పెట్టే ముందే యీ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మైన్‌టెన్ చేయడం విషయంలో ఎన్ని హత్యలు జరిగాయి అనేది విశదంగా తెలియజేయాలి.

(ముఖ్యమంత్రి సభలోకి ప్రవేశించారు)

డా. ఎం. చెన్నారెడ్డి:- ఇపుడు నేను సభ్యులకు చెప్పబోయేది ఏమిటంటే యీ లా అండ్ ఆర్డర్ విషయంలో సభ్యులు చర్చకు మొదలు పెడితే వారి సజషన్స్ తీసుకొని వారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడం జరుగుతుందని మనవి చేస్తున్నారు. మాకు సంపూర్ణముగా వారితో చర్చించి వారి సలహాలు పొందాలనే మా అభిప్రాయం.

5.30 శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- ఎపుడైనా కాని ఈ ప్రజా అవసరాల దృష్ట్యా ఏ సమస్యల మీద మనము మాట్లాడినా గతములో ఏమిటంటే గవర్నమెంట్ ఫేస్ చేస్తున్నటువంటి:- ఈ ఆంధ్ర దేశములో ఉన్నటువంటి ప్రజానికం ఫేస్ చేస్తున్నటువంటి విషయాలు - లా అండ్ ఆర్డర్ అయినా, వరదలు అయినా, మలేరియా అయినా - ఏవయినా వాటిపైన ఒక నోట్ ఆన్ బిహాఫ్ ఆఫ్ గవర్నమెంట్ ఇస్తే మార్గదర్శక సూత్రాలను ఇస్తే మాసలహాలు ఇవ్వడం, ఆ తరువాత పరిష్కారానికి రావడం అనేటటువంటిది జరుగుతుంది. కాని ఈ వేళ జరిగే సమస్య శాంతి భద్రతలు. దీనిపైన ఏమిటంటే మీకు పట్టేపట్టనట్లు ఉన్నట్లు మాకు అనిపిస్తోంది - నిన్న కూడా నోట్ రాలేదు - మలేరియా మీద నోట్ రాలేదు. ఇపుడయినా మా సూచనను మన్నించి నోట్ ఇస్తే మంచిది అనేటటువంటిది నొక్కి చెపుతున్నాము. మా అభిప్రాయాలు మీరు తీసుకోవాలంటే గవర్నమెంటు మెషనరీ ఉంటుంది. కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా ఉంటుంది. మీరు ఇచ్చేటటువంటి ప్రతి నోట్ కూడా మార్గదర్శకంగా ఉంటుంది. దానిని ఆధారం చేసుకుని లోపాలను మీకు చెప్పినట్లయితే అది పటిష్టవంతముగా చర్చ జరగడానికి అవకాశంగా ఉంటుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. గవర్నమెంటు మమ్ములను - ప్రతిపక్షాలను పరీక్ష చేయడం ఏమిటండి?

Mr. Dy. Speaker :- There is no doubt about it. We are in full agreement.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- 300 మంది చచ్చిపోయిన దానికి లేదాయె! వైరస్ వల్ల చచ్చిపోయిన దానికి లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సి. ఎమ్ గారు చెప్పారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- అయితే నేను మనవి చేసేది - ట్రెడిషన్ ఉంది మన అసెంబ్లీలో. ఏ సబ్జక్టు మీదయినా - ఏ సబ్జక్టును అయినా అనుమతించినపుడు తప్పకుండా నోట్ తీసుకురావాలనేది ఉంది. దానిని కాదు కూడదు అంటే ఇంత ఉదారంగా దీనిని వదిలేసి మీకు పట్టేపట్టనట్లుగా మిమ్ములను బోనులో నిలబెట్టి అడిగినట్లుగా భావిస్తే ఇది మాకు ఏమిటంటే మేము ఏమి శిక్ష వేసుకోవాలో నాకు అర్థం కావడం లేదు. మీరు చెప్పాలి. ఒక ట్రెడిషన్‌ను ఎపుడూ కూడా వయిలేట్ చేయకూడదు. అది మనకు ఉన్నది. ఆ ట్రెడిషన్ ప్రకారంగా వెడితే మంచిదని నా అభిప్రాయం. దయచేసి మీరు ఏదయినా చెప్పండి. నోట్

లేకుండా - నోట్ ఒకటి మీరు పెడితే సమగ్రంగా - అసలు ఈ వేళ ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు అంత సజావుగా వున్నాయండి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మళ్లీ మీరు సబ్జక్టులోకి.....

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- సి. ఎమ్ గారు ముఖ్యులు చాలాకాలం తరువాత ఈ స్టేట్‌లో ఇప్పుడు మార్పులు జరగాలి. జరిగిన తరువాత కొంత పరిణామం మనము ఈ వేళ చవిచూస్తున్నాము. ఒక నోట్ మీరు ఇస్తే మేము అర్థం చేసుకొని దానిని గైడ్‌లైన్‌గా తీసుకొని మాట్లాడడానికి వీలుంటుందని అంటున్నాము. అది నిన్న కూడా జరగలేదు. ఈ వేళ కూడా దయచేసి అట్లాంటి నోట్ లేదు. సమస్యలు కూడా ఉన్నాయి. దీనిని మీరు ఇవ్వడానికి పట్టీపట్టనట్లు ఉంటే మేము చేయగలిగింది కూడా ఏమీ లేదు. ఏమి సజావుగా వుందంది? చెప్పండి - సి.ఎమ్ గారూ ట్రెడిషన్ ప్రకారం నడిచిపోదామా, లేకుండా నడుద్దామా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :- నేను పెట్టుకొనే నడవాలంటాను అధ్యక్షా, దానిని స్పెసిఫిక్‌గా లా అండ్ ఆర్డర్ వచ్చినపుడు ఇస్తే షార్ట్ నోటీస్‌లో చేసినపుడు ఏ సబ్జక్ట్ చెప్పాలంటారు - మేము తప్పకుండా ముట్ట చెపుతాము. కాని ఏమి లేకుండా జనరల్ గా ఉన్నందుకు స్పెసిఫిక్ నోట్ ఇవ్వడం సాధ్యం కాలేదు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, ఇపుడు పెద్దలు రజబ్ అలి గారు చెప్పారు. శాంతిభద్రతల పరిస్థితి ఈ రాష్ట్రములో ఎంత సజావుగా ఉంది అనేటటువంటిది ప్రభుత్వం ఈ రాష్ట్రములో ఎంత సజావుగా ఉంది. అనేటటువంటిది ప్రభుత్వం కనీసం సభ్యులకు ఒక నోట్ కూడా ఇవ్వలేదంటే దానిని బట్టే తెలుస్తోంది ఈ ప్రభుత్వానికి చెప్పేటటువంటి పరిస్థితి శాంతి భద్రతల గురించి లేదనేటటువంటి విషయం. ఈ 10 నెలల కాలములో మరి ఈ ప్రభత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రములో శాంతి భద్రతలు పూర్తిగా నానాటికీ దిగజారిపోయాయి. అరాచకమైన పరిస్థితులు, అసాంఘిక శక్తుల యొక్క విజృంభణ ఉన్న విషయం మీకందరకు తెలుసు. ఈ రోజు ఏ పత్రిక తిరగేసినా కూడా, ఈ రాష్ట్రములో నలుగురు ఒక చోట చేరినా కూడా శాంతిభద్రతల పరిస్థితి ఏవిధంగా ఉందన్నది, నానాటికీ దిగజారిపోతున్నదని పెద్దలు, ప్రజాప్రతినిధులు - అందరూ కూడా అందోళన చెందుతున్న విషయం మనందరికి తెలుసు. తమకు కూడా తెలియని విషయం కాదు. ఈ వేళ శాంతి పూర్తిగా మృగ్యమై పోయింది రాష్ట్రములో. అశాంతితో జన జీవితం పూర్తిగా అతాకుతలమైపోయిన పరిస్థితులు ఉన్నాయి. అది ఎవరూ కాదనలేనటువంటి సత్యం. ప్రభుత్వ పక్షపాత వైఖరి వల్ల, ప్రభుత్వం అవలంబిస్తున్న పాక్షిక విధానాల వల్ల అనేకమైనటువంటి రాజకీ హత్యలు ఈ రాష్ట్రములో జరిగిపోతూ ఉన్నాయి. అదే విధంగా దోపిడీ దొంగలు, బందిపోట్లు స్వైరవిహారం చేస్తున్నారు నగర శివార్లలో గాని, రాష్ట్రములోని ఇతర ప్రాంతాలలో గాని విపరీతమైన బందిపోటు దొంగతనాలు జరిగిపోతూనే ఉన్నాయి. దారి దోపిడీలు గతములో ఎప్పుడూ కూడా మనము ఎన్నడూ విని ఉండని పద్ధతిలో, విజయవాడ హైదరాబాదు జాతీయ రహదారి మీద కనివినీ ఎరుగని పద్ధతిలో బస్సుదోపిడీలు నిత్యకృత్యమైపోయాయి. ఈ రాష్ట్రంలో. మహిళలపైన అత్యాచారాలు పెరిగిపోయిన విషయము మనం చూస్తున్నాము. ఏ పేపరు తిరగేసినా కూడా ఏ పేజీ చూసినా ప్రతి రోజూ వరకట్నపు చావులు, మానభంగాలు మరి అనేకమైన అత్యాచారాలు ఈ రాష్ట్రంలో నానాటికీ పెరిగి పోతున్న

విషయం మనమంతా చూస్తూనే వున్నాం. హరిజన, గిరిజన బలహీన వర్గాలవారిపైన అనేకమైన దాడులు జరుగుతున్నాయి. గత శాసనసబలో కూడా మా పార్టీ తరపున శాంతి భద్రతల పరిస్థితి మీద నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయటం జరిగింది. ఎన్నో సంఘటనల గురించి ప్రభుత్వానికి చెప్పాము. ఈనాటి వరకు కూడా వాటిపైన కఠిన చర్యలు తీసుకున్న సందర్భము లేదు. దానికారణంగా ఈనాడు అనేకమైన దాడులు పరంపరంగా జరుగుతున్న విషయం మనందరకు తెలుసు. మనం చూస్తూనే ఉన్నాము. అయినా కూడా ప్రభుత్వం నుంచి సరియైన స్పందన రావటం లేదు. పత్రికలు, ప్రతిపక్షాలు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారికి గాని పత్రికా ముఖంగా గాని నానా పద్ధతులలో తెలియచేస్తున్నప్పటికి ప్రభుత్వం నుంచి సరియైన స్పందన రావటం లేదని స్పష్టంగా ఆరోపణ చేస్తున్నాను. ఈనాడు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితి మనందరికి తెలుసు. మరి అధికార పక్ష సభ్యులే చెప్పారు. ఈ రాష్ట్రంలో కనీసం శాసన సభ్యులకు కూడా రక్షణ లేనటువంటి పరిస్థితి నిన్న గాక మొన్న శాసన సభలో చాలా విస్తృతంగా చర్చించాము. రాంబాబుగారి మీద దాడి గురించి - శాసన సభ్యులకే రక్షణ లేనటువంటి పరిస్థితి గురించి. ఎమ్.ఎల్.ఎస్. క్వార్టర్స్‌లోనే అల్లరిమూకలు ప్రవేశించి శాసన సభ్యులమీద దాడులు నిర్వహిస్తున్న పరిస్థితి చూస్తే శాంతి భద్రతలు దిగజారిపోతున్నాయన్నది మరి స్పష్టంగా స్పటిక సదృశంగా మనముందర కనిపిస్తున్న సత్యమని చెప్పి ఇది పూర్తిగా పచ్చి నిజమని చెప్పి నేను తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి ప్రభుత్వానికి తెలియ చేస్తునానము. ఇకపోతే తీవ్రవాద సమస్య. మరి ఈ రాష్ట్రం ఏమవుతుందో? ఎటువైపు మనం పోతున్నామో? మరి త్రిముఖ వ్యూహం ఏమి ఫలితాలిస్తుందో? ఇంకా ఎన్ని వ్యూహాలు వస్తాయో అన్నది మరి ఎవరూ అర్థం చేసుకోలేని పరిస్థితులలో ఈనాడు తీవ్రవాద సమస్య మనముందు వుంది. మరి అదేవిధంగా కిడ్నాప్పు బ్యాంకు దోపిడీలు జరుగుతున్నాయి. లాకప్ డెత్స్ పెరిగిపోయాయి. గతములో మనకు బాగా జ్ఞాపకమున్నది. ఎక్కడైనా ఒక లాకప్ డెత్ జరిగితే మరి రోశయ్య గారు రాష్ట్రం అంతా కూడా సుడిగాలిలా చుట్టుకువచ్చి బ్రహ్మాండమైనటువంటి ప్రకటనల ద్వారా బహిరంగ సభల ద్వారా అనేకమైన విమర్శలు చేసిన పద్ధతులు మరి ఈనాడు జరుగుతున్న ఈ లాకప్ డెత్స్‌కు ఏమి సమాధానం చెబుతారని ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్నారు. అధ్యక్షా, హైదరాబాదు

5.40 నగరంలోనూ జైలులోంచి ఖైదీలు పారిపోతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఖైదీలు పరారు కావటం 3 సార్లు జరిగింది. మొన్న మొన్న చంచల్‌గూడా జైలు నుంచి ఖైదీలు పరారయ్యారన్న వార్తలు పత్రికలలో చదివాము. మాగురించి గొప్పగా చెప్పుకోవడంలేదు. కానీ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాములో జంట నగరాలలో ఏ విధంగా శాంతిని పరిరక్షించడం జరిగిందో. ప్రభుత్వం ఎంత పటిష్టవంతంగా వ్యవహరించిందో ఎలాంటి జంటనగరాలను మీకు అప్పగించడం జరిగిందో మీకు తెలుసు. కానీ ఈవాడు జంట నగరాలలో అసాంఘిక శక్తులు విజృంభించాయి. రౌడీలు ఇష్టా రాజ్యం చేస్తున్నారు. ఈనాడు సామాన్య మానవుడి బ్రతుకు బజారు పాలైపోయింది. అతడికి రక్షణ లేకుండా పోయింది. అదృష్టవశాత్తు మత కల్లోలాలు తప్పిపోయాయి కాని చేదురు ముదురుగా మతకల్లోలాలు జరిగిన సంఘటనలు మీకు తెలుసు. ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు పెట్టిన విధంగా రాష్ట్ర రాజధానిలోని పర్దార్ అనే ఒక గూండా పిస్తోలు పట్టుకుని పట్టపగలు నడిబజారులో ప్యారడైజు టాకీసు దగ్గర, మరోకచోట, పిట్టలను కాల్చినట్లుగా మనుషులను కాలుస్తుంటే ముఖ్యమంత్రిగారికి

గాని, ప్రభుత్వానికి గానీ చీమ కుట్టినట్లు లేదని మనవి చేస్తున్నాను. ఏమైపోయింది మన పోలీసుల సమర్థత? హోం డిపార్టుమెంటు ఏం చేస్తున్నది? ప్రభుత్వం ఏవిధంగా వ్యవహరించుకొంటుంది? ఇంత నెట్ వర్క్ వున్నప్పటికి, ఇన్ని పోలీస్ స్టేషన్లు వున్నటువంటి రాజధాని నగరంలో, కమీషనరు హోదాగల అధికారి, ఇతర వున్నత పోలీసు అధికారులు గల ఈ రాజధాని నగరంలో ఒక మామూలు గూండాను పట్టుకోలేని అసమర్థ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి ఏవిధంగా నమ్మకం కలుగజేయగలుగుతుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని నూటిగా ప్రశ్నిస్తున్నాను. మీకు తెలుసు. నిన్న కాక మొన్న పత్రికలలో చదివాం. హైదరాబాదులోని కంట్రోల్ రూంనుంచి పారిపోయిన భీమ్లా అనే ఒక పోలీసు కానిస్టేబుల్‌ను మన అసమర్థను పోలీసు యంత్రాంగం పట్టుకోలేకపోతే కర్ణాటకలో కర్ణాటక పట్టుకొని అక్కడ కాల్చివేసిన సంఘటన గురించి చదివాం.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- (జగిత్యాల) పారిపోయింది మీ హయాములోనే.

శ్రీ కె. చంద్రశేఖరరావు :- స్పీకర్ సర్, తమ ద్వారా గౌరవ సభ్యులకు ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇక్కడ మీ కాలంలో, మాకాలంలో అని కాదు. మాకాలంలో పోలీస్ కంట్రోల్ రూంనుంచి భీమ్లా పారిపోయాడు. I admit. Because of such things we have come to this place. Do you want to come again to this place. మీ కాలంలో ఇది జరిగిందని మమ్ములని అవడం సమర్థవంతమైన సమాధానం కాదు, కాజాలదు అని మనవి చేస్తున్నాను. ఈవాడు రాష్ట్రంలో ఆస్తులకు రక్షణ లేదు. ప్రాణాలకు రక్షణ లేదు. స్త్రీలకు రక్షణ లేదు. ఎలాంటి వారికి రక్షణ లేదు. అలాంటి పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయన్నది పచ్చి నిజం. ఇది ఎవరూ కాదనలేని సత్యమని మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఇక్కడ వున్నారు.

He is capable to defend. రాష్ట్రంలో పరిస్థితి ఎలా వుందో మీకు తెలుసు. ముఖ్యమంత్రిగారు చెప్పారోలేదో వాకు తెలియదు. కానీ ముఖ్యమంత్రిగారి ఆఫీసులో, ముఖ్యమంత్రిగారి యింటిలో పిక్ పాకెట్ జరిగిందని వారు చెప్పినట్టు పత్రికల్లో వచ్చింది. పత్రికా కట్టింగ్స్ మా దగ్గర వున్నవి. తమకు పంపిస్తాము. ఈవాడు తెలంగాణా ప్రాంతములో దుర్భరమైన భయంకరమైన పరిస్థితుల వున్నాయని మనవి చేస్తున్నాను. నేను తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యుడిని. ఈవాడు తెలంగాణా ప్రాంతములో జనజీవితం ఏవిధంగా సతమతమవుతున్నదో ప్రజలు ఈ ప్రభుత్వం గురించి, ఏ విధంగా మాట్లాడుతున్నారో, దయచేసి చెన్నారెడ్డిగారు తమ గూఢాచారులను గానీ, లేక మంత్రివర్గంలోవున్న సభ్యులను గాని గవర్నమెంటు లేకుండా చుట్టూ పోలీసుల వలయం లేకుండా జిల్లాలలో తిరిగి వస్తే పరిస్థితి తెలుస్తుందని మనవి చేస్తున్నాము. ఈవాడు రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉంటే తెలంగాణా జిల్లాల నుంచి వేలాది కుటుంబాల వారు హైదరాబాదు నగరానికి వచ్చి తల దాచుకుంటుంటే గ్రామాలలో వేలాది ఇళ్లకు తాళాలు పడివుంటే, పోలీసు దాడులకు తట్టుకోలేక సామాన్య ప్రజానీకం బొంబాయికి, షోలాపూర్‌కు, వలస పోతున్న పరిస్థితి వుంటే ఈవాడు రాష్ట్రం తగలబడిపోతున్న ఒక కొంపలా వుంటే ముఖ్యమంత్రిగారు మాత్రం విజయవాడ నుంచి

రాష్ట్రం ఎలాంటి శాంతియుతంగా వుందో, చాలా బ్రహ్మాండమైన పరిస్థితులు వున్నాయని చెప్పడం చూస్తే మేము ఏడవాలో నవ్వాలో తెలియని పరిస్థితి వుంది. ప్రజలు ఏడవాలో నవ్వాలో తెలియని పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను.

రాష్ట్రం ఎలాంటి శాంతి నిలయంగా వుందో తమకు ఫోటోగ్రాఫ్స్ కూడా పంపుతాను. గతంలో దొంగతనాలు, దోపిడీల గురించి వివి వున్నాం. కాని ఈ ప్రజాతంత్ర ప్రభుత్వంలో పరిస్థితి ఎలా వుందంటే నిన్న కాక మొన్న అనంతపురం జిల్లాలోని తాడిమర్రి మండలంలోని స్వర్ణపల్లె అనే గ్రామంలో జరిగిన దోపిడీ చూస్తే మనం చరిత్రలో చదువుకొన్న పిండారీలు, దగ్గులను జ్ఞాపకం తెచ్చేవిధంగా వుంది. యం. లక్ష్మీ నర్సయ్య అనే వ్యక్తి రెండు వందల మందిలో కలిసి స్వర్ణపల్లె గ్రామం మీద పడి రాత్రి ఏడు గంటలమంచి తెల్లవారుజామున 3 గంటలవరకు భయంకరమైన పద్ధతిలో డైనమైట్లు పెట్టి ఇళ్లను పేల్చివేసి, ఇళ్లలో దూరి సుమారు 200 తులాల బంగారాన్ని దోచుకొనిపోయిన విషయం వాస్తవం కాదా? ఇదేనా శాంతికి ప్రతీక? ఈ ఫోటోగ్రాఫ్స్ కూడా తమకు పంపుతున్నాను. అవి తమరు పరిశీలించాలి.

(ఉపసభాపతికి అంద జేశారు)

ఇళ్లకు కన్నంవేసే దొంగలు వున్నారు. కాని బాంబులు పెట్టి డైనమైట్స్‌పెట్టి ఇళ్లను పేల్చివేస్తుంటే ఈ రాష్ట్రం శాంతికి నిలయమా అని ప్రశ్నిస్తున్నాను. ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే మరోవైపు రాష్ట్రం శాంతికి నిలయమని చెప్పుకుంటుంటే దానిని ప్రజలే అర్థం చేసుకొంటారు. మేము చెప్పవలసిన అవసరం లేదు. ప్రాధ్యమనం చర్చించాము. సభ్య సమాజం, నాగరిక సమాజం చెంప చెళ్లుమనిపించే విధంగా గరుగుబిల్లిలో జరిగిన సంఘటన గురించి చర్చించాం. ఇది కూడా శాంతికి ప్రతీకనా? తివేటటువంటి అన్నంలో - People were forced to eat those urinated objects. ఇలాంటి సంఘటనలు జరుగుతోంటే రాజకీయ కక్షలతో మనుషులను చంపింది చాలక వారి ప్రేగుల్ని మెడలో వేసుకొని ఊరిలో ఊరేగారంటే ఇది ఎంతటి ఆటవిక, పాశవిక, చర్య, ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే ముఖ్యమంత్రిగారు రాష్ట్రం శాంతి నిలయమని ఎలా చెప్పారో, ఇలా ఎంత కాలం ప్రజలను మభ్యపెడతారని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఇది వాస్తవమా, కాదా చెప్పాలని అడుగుతున్నాను.

గౌరవ సభ్యుడు: వీరుకొండ సంగతి ఏమిటి?

శ్రీ కె. చంద్రశేఖర రావు :- వీరు కొండకు కూడా వస్తున్నాను. పరిస్థితి ఎంతవరకు దిగజారిపోయిందంటే తమరు ప్రాతినిధ్యం వహిస్తున్న గుంటూరు జిల్లాలో తుపాను తాకిడికి సర్వస్వం కోల్పోయి అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్న దీవార్డులమీద పెనగాలలో జరిగిన కిరాతకం, ఎర్రవల్లిలో హరిజనుల మీద పోలీసు తూటాల వర్షం కురిపించిన ఈ ప్రభుత్వమేనా రాష్ట్రం శాంతినిలయమని అన్నది? అలా అనే అర్హత ఈ ప్రభుత్వానికి వుందా? జనాన్ని ఎందుకు చంపుపలసివచ్చింది? వారు ఏమి దౌర్జన్యం చేశారని? మాకు భోజనం పెట్టలేదు, బియ్యం ఇవ్వలేదు, బట్టలు ఇవ్వలేదని అడగడం తప్పా అని ప్రశ్నిస్తున్నాను. భాద్యత కలిగిన ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడవలసిన విధానం ఇదేనా? ఇది మీ గొప్పతనమని చెప్పుకొంటారా? గుంటూరు జిల్లాలో జరిగిన సంఘటన జాతి చరిత్రకు మాయని మచ్చ అని

మనవి చేస్తున్నాను. వారిని ఓదార్చవలసిన ప్రభుత్వమే వారిపై పోలీసు తూటాల వర్షం కురిపిస్తే ఎర్లవల్లి గ్రామంలో ఎందరు మహిళలు చనిపోయారో, ఎంతమంది హరిజనులు చనిపోయారో తమకు తెలుసు. ఇది కూడా శాంతికి నిదర్శనమా? దీనికి ముఖ్యమంత్రిగారు చెప్పే సమాధానం ఏమిటి? దీనినే శాంతి అంటే ఇక నేను చెప్పగలిగింది ఏమీలేదు. ఇది నేను చెప్పడం కాదు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు సంబంధించి అధికార పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు ఢిల్లీకి వెళ్లి రాజీవ్ గాంధీకి ఫిర్యాదు చేశారు. అట్లాగే ఇక్కడ పత్రికలవారి సమావేశాలు ఏర్పాటుచేసి చాకిరేవు పెట్టింది మీ పార్టీ సభ్యులేనన్న విషయం విస్మరించరాదని మనవి చేస్తున్నాను. అధికార పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు చాకిరేవు పెట్టి బండకు వుతికినట్టు ఉతికారు. కేబినెట్‌లోని కొందరు మంత్రులే రాష్ట్రంలో ప్రభుత్వం లేదని ప్రకటనలు ఇచ్చారు. అలాంటి ప్రకటనలు పుంఖానుపుంఖాలుగా వున్నాయి. ఆ పత్రికా ప్రకటనలు తమకు పంపుతాను. ఇది వాస్తవం కాదంటారా? మీ మంత్రివర్గంలో వున్న ఒక మంత్రి నేను మంత్రిగా వున్నాను లేకపోతే నిరాహార దీక్ష చేసేవాడినని స్వయంగా చెప్పారు.

5.50 ఒకసారి కాదు ఆయన చెప్పడం. హైదరాబాదులో చెప్పడం, వారి జిల్లాలో చెప్పడం, వేరే చోట ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పడం. ఈ విధంగా మంత్రి వర్గ సహచరులు చెప్పిన సందర్భాలు కూడా వచ్చాయి. తమకు గుర్తు చేస్తున్నాను. కాదంటే చేయగలిగేదీ, చెప్పగలిగేదీ ఏమీ లేదు. ఇది మంచిది కాదు. అధికారంలో ఉన్నప్పుడు ఒక బాధ్యత ఉన్నప్పుడు, పరిపాలనలో ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ శ్రద్ధ వహించాలి. అధికారంలో ఉన్నంత మాత్రాన అన్ని విషయాలలో ఎవరూ సరిగ్గా నిర్వహించలేరు. కాకపోతే బాధ్యత కలిగిన ప్రభుత్వం విజ్ఞత ఉంటే, ఇంగితంతో ఆలోచించి ప్రతిపక్షాలను సంప్రదించి, జరుగుతున్న పొరపాట్లను సరి చేసుకోవాలి. కొన్ని సార్లు నిజాలు కూడా చేదుగా ఉంటాయి. భయంకరంగా ఉంటాయి. కానీ వాటిని అంగీకరించవలసిన బాధ్యత అధికరంలో గల వారి మీద ఉంటుంది. దీనిని గుర్తించి. ప్రతిపక్షాలిచ్చిన సూచనలను హుందాగా స్వీకరించి, విమర్శలను సహృద్భావంతో సుహృద్భావంతో స్వీకరించాలి కానీ ప్రతి దానికి యాగీ చేస్తామంటే, గొడవ చేస్తామంటే, ప్రజలు గమనిస్తారు. దాని తరువాత ఫలితం మీకు వస్తుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఈ ప్రభుత్వం, పెద్దలు చాలా సందర్భాలలో చెబుతూ ఉంటారు. హరిజన, గిరిజనుల మీద, బడుగు వర్గాల పట్ల చాలా ఆసక్తి ఉందనీ, వారికి అది చేస్తాము. ఇది చేస్తాము అనీ చెప్పుకుంటూ ఉంటారు. వంద సంవత్సరాల చరిత్ర గలవారము. చాలా బ్రహ్మాండంగా చేస్తాము. ప్రజా కార్యక్రమాలలో మాకు చాలా విశ్వాసం ఉంది అంటారు. వాస్తవంగా ఈ విషయాలలో ఏం చర్య తీసుకుంటున్నారు? మేము ఇదివరకు కూడా చాలా సందర్భాలలో చెప్పాము. బడాయి గడ్డ తండాలో, ఎల్లారెడ్డి పోలీసు స్టేషన్ పరిధిలో గిరిజన మహిళలను పోలీసులు రేప్ చేస్తే ఏం చర్య తీసుకున్నారు? నల్గొండ జిల్లాలో బడాయి గడ్డలో రేప్స్ జరిగిన సంఘటనలై శాసన సభలో కూడా చర్చ పెట్టాము. దయచేసి అంగీకరించారు. పత్రికలు ఘోషించాయి. దానిమీద ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటనేది స్పష్టంగా చెప్పాలి. గతంలో కూడా ప్రశ్నలు ప్రభుత్వాన్ని సూటిగా వేశాము. అప్పుడు గౌరవ మంత్రి శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి

ఒక్క దానికి కూడా సంతృప్తికరంగా సమాధానంగా చెప్పలేదు. వారి సమాధానం కాగానే సభను వెంటనే అర్జర్న్ చేశారు. కనుక ఈనాడు ముఖ్యమంత్రి గారు దయచేసి సంతృప్తి కలిగే విధంగా. ప్రజలకు విశ్వాసం కలిగించే విధంగా మేము రైజ్ చేసిన అంశాలపైన రాష్ట్ర ప్రజానీకంలో కలుగుతున్న అనుమానాలను క్లియర్ చేయడానికి తమ ద్వారా సభకు క్లారిఫికేషన్ ఇవ్వాలని, సభకు విశ్వాసం కలిగించాలని కోరుతున్నాను. బడాయి గర్ధ తండాలో ఇప్పటి వరకూ ఏం జరిగింది? ఏమైనా ప్రోగ్రెస్ ఉందా? ఒక వేళ లేకపోతే, అక్కడి ప్రజలకు ఏం విశ్వాసం కలిగించిట్లు? గిరిజనుల శ్రేయోభిలాషులమని చేప్పే నైతిక హక్కు ప్రభుత్వానికి లేదు. గుంటూరు జిల్లాల ఆత్మకూరులో జరిగిన సంఘటన తమకు తెలియనిది కాదు. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? పోలీసు డిపార్టుమెంట్ తీసుకున్న చర్య ఏమిటి? దోషులను శిక్షించారా? ఎంతమందిపై కేసులు పెట్టారు? కుంటిమద్దిలో జరిగిన సంఘటన - వాల్మీకి కులాల వారి మీద జరిగింది ఘోర అన్యాయం అని సభలో చర్చించాము. దాని మీద ప్రభుత్వం తీసుకున్న చర్చ ఏమిటి? సమాధానం కావాలి పులివెందలలో ఎస్.టి.లపైన ఎరుకల వారిపైన పట్టపగలు వందమంది నుండి రెండువందల యాభైమంది వరకూ బ్రహ్మాండంగా దాడి జరిపి. నానా హింసలకు గురి చేసి, వారి ఇళ్లు కూల్చి వేసి, వారిని దిక్కులేని వాళ్లను చేశారు. అది కూడా ఈ సభలో తీవ్ర చర్చకు వచ్చింది. దీని మీద ఏమి చర్య తీసుకున్నారు? ప్రోగ్రెస్ ఉందా? దయచేసి చెప్పాలి. మంత్రి చెంగారెడ్డిగారి నియోజక వర్గంలో నగరిలో పోలీసు కాల్పులు జరుగగా ముగ్గురు అమాయక హరిజనులు చనిపోయారు. నిర్లక్ష్య పద్ధతిలో వ్యవహరించి వారిని ఈ ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటే ఏమనుకోవాలి? ఇక తీవ్రవాద సమస్య, నగరి సంఘటన మీద కూడా చెప్పాలి. అట్లాగే కంచికచెర్లలో సంఘటనలపై శాసన సభలో అనుమానాలు వచ్చాయి. మొక్కపటి వేంకటేశ్వరరావు గారి వద్ద పాలేరుగా పని చేసే వ్యక్తి అన్నారు. వారే చీర్ల చేశారన్నారు. ఆ పేద హరిజనుడి హత్య గురించి ఏం చేశారు? ఇది కూడా చెప్పాలి.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు మొక్కపాటి వెంకటేశ్వరరావుకు, చింతా వెంకటేశ్వరరావుకు డిఫరెన్స్ తెలియక పోతే ఎట్టా? ఆయన చింతా వెంకటేశ్వరరావు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- బహుశా మీ పేరంత పాప్యులర్ ఆయన పేరు కాదని చెప్పి ఉంటారు.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- వేర్నిమిట్ట గ్రామ సర్పంచ్ అయిన ఆ హరిజనుడిని కాంగ్రెస్ వారే దారుణంగా హత్య చేయించారు. మా గౌరవ సభ్యుడు డా. వెంకటేశ్వరరావుగారు రైజ్ చేశారు. దాని మీద ఈ ప్రభుత్వం ఏం చర్య తేసుకుంది? సమాధానం చెప్పాలని మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో ఈ పరిస్థితి ఎందుకు చెలరేగుతున్నదంటే, మాకు తెలిసినంత వరకూ ఏ రాష్ట్రంలో అయినా కానీ క్రైమ్ రేటు పెరుగుదల కానీ తరుగుదల కానీ ప్రభుత్వం అవలంబించే విధానం పైన, ప్రభుత్వ వైఖరి పైన ఆధారపడి ఉంటుందనేది కాదు అనలేని సత్యం. ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బహిరంగంగా, గతంలో ఎప్పుడూ లేని విధంగా 'నవ్విపోదురుగాక, నాకేటి సిగ్గు' అన్నట్లుగా వేల కేసులను ఒక్క కలంపోటుతో తీసివేయడం జరిగింది. దీని వల్ల పోలీసు డిపార్ట్‌మెంటులో ఒక రకమైన నైరాశ్యత వచ్చింది. కేసులు ఎన్ని పెడితే మాత్రం ఏం లాభం? వారి ప్రభుత్వం వస్తే వాళ్లు కొట్టేసారు. వీరి

ప్రభుత్వం వస్తే వీళ్ళ కొట్టేస్తారు అనే నైరాశ్యం ప్రబలిపోయింది. వారిలో నైతిక స్థయిర్యం పోయింది. అరాచక శక్తులకు, అసాంఘిక శక్తులకు ఏం చేసిన చెల్లుతుంది అనే అలసత్వం పెరిగి పోయింది. 'మా ప్రభుత్వం ఉంటే సరిపోతుంది, కేసులు కొట్టివేయించుకొవచ్చు' అనే ఒక అలసత్వం పెరిగి పోయిందని మనవి చేస్తున్నాను. అవని గడ్డలో జరిగిన హత్యలు, మరొక చోట జరిగిన హత్యలు, ఇంకో చోట జరిగిన రాజకీయ దాడులు - ఇవన్నీ కూడా ఈ ప్రభుత్వం అవలంభింస్తున్న వైఖరి వల్లనే జరుగుతున్నాయి. ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలని కోరుతున్నాను. ప్రస్తుతం ప్రభుత్వంలో గల మంత్రి డి.కె. సమరసింహారెడ్డి గారు మీద కేసు విత్ డ్రా చేశారు. రాజమండ్రి శాసన సబ్యుడు జక్కంశెట్టి రాంమోహన రావు గారి మీద హత్యకేసు జడ్జిమెంటుకు వచ్చిన దశలో విత్ డ్రా చేసుకున్నారు.

(ఇంటరప్షన్స్)

ఇది హరిజనుల మీద ప్రేమా? హరిజనుల మీద ప్రేమ గల ప్రభుత్వం ఇట్లా ఉంటుందా? ఇది సరైన వ్యవహారమా? ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. అటువంటి కేసులు మాఫి చేస్తూ పోతే, ఇటువంటి పరిస్థితులు రాక తప్పదు. ఇక రాబేయే రోజులలో విపరీత పరిస్థితులను ఎదుర్కోక తప్పదు. పోలీసు అధికారులను మాస్‌గా ట్రాన్స్‌ఫర్స్ చేయడం ఒకటి. అట్లాగే చిన్న చిన్న కాంగ్రేస్ నాయకులు కూడా జోక్యం చేసుకోవడం. అక్కడక్కడ అధికారులు మాతో చెబుతున్నారు. జిల్లా పర్యటనలకు వెళ్లిన సందర్భంగా చెప్పడం జరిగింది. గతంలో లేని విధంగా చిన్న చిన్న కాంగ్రేస్ నాయకులు కూడా "మా పని చేస్తారా లేదా? లేకపోతే సాయంత్రానికి అంతు చూస్తాము" అనే పద్ధతికి ప్రస్తుత పరిస్థితి ఉంది.

(అధికార పక్షం నుండి అంతరాయం)

ఎందుకండి వారికి ఉలికిపాటు? అటువంటి పరిస్థితి ఈనాడు జరుగుతోంది కనుకనే పోలీసు శాఖలో నైతిక బలాన్ని, నైతిక స్థయిర్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది కనుక ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను. ఇది చాలా ముఖ్యమైనది. అట్లాగే అంబటి రాంబాబుగారి మీద జరిగిన దాడిని మేము ఇదివరకే ఖండించాము. ఒక శాసన సభ్యుడి మీద ఆ విధంగా

(అధికార పక్షం నుండి అంతరాయం)

ఎం.ఎల్.ఎ క్వార్టర్స్‌లోనే దాడిచేశారు. ఎందుకు ఆటంకపరుస్తారు? మంచితనాన్ని కూడా వారు స్వీకరించే పద్ధతి లేకపోతే చేయగలిగేది ఏమీ లేదు. అంత ఓపిక లేకపోతే ఎట్లా? రాంబాబుగారి మీద జరిగిన దాడికి సంబంధించి నేరస్థుడిని ఎవరయినా సరే కఠినంగా శిక్షించండి. ఈ నాటి వరకూ పట్టుకోలేని స్థితి ఉందంటే ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం తప్ప మరొకటి కాదు. ఆ చర్చ జరిగిన సమయంలో తమరే చైర్‌లో అన్నారు. ఏ విధంగా శాసన సభను స్తంభింపచేశారో, ఏ విధంగా మాట్లాడారో తమకు తెలుసు, ప్రజలకు తెలుసు. రాజకీయాలకే సభను వాడుకోడానికి ప్రయత్నం చేశామే కాని వాస్తవంగా దోసులను పట్టుకోడానికి, ముందు ముందు అటువంటి దాడులు జరుగకుండా చేయడానికి ప్రయత్నం చెయ్యలేదు. ఆ నాడు పెద్ద పెద్ద మంత్రులు ఈ శాసన సభలో ఎటువంటి మాటలు మాట్లాడారో, ఎటువంటి ప్రతిష్టంభన వచ్చిందో తమరికి తెలుసు.

6.00అదే విధంగా నిన్నా, మొన్నా పేపర్లలలో చదివాము. సోదరిమణి మన శాసన సభ్యురాలూ శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ పైన ఏదో దౌర్జన్యం జరిగిందని చెప్పి పత్రికలలో చదవడం జరిగింది. అది మేము చెబుతున్నది కాదు. అన్ని పత్రికలలో ఫ్రంట్ పేజీలో వచ్చింది. కొన్ని పేపర్లలో ఫోటోస్ కూడా వచ్చాయి. ఒక మహిళా శాసనసభ్యురాలి మీద దౌర్జన్యం జరిగితే, ఒక రాష్ట్ర కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు అనభ్యకరమయిన విధంగా ప్రవర్తించాడని అన్ని పేపర్లలో వస్తే. ఒక్కరు కూడా నోరు మొదిపే పరిస్థితి లేకపోవడం ఎంత దురదృష్టం, శోచనీయమని మనవి చేస్తున్నాను. అంబటి రాంబాబు గారి విషయంలో ఒక రోజల్లా శాసనసభను స్తంభింప చేసారు. మేరీ రవీంద్రనాథ్ గారూ శాసనసభ్యురాలే. వారికి జరిగిన దానికి ఒక్కరు కూడా నోరు మెదపలేదూ అంటే, కదిలిక లేదూ అంటే ప్రభుత్వం ఏ విధంగా ఉంది అన్నది దయచేసి తమరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంతో ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదు. లా అండ్ ఆర్డర్ దిగజారుతున్నప్పుడు సరయిన చర్యలు తీసుకోని ఈ ప్రభుత్వం మరి ఈనాడు నాచారం కేసు విషయంలో తమరికి తెలుసు. నాచారంలో డబ్బుపోయింది అని చెప్పి ముఖ్యమంత్రి గారికి ఎవరూ ఒక్క దరఖాస్తు ఇవ్వలేదు, ఎవరూ అర్జీ పెట్టుకోలేదు, ఎవరూ చెప్పిన పాపాన పోలేదు కానీ సూమోటో ఉన్నంతంగా అది ఒక దురుద్దేశ్య పూర్వకమయిన విధానంలో ఒక వ్యక్తిని అప్రతిష్టపాలు చేయాలనే దురుద్దేశ్యంతో అక్కడ సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ చేయించడం ఏ విధమయిన విధానమో తెలియజేయాలి. ఇది ఏ విధమయిన విధానం? దీనిని కూడా తెలియజేయాలని చెప్పి నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అతి ప్రధానమయిన సమస్య ఈనాడు రాష్ట్రంలో నక్సలైటల్ల సమస్య. నక్సలిజం విధానం మీద తప్పకుండా చర్చ జరగాలి. ముఖ్యమయిన సలహాలను కూడా ముఖ్యమంత్రి గారికి ఇవ్వవలసి ఉంది. దయచేసి కొంత అవకాశం ఇవ్వండి. నేను ముఖ్యంగా నక్సలైట్ల ప్రాంతం నుంచి వచ్చిన వాడిని. నేను ఒక విషయం చెబుతాను. ఇది చాలా ఇంపార్టెంటు అయిన సమస్య, వందలాది వేలాది మంది ప్రాణాలకు సంబంధించినది. కొన్ని వందలమంది ప్రజా ప్రతినిధులకు సంబంధించిన సమస్య కాబట్టి కొంచెం టైం కావాలి.

ఈ సమస్య పైన రాష్ట్ర ప్రభుత్వానికి సరయినటువంటి అవగాహన లేదని చెప్పి ఆరోపిస్తున్నాను. ఈనాడు సమస్య పరిష్కారించాలన్న రాజకీయ సంకల్పం కూడా ఈ ప్రభుత్వానికి లేదని చెప్పి మనవి చేస్తున్నాను. ఒక కర్తవ్య నిష్ఠతో కూడుకున్న కార్యక్రమం కానీ, విధానం కానీ ఈ ప్రభుత్వానికి లేదు. ఏదో విధంగా టైం పాస్ కావాలన్న విధానను. కానీ, సమస్యను అర్థం చేసుకుని ప్రవర్తించే విధానం కాని, సాను కూలంగా సమస్యను పరిష్కరించే విధానం కానీ. ఒక పద్ధతిలో దీనిని పరిష్కరించాలనుకునే ప్రయత్నం చేయడం లేదని చెప్పి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నక్సలిజం ఏ విధంగా వచ్చింది, ఏవిధంగా ఊపరి పోసుకుంది ఈనాడు ఎట్లా ఉంది అన్న అవగాహన ఈ ప్రభుత్వానికి లేదని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ఈనాడు మాకన్నా మందు నుంచి నక్సలైట్లు ఉన్నారు. చెన్నారెడ్డి గారు 1978లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారికి కూడా తెలుసు. సిరిసిల్ల, జగిత్యాలలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించింది వారి పీరియడ్‌లోనే. ఎందుకు తొందరపడతారు? ఈనాడు సమస్య

మీద ప్రభుత్వం యొక్క అవగాహన సరిగా లేదని ఆరోపిస్తున్నాను. ఇన్‌కన్సిస్టెంటుగా ఉంది ప్రభుత్వం. నక్సలైట్లనూ, ప్రభుత్వాన్ని పోల్చుకున్నట్లయితే ప్రభుత్వం మీద సస్పిషన్ [illegible] అభిప్రాయం కలుగుతోంది. ఎందుకంటే వాళ్ళు కాన్‌స్టెంటుగా చెబుతున్నారు. [illegible] మేము మార్చుకునేది లేదని. చెన్నారెడ్డిగారు పట్టుకోమంటే మేము తుపాకులు పట్టుకోలేదని, చెన్నారెడ్డి గారు వదలమంటే వదిలేయమనీ, నగరం నడిబొడ్డులో, నిజాం కాలేజ్ [illegible] గొంతెత్తే 100 మైకులు పెట్టి స్పష్టంగా చెబుతున్నారు. నేను ఈ సందర్భంగా వాళ్ల గొప్పదనాన్ని హర్షిస్తున్నాను మా పాలసీ ఇదీ అని వాళ్ళు కాన్‌స్టెంటుగా చెబుతున్నారు. మా పద్ధతి ఇదీ అని బెబుతున్నారు. కానీ ప్రభుత్వమో, ఒకసారి కేంద్ర నుంచీ పోలీసు దళాలనూ, ఒకసారి త్రిముఖ వ్యూహమని, ఇంకోసారి ఇంకోటని చెప్పడం జరుగుతోంది. నేను ఒక్క విషయం చెబుతున్నాను. ఇది చాలా లోతయిన సమస్య, తీవ్రమయిన సమస్య. ప్రభుత్వం ఎప్పుడూ కూడా పోలీసు సమస్య అని దీనిని భావిస్తే, అది పూర్తిగా పోలీసు సమస్య కాదు ఇది పాక్షికంగా మాత్రమే పోలీసు సమస్య. ఇది సాంఘిక రాజకీయ, ఆర్థిక సమ[illegible] పూర్తిగా పోలీసుల వల్ల పరిష్కారం అయ్యే సమస్య కాదూ అని నా అభిప్రాయాన్ని వ్యక్తంచెస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు నక్సలిజం వచ్చిన పరిస్థితి తెలంగాణాలో అనేకమంది బాధలతో సతమతమవుతూ, బడుగువర్గాల ప్రజానీకం అనేక మంది అప్పులతో, నడ్డి విరిగే వడ్డీలతో అక్కడున్నటువంటి ఫ్యూడల్ లార్డ్ యొక్క పీడనలో ప్రభుత్వం యొక్క విధానాలలో ఫెయిల్ అయిన పద్ధతులలో, భూ సంస్కరణలు విఫలమయిన నేపధ్యంలో, అప్పటి నుంచీ ఆ సందర్భంలో నక్సలిజం అన్నది. అటువంటి బాధల నుంచీ అది ఊపిరి పోసుకుని పుట్టిందీ, ఈ ఉద్యమం అని చెప్పక తప్పదు. మనం మహాత్ముని బాటలో అహింసాయుతంగా స్వతంత్రం తెచ్చుకున్న ఈ దేశంలో తుపాకులు పట్టుకుని రావడం, పెద్దగా తెలివితేటలు లేకపోయినా, పెద్దగా చదువు సంధ్యలు లేనివాళ్ళు కూడా ఏ.కె. 47 గన్ ఆపరేట్ చేయడానికి ట్రైనింగ్ తీసుకుంటున్నారు అంటే దయచేసి తమరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎటువంటి పరిస్థితులలో ప్రావకేటివ్‌గా గన్ పట్టుకోవాలనే ఆలోచన ఈ శాంతికాముక దేవంలో, పీస్ లివింగ్ కంట్రీలో ఇటువంటి ఆలోచన చెలరేగడానికి ఏ పరిస్థితులు ఉంటే ఆ ఆలోచనలు చెలరేగుతున్నాయీ అన్నది మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఒక్కటే స్పష్టం చేయదలచుకున్నాను. ముఖ్యమంత్రి గారు చెప్పారు-మేము త్రిముఖ వ్యూహం అవలింభిస్తున్నామూ, నక్సలైట్లు ప్రజాస్వామ్య విధానంలో వెళ్ళి బహిరంగ సభలు పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదని అన్నారు. ఇక్కడ ఒక పాయింటు నేను స్పష్టంగా చెబుతున్నాను.

మీరు ప్రజా సదస్సులు అని పెట్టారు. ఆ ప్రజా సదస్సులలో ఏమి జరిగాయి? ఆ ప్రజా సదస్సులలో మంత్రులు, అధికారులు, హంగామాలు షామియానాలు, పూల దండలు, మైకుల హోరు, ఉపన్యాసాల జోరు హోమాల హోరు. లక్షలాది దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. దీని తరువాత ఫలితం ఏమిటి? ప్రజా సదస్సులు జరిగి ఎన్నో నెలలు గడిచిపోయింది. ఎన్ని దరఖాస్తులు మీరు పరిశీలన చేస్తారు? దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించారు? ఎన్ని ప్రజా సమస్యలను పరిష్కరించారు? ఒక ముఖ్యమయిన విషయం తమరి ద్వారా మనవి

చెప్తున్నాను. రాష్ట్ర క్యాబినేట్ మంత్రులూ, మంత్రులూ ప్రజా సదస్సులు పెట్టుకోవడానికి వెళ్ళినప్పుడూ-ముఖ్యమంత్రిగారు నిజామాబాదు వెళ్ళినప్పుడు ప్రధానంగా ప్రతిధ్వనించిన సమస్య భూ సమస్య. ప్రభుత్వానికి అందిన వంద దరఖాస్తులలో 85 భూ సంబంధమయిన దరఖాస్తులే. నేను ఈనాడు ఒక మాట మనవి చేస్తాను 'ఐ స్టాండ్ సబ్జక్ట్ ఫర్ కరక్షన్' రీసెంటుగా ఈ మధ్యనే తెలుసుకోవడం జరిగింది. పార్లమెంటులో ఒక చట్టం తీసుకు వస్తూ భూ సంస్కరణలకు సంబంధించి 9వ షెడ్యూలులో రాజ్యాంగంలో పొందు పరుస్తూ, కోర్టు వివాదాల నుంచీ భూ సంస్కరణలకు ఎక్జంప్షను ఇచ్చినట్లు నాకు తెలిసింది. ఆ దిశగా ప్రభుత్వం యొక్క ప్రతి స్పందన ఏమిటి? తమరు కూడా న్యాయాదే. ఇప్పటివరకూ హైకోర్టులో, ఇతర కోర్టులలో, ట్రిబ్యునల్స్‌లో కోర్టు వ్యాజ్యాలలో పెండింగు ఉన్న వేలాది. లక్షలాది ఎకరాల భూమిని, బడా భూస్వాముల యొక్క చెర నుంచీ విడిపించి పేద ప్రజానీకానికి పంచాలన్న దిశగా మీ ప్రభుత్వం చర్యలు చేపట్టిన దాఖలాలు ఎక్కడా లేవు. మరి ఏ రకంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామన్నారు? ప్రజా సదస్సులలో ఆ జిల్లాకు ఒక కోటి. ఈ జిల్లాకు రెండు కోట్లు రూపాయలు ఇచ్చి ఆ డబ్బు వల్ల మండలానికో రెండు బోరింగులూ, రెండు గొర్రెలూ, నాలుగు గేదెలూ, ఒక రోడ్డూ వేస్తే, పంచిపెడితే నక్సలిజం పోతుంది అనుకుంటే అది భ్రమే కానీ వాస్తవం కాదు, కాజాలదు అన్న విషయం స్పష్టంగా నొక్కి వక్కాణించి తమరి ద్వారా మనవి చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- తక్కిన వారికి కూడా అవకాశం ఇవ్వాలి కదా? తర్వగా ముగించండి.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- నేను చెప్పేది చాలా వాల్యూ అయిన, ముఖ్యమయిన విషయం సర్. అటువంటి సందర్భంలో ప్రభుత్వం సరయిన విధానంలో, మొత్తం జనానికి విశ్వాసం కలిగించే విధానాలు చేపట్టి, నక్సలైట్లు కూడా తమరు చేపట్టే కార్యక్రమాలతో కన్విన్స్ అయ్యి, ఫర్వాలేదు ప్రభుత్వం బాగానే పోతోంది మనం కూడా సహకరించాలీ అన్న ఆలోచన పురికొల్పే విధానాలు, మీరెదయినా క్రొత్త శాస్త్రీయ విధానాలూ, నిరుద్యోగులకు కాన్ఫిడెన్సు కలిగించే విధానాలూ, బడుగు వర్గాలకు పూర్తి రక్షణ కల్పిస్తామూ అన్న విధానం గాని, భూ సంబంధమయిన సమస్యలను కానీ చాలా టాప్ ప్రయారిటీ తీసుకుని పరిష్కరించి వాటిని పంచుదామన్న విధానాలు కానీ మీరు తీసుకుంటేనే ఏదయినా కొంత మార్పు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది కానీ అటువంటి విధానాలేవి లేకుండా ఈ ద్వంద వైఖరితో ఈ డ్యూయల్ పాలసీతో మాత్రం జరగదని మనవి చేస్తున్నాను.

6.10 అధ్యక్షా, ఇది నా ఒక్కని వాయిస్ అనుకొవద్దు. కొన్ని లక్షల మంది రోదనను ప్రభుత్వానికి వినిపిస్తున్నాను. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో రెండు వర్గాల ప్రజానికం ప్రభుత్వం ఏమైయినా చేస్తుందేమో అని, చెన్నారెడ్డిగారు ఏమైనా నిర్ణయాలు చేస్తారేమో అని, వారికి ఏదైనా కొంత రిలీఫ్ ఇస్తారెమో అనే ఆలోచనలతోటి ప్రభుత్వం యొక్క నిర్ణయాల కోసం, పరితప్త హృదయాలతో ఎదురు చూస్తున్నారు. కారణం ప్రభుత్వం డ్యూయల్ పాలసీతో పోతున్నది. గత 10 రోజులు క్రితమే పీపుల్స్ వార్ గ్రూపుకు చెందిన నక్సలైట్లకు ఓవర్‌నైట్ 10మందిని కిడ్‌న్యాప్ చేసినారు. ఎందుకోసం చేసినారు? ప్రజాస్వామ్యయుతంగా వారిని బహిరంగ సభ పెట్టుకొమ్మని ముఖ్యమంత్రిగారు నిజాం కళాశాల ప్రాంగణంలో ప్రకటన చేశారు. కానీ

అక్కడ తీరా చూస్తే జిల్లాల నుండి వాళ్ల కార్యకర్తలు లారీలలలో వస్తూ వుంటే వాళ్లు రాకుండా పోతినులు అడ్డుకోవడం జరిగింది. దానితో వాళ్ళురెచ్చిపోయి ఉప్పల్ పోలీసుస్టేషన్ మీద దాడి చేయడం, అంబర్ పేటలో పోలీసు కాల్పులకు దారి తీయడం జరిగింది. ఏ రకమైన సభను పెట్టుకోకుండా చేసారు. స్పష్టంగా సభలను పెట్టుకోడానికి అనుమతించండి. లేకపోతే వద్దని బ్యాన్ చేయండి. ఏదయినా ఒక పాలసీ వుండాలి కానీ అది ఎటు లీడ్ చేసిందంటే Ultimately that lead to the kidnap of 15 members. ఖర్మవశాత్తు అదృష్టం బాగుండి అందరు వచ్చినారు కానీ ఎవరికి అయినా ఏమయినా హానిజరిగి వుంటే ఈ రోజు ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుంది? ఈనాడు తెలంగాణా ప్రాంతంలో గ్రామాలన్ని కూడా శ్మశానం లాగా వున్నాయి. కారణం ఈ నక్సలైట్ల చేత బాదితులు, నక్సలైట్లుగా గుర్తించబడి పోలీసులచేత బాదించబడుతున్న వాళ్ళు, నక్సలైట్లకు అన్నం పెట్టినారని చెప్పి పోలినులచేత వేదించబడుతున్న వాళ్ళు, నక్సలైట్లు ఎక్కడ చంపివేస్తారో అని చెప్పి వందలాది కుటుంబాలు ఈనాడు తెలంగాణా జిల్లాల నుంచి వలసపోయి ఎక్కడో తలదాచుకుంటున్నారు. అది ఈ ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరియొక్క ఫలితమని తెలియ జేస్తున్నాను.ఇప్పటికయినా వారు ఒక ఫర్మ్ డెసిషన్ తీసుకోవాలి. ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు అయ్యా, మీరు నక్సలైట్లు ఎందుకు గొడవ పెట్టుకొంటారు. అందరు కలిసి, మెలిసి వుదండని అంటే మేము కూడా అక్కడ జిల్లా సెక్రటరీలతోనో, దళ నాయకులతోనో షేక్‌హ్యాండ్ ఇచ్చి మేము కూడా కలిసి వుంటాము. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఈ రాజ్యాంగ నీడలో ఈ ప్రభుత్వం మాకు రక్షణ ఇస్తుంది అనే నమ్మకం మాకు కలిగిస్తే వీళ్ళతోనే కలిసి వుంటాము లేదు వాళ్ళతో కలిసి వుండమంటే వాళ్ళతో కలిసి వుంటుము. కాని ఇటుగాక, అటుగాక సతమతమవుతున్న ప్రజలకు ఒక విశ్వాసం కలిగించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంమీద వున్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాలని కోరుతూ. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ.బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ముఖ్యంగా ఈ శాంతి భద్రతల సమస్య తీవ్రతను బట్టి మనందరం కూడా చాలా తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం వున్నది దీని మీద ఆవేశ, కావేశాలకు పోకూడదు. ఎవరు ఏ పార్టీకి చెందిన వారు అయినప్పటికి ఈ రాజకీయ హత్యలు, దారి దోపిడీలు కిడ్‌న్యాప్‌లు, రాబరీస్, డెకాయిట్స్, మానభంగాలు ఇలాంటి వాటన్నిటికి ముక్త కంఠముతో ఖండిస్తే తప్ప ఇవాళ ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడలేమని మనవిచేస్తున్నాను. నేను ముఖ్యంగా కాంగ్రెసు సభ్యులను మరీ, మరీ కోరుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శాంతిభద్రతలు పరిరక్షించబడ్డాయా, లేక రోజు, రోజుకు దిగజారి పోతున్నాయా అనే వాటి లెక్కలు కొన్ని సభ ముందు పెడుతున్నాను. ముఖ్యంగా శాంతి భద్రతల సమస్యపైన శాసన సభా సమావేశాలలో ఒక రోజు కేటాయించి చాలా స్పష్టంగా చర్చించడం జరిగింది. శాసన సభలో చర్చించిన విషయాలు గాకుండా ఆ తరువాత జరిగిన సంఘటనలను మాత్రమే నేను మనవి చేయదలచుకున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడిన ఈ దశలో మొత్తం ఆగస్టు నెలాఖరు వరకు హత్యలు 1635, మానభంగాలు 358, కిడ్‌న్యాపింగ్స్ 467, దాంగతనాలు 12,910. దోపిడీలు 755, దారిదోపిడీలు 603. చీటింగ్స్ 1167, రైడింగ్స్ 2,755 పోలీసు పైరింగ్స్ 76, కత్తిపోట్లు 1145 గృహ దహనాలు, దోపిడీలు 190, వరకట్న చావులు 179 ఇవి నేను తమకు ఇస్తున్న లెక్కలు. నా లెక్కలు ఇంకా కొంచెము తక్కువే వుండవచ్చు కాని

ఎక్కువ మాత్రం లేవు. 1980వ సంవత్సరం నుంచి 1990వ సంవత్సరం వరకు ఈ 10 సంవత్సరాల లెక్కలు సంవత్సరాల వారిగా నా దగ్గర వున్నాయి. ఈ ఆగస్టు నెలాఖరుకు ఈ 8 మాసాల్లో జరిగిన సంఖ్యతో గతంలో కాబట్టి శాంతి భద్రతలు ఏ రకంగా దిగజారి పోతున్నాయనేది ఈ లెక్కల ద్వారా అర్థం అవుతున్నది. ముఖ్యంగా ఈ రాజకీయ హత్యలు చాలా దారుణంగా వున్నాయి. తెలుగుదేశం వారు అధికారంలో వున్నా, లేక అటు కాంగ్రెసువారు అధికారంలో వున్నా తప్పచేసిన వాళ్ళను చేసినట్లుగా కఠినంగా శిక్షించే వైఖరి లేకుండా, దానిని కాపడబూనుకుంటే శాంతి భద్రతలకు రక్షణ లేకపోగా పెరుగుతాయి. ఇందులో తెలుగుదేశం హయాంలో జరిగిన వారు ఏకరువు పెట్టి చెప్పారు. గతంలో కొన్ని వేల కేసులు ఏ రకమైన పరిశీలన లేకుండా ఏక పక్షంగా వారు రద్దు చేయడం వల్లనే ఈ రాజకీయ హత్యలు జరిగినవనేది వాస్తవం. దానితో పాటు ఈ రాజకీయ హత్యలు క్రొత్త రూపం తీసుకొంటున్నాయి. కాంగ్రెసు గ్రూపులలో వాళ్ళలో వాళ్లు కిరాయి గుండాలను ఎంగేజ్ చేసి హత్యలు చేసేదాకా పోతున్నాయి. నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. నల్గొండ జిల్లా మిర్యాలగూడెం నియోజక వర్గంలో పీర్‌మానూర్‌లో ఒక కాంగ్రెస్ కార్యకర్త దారుణంగా హత్య చేయబడ్డారు. చాలా దుర్మార్గమైన చర్య. అందులో ఏరకమైన మినహాయింపు లేదు. అంతకంటే దారుణమైనది మరొకటి లేదు. దానికి కాంగ్రెసు గ్రూపులు కారణం. ప్రభుత్వం నిష్పాక్షికంగా విచారించడానికి సిద్ధం అయితే నేను రుజువు చేస్తాను. అదే దశలో వెంకటరెడ్డి అనే ఒక తెలుగుదేశం సర్పంచ్ తన కూమారుడికి అమెరికా పంపించడానికి ఇక్కడకు వచ్చిపోతూ వుంటే దీనిని అడ్వాన్‌టేజ్‌గా తీసుకొని బస్సులో వున్న వాడిని దారుణంగా నరికి చంపినారు. రాజకీయ హత్యలు, రాజకీయ కక్షలు ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తున్నాయో నేను చెబుతున్నాను. అదే విధంగా మా పార్టీకి సంబంధించినంతవరకు మిర్యాల గూడ మండలం తక్కెళ్ళపాడే గ్రామస్తులు మా సర్పంచ్ కిషన్‌రావు బస్సుమీద పోతున్నారు. ఆ ఊరిలో వున్న కాంగ్రెసు వారికి ఈయన పైన కక్ష వున్నది. పెత్తనం సాగడం లేదు కాబట్టి హత్య చేయాలి. అందుచేత కాంగ్రెసు పార్టీ ఏర్పాటు చేసిన కిరాయి గుండాలు (నేను కాంగ్రెసు వారిని అనడం లేదు) ఆయనతో పాటు బస్సు ఎక్కి ఆ వెనుక కూర్చొని గొడ్డలితో నరికి పారిపోతూ వుంటూ బస్సు ఆపి వేశారు. దారుణంగా పొడిపి పంపారు. రాజకీయ కక్షలు తీర్చుకోడానికి ఈ రకమైన కిరాయి గుండాలను ఎంగేజ్ చేసే పద్ధతి ఏరకంగా సహేతుకమవుతుంది? ఏ పార్టీ వాడు చేసినా ఈ హత్యలు అనేవి పరిష్కారం మార్గాలా? ఇలాంటి వాటి పట్ల కఠినంగా వ్యవహరించాలి. అంతే కాదు నిన్నగాక మొన్న నల్గొండ నియోజక వర్గంలోని నేరడు గ్రామంల కమ్యూనిస్ట్ పార్టీ అభిమానులపైన దాడి చేసి తలుపులు పగులుగొట్టి ఇంటిలో వున్న సమ వస్తువులను పాడు చేస్తే పోలీసులు రియాక్ట్ అయివాళ్ళను తీసుకపోయి జైలులో పెడితే ఒ మంత్రిగారు అక్కడ పర్యటనకు వెళ్ళి జైలులో వున్న వాళ్ళను విడిపించుకొచ్చారు. ఇది శాం భద్రతలు కాపడడానికి అనువైన పద్ధతా? ఇక గుంటూరు జిల్లాలో ఈ రాజకీయ హత్యలక హద్దు, పద్దు లేకుండా పోతున్నది. నల్గొండ జిల్లా సంగతి చెబుతున్నాను. దయచేసి కొంచెమ ఓపిక పట్టి వినాలి. నేను చెప్పేది యథార్థం కాకపోతే ముఖ్యమంత్రిగారు న్యా విచారణ చేస్తే నే రుజువు చేయడానికి సిద్ధంగా వున్నాను. అంతేకాదు, ఇంకొక భాగం నేను మనవి చేయదలచుకున్నా

6.20 గుంటూరు జిల్లాలో బాంబులు అనేవి కుటీర పరిశ్రమ క్రింద మారిపోయినవి. గుంటూ జిల్లాలో గతములో యీ పరిస్థితి లేదు. ఇవాళ గుంటూరు జిల్లాలోని ఏ గ్రామములో చూచి

చొప్ప దాడ్లలో యింట్లల్లో బాంబులు తయారు చేసే దారుణ పరిస్థితి వున్నది. బతర చొప్పను సప్లయి చేసే ఏజన్సీలు తయారు అవుతున్నవి. ఒక ఉదాహరణ చెబుతాను. అన్ని చెప్పలంచె సాధ్యం కాదు. ముఖ్యంగా నర్సారావుపేట మండలంలో విక్కుర్రు అనే గ్రామములో కమ్మపాడు వెంటకటేశ్వర్లు, బందేటి శివయ్య, గుంజి రామానుజం అనే వారు వరివారు తీసుకొని వస్తూ వుంటే దారిలో బాంబులు విసిరి-కాంగ్రెస్ అభిమానులు అనుకున్న వారు-యిద్దుకెళ్ళి కొట్టి, వారు చావకపోతే, వరి గడ్డి వేసి బ్రతికున్న వారిని తగలబెట్టినటువంటి దారుణమైన హత్యాకాండ జరిగింది. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే, పేరు పేరున ఏ గ్రామములో యీ రాజకీయ కార్యకర్తలు ఎట్లా చేశారో తమకు చెప్పగలను. పోతే మాన భంగాలు. స్త్రీలకు రక్షణ లేదు. స్త్రీల గురించి అందరము ఉపన్యాసాలు చెబుతున్నాము. కాని వారికి రక్షణ లేదు. కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణములో ఒక కాంగ్రెస్ అభిమాని-యిది కాదంటే కాదని చెప్పండి-నాకు అభ్యంతరం లేదు-సూర్యప్రభ అనే విధవరాలిని పెండ్లి చేసుకుంటానని పేరులో మోసగించి ఆమెను అనుభవించి ఆమె కర్కశు ఆమెను వదిలిపెడితే ఆవిడ మరణించింది. అదే విధంగా హైదరాబాదులోని అచ్చిరెడ్డినగర్‌లో ఒక యింట్లో ఎవరూ లేని సమయంలో 14 సంవత్సరాల బాలికను సామూహిక మానభంగం చేసి చంపిపోయినారు. కరీంనగరం జల్లా చొయినపల్లి అనే గ్రామములో రామవ్వ అనే స్త్రీని ఎస్. పుల్లారావు అనేవాడు బయటకు లెచ్చి వివస్త్రం చేసి మానభంగం చేశాడు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే ఏ విధంగా స్త్రీలపైన అత్యాచారాలు జరుగుతున్నాయనే దానికి-ఇంకా చాలా వివరాలు చెప్పగలను. ఇక హరిజనుల పైన దాడులు హరిజనుల గురించి అందరం చెబుతున్నాము. హరిజన గిరిజన, బలహీనవర్గాల వారిని కాపాడాలని చెబుతాము. ఇవాళ యితర వాదవివాదాల్లోకి పోను. మంగళ కమీషను వ్యవహారాల్లోకి పోను. అనాడు దేశానికి స్వరాజ్యము వచ్చిన తర్వాత బలహీనవర్గాల వారికి అవకాశాలు కల్పించాలని అనేక విషయాలు చెప్తున్నాము. అందరము హరిజనుల పేర్లు చెప్పి హరిజనుల పైన జరిగే అత్యాచారాల గురించి చెబుతున్నాము. కృష్ణా జిల్లా పాత చెల్లం బెండునారి పాలెంలో ఒక హరిజనుడిని అగ్రవర్ణాల వారు చంపారు. అదే విధంగా చల్లపల్లి పోలీసుస్టేషను పరిధిలో ముగ్గురు కానిస్టేబుళ్లు చిట్టిబొమ్మ శ్రీనివాస రావు అనే అతనిని విచారణకు కొడితే అతడు బయటకు వచ్చిన తరువాత చనిపోయాడు, పెద్ద ఆందోళన జరుగుతున్నది యివాళ. ఇది వాస్తవమైనటువంటి విషయం, కాదంటే విచారించుమనండి. ఇట్లా హరిజనుల మీద ఏ విధంగా దాడులు జరుగుతున్నాయో ఉదాహరణలు చెప్ప గలను. ఇక దొపిడీలు ఒక్క హైదరాబాదులోనే 5 చోట్ల జరిగినవి చెబుతాను. టోటీచౌక్‌లో హరిప్రసాద్ భద్రుకా అనే అతని యింట్లో జొరబడి లక్ష 80 వేల రూపాయలు దొంగతనం చేశారు-వెండి బంగారు ఆభరణాలు-రామకృష్ణాపురములో వుంటున్న లేబరు కాంట్రాక్టరు యాదయ్య అనే అతని యింటి తాళాలు పగలగొట్టి ఆరు వేల నగదు 24 తులాల బంగారం ఎత్తుకుపోయారు-రాజధాని నగరములో-హైదర్‌గూడ ప్రాంతములో వంశీధర్ అనే అతని యింట్లో నుండి 19 తులాల బంగారాన్ని, 20 వేల నగదును, అదే విధంగా కుత్బుల్లాపూర్ మండలో 80 వేల రూపాయల విలువైన ఆస్తిని ఒక రివాల్వరును దోచుకొని పోయినారు. అట్లాగే గుంటూరు జిల్లా నర్సారావుపేటలో షేక్ నజీర్ అనే ఆయన దగ్గర 9,050 రూపాయలు దోచుకున్నారు. ఇలాంటి కేసు 20 అయినా ఉదాహరణలు చెప్పగలను, సమయం లేదు. ఇక లాకప్ డెత్స్-చాలా వున్నవి. నేను మొత్తానికి మనవి

చేయదలచుకున్నదేమంటే, యీ పరిస్థితులు యిట్లా జరుగుతూ పోతుంటే రాజకీయ హత్యలు గాని, రాజకీయ కక్షలతో కిరాయి గుండాలను ఎంగేజ్ చేసి హత్యలను చేసే పద్ధతి గాని. అది ఏ పార్టీవారు చేసినా సహించుకుంటూ పోతే ఎవరికి రక్షణ వుంటుంది? బజార్లో పోతూ వుంటాము. బస్సులో కూర్చునవాడిని వెనుక కూర్చున్నవాడు ఎవడో నరికి చంపితే ఏ రకమైనటువంటి రక్షణ? ఏ పోలీసుతో అవుతుంది? అది రుజువు అయిన నాడు యీ కిరాయి గుండాలను శిక్షించే విషయములో కొంత మంది-నేను ఆ మాట అంటే బాధపడితే నేను చేయగలిగింది ఏమీ లేదు-మంత్రులు పూనుకొని వస్తున్నారు. విడిగా ముఖ్యమంత్రిగారికి కావాలంటే వ్రాసి యిస్తాను. అందుకని శాంత్రిభద్రతలు అనేవి రోజు రోజుకు దిగజారిపోతున్నాయి. రాజకీయ హత్యలు పెరుగుతున్నవి. రాజకీయ హత్యలు పెరగడానికి కారణం-మరొకసారి మనవి చేస్తున్నాను, నిజం ఎంత చేదుగా వున్నా మ్రింగక తప్పదు-ఏ పార్టీవారు అయినా వారిదోపిడీలకే, దొంగతనాలకు, హత్యలకు పాల్పడినప్పుడు వారిని కఠినంగా శిక్షించకుండా న్యాయస్థానాలకు వదిలివేయకుండా, ఏకపక్షంగా వారి కేసులను రద్దు చేసే వైఖరిని ప్రభుత్వం తీసుకున్నప్పుడు ఏ రకమైనటువంటి ప్రోత్సాహం లభిస్తుందనేది చెబుతూన్నాను. ఇక పోతే నక్సలైట్లు విషయం. ఈ నక్సలైట్లు పట్ల చెన్నారెడ్డి గారి ప్రభుత్వం ఒక వైఖరి తీసుకుంది. అది ఏ అవగాహనకు వచ్చి తీసుకున్నారో తెలయదు. సరైన అవగాహన అయితే సంతోషిస్తాను. ఏమిటీ? తడా, చట్టా పేరుతో నిర్భంధించకూడదు, అది మా పార్టీ మొదటి నుండి చెబుతున్నది. వాక్ స్వాతంత్ర్యం వుండాలి, మీరు అంగీకరించారు, మాకు అభ్యంతరం లేదు. విచారణ లేకుండా ఏ ఖైదీని నిర్భంధించకూడదు మరోసారి చెబుతున్నాను-యిది నాలుగవసారి అసెంబ్లిలో చెప్పడం-మేము అంగీకరిస్తాము. కాని కాంగ్రెస్ వారు-నేను చాలా బలమైన ఆరోపణలు చేస్తున్నాను-ఎన్నికలలో కొన్ని జిల్లాలలో పీపుల్స్‌వార్ గ్రూప్‌వారితో సంబంధాలు పెట్టుకొని ఎన్నికలలో గెలుపొంది వారికి లీనియన్స్ యివ్వడం వల్లనే, యిది జరిగిందని నా బలమైన ఆరోపణ ఉదాహరణలు నియోజక వర్గంవారీగా కూడా చెప్పగలను, నేను వెనకు పోనూ. అయితే చెన్నారెడ్డి గారి విధాన ప్రకటన మంచితే. కాని ఏ హామీ తీసుకొని విచారణ లేకుండా వదిలిపెట్టారు? నాకు అభ్యంతరం లేదు. వదలిపెట్టాలి కూడా-దీర్ఘకాలము విచారణ లేకుండా వున్నటువంటి వారిని కాని వారు రాజకీయాలను మరిచారు; నక్సలైట్లు. వారు వ్యక్తిగత హింసావాదం పేరుతో చేస్తున్నారు యినాడు క్లాసు ఎన్నిహేలేషన్ అంటే ఆ వ్యవస్థను రద్దు చేయాలి తప్ప ఏ వ్యక్తిని అయినా చంపడం ద్వారా యీ వ్యవస్థను మారూస్తాము అనుకోపడం తప్ప ఏ మార్క్సిజం, ఏ లెనినిజం అంగీకరించదు. ఇవాళ వారు చంపేది ఎవరిని? అతి సామాన్యులను భూస్వాములు గ్రామాలలో స్వేచ్ఛగా వున్నారు. వారితో పీరికి సంబందాలు వున్నవి. చంపబడేది అతి సామాన్యులు, గిరిజనులు, హరిజనులు. బలహీనవర్గాలవారు మాత్రమే. ఏ రకమైనటువంటి పద్ధతి? అందుకని లా అండ్ ఆర్డరు ఎవరైనా తమ చేతుల్లోకి తీసుకుంటానంటే సహించే పద్ధతి ఏ ప్రభుత్వం చేసినా లా అండ్ ఆర్డరును కాపదలేము. ఈ విషయములో ప్రభుత్వం చాలా స్పష్టంగా వుండాలని మనవి చేస్తున్నాను. ఒక విషయం. నా సహచరుడు, శాసన సభ్యుడు చంద్రశేఖరు గారు చెప్పారు. నక్సలైట్లపట్ల రాజకీయపరంగా మీరు యీ రకమైనటువంటి అవగాహన కలిగివున్నారు, మాకు అభ్యంతరం లేదు. కానీ ఏ హామీతో చట్టం వారి చేతుల్లకి తీసుకేనే పద్ధతులను మీరు అనుమతించారు? దానిని మీరు

అనుమతిస్తున్నారు? నేను మనవి చేస్తున్నాను. శాంతిభద్రతలు చాలా సురక్షితంగా వున్నాయంటున్నారు. హైదరాబాదులో మీటింగు కొరకు పర్మిషను యిచ్చిన తరువాత వారు తప్పనిసరిగా జనాన్ని తెచ్చుకునే స్వేచ్ఛ వారికి వుంటుంది. కాని ఎడమచేయితో యిచ్చి పుర్ర చేయితో తీసుకున్నట్ల మీరు ఎందుకు చేశారు? మీరు ఎందుకు పోలీసులచేత దాడులు చేయించారు? దాని ఫలితం ఏమైంది? ఎన్ని మండలాఫీసులను. ఎన్ని బస్సులను. తగలబెట్టారు, ఎంత మందిని కిడ్నాప్‌చేశారు. ఎంత మందికి మానసిక క్షోభ వుంచని అడుగుతున్నాను. ఇవాళ శాంతి భద్రతలు బాగా వున్నాయని యీ నాలుగు గోడల మధ్యన కూర్చని అనుకుంటే మనలను మనమే ఆత్మవంచన చేసుకున్నట్లు అవుతుంది. ఎన్ని కిడ్నాప్‌లు జరిగితే, ఎన్ని బస్సులు తగలబెడితే, ఎన్ని మండలాఫీసులు తగలబెడితే, ఎంత మంది స్త్రీల మానబంగాలు జరిగితే, ఎన్ని దారిదోపిడీలు జరిగితే, ఎన్ని లూటీలు జరిగితే శాంతిభద్రతలు భద్రంగా వున్నట్లు సీలింగ్ ఎక్కడే చెప్పమని మనవి చేస్తున్నాను. శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పడానికి సీలింగువుందా? ఎన్నో బస్సులు తగల బడ్డాయి, ఎంతో మంది కిడ్నిప్ చేయబడ్డారు, ఎంతో మంది మానసిక క్షభకు గురి అయినారు. ఇన్ని జరిగితే కూడా శాంతి భద్రతలు బాగున్నాయని యిక్కడ కూర్చుని ఆత్మ సంతృప్తి చెందితే దానికి సీలింగు ఎక్కడ అని అడుగుతున్నాను. అందుకని యీ పరిస్థితిని శాసన సభ్యుడికి గాని మండలాధ్యక్షుడికి గాని జిల్లా పరిషత్తు అధ్యక్షుడికిగాని ఎవరికి ఆ పరిస్థితిలేదు. ప్రభుత్వం గమనించాలి. ఇవాళ భద్రతా భావం లేదు, చాలా జిల్లాలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితిలేదు. శాంతిభద్రతలు బాగున్నాయనకుంటే, తెలంగాణ ప్రాంతములో నగరము జిల్లాను నక్సలైట్లకు శాంతి భద్రతలు కాపడడానికి అప్పగించారు చెన్నారెడ్డి గారు. కొన్ని జిల్లాలను కాంగ్రెస్‌వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. ఇక శాంతిభద్రతలు ఎక్కడలేవండి అంటే యిది సరైనది కాదు. మేము సహకరిస్తాము. ప్రభుత్వములో వున్న మీరు చిత్తశుద్ధితో వ్యవహరించండి. రాజకీయ హత్యలు ఏ పార్టీ చేసినా సహించకండి. వాటిని నిరత్సాహపరచండి. ఆ రకమైనటువంటి పద్ధతిలో వ్యవహరించకపోతే శాంతిభద్రతలను కాపాడలేమని. యిది చాలా ఆందోళన కలిగిస్తున్న విషయమని మనవి చేస్తే, నాకు యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

6.30 **శ్రీ జె. రామమోహనరావు** :- అధ్యక్షా, పెద్దలు ఇప్పుడు లా అండ్ అర్డరు మీద మాట్లాడారు. గత ఏడు సంవత్సరాలుగా పెంపి పోషించినటువంటి రౌడియిజాన్ని కాని నక్సలైట్సు యొక్క ఘాతుకాలను కాని, అనేక అవకతవకలను కాని ఒక్కసారి తీసి ప్రక్కన పేడినే పరిస్థితి కష్టమైన పరిస్థితి అని నేను అనుకొంటున్నాను. వారు పెంపి పోషించినటువంటి వారిని నెమ్మదినెమ్మదిగా తొలగించి ఒక దారికి తీసుకొని వచ్చేదానికి ప్రభుత్వం కావలసినటువంటి ఏర్పాట్లు చేస్తూ వస్తున్నదని నేను భావిస్తున్నాను అయినప్పటికీ వారికి ఉన్నటువంటి మందిమార్బలంతో కాని డబ్బుబలంతో కాని విజయవాడ పరిసర ప్రాంతాలలో, మరికొన్ని ప్రాంతాలలో, హైదరాబాద్‌లో ఉన్నటువంటి అనేకమంది కాంగ్రెస్‌వారిని హతమార్చి, తప్పు అంతా తమ క్రింద పెట్టుకోని ఈవేళ ఎదుటివారు ఎవరో చేస్తున్నట్లుగా మా మీద, ప్రభుత్వం మీద నింద వేయడానికి ప్రయత్న చేయడం చాలా విచిత్రంగా ఉంది. మొన్న న్యూ ఎమ్.ఎల్.ఏ క్వార్టర్సులో శాసన సభ్యుడు శ్రీ రాంబాబుగారి మీద దాడి జరిగిన రోజున మేమందరం 10 నిముషముల తేడాతో అక్కడికి చేరడం జరిగింది. ఆ ఇన్సిడెంటు కళ్ళతో చూసాము. ఇన్సిడెంటు జరిగిన తరువాత ముద్దాయిలు అక్కడ ప్రవర్తించిన తీరుచూస్తే

చాలాబాధాకరమనిపించింది. ఒక తప్పు మాట కాకుండా అన్ని రాకాల బూతులు మాట్లాడుతూ చేతులలో అనేక రకాల మారణాయుధాలు తీసుకొని నానా హడావిడిచేస్తూ గౌరవసభ్యులు శ్రీ దేవినేని నెహ్రూగారి క్వార్టరులోకి పరుగెత్తడం. అక్కడ పట్టుకొనడానికి ప్రయత్నం చేసిన సందర్భంలో వారు వెనుకనుంచి దూకి పారిపోవడం, కేవలం అక్కడ స్పాట్‌లో ఇద్దరు మాత్రమే దొరకడం జరిగింది. శాసనసభ్యులందరూ కాపురం ఉండే ఆ ప్రాంతంలో అటువంటి భయాందోళనల పరిస్థితులు కల్పించేది ఎవరు? ఈనాడు విమర్శిస్తున్నది ఎవరు అని నేను శ్రీ చంద్రశేఖర రావుగారిని అడుగుతున్నాను. అయ్యా, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు తీసుకొని రాకుండా, అటువంటి వాతావరణాన్ని కల్పించకుండా అన్ని రాజకీయ పార్టీలు శ్రద్ధ తీసుకున్న రోజున ఈ పరిస్థితి ఏర్పడుతుందని నేను అనుకొంటున్నాను. ప్రభుత్వం మాత్రమే కాకుండా అన్ని రాజకీయ పార్టీలు శ్రద్ధ తీసుకున్న రోజున ఈ పరిస్థితి ఏర్పడుతుంది. పెద్దలు కొంతమంది చెప్పినట్లు రాష్ట్రంలో కొన్నిచోట్ల కొన్ని క్లిష్ట పరిస్థితులు, కొన్ని ప్రమాద పరిస్థితులు చేకపోలేదు. వాటిని పరిరక్షించే పరిస్థితి, అవకాశం ప్రభుత్వానికి ఇవ్వవలసిన అవసరం ఉంది.

కొన్ని కష్టాలకు గురి అవుతున్నటువంటి వ్యక్తిగా నేను కూడా ఈ వేళ ముఖ్యమంత్రిగారిని కలిసి మా జిల్లాకు సంబంధించినటువంటి విషయాలను గురించి విజ్ఞప్తి చేసుకొనడం జరిగింది. పెద్దలకు తెలియజేసి పరిస్థితులు ఒకదారికి రాకపోయినటువంటి పరిస్థితులలో నిందలు వేయవచ్చు తప్పితే తెలియజేయకుండా ముందుగానే తొందరపడే విధానం సరైన విధానం కాదని నేను అనుకొంటున్నాను. గత ప్రభుత్వంలో హరిజనుల మీద, వెనుకబడిన తరగతులమీద జరిగినటువంటి ఘోరాతిఘోరాలకు పూర్తిగా / ఎస్.టి రామారావుగా బాధ్యుడు, ఫలానా వారే బాధ్యులు అని నేను అనను. యా స్థానికంగా ఉన్నటువంటి రాజకీయ కక్షలవల్ల కాని స్పర్ధలవల్ల కాని జరిగినటువంటివాటికి తరువాత పరిష్కారంచేసే విషయాలలో ప్రభుత్వం సైనటువంటి శ్రద్ధ తీసుకోనప్పుడు మాత్రం ఆ నిందలు ఆపాదించడానికి వీలుంటుంది కాని అనవసరంగా నిందలు వేసే పరిస్థితి ఉండకూడదని నా ఉద్దేశం. గతంలో తర్వాగోదావరి జిల్లాలో ఉన్నటువంటి వాతావరణలో నూతన ప్రభుత్వం ఏర్పడగానే గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులందరికి రక్షణకోసం గన్‌మెన్‌ను పంపించారు. అప్పుడు మొట్టమొదటగా నేను ఆ గన్‌మాస్‌గా పంపించినటువంటి ఆ పేపర్సుమీద తిరగవేసి వెనకాల వ్రాసాను ఎస్.పి.గారిని ఎడ్రెస్‌చేస్తూ. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు శ్రీ చెన్నారెడ్డిగారి పరిపాలనలో ఏరకమైన ప్రమాదం ఉండదని, ఆ ధైర్యం నాకు ఉందని, అందువల్ల నాకు గన్‌మాన్ అవసరం లేదని వ్రాసి పంపిచడం జరిగిది. ఈ వేళ మళ్ళీ కొన్ని కష్టమైనటువంటి పరిస్థితులు ఏర్పడడంవల్ల "ఈ వేళ ముఖ్యమంత్రిగారిని కలిసి అసలు విషయాలు ఆయనకు చెప్పడం తప్పలేదు. ఇటీవల పేపర్లలో వచ్చింది. జక్కంపూడి పారాహుషార్ అని తూర్పుగోదావారి జిల్లాలో పేపరలొల వచ్చింది. రెండు మూడు కాలమ్సు హెడ్డింగ్సుతో వచ్చింది. కొన్ని పత్రికలవారికి వ్రాసినటువంటి లేఖలు ఆంధ్ర జ్యోతి, ఆంధ్ర భూమ పత్రికలు ప్రచురించాయి. తూర్పుగోదావరి జిల్లా సూరింటెండెంటు ఆఫ్ పోలీసు డి.టి.నాయక్ నిన్ను హతమార్చి మామీద పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడు, ఇట్టు పీపుల్స్‌వార్ గ్రూప్ అని మాటర్ ఉంది. డిటెయిల్లుగా చెప్పాలంటే చాలా టైము పడుతుంది. అందులో ఉన్నటువంటి సారాంశం అది. ఈ సభాముఖంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అనేక రకాల ప్రయత్నాలు చేసాము. ఈ వేళ ఫైనల్‌గా ముఖ్యమంత్రాగారికి కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సభాముఖంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. శాసనసబ్యులందరు,

మంత్రులందరు ఎంతమంది ఓట్లతో గెలిచారో నేను కూడా అంతమంది ఓట్లతో గెలిచాను. నా మాటకు కూడా కాస్త విలువనివ్వండి, నా ప్రాణానికి రక్షణ నివ్వండని ఈ సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ వేళ నేను సభలో చెబుతున్న ఆందోళన కరమైన నా భాదను డయింగు డిక్లరేషనుగా టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే నాకున్నటువంటి పరిస్థితులు కాని, ఆ వాతావరణం కాని క్రిందటి గవర్నమెంటులో ఉన్న కొంతమంది సభ్యులు అనేక రకాల ప్రమాదకరమైన పరిస్థితులు కలుగజేస్తే 10, 20 మందిని కూడా ప్రమాదం లేకుండా రక్షణకోసం పెట్టుకొని తిరగేవాళ్ళం. అటువంటి భయం లేకుండా తిరిగే వాతావరణంలో మరల కొన్ని శక్తులు మీద పడే వాతావరణం ఏర్పడినందుకు చాలా విచారం వ్యక్తం చేస్తున్నాను. ఈ విషయం సభాముఖంగా వందలాది మంది సభ్యులముందు మనవిచేస్తున్నాను. మాకు రక్షణ కల్పించేటటువంటి బాధ్యత స్పీకరుగారికి ఉంది కనుక మా నాయకుడుగా మీరు కూడా ప్రత్యేకంగా టేకప్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఉదయం జిరో అవర్‌లో ఒక గౌరవసభ్యులు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబంధించి, వాస్తవానికి విరుద్ధంగా చెప్పడం జరిగింది.

బూరుగుపూడి నియోజకవర్గంలో చినకొండేపూడి అనే గ్రామంలో కాని పెద్దాపురం నియోజకవర్గంలో వేట్లపాలం అనే గ్రామంలో కాని-రెండు చోట్లా పైలా వాసుదేవరావు గారి వర్గానికి చెందిన కొంతమంది రైతు కూలిసంఘం అని చెప్పుకునేవారు దౌర్జన్యంగా చిన్నకారు, సన్నకారు రైతులపైన దాడి జరిపారు. చినకొండేపూడిలో ఒక వ్యక్తి చనిపోవడం జరిగింది. బాణంవేసి కొట్టడంతో ఒక వ్యక్తి చనిపోవడం జరిగింది. వేట్ల పాలెంలో దౌర్జన్యం జరిపి ఆయుధాలతో దాడిచేసి కొంతమంది రైతులను గాయపరచడం జరిగింది. ఏమైనప్పటికీ అక్కడ వచ్చినటువంటి ఈ పరిస్థితులకు కారణం గత 3,4 సంవత్సరాలనుంచి అక్కడున్నటువంటి సూపరింటెండెంటు ఆఫ్ పోలీసేనని ఈ సభలో ఖచ్చితంగా చెబుతున్నాను. ఆయన అనేక మంది ఉగ్రవాదులను ఎంకరేజి చేస్తున్నారు. తూర్పుగోదావారి జిల్లాకు చెందిన బూరుగూపూడి శాసనసభ్యుడు ఎస్.పి గారి దగ్గరకు వెళ్ళి అయ్యా, మాకు రక్షణ కల్పించండి. మా ప్రాంతంలో ఉన్నటువంటి చిన్న రైతులను కూడా భూములు పంచిపెట్టమని వేధిస్తున్నారని అంటే మీకున్నటువంటి భూములు పంచిపెట్టి ఇచ్చివేయండి, తలొక రెండెకరాల ఇచ్చివేయండి. మీరు ఎందుకు దాచుకుంటారని అంటే మాకు మెట్ట భూములండి, మాకు పెద్దగా ఉండవు, తలొక 10, 15 ఎకరాల ఉన్నమాట. వాస్తవం, కాని అది మా కుటుంబ పోషణకే సరిపోతుంది అని ఆయన చెప్పినప్పటికి ఈ రకమైన వాతావరణం ఉంటే మేము ఏలూరు వెళ్ళి డి.ఐ.జి గారికి మొరపెట్టుకొనడం జరిగింది. ఈ విషయాలను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయకపోతే శాసనసభ్యులకు, రైతులకు రక్షణ లేనటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంవారు అనేక అక్రమ కేసులుపెట్టారు. ఒక జాతీయ జెండా వివాదంలో-జాతీయ జెండా తీసివేసి తమ పార్టీ జెండా పెట్టుకోవాలని తెలుగుదేశం వారు చేసిన ప్రయత్నంలో కాంగ్రెస్‌వారికి తెలుగు దేశంవారికి ఘర్షణ జరిగితే ఆ ఘర్షణలో ఉన్నటువంటి కాంగ్రెస్ వారిమీద ఛార్జిషీటు దాఖలు చేసి తెలుగుదేశం వారి మీద-స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీ బుచ్చయ్య చౌదరిగారి సోదరుడు ఉంటే వాళ్ళమీద చార్జిషీటు దాఖలు చేయకుండా ఆ పైల్సు ప్రక్కన పడేసిన ఉందంతాలు రాజమండ్రిలోనూ, పరిసర ప్రాంతాల్లోను ఇంకా కొనసాగుతున్నాయి. అక్కడ పెంచి పోషించినటువంటి ఆ రకమైన వర్గాలను వెనుక వేసుకొని వచ్చిన పోలీసువారికి ఈ రోజున ముఖ్యమంత్రిగారు, పెద్దలు తగిన గుణపాఠం చెప్పి పరిస్థితులు చక్కదిద్దవలసిన అవసరం ఉందని ఈ సభాముఖంగా వేరే గత్యంతరం లేక విజ్ఞప్తి

చేసుకొంటున్నాను. చట్టంలో ఎక్కడా లేనివిధంగా-23 జిల్లాలలో ఎక్కడా లేనివిధంగా ఒక్క తూర్పు గోదావరి జిల్లాలో మాత్రమే పోలీసు దర్బారులు నడుస్తున్నాయి. ఆ రోజున మేము తెలుగు దేశం ప్రభుత్వాన్ని వ్యతిరేకించి సంవత్సరం పోరాటం జరిపి ఉద్యమాలు నడిపి రాజమండ్రిలో మాకు ఓపిక ఉన్నంతమేరకు దర్బార్లు క్యాన్సిలు చేయించాము. అయినా ఇంకా కొన్నిచోట్ల దర్బారు, నడుపుతున్నారు. క్రింద స్థాయినుంచి-ఎస్.ఐ స్థాయినుంచి, సర్కిల్ ఇనస్పెక్టర్ స్థాయినుంచి డి.ఎన్.పి. స్థాయినుంచి ఒక పద్ధతిగా వెళ్ళవలసిన కేసులు వెళ్ళకుండా సూపరింటెండెంటు ఆఫ్ పోలీస్ అమలాపురంలో కాని కాకినాడలో కాని దర్బారు అనే పేరున పెట్టి సివిల్ మాటర్సులోను. క్రిమినల్ మాటర్సులోను ఈ వేళ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. నా దగ్గర డాక్యుమెంటరీ ఎవిడెన్సస్ ఉన్నాయి. ఈ వేళ సభాముఖంగా రికార్డింగు అవుతుంది కనుక ఏదైనా సభాసంఘాన్ని కాని ఏదైనా అత్యున్నత న్యాయసంఘాన్ని కాని వేసినట్లయితే రుజువు చేసే ఓపిక నాకు ఉంది.

6.40 సా॥ దానికి తగినటువంటి డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఉంది. గత్యంతరం లేని పరిస్థితులలో నును విన్నవించుకుంటున్నాను. ఇటీవల ముఖ్యమంత్రి గారు తూర్పు గోదావరి జిల్లా పర్యటించినప్పుడు -- పత్రికల వారిని పోలీసు వారు అవమానపరిచినప్పుడు -- ముఖ్యమంత్రిగారిని కలుసుకోవడానికి పోలీసులు అవకాశం లేకుండా చేసినప్పుడు ఆ విషయం గురించి పత్రికలు వారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లితే పత్రికల వారి ఎదుటనే పోలీసు వారిని మందలించి యిటువంటివి భవిష్యత్తులో జరగడానికి వీలు లేదని ప్రకటించడం జరిగింది. 20 రోజుల క్రిందట తూర్పు గోదావరి జిల్లా పర్యటించిన సందర్భంలో ఫ్లడ్స్ వచ్చిన సందర్భంలో జరిగింది. వారు హెలికాప్టర్ ఎక్కి వెళ్లిన ఒక గంట లోపలనే అనపర్తిలో ఒక సమావేశములో మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి రాజకీయ నాయకులు అవుతారేమో కాని మేము చదువుకుని పైకి వచ్చిన వారమని, ఈ రోజున రాజకీయ నాయకులు చెప్పిన మాటలు వినవలసిన పరిస్థితి లేదని వారు చెప్పడం చాలా దురదృష్టకరమనిపించి రాజమండ్రిలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో దీనిని ఖండించడం జరిగింది. ఇటువంటి పరిస్థితులు సిగ్గుగా అనిపించినప్పటికీ పాల్గొనడం తప్పనటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నవి. గతంలో మహ క్రూరుడుగా పేరుపొందిన రాజీవ్ త్రివేది అనే ఏ. యస్. పి. రాజమండ్రిలో అనేక మందిని చిత్రహింసలు పెట్టిన సందర్భంలో అప్పటి ప్రభుత్వము నియమించిన పున్నయ్య కమీషను తన రిపోర్టులో రాజీవ్ త్రివేది తప్పు చేసినట్లుగా వెల్లడి చేసింది. కాని ఈ క్షణం వరకూ కూడా -- ఎవరైనా శక్తులు వెనకాల ఉండి పని చేస్తున్నాయేమో తెలియదు గాని ప్రభుత్వం దగ్గర పెండింగులో ఉండడం జరిగింది. రాజమండ్రిలో గాని రాజమండ్రి పరిసర ప్రాంతాలలో గాని తూర్పు గోదావరి జిల్లాలో ఏ సమావేశానికి వెళ్లినా అన్ని పార్టీలకు చెందిన వారు, మా పార్టీకి చెందిన వారు పదే పదే ఈ విషయాన్ని అడుగుతూ ఉంటే యిప్పటివరకు ఏమీ సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము. అటువంటి నరరూప రాక్షసుడు ఆఫీసరుకు అతనికి సహాయపడిన అధికారుల మీద, చిత్రహింసలకు పాల్పడిన అధికారుల మీద తక్షణమే చర్యలు తీసుకొనవలసిందిగా మరోకసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటున్నాను. అతి పెద్ద జైలు రాజమండ్రిలో ఉంది. యిటీవల అనేక సందర్భాలల్లో అక్కడ సమావేశాలలో పాల్గొన్నప్పుడు అక్కడ ఉన్నటువంటి ఖైదీలు పదే పదే విజ్ఞప్తి చేసుకున్నారు. నాకు మరొకసారి యిక్కడ మాట్లాడడానికి అవకాశం రాకపోవచ్చు. ఖైదీలు పెరోల్‌కు అప్లయి చేస్తున్న సందర్భాలలో గతంలో మూడు నాలుగు సార్లు పెరోల్ మీద బయటకు వచ్చిన సందర్భాలలో వారిమీద ఏ విధమైన కాంప్లికేషన్సు లేవు. వారికి పెరోల్ శాంక్సను చేసిన సందర్భాలల్లో మరల వారు తిరిగి

సక్రమంగా జైలుకు చేరినట్లుగా గుడ్ కాండక్ట్ అని వ్రాసినారు. తిరిగి వారు పెరోల్ చేసేటప్పుడు ఎంత టైము యిచ్చి అప్లయి చేయాలో అంత టైము గేజ్ యిచ్చి అప్లయి చేసినప్పటికి వారి మీద ఈ వాళ చెడ్డగా వ్రాసి వారి భార్యా బిడ్డలను చూసుకునే పరిస్థితి గాని చట్ట ప్రకారం వీరు బయటకు వేళ్లే పరిస్థితి గాని యివ్వడం లేదు. ఈ విషయాన్ని శాసనసభ దృష్టికి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లవలసిందిగా సుమారు 1500 మంది ఖైదీలు గాంధీ జయంతి ఫంక్షను సందర్భంగా అక్కడ ఖైదీలు విజ్ఞప్తి చేసుకొవడం జరిగింది. అట్లాగే అక్కడ జైలులో ఉన్నటువంటి అనేక పరిస్థితుల గురించి ప్రత్యేకంగా న్యాయాధి కారులను అక్కడకు పంపించి పరిశీలన జరిపినట్లయితే వారు పడే కష్టాలు, వారు పడే యిబ్బందులు గురించి తెలుసుకోవడానికి వీలు అవుతుంది. తగునైన విచారణ జరిపించి వారిని కూడా ఆదుకోవలసిన పరిస్థితులు ఉన్నాయి. పరిస్థితులు ప్రభావం వల్లనో తప్పని పరిస్థితులలో చేసినటువంటి నేరాల విషయంలోను, చేయనటువంటి నేరాలు విషయంలోను, కొన్ని దురదృష్టకరమైన పరిస్థితులలో శిక్ష అనుభవిస్తున్న వారికి కూడా వారి భార్యా బిడ్డలను దృష్టిలో పెట్టుకుని వారికి కొంత సహాయం చేయవలసిన అవసరం ఉందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముందు ముందు జరగబోయే రక్షణ కార్యక్రమాలలో జిల్లాల వారీగా చేసే వాతావరణంలో కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు అక్కడ స్థానికంగా ఉండే కక్షల ద్వారా వారు చేసే విజృంభణలు గాని, వారు చేస్తున్నటువంటి దౌర్జన్యాలు గాని కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది. విజయవాడ, హైదరాబాదు, రాజమండ్రి లలో కొంతమంది -- ఉదాహరణకు మొన్న దాడి చేసినటువంటి ఉదంతంలో శ్రీ దేవినేని నెహ్రూ గారి క్వార్టర్సు వద్ద నేను ప్రాక్టికల్ గా అనేక సందర్భాలలో కళ్లారా చూశాను. సభ్యులందరము చూశాము. ఆయన లోపలే ఉండవచ్చు. ప్రత్యక్షంగా ఆయన బయట ఉన్నారని నేను అనను గాని ఆయనకు సంబంధించిన మిత్రులు సుమారు 50, 60 మంది బయట నిల్చుని వచ్చేవారిని, వెళ్లేవారిని నానా చిత్ర హింసలు పెడుతూ అనేక రకాల గొడవలకు దారి తీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. యిది చిన్న విషయం కాదు. సభ్యులకు విజ్ఞప్తి చేసుకుంటున్నాను తప్ప యింకో ఉద్దేశ్యం కాదు. అక్కడ టెన్షన్ క్రియేట్ చేసి అక్కడకు వేళ్లే వారిని వచ్చే వారిని చిత్రహింసలు పెట్టే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని లేదా వారిని అక్కడ ఉన్నటువంటి పరిస్థితులలో చక్కదిద్దలేకపోతే వారిని మరోక చోటకు మంచి ప్రాంతములోకి ఆయనను మార్చి కాపరము పెడితే బాగుంటుందనే నా మనవి. నేను నిందలు చేస్తున్నానని భావించకుండా మంచి హృదయంతో నా యొక్క విజ్ఞప్తిని అర్థము చేసుకోవలసిందిగా కొరుకుంటూ, రాష్ట్రములో ఉన్నటువంటి పరిస్థితులు మరల సమావేశంలో యివే తిరిగి మాట్లాడే పరిస్థితులు రాకుండా మాలాంటి కష్టాల్లో ఉన్నటువంటి వారిని గట్టెక్కించే అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తూ ప్రతిపక్ష మిత్రులు ప్రతి దానికి కూడా రాజకీయం అపాదించకుండా స్థానిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని కోఆపరేట్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి :- సభ్యులు నిందు హౌస్ లో డైయింగ్ డిక్లరేషను అని అన్నాడు. ఒక వేళ కాంగ్రెసులో ఆయన డిసిడెంట్ కు సంబంధించిన వాడేమో నాకు తెలియదు. ఆయన పరిస్థితి అట్లాగే ఉంటే నిందు సభలో డైయింగ్ డిక్లరేషను అని అంటే ప్రతిపక్షాలకు చెందిన మా గతి ఏమిటి? సభలో ఉన్నటువంటి ఈ శాసన సభ్యుల ను ప్రభుత్వము రక్షిస్తుందా? ఆయన చెప్పిన తరువాత మాకు కూడా అనుమానం వస్తున్నది. దయచేసి అందరి

శాసనసభ్యుల మీద తగు రీతిలో -- అధికార శాసనసభ్యుడు ఈ మాట అన్నారు కాబట్టి మాకు చెన్నారెడ్డి గారి ప్రభుత్వము మీద యిప్పుడు అనుమానం కలుగుతున్నది. దయ చేసి మీరు అందరి రక్షణ తీసుకోవలసిందిగా మా పార్టీ తరపున అందరి శాసనసభ్యుల తరపున కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మా తోట శాసన సభ్యులు అసెంబ్లీలో మా ముందు డైయింగు డిక్లరేషను అని చెప్పడం చాలా విచారకరంగా ఉంది. అది ఏమిటో మాకు తెలియదు. యం.యల్ .ఏ కు రక్షణ లేదు. తెలుగుదేశం ప్రభుత్వము ఉన్నప్పుడు తనకు గన్‌మేన్ లేరని చెబుతున్నారు. మధ్యలో గన్‌మేన్‌వద్దన్నా యిప్పుడు గన్‌మేన్ పెట్టుకోవలసిన అవసరం ఉంది. యిది కేవలం స్టేటుమెంటు, డైయింగ్ డిక్లరేషను అని చిప్పడం చాలా విచారకరం. వారికి రక్షణ కల్పించాలని బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రిగారితో తమరు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- యిది చాలా సీరియస్ ఇస్యూ.

శ్రీ యం. రఘుమారెడ్డి:- డైయింగ్ డిక్లరేషను అని సభ్యులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు రిప్లయి యిస్తారు. సభ్యునికి అటువంటి ఆందోళన ఉండవచ్చు. అటువంటి పరిస్థితి ఉండవచ్చు. ఆయన ఎక్సెపెక్ట్ చేశాడు. ఎటువంటి ఆందోళన లేకుండా మన అందరము, ప్రభుత్వము. ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. రఘుమారెడ్డి:- ప్రభుత్వము స్పందించాలి. ప్రభుత్వము రక్షణ కల్పించాలి. మీరే విటేనెస్.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎంతసేపూ ఆరుస్తారు ఏమిటి..... శ్రీ కె. రోశయ్య మాట్లాడడానికి లేవగా కొంతమంది ప్రతిపక్షములో సభ్యులు కూర్చో కూర్చో అని కేకలు వేశారు.

శ్రీ కె. రోశయ్య :- ఏమిటో కూర్చో కూర్చో..... ఏమిటి ఈ పద్ధతి..... యిది ఏమి పద్ధతెనా నాకు అర్థము కావడము లేదు. వారు ఎట్లాగు మాట్లాడినారో-నాకు కూడా అధ్యక్షా, తమరు పర్మిషను నేను స్పందించి మాట్లాడదలచుకొంటే - వారేనా మాట్లాడదలచుకొనేది - నేను స్పందించి మాట్లాడుకూడదా? అంటే స్పందన వారికేనా ఉండేది మాకు ఉండకూడదా. మాకు కూడా ఉంటుంది. ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పేటప్పుడు చెబుతారు.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, యిట్లాంటి ప్రసంగాలు మూడు కాదు, ముప్పయి ప్రసంగాలకు ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతారు. అది వేరే నేను స్పందించి మంచి మాట చెబుదామని ఏమిటి 'హీ' 'హీ' ఏమిటి..... ఎవరు చెప్పారు ఈ పద్ధతి. ఎక్కడ నుంచి నేర్చుకుని వచ్చారు ఈ పద్ధతి. దయచేసి ట్రైనింగు మార్చుకోండి. మంచి ట్రైనింగు నేర్చుకోండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- ఒక్కసారి 10 మందిలేచి మాట్లాడే అలవాటు ఏమిటి? మీలో ఒక్కరే మాట్లాండి.

(ఇంటరప్షన్స్)

(Sarvasri D. Rajagopal, N. Chandrababu Naidu, M. Raghuma Reddy, Sri P. Ashok Gajapathi Raju were on their legs)

Sri K. Rosaiah :- You change your training. I have got a right as a Member. I am permitted and I am on my feet. తమరు పర్మిషను యిచ్చారు. నేను మాట్లాడుతున్నాను. అభ్యంతరం పెట్టడం, అడ్డంకులు కల్పించడం మర్యాద కాదు. రఘుమారెడ్డి గారు మాట్లాడినప్పుడు పిన్ డ్రాప్ సైలెన్సుతో ఉన్నాము. మేము మాట్లాడేటప్పుడు రెండు మాటలు-అసలు మాట్లాడకుండానే విల విలలాడిపోయి అమ్మో, అమ్మో, అయ్యో, అంటారెందుకండి. నన్ను మాట్లాడనివ్వండి. తరువాత మీరు మాట్లాడుదురు గాని. మిత్రులు రామమోహన రావుగారు చాలా హృదయవిదారకంగా ఇటువంటి విచారకరమైన మాటలు మాట్లాడినారు. తప్పనిసరిగా వారికి సంబంధించి రక్షణ కల్పించాలి. ప్రభుత్వము తీసుకుంటుంది. నాకంటే-ముఖ్యమంత్రిగారు, సభానాయకులు, వారు యిక్కడ ఉన్నారు. వారి జవాబులో చెబుతారు; అని మనవి చేస్తున్నాను. పెద్దలు రఘుమారెడ్డి గారు చాలా ఆందోళన పడ్డారు. వారికి దన్యవాదాలు. పాపం వారు యింతకు ముందు యిక్కడ లేరనుకుంటాను. వంగవీటి మోహన రంగా యింతకంటే అక్రందన పట్టపగలు నరికి ముక్కలు చేశారండి. రక్షణ కాదు

(ఇంటరప్షన్స్)

ముక్కలు ముక్కలుగా చేసినటువంటి వీళ్ళు ఈ వాళ మాట్లాడుతున్నారు. అమ్మో మీ రక్షణ యివ్వండి. ఏమి వాపోతున్నారండి ఏమీ మొసలి కన్నీరండి. అబ్బా ఏమి ప్రేమ. మీ సంగతి ఆంధ్ర దేశానికి తెలుసు. తమరు మాకు చెప్పనక్కరలేదు. మా కాంగ్రెసు శాసనసభ్యునికే కాదు, శాసనసభ్యులు ఎవరైనా సరే పార్టీలతో ప్రమేయం లేకుండా ప్రభుత్వం రక్షణ కల్పించేందుకు సర్వ విధాలా ప్రయత్నిస్తుంది. రామమోహనరావు కాపాడుకోవడం తెలుసు. రామమోహనరావు మీద మీ వారి వలన వచ్చే దాడి నుంచి కాపడుకోవడం తెలుసు. మీరు మొసలి కన్నీరు కార్చనక్కరలేదు.

6.50 శ్రీ కె. విద్యాధరరావు :- మీరు ఎందుకు మొసలి కన్నీరు కారుస్తారు? ఇది హరికథ కాదు. సా॥ చెక్క భజన చేయడానికి చెక్క భజన చెక్క భజన చేస్తున్నారు. He has no business to say like that.

Mr. Deputy Speaker :- No. No. Please...

Sri K. Vidyadhara Rao :- Sir సంబంధములేని విషయాన్ని తీసుకొని వచ్చి, రెచ్చగొట్టే విధంగా మాట్లాడే ఆయనకు సమంజసంగా మాట్లాడేది తెలియదు. కొన్నిల్లో వారు ప్రతిపక్ష నాయకులుగా వున్నప్పుడు ఏమి మాట్లాడారో నాకు తెలియదు. ఆ విధంగా మాట్లాడుతూ

వుంటే ఏ విధంగా ఎలా చేస్తున్నారు?మిష్టర్ డిప్యూటి స్పీకర్-రఘుమారెడ్డిగారిని ఏ విధంగా ఎలా చేశానో ఆ విధంగానే చేశాను.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ ఈస్ట్) :- అధ్యక్షా, ఆనాడు ఇదేశాసన సభలో ఒక శాసన సభ్యుడైన వంగవీటి మోహన రంగా భార్యను నేను. ఈ రోజు అడుగుతున్నాను. ఆనాడు ఇక్కడ కూర్చున్న ఆ శాసన సభ్యులను టి.డి.పి అడిగితే, వేడుకుంటే, రక్షించకపోగా, నడి రోడ్డు మీద నా ప్రాణాన్ని కాపాడాలని నిరాహార దిక్షలో కూర్చున మనిషిని హత్య చేయించడం-ఈవాళ ఈతాళి పోవడానికి సమాధానము చెప్పమనండి.? ఇంటరప్షన్స్ అవేశము కాదు ఈ నా బాదను ఎవరియినా తీర్చగలరా? ఆనాడు ఇదే శాసనసభలో కొంతెత్తి అడిగినా పట్టించుకోలేని వాళ్ళు ఈ వాళ ఏమిటి వాళ్ళ ప్రాణాలకు రక్షణ లేదని వాళ్ళు మోగుతున్నారు? ఎంత మందిని శిక్షించారో వాళ్ళను ముందు చెప్పమనండి. తరువాత మా ముఖ్యమంత్రిగారు వాళ్ళడిగిన దానికి సమాధానము చెబుతారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు :- ఈ సభను ఈ విధంగా రెచ్చగొట్టే విధానముగా మాట్టాడడం-హోం మినిష్టరుగారు వున్నారు. వారు రోశయ్య గారు చెక్క భజన చేయడం ఏమిటి? చెక్కబజన, చెక్క భజన ముఖ్య మంత్రి గారు వున్నారు, సమాధానము చెప్పడానికి ఈ శాసన సభలో సోదర అధికార శాసన సభ్యుడే డైయింగ్ డిక్లరేషన్ చేస్తే, ఇక మాకు ఎక్కడ రక్షణ వుందో.....

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :- రాఘుమారెడ్డి గారు మాట్లాడిన దానికి రిప్లయి ఇచ్చారు. కూర్చోండి. మీరు లేస్తరా వుంటే, వారు కూడా లేస్తరా వుంటారు. ఒక పద్ధతి అంటరా - అలవరచుకోకపోతే ఎట్లా? ముఖ్యమంత్రిగారు అన్సర్ చేస్తారు కూర్చోండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఒక శాసన సభ్యుడు నిండు సభలో డైయింగ్ డిక్లరేషన్ చేశారని చెప్పడం తప్పా? స్పీకరు గారు, చైర్‌కు అన్యాయం చేస్తున్నారు. విషయం ఏమిటంటే.....

Mr. Dy. Speaker :- No mike please. Whatever

Mr. Raghumava Reddy :- talks, will not go on record.

(ఇంటరప్షన్స్)

వారు చెప్పింది తప్పలేదు. మీరు చెప్పింది తప్పలేదు. మీరు ఇస్యూ రెయిజ్ వేశారు. వారు రిప్లయి చేశారు. కూర్చోండి.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :- అధ్యక్షా, శాంతి భద్రతలు అనే వరకు ఇక్కడే మనము సమర్పించుకొనడానికి స్కోపు వుంది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, రెండే ప్రభుత్వాలను మన రాష్ట్రములో చూశాము. ఒకటి కాంగ్రెసు పార్టీ సుధీర్ఘంగా పరిపాలన చేసింది. రెండవది

తెలుగుదేశం పార్టీ పరిపాలన ఏమి చేసినా ఇప్పటి వరకూ నానాటికి తీసికట్టుగా వుంది శాంతి భద్రతల విషయం. అసలు రాష్ట్రములో శాంతి భద్రతలు అంటూ లేవని మేము అందరమూ మనవి చేస్తున్నాము. ముఖ్య మంత్రి చెన్నారెడ్డి గారు చాలా అనుభవాలు గడించిన వారు వున్నారు. తెలంగాణాలో పుట్టి, పెద్ద పేరు ప్రఖ్యాతకు గడించినవారు. మంచి ఆడ్మినిస్ట్రేటర్. అయన హృదయంపైనా చేయి వేసుకొని చెప్పవలసిన అవసరం వుంది ఈ సబ్జెక్టుపైన, ఏ గ్రామంలో చూచినా ఎక్కడ చూచినా, ఏ బస్తీలో చూచిన, ఏ పట్టణములో చూచినా, ఏ బజారులో చూచినా, ఏ తాండాలో చూచినా ఈ వాళ ఈ ప్రశ్న ఉదయించి వుంది. దీన్ని కంట్రోల్ చేసేది ఎవరు? అనేటటువంటి విషయం చూస్తే, ప్రభుత్వము పైన చానియొక్క అన్నురాలవసి వుంది. సరే, కాంగ్రెస్ పార్టీ పోయింది. మరల వచ్చింది. ఉదయ భానుడు వెలిశాడనుకున్నాము. ఉదయ భానుడు వెలిసిన తరువాత, గ్రాడ్యువల్‌గా దానికి కాక పుట్టాలి. కాక పుట్టడం లేదు. మొట్టమొదట సూర్యుడు ఉదయించేటప్పుడు దాని పెద్ద కిరణాల ఎడవుండదుకదా? సైన్సు చెబుతున్నది మిట్ట మధ్యాహ్నము వరకు చాలా వేడి వుంటుంది. మన ప్రభుత్వ అనుభవంలో చూస్తే, పది సంవత్సరాలయిన తరువాతనైనా కూడా ఈ విషయంపైన స్పందనరావడం లేదు. అది మాకున్న విచారము. మా పార్టీ తరుపన నేను మనవి చేస్తున్నాను ఎప్పడయినా పాలకపక్షము వారు, మనము ఏమి చేసినా మాకు రైటాఫ్ అవుతాయనే ఆశనో, అహంకారమో ఏదో వుంటుంది. ముఖ్యంగా మా పార్టీకి సంబంధించినతవరకు, ఈ పది మాసాలలో 8 మందిని మాంత్రం సోకాల్ యువర్ కాడర్-గుండాలు అనబడే-ఎందుకులెండి, దాన్ని గురించి చెబితే వారేదో అనడం, నేను ఏదో అనడం ఈ పంచాయితీ ఎందుకు? అక్కడ మీ పార్టీ కార్యకర్తలు మా పార్టీ కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు. ఇది ఎక్కడెక్కడ జరిగిందటే, ఒక్కొక్కటి చెబుతాను. వాటి పేరు-విజయవాడలో ఇద్దరిని, కర్నూలులో ఇద్దరిని, అదిలాబాదులో ఒకరిని, మహబూబ్‌నగరలలో ఒకరని, చంపారు, ఇంకా అనేక మంది పైన పాశవిక దాడులు జరుపుతున్నారు.

7.00 రా॥ నేను అంటున్నాను. అధికార పార్టీకి చెందిన వారిపైన నిందితులపైన కూడ రాష్ట్ర పార్టీ తరపున కాగితము ఇస్తున్నాము. దానికి స్పందన లేదు. దీనికి మేము అనగలిగింది ఈ పవర్ ప్రజాస్వామ్యంలో నిందించేది ప్రభుత్వాన్నికాదు. తప్పు పట్టాల్సిన పని మాత్రం లేదు. అందుకని దేశంలో చూస్తే గృహదహనాలు, దోపిడీలు, రేపులు, బస్సుని ఆపుచేసి దోపిడీ చేస్తున్నారు. బ్యాంకుల చోరీలు అవి అన్ని జరిగిపోతున్నాయి. హరిజనులు, గిరిజనుల పైన సోషల్ అప్రెషన్ జరుగుతూ ఉంది. దానికి ఫుల్ స్టాప్పె లేవు. అవి అన్ని కొనసాగుతున్నాయి. మొదలు ఎక్కడ దానికి. చివర మొదలు చెప్పవలసిన అవసరం లేదు మనం. మొదలు అయిపోయినాయి. కొనసాగుతూ ఉన్నాయి. కొనసాగేటటువంటి ఈ చర్యలను అరి కట్టడం ప్రభుత్వం పైననే బాధ్యత ఉంది. కాని ప్రభుత్వం అంటించుకేనేటట్లు లేదు. అందుకని నేను మనవి చేసేదల్లా ఈ రాష్ట్రంలో సంఘ వ్యతిదేకులే పరిపాలన చేస్తున్నారు. వోట్లు అయితే మీరు తీసుకున్నారు. ఈ సభలో మెజారిటీ మీకే ఉన్నది. పార్టమెంటరీ ప్రజాస్వామ్యంలో మీదే ప్రాముఖ్యత మీరే అందరికి ప్రముఖులు అని చెప్పి అనుకుంటున్నారు. కాని సంఘ వ్యతిరేకులు పరిపాలన చేస్తున్నారు. ముఖ్యంగా నక్సలైట్ల విషయంలో మీ ప్రభుత్వం - నేను మోటివ్స్ అపాదించను - కాని చెన్నారెడ్డి గారు వినాలి. నక్సలైట్ల విషయంలో తమరు ఒక చిన్న ఉదారమైనటువంటి ఒక చర్య మీరు చేశారు. దానికి వాళ్లు స్పందించినట్లుగా

ఈనాటివరకు లేదు. మీ గేజిలో ఎట్లా అగుపడుతోందో మాకు తెలియదు. ఎందుకంటే వారు ఎందుకు ఇచ్చారు? ఇవ్వవచ్చు. ఇవ్వకూడదు అనే మాట కాదు. మీరు చొరవ చేయడమే తప్ప అని నేను అనడం లేదు. మీరు చేశారు. దాని వల్ల మీ పోలీసు డిపార్టుమెంటు సైరాక్యం చెందవచ్చు. బోల్డు స్టెప్ మీరు తీసుకున్నారు. దానికి స్పందించినట్లు మీ గేజిలో ఎక్కడైనా కనబడిందా? నేను మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. నా అంతట నేను ఆడుగకుంటే నాకు మాత్రం ప్రశ్నకి సమాధానం రావడం లేదు. అందుకని వారిని అనుసరించినటువంటి వాళ్లని సామూహిక తుపాకితో గొర్రెలితో నరకడం చంపి వేయడం జరుగుతూ ఉంది. నేను అంటున్నాను. ఈ వ్యక్తిగత హింసా వాదన భౌతిక దాడులు వాళ్లు విరమించుకుని మా ధ్యేయాన్ని పూర్తి చేయాలి అంటే వాళ్లు ఈ ప్రవంతిలో కలవాలి తప్ప ఇట్లాంటి కార్యక్రమాలు చేయవలసినటువంటి అవసరం లేదని మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. ఎందుకని అంటే అది చెయ్యాల్సిన పని లేదు. ఈ వేళ దేశంలో ప్రపంచం లోనే కమ్యూనిస్టు ఉద్యమాలు ముంచినటువంటి పొలిటిక్కు చూసినా రాజకీయాలు చూసినా ఎక్కడికక్కడ తప్పుడు అంచనాలు కట్టి తప్పుడు భాష్యాలు చేసే వారు వారంతట వారు వ్యక్తి గతమైనటువంటి ఆచరణలు, నినాదాలు తీసుకుని వాపు కేకలు వేస్తే రివల్యూషన్ రాదు. విప్లవం రాదండి. ఈ మార్గంలో మీరు ఒక మంచి సూచన చేశారు గాని వాళ్లు స్పందించినట్లు లేదు. ఆ గొర్రె తోక బెత్తెడే లాగానే ఉంది. అందుకని నేను మనవి చేస్తున్నాను. దీని అసలు ఫలితాన్ని మీరు చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఇది చాల చెప్పారు. తెలుగుదేశం వారు చెప్పారు. మా సి.పి.ఎం. మిత్రులు కూడ చెప్పారు. నేను చెబితే మీకు ఒక విధ్వంసముగా ఉండవచ్చు. మీరు ఒక ప్రయోగం చేశారు నక్సలైట్లకు మంచి ఆర్థిక రాజకీ పరమైనటువంటి విషయాలకి కొన్ని ప్రయోగాలు చేస్తున్నారు. మేము వద్దు అనలేదు. మా పార్టీ వద్దనలేదు. బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని తగ్గించడానికి ఏమి చేసింది అనే విషయం. కేర్తి శేషులు రంగారెడ్డిగారు పోలీసు మంత్రిగా ఉన్నారు. మేము 42 ఏళ్ల నుండి ఈ పార్టీలో ఉన్నప్పుడు ప్రయోగాలు ఏమి చేసింది అన్న విషయాన్ని మేమే చూస్తే తెలంగాణాలోలాండు దుడి దెల్లర్ అనేటటువంటి నినాదము జరిగింది. పెద్ద పెద్ద పోరాటాలు జరిగినాయి. వ్యవసాయ కార్మికులు 4, 5 వేల మంది రక్త తర్పణం చేశారండి, చాల మంది చచ్చిపోయినారు. దానిని తప్పించడానికి కాంగ్రెస్ మొదటిసారిగా రాష్ట్రంలో ప్రభుత్వానికి వచ్చినపుడు 1955 లో లాండు రిఫారమ్స్ ప్రయోగం చేసింది మా ఖమ్మం జిల్లాలోనే. మీకు తెలియనటువంటి విషయం కాదు. ఆ మంత్రివర్గంలో మీరు మంత్రిగా ఉన్నారు. మీకు తెలియనిది కాదు. నేను మనవి చేసేది ఏమిటంటే ఆ ప్రయోగం ఈ రైతులకు రక్త తర్పణానికి ఒక కాంపెన్సేషన్ ఒక కామ్యునరేషన్ వచ్చింది. అన్ని జిల్లాలలో సంక్రమించిందా అంటే ఖమ్మం జిల్లాలో మాత్రం ఒక లక్ష 80 వేల ఎకరాల భూమిని మాత్రం రైతులు పొందగలిగారు. అలాగే ఇప్పుడు మీరు ఈ చాలెంజిని మరొక రకంగా తీసుకున్నా ఈ మాస్ కాంటాక్టుల్లో ఒక పథకాన్ని ప్రయోగించి ట్రయిబల్ ఏరియాలో కొన్ని ప్రయోగాలు చేశారు. ఒక 5, 6 మాసాల నుంచి అమలు జరుగుతున్నదా లేదా ఉన్నది మీరు చెప్పాలి. గిరిజనులు ఆశ పడ్డారు. గిరిజనులకు అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాల వైపు మీ యొక్క మొగ్గు చూపారు. దాదాపు ఒక 60, 70 కోట్లు రూపాయలు మీరు చాల ఉదార భావముతో ఇచ్చేసి ఆ ప్రాంతంలో ఆర్థిక పరమైనటువంటి విషయాలను అమలు చేసి

ప్రయోగం ప్రక్రియ ఏది అయితే ఉన్నదో అది చాల మంచిదే. ఆచరణలో అది జరగడం లేరు. దానికి ఒక మెషనరీ లేదు. గవర్నమెంటు చేయించడానికి ఒక సెల్ ఆపరేట్ చేయడం లేరు అనేది నా బలమైన అభియోగం. ఏదో మీరు ప్రయోగం చేశారు మీ అనుభవాల దృష్ట్యా ఆచరణలో అది తుస్సు మంటూ ఉంది. అది మిస్‌ఫైర్ అవుతూ ఉంది. నీరు కారిపోతూ ఉంది. ఈ రకమైనటువంటి వరవడి ఈ ప్రవాహాన్ని, ఈ వెల్లువని కాపాడడం ఎట్లా అనేటటువంటి విషయాన్ని కూడ మీరు చూడవలసి ఉంది. ఈ 40 కోట్లే కాదు అవసరమైతే చాల కోట్లు పెట్టవచ్చు. ఏజెన్సీ ప్రాంతాలలో అనేక జిల్లాలలో డిస్టర్బుడుగా ఉన్నటువంటి జిల్లాలలో మొత్తం - - నక్సలైట్లు దుర్మార్గము చేస్తున్నారని కాదు, - దాని మరుగున చాల మంది దుర్మార్గమైనలువంటి పనులు దాని ముసుగులో చేస్తున్నారు. అందుకని నేను మనవి చేసేది ఏమిటంటే ఇట్లాంటి ఒక కన్‌స్ట్రక్టివ్ ఏస్పెక్టును మొదలు పెట్టాము అన్ననూ ఆరంభ సూరత్వమే గాని అంతిమంగా దాని ఫలితాలను చూడకపోతే దానిని బేరీజు వేయక పోతే మనకు వచ్చేటటువంటి ప్రయోజనం కూడ లేదని మనవి చేస్తున్నాను. అయితే ఈ వేళ పోలీసు నిర్వీర్యం అయింది అంటే మీరు చేసిన దానికే అయింది అని చెప్పి దానికి ఒక లింకు వచ్చి కూర్చుంది. డిపార్టుమెంటు ఇంత నైరాశ్యం పాలు ఎందుకు అయింది? అది మీరే చూడండి. మాకు నోటు ఇవ్వలేదు కాబట్టి మేము చేప్పలేము. అఫోరి పక్షులులాగ ప్రజలు అల్లాడి కకావికలై ఉండవలసిన అవసరం ఏమీ లేదని మాత్రం నేను అనుకుంటున్నాను. మరి అవుతున్నది. అవుతున్న దానికి ఆస్సరు చేయవలసింది మీరేనని మనవి చేస్తున్నాను. అందుకని దీంట్లో మన ప్రయోగాలు ఆచరణలో అమలు కావాలి. తలపెట్టిన కార్యక్రమాలు కావాలి. అది కాకుండా మనం చేయలేము.

7.10 రా॥ ఉదాహరణకు ఖమ్మం జిల్లాలో, నల్లగొండ జిల్లాలో జరిగిన సంఘటనలు తెలియ జేస్తాయి. ఇపుడు ప్రభుత్వం తరపు నుంచి మా సజెషెన్స్ ఏమైనా ఉంటే యీ నక్సలైట్ల అణచివేత విషయంలో చెప్పమన్నారు. దీని గురించి ఎన్నో ప్రయోగాలు చేసి చేసి సంక్షేమ కార్యక్రమాలు వారి గురించి చేసామన్నారు. ఇపుడు నక్సలైట్లు అందరూ వారు మంచిదని చేస్తే ఏ గ్రూపు వేసిందో తెలియడంలేదు. ఇప్పుడు నక్సలైట్లలోనే మంచి పనులు చేస్తున్న కార్మిక సంఘాలను నేను ఏమీ తప్పు పట్టడం లేదు. ఇపుడు కొత్తగూడెం బొగ్గు గనులకు సంబందించి చూస్తే 50, 60 సంవత్సరాలపాటు కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ కార్మిక సంఘాలుగా ఏర్పాటు చేసినది అక్కడ యీ రోజు జరిగింది కాదు. మీరు తెలంగాణా ఉద్యమాలు చూస్తూనే ఉంటారు. అది పెట్టిన తరువాత జరిగిన సంఘటనలు కూడా మీరు వినే ఉంటారు.50 ఏళ్లనుంచి తుపాకులు తీసుకిని బెదిరిస్తున్నారు.

శాంతిభద్రతల విషయంలో కామ్రేడ్ విఠల్ రెడ్డిగారు శ్రీనివాసరావుగారు కూడా మాట్లాడినారు. ఇపుడు ఏమైనా అడిగితే అక్కడ ప్రజలు పనులు చేయకపోతే తుపాకులు తీసుకిని అయిదు సంవత్సరానుంచి బెదిరిస్తున్నారు. వారు చేప్పేది ఏమిటంటే కార్మికుల వద్దనుంచి లైసెన్సుని వసూలు చేయడానికి వీల్లేదు అంటున్నారు. అంతే కాకుండా ఈ నక్సలైట్లు మీ నాయకుల్ని చంపేస్తామని మందమర్రితో ఆదిలాబాదులో బెదిరిస్తునాన్నరు. ఇటువంటివాటికి మీ రక్షణ మీరా? మేమా? మేము ఏదో చేస్తామని చెపుతున్నారు. కానీ కనీసం ఆత్మరక్షణకు కూడా ఎవరూ సాయపడటం లేదు. తుపాకులిమ్మంటే లైసెన్సులివ్వటంలేదు. ఇపుడు ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రధానమైన పరిశ్రమ ఏమిటంటే బొగ్గు పరిశ్రమ. సాయుధులై

తుపాకులు తీసుకుని ఈ యూనియన్ కార్యక్రమాలను స్తంభింపచేసే పనిచేసేవారు పనిచేయడానికి ఆస్కారం కల్పించకపోతే ఈ బొగ్గు పరిశ్రమకు ఎంతో నష్టం వస్తుంది. ఇపుడు నల్లాండ జిల్లాలో రామన్న పేట ప్రాంతంలో ఇప్పుడు అంతా కమ్యూనిస్టులు చట్టపరంగా పనులు చేస్తున్నాము. 5 ఏళ్లనుంచి జిల్లాలనుంచి అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. మాకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంది. అందుకనే ఈ విధంగా చేస్తున్నాము. కానీ అక్కడ ఎమ్.ఎల్.ఏ. లను చంపడానికి ప్రయత్నం చేస్తున్నారు. రామన్న పేట లోని సంఘటన హృదయవిదారకమైనది. అని ఇక్కడ అందరికి తెలుసు. ఏమైనా విధానాలు శాస్త్రీయంగా, ఆర్థికంగా, రాజకీయంగా చేయవచ్చు. కానీ దీనిలో అనేక గ్రూపులున్నాయి. నిన్న ఒక గ్రూపు మా జిల్లాలోని బూర్గంపాడు, ఏలేరుపాడు ప్రజాపరిషత్ ఆఫీసుమీద నల్లురు దాడి చేసి గాయపర్చడం వల్ల ఆ నలుగురు చాలా సీరియస్ కండిషన్ లో వున్నారు. మీరు ఈ సారాయి దుకాణాన్ని ఆక్షన్‌కి పెట్టారు. ఇపుడు నేను చెప్పేది ఏమిటంటే ఈ సారాయి దుకాణాల విషయంలో ఆక్షన్ ప్రారంభించారు. ఒక రాజకీయ ఉద్దేశంతో ఒక విధానాన్ని అనుసరించి ఒక నిర్ణయం చేసుకుని ఆక్షన్ పెట్టారు. నాలుగు జిల్లాల్లో ఇంకా ఎందుకు కాలేదు అని అడుగుతున్నాను. ఇపుడు 18, 19 తేదీలలో దాన్ని గురించి నోటిఫికేషన్ ఇచ్చారు. అసలు మనం ఈ భారతదేశంలో ఉన్నామా? పాలకులు ఈ విధంగా అలసత్వంగాఉంటే ఎట్లాగు? పూర్వం నిజాం నవాబు రోడ్డు వెంబడి వెలుతూ ఉంటే ట్రాఫిక్కు వల్ల ఆగిపోవలసి వస్తే రోడ్డు మీద వున్న ట్రాఫిక్ పోలీసును అప్పటికప్పుడు కాల్చి చంపిన ఉదంతం మీకందరకూ తెలుసు. ఇటువంటివాటికి ఫుల్‌స్టాప్ పెట్టి దేశరక్షణ చేయడానికి ప్రజలను రక్షించడానికి ఈ ప్రభుత్వానికి స్తోమత ఉందా? ఆ విషయాన్ని ఈ ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలకులు ఆత్మ పరీక్ష చేసుకొని బేరీజు వేసుకొని ఈ దేశాన్ని రక్షించే విధానాన్ని చూడాలి. ఇకపోతే ఈ ఘోర విషయంలో పొట్టన పెట్టుకునే గ్రంధాలు చాలా వున్నాయి. ఈ రాష్ట్రంలో మొదటినుంచి కూడా విప్లవం ధోరణి తోనే నడుస్తున్నది. అది మొదలైంది తల మానికంగావున్నది తెలంగాణా ప్రాంతంలోని రాయలసీమలోను, ఇతర చోట్ల కూడా ఈ విప్లవాత్మకమైన ధోరణులు ఉన్నాయి. ఇపుడు శాస్త్రీయంగా, ఆర్థికంగా, రాజకీయపరంగా ఈ అలజడులు చేస్తున్నపుడు ఇందులో అనేక గ్రూపులు ఉన్నాయి. నిన్న ఒక గ్రూపు మాజిల్లాలోని బూర్గంపాడు, ఏలేరుపాడు గ్రామాలలో చాలా ఘోర కృత్యాలు జరుగుతున్నాయి. ఇపుడు ఈ ప్రభుత్వం తరపు నుంచి ఏమో చేస్తామని అంటున్నారు. కానీ ఈ ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకొని ఎంతవరకు చేయగలిగిందీ చూసుకోవాలి. ఇపుడుజిల్లా అధికారులు కూడా ఈ గ్రూపులను చూసి బెదిరి పోతున్నారు. ఇపుడు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి చూసుకుంటే దీనిని పునరాలోచించి ఏ విధంగా ఈ నక్సలైట్లను కంట్రోలులో పెట్టాలనేది ఈ ముఖ్యమంత్రిగారు తీవ్రంగా ఆలోచన చేయవలసివుంటుంది. ఇదివరకు నిజాం కాలంలో అయితే ఏమి జరిగిందో ఇక్కడ అందరికి తెలుసు. మన స్పీకరు గారు కూడా చూసి ఉంటారు. ట్రాఫిక్కు పోలీసు సరిగా కంట్రోలు చేయకపోతే నిజాము నవాబు దగ్గర ఉన్న రివాల్వరుతో చంపిన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి వెంటనే ఈ నక్సలైట్లను గట్టి విధానం అనుసరించి అణచివేయకపోతే రాష్ట్రంలో శాంతి భద్రతలపరిస్థితి మరీ క్షీణించిపోతుంది. ప్రజలలో సివిల్ వార్ వచ్చే ప్రమాదం వుంది. ఈ పరిస్థితుల నుంచి మనం బయట పడటానికి ఇక్కడ వున్న సభ్యులూ, మంత్రులూ అందరూ కూడా సమిష్టి బాధ్యతతో వ్యవహరించకపోతే చాలా కష్టాలు ఎదుర్కోవలసి వస్తుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سید سجاد :۔ جناب ڈپٹی اسپیکر صاحب، آج ایوان کے اندر لا اینڈ آرڈر کے مسئلہ پر بحث ہو رہی ہے۔ ہم عوام کے منتخبہ نمائندہ ہیں۔ لا اینڈ آرڈر کے مسئلہ پر بحث کر رہے ہیں یہ بڑے تشویش اور فکر کی بات ہے کہ سارے ہندوستان کے اندر لا اینڈ آرڈر کے حالات خراب ہیں۔ لیکن یہاں ریاستی اسمبلی میں چیف منسٹر صاحب کو توجہ دلانا چاہتا ہوں کہ آندھرا پردیش کے اندر بھی نظم و ضبط کی صورت حال چاہے وہ فرقہ وارانہ ہو جماعتی یا گروہ واری جھگڑے ہو رہے ہیں۔ عادل آباد میں مسلمانوں کی ساری دوکانوں کو ایس پی اور ڈی سی پی کی نگرانی میں پولیس اسٹیشن کے سامنے جلائے گئے۔ فساد ہونے سے ۸ دن پہلے میں ایک سیاسی جماعت کی نمائندگی کی حیثیت سے ڈی جی پی سے ملاقات کیا تھا اور کہا تھا کہ کوئی نہ کوئی بندوبست کیا جائے۔ لیکن ڈی جی پی نے کوئی توجہ نہیں دی۔

عادل آباد میں ایچوڑہ میں مسلمانوں کی دوکانات کو جلا کر راکھ کے ڈھیر میں تبدیل کیا گیا ایچوڑہ کے انسپکٹر مسٹر سائیلو جو بھینسہ سے تبادلہ کر کے یہاں متعین کیا گیا۔ وہ اپنی نگرانی میں مسلمانوں کی دوکانات کو جلانے کا موقع دیا۔ لیکن آجتک مسلمانوں کو کوئی ایکس گریشیا نہیں دیا گیا۔ گھنٹوں کے اندر وہ بیروزگار ہو گئے ہیں۔ رامنتاپور کے اندر ایک سیاسی بی جے پی پارٹی فرقہ وارانہ فساد کرانے کی کوشش کر رہی ہے۔

ملائم سنگھ یادو جو اتر پردیش کے چیف منسٹر تھے وہ یوپی میں رتھ یاترا کو داخل ہونے سے روک دیا تھا۔ آندھرا پردیش کے اندر اگر چیف منسٹر ۳۰ اکٹوبر کو جو بابری مسجد کو ڈھانے کی کوشش کی جا رہی ہے اسکو مدنظر رکھتے ہوئے یہاں پر پولیس بندوبست کرنا چاہیئے۔ کیونکہ اس دن آندھرا پردیش کے اندر بھی حالات خراب کرنیکی کوشش کیجا رہی ہے۔ مسجد کو ڈھانے کیلئے ہتھیار جمع کیا جا رہا ہے۔ اور یہی ہتھیار مسلمانوں کے خلاف استعمال کیا جانیوالا ہے۔ میں خبردار کرتا ہوں کہ مسلمان اب خاموش

بیٹھنے والے نہیں ہیں۔ حکومت ہماری حفاظت نہیں کریگی تو مسلمان بھی ہتیار اٹھانے پر مجبور ہو جائینگے۔ نظام کالج کے میدان میں مسلمانوں کے خلاف اشتعال انگیز تقاریر کئے گئے ہم پھر بھی صبر و سکون سے برداشت کر لیتے ہیں۔

آندھرا پردیش اور حیدرآباد کے اندر جو بھی پولیس اسٹیشن ہیں وہاں پر راتوں میں انسپکٹر اور سب انسپکٹر پولیس اسٹیشن میں موجود نہیں ہوتے۔ راتوں میں خراب نوشی کا انتظام ہوتا ہے۔ میں نے اس چیز کو کمشنر پولیس کے علم میں لایا کہ اچانک معائنہ کریں اور دیکھیں کہ پولیس اسٹیشن میں کیا ہو رہا ہے۔ اے سی پی اور ڈی سی پی کو بار بار یاد دلایا لیکن آجتک بھی کوئی توجہ نہیں دیگئی۔ اولڈ سٹی اور سکندرآباد کے پولیس اسٹیشن کے کافی حالات خراب ہیں۔ آندھرا پردیش اور اولڈ سٹی میں جو بھی پولیس اسٹیشن ہیں وہاں پر ایک ہندو سب انسپکٹر ہوتا ہے تو مسلمان سب انسپکٹر کو بھی رکھنا چاہیئے۔ اولڈ سٹی میں کوئی مسلمان ڈی سی پی نہیں ہے یہاں پر کانگریس حکومت آنے کے بعد بھی ایک مسلمان کو کمشنر آف پولیس نہیں بنایا گیا۔

اسپیکر صاحب میں ایک بات آپکو یاد دلاتے چلوں کہ رامنتاپور میں مسجد کے سامنے جو ملگیاں تھیں ان ملگیوں کو جلا دیا گیا۔ وہاں پر ایک سیاسی جماعت کے جنرل سکریٹری نے تحریر میں ایک لیٹر دیا تھا کہ ۱۰ دن کے اندر جو اسٹرکچر ہے اسکو توڑ دیا جائیگا لیکن نہیں توڑا گیا۔ پولیس نے اس اسٹرکچر کو توڑ دیا تو فرقہ پرست لوگ مسلمانوں کی دوکانات کو جلا دیا جسمیں چپلوں کی دوکانات بھی تھیں۔ جو مسلمان مرے ہیں ان لوگوں کو ایکس گریشیا نہیں دیا گیا۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ان کے افراد خاندان کو ایکس گریشیا دیا جائے۔ پولیس کانسٹیبل کی بھرتی ہوئی اسمیں بھی ایک مسلمان کو نہیں لیا گیا۔ کم از کم آبادی کے حساب سے مسلمانوں کو پولیس میں لیا جائے۔ جسکی وجہ سے فسادات پر قابو پانے

میں سہولت ہوگی۔ جس پولیس اسٹیشن میں ہندو سب انسپکٹر ہوتا ہے وہاں پر ایک مسلمان سب انسپکٹر بھی ہونا چاہیئے۔ اسوقت آندھرا پردیش اور شہر حیدرآباد میں فرقہ وارانہ فسادات کرانے کیلئے ایک سیاسی جماعت کوشش کررہی ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ بالکل ہوشیار رہیں۔ شہر حیدرآباد جو گنگا جمنی تہذیب کا گہوارہ ہے اسکو برقرار رکھنے کی مجلس اتحادالمسلمین پارٹی کوشش کررہی ہے۔

7.20 డాక్టర్ ఆర్. రవీంద్రనాథరెడ్డి :- అధ్యక్షా, శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం
రా॥ అధికారంలోకి వచ్చిన తరూత ఈ ఎనిమిది నెలల కాలములో ఈ మర్డర్స్, రేప్స్, కిడ్‌నేప్స్, మిగతా విషయాలు, లైన్స్, రాబరీ, డెకాయిటీ-వీటి అన్నిటి విషయములో దీరేజ్ ఆవ్‌వర్డ్ ట్రెండ్. అది పెరుగుతూనే ఉంది. గత సంవత్సరముతో పోలిస్తే ఈ కాలములో దానికి రెండింతలు పెరుగుదల కనిపిస్తోంది. ఇది మరి ఐ.జి.పి, సి.ఐ.డి మాకు సప్లయి చేసిన ఫిగర్స్ దాని ప్రకారం వారు అన్ని ఫిగర్స్ ఇవ్వడం జరిగింది. మర్డర్ నుంచి డౌరీ డెత్ వరకు ఇవ్వడం జరిగింది. ఆగష్టు 1990 వరకు ఫిగర్స్ ఇవ్వడం జరిగింది. అయితే గత సంవత్సరముతో పోలిస్తే ఇవి రెండింతలు అధికంగా ఉన్నాయి ఏదైనా, మీరు ఇది ఎందుకు జరుగుతోంది, క్రయిమ్ రేటు పెరుగుతోంది, ఈ విధంగా రాజకీయ హత్యలు ఎక్కువ అవుతున్నాయి, మానభంగాలు పెరుగుతున్నాయి అని కాంగ్రెస్ వారిని అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడిగితే. It is spruting crime in Universal trends; it is a universal phenomenon. అని చెప్పడం జరుగుతోంది. మామూలుగా ప్రపంచ వ్యాప్తంగా క్రయిమ్ రేటు పెరుగుతోంది కనుక ఇక్కడ కూడా పెరుగుతోందని ఒక సమాధానం వారి నుంచి రెడీగా వస్తోంది. అదే విధంగా-ఆ విధంగా కాకుండా మిగితా రాష్ట్రాలతో పోల్చడం జరుగుతోంది. ఆ రాష్ట్రం కన్నా ఈ రాష్ట్రం తక్కువ ఉంది. అని ఆ రాష్ట్రముతో పోల్చడం జరుగుతుంది. ఆ విధముగా కాకుండ గత ప్రభుత్వంతో పోల్చి మా ఫిగర్స్ తక్కువగా ఉన్నాయని చెప్పడం మామూలుగా జరుగుతూ ఉంది. కనుక ఈ విధంగా ఆలోచన చేస్తే వారు ఇచ్చిన ఏ స్టేట్‌మెంట్ ఉందో ఆ స్టేట్‌మెంట్‌లో లాకప్ డెత్స్ కనపడడటం లేదు. లాకప్ డెత్స్‌ను వారు సహజ మరణాల క్రింద ధృవీకరించి మరి ఇందులో ఇన్‌క్లూడ్ చేయలేదమో కాని మాకు వచ్చిన సమాచారం ప్రకారం, పేపర్ రిపోర్ట్ ప్రకారం లాకప్ డెత్స్ ఎనిమిది రిపోర్ట్ అయ్యాయి. పేపర్స్‌లో వచ్చాయి. గవర్నమెంట్ దృష్టికి వచ్చాయి. దీని మీద ఏజిటేషన్స్ జరిగాయి. కాని వీటిని యిందులో ఫిగర్ చేయడం మాత్రము జరగలేదు. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక పద్ధతి ప్రకారంగా ఎటాక్స్ జరగడం జరుగుతోంది. ముందు బలహీనవర్గాల మీద, స్త్రీల మీద దాడులు జరుగుతున్నాయి. అదే విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత-ఏడు సంవత్సరాల నుంచి వారు పదవి లేకుండా ఉన్నందుకు ఈ పాలిటికల్ వెండట్టా-రాజకీయ కక్షలతో నాయకుల మీద తరువాత కార్యకర్తల మీద దాడులు చేయడం మొదలు పెట్టారు. మూడవది. నక్సలైట్ మెనాన్. ఇది తీవ్రస్థాయిలో ఉంది. మిగతా

సభ్యులందరు చెప్పడం జరిగింది. వాటి అన్నిటి జోలికి పోకుండా ఒక్క మూడు ఎగ్జామ్‌ప్పుల్స్ ఇస్తాను. మా కార్యకర్తల మీద ఏ విధంగా దాడి జరిగింది అనేది మీకు వివరిస్తాను. మున్సిపల్ కార్పొరేషన్‌లో బి.జె.పి ఫ్లోర్ లీడర్ ఎవరయితే ముత్యాలు ఉన్నారో వారిని చంపడానికి ప్రయత్నం జరిగింది. వారి మీద కత్తులతో దాడి చేశారు. అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పింది కాని వారి చేయి తొలగించడం జరిగింది. అదే విధంగా కావలిలో ఈ మధ్య ఒక స్కూలు హెడ్ మాస్టర్ మీద బాంబులతో దాడి చేయడం జరిగింది. స్కూలు ఆవరణలోనే ఆతని మీద బాంబులు వేసి చంపడం జరిగింది. వారి పేరు కుమారస్వామి. అదే విధంగా మొన్న ఇక్కడ విజయదశమి రోజు పోలీసులు దాడి చేశారు. పోలీసులు లాటీలతో సుభాష్‌చంధర్, సైదాబాద్ కార్పొరేటర్ ఆ పూజా కార్యక్రమంలో ఉంటే వారి మీద విచక్షణా రహితంగా దాడి చేసి వారిని దెబ్బలు కొట్టడం జరిగింది. వారు హాస్పటలైజ్ అయి ఉన్నారు. అదే విధంగా అమనగల్లులో గోవినాయక్ అనే ట్రయిబల్, మా బి.జె.పి. కన్వినర్, అతను లారీ డ్రైవర్, అతను లారీని అపలేదని పోలీసులు నిర్దాక్షణ్యంగా బట్టలు విడిపించి రోడ్డు మీద నడిపిస్తూ మిట్ట మధ్యాహ్నం కొడుతూ తీసుకువెళ్ళారు. ఈ విధమైన దాడులు పోలీసుల నుంచి, తరువాత అధికార పార్టీ కార్యకర్తల నుంచి దాడులు జరుగుతూనే ఉన్నాయి. మరి అదే విధంగా అట్రాసిటీస్ ఆన్ వుమెన్ జరుగుతూనే ఉన్నాయి. ఉదాహరణకు కోవండరామపురం, నెల్లూరు జిల్లా బడాయిగడ్డలో రేప్, అర్సన్, లూటింగ్-ఇవన్నీ జరిగాయి కరీంనగర్ జిల్లా యెల్లారెడ్డిపేటలో, బతకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట, అచ్చంపేట, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ విధంగా దాడులు బలహీనవర్గాల మీద, స్త్రీల మీద జరిగాయి అయితే వీటిని అన్నిటిని ఆలోచన చేస్తే మరి పోలీసు వ్యవస్థను ఒక పటిష్టవంతముగా తయారు చేయాలి. దీనిని స్ట్రీమ్‌లైన్ చేయాలని డి.జి.పి గారు చెప్పడము జరిగింది. ఇంతవరకు 60 వేలు పోలీసులు మాత్రమే ఈ రాష్ట్రముతో ఉన్నారు. ఏడు కోట్ల జనాభాకు 60 వేల మంది పోలీసులు సరిపోరు కనుక పోలీసు రిక్రూట్‌మెంటు జరగాలని డి.జి.పి.గారు చెప్పడము అయింది. 8 వేల మంది పోలీసులు రిక్రూట్‌మెంట్ జరిగింది. కాని ఈ పోలీసులు ఎవరైతే రిక్రూట్ చేయబడ్డారో వారు కూడా సరిపోరు. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితిలో లేరు. అదే విధంగా ఇప్పుడు పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి అంటే గ్రామాలను ఎక్స్‌ట్రీమిస్ట్స్ రూల్ చేస్తున్నారు. పట్టణాలను-పెద్ద చిన్న పట్టణాలను గుండాలు రాజ్యమేలుతున్నారు. మరి రాయలసీమ, బోర్డర్ రాయలసీమ జిల్లాలలో, తెలంగాణా జిల్లాలో అక్కడ వర్గ పోరాటములు జరుగుతున్నాయి. ఈ విధంగా మూడు రకాలుగా ఈ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ జరుగుతూ ఉంది. మరి ఇటువంటి పరిస్థితులలో పోలీసు వ్యవస్థ పటిష్టం కావలసిన అవసరం ఉంది. కొన్ని బోగస్ ఫైనాన్స్ సంస్థలుఈ మధ్యలో రాబడం జరిగింది.

7-30 రా॥ ఎన్నో బోగస్ ఫైనాన్స్ సంస్థలు ఈ రాష్ట్ర రాజధానిలో కుక్కగొడుగుల్లా చావడం జరిగింది. వారు పోలీస్‌వారితో కుమ్మక్కయి కొన్ని లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు.

ఈ మధ్య మాల్కాజిగరిలో జరిగిన సంఘటన అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఇక్కడ కొన్ని కోట్ల రూపాయలు ప్రజలనుంచి వసూలుచేశారు. ఎంతో మంది బాధపడుతున్న విషయం మీకు తెలుసు. ఇకపోతే గత ఏడు సంవత్సరాలుగా లేని మతఃకలహాలు పున:ప్రారంభమైనాయి. కాంగ్రెస్ పాలన మొదలవుతూనే ఇది మొదలైంది. ఈ మత కలహాలకు బి.జె.సి. గాని, ఆర్.ఎస్.ఎస్. గాని బాధ్యులు కావు. ఈనాడు అదిలాబాద్‌లో జరిగిన ఘటనలో బి.జె.పి. గాని,

ఆర్. ఎస్.ఎస్ గానిలేవు. అక్కడ స్పాంటేనియస్‌గా ఎం.ఐ.ఎం. కార్యకర్తలు ప్రావోకేట్ చేయడంవల్ల అందుకు స్పందనంగా అక్కడ ఏదైనా జరిగివుండవచ్చు కాని అక్కడ ఎలాంటి పరిస్థితిలోనూ బి.జె.పి. పార్టీ ఇన్‌వాల్వ్ కాలేదని మనవిచేస్తున్నాను. అదేవిధంగా సుభాష్‌చందర్ అనే కార్పొరేటర్‌పై, తదితరులపై ఎం.ఐ.ఎం. కార్యకర్తలు, పోలీసులు దాడిచేయడం జరిగితే వారిని హస్పిటలైజ్ చేయడం జరిగింది. ఈ విధంగా ఒక్క బి.జె.పి. పాత్ర అని వుండదు. ఎక్కడైతే ఎం.ఐ.ఎం. పాత్ర వుందో అక్కడ నోషనల్‌గా హిందూవులనుంచి స్పాంటేనియస్ రెస్పాన్స్‌వస్తుంది. కాబట్టి దీనిలో బె.జె.పి. పార్టీకి సంబంధంలేదని మనవిచేస్తున్నాను.

ఇక నక్సలైట్స్ మినేస్ విషయానికివస్తే చెన్నారెడ్డిగారు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనుకుంటే అది పొరపాటే. వారు తెలంగాణా తప్ప మిగతా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని చెప్పవచ్చు. ఎందుకంటే నక్సలైట్లు తెలంగాణాలో పరిపాలనచేస్తున్నారు. వీరికి ఎలాంటి అవకాశం ఇవ్వడంలేదు. అంతా వారిమాటే చెలామణి అవుతోంది. నక్సలైట్లను కిడ్ లౌ తో ట్రీట్‌చేయాలని ఒక కొత్త ఎక్స్‌పర్మెంట్ చేశారు. ఆ ఎక్స్‌పర్మెంట్ ప్రకారం నక్సలైట్లకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది, అండర్‌ట్రయల్స్‌ను విడుదల చేయడం జరిగింది, డిస్టర్స్‌డ్ ఏరియా ఆక్ట తొలగించడం జరిగింది. రాడికల్ ఆర్గనైజేషన్స్ సమావేశాలు జరుపుకొనేందుకు అవకాశం కల్పించారు. దాని ఫలితంగా వారు ఆర్గనైజేషన్‌ను విస్తరించుకోవడం, ధనం సంపాదించుకొని బలాన్ని పుంజుకోవడం జరిగింది. Now the extremists are better armed than the Police.

1967 లో ఈ ఉద్యమం ప్రారంభమైనప్పుడు వారి దగ్గర ఆయుధ సంపత్తి లేదు, ధన సంపత్తి లేదు. కాని ఈనాడు వారి వద్ద పోలీసువారి వద్ద వుండే ఆయుధాలకన్నా అధునాతన ఆయుధాలు వున్నాయి. భవిష్యత్తులో వచ్చే ఏ ఉద్యమం సందర్భంలోనైనా, ఏ సమయంలోనైనా ఈ రాష్ట్రాన్ని చేజిక్కించుకొనే అవకాశాలు వారికి వున్నాయి. ముఖ్యమంత్రిగారు అన్నట్టుగానే నేటి సామాజిక, ఆర్థిక కారణాలవల్ల ఈ నక్సలైట్స్ ఉద్యమం ప్రారంభమైంది, కాబట్టి దానిని ఏ పద్ధతిలో టాకిల్ చేయాలో ఆలోచించాలి. అందుకుగాను ఏ ప్రాంతాలైతే అభివృద్ధి చెందలేదు ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రిమోట్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పేరిట ఒక కొత్త కార్యక్రమాన్ని అమలుచేస్తామన్నారు, అందుకు మేము సంతోషించాం. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తే నక్సలైట్లు మా దరికి చేరరని అనుకొన్నాం. మంత్రులు వచ్చారు. ఉపన్యాసాలు ఇచ్చారు. మీకు ఎన్ని లక్షలు కావాలంటే అన్ని లక్షలు ఇస్తాము, స్కీమ్ ఈజ్ ది లిమిట్ అన్నారు. అందువల్ల మేము కోటి రూపాయల వరకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది. నా నియోజక వర్గంలోని రెండు మండలాలకు సంబంధించి ప్రపోజల్స్ పంపితే ఇప్పటివరకూ జరిగిందేమిటంటే ఇంకా ప్రపోజల్స్ అడుగుతూనే వున్నారు. మొదట 60 లక్షలకు ప్రపోజల్స్ పంపించాము. అయితే అది కుదించి మండలానికి రెండు లక్షల రూపాయలమేరకు ప్రపోజల్స్ పంపమన్నారు. అయితే అదికూడా పోయి ఇప్పుడు మొత్తం నియోజకవర్గంలో రెండు లక్షల రూపాయల ప్రపోజల్స్ పంపమన్నారు. ఇప్పటివరకు ఇలా ప్రపోజల్స్ అడుగుతున్నే వున్నారు తప్ప ఒక్క డెవలప్‌మెంట్ యాక్టివీటి తీసుకోలేదు. నక్సలైట్ల బెడదను నివారించాలన్న ఉద్దేశంతో, వెనుకబడిన గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో 65 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది.

హార్ట్‌కోర్ నక్సలైట్ ప్రాంతాలైన మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ అదిలాబాద్ మొదలైన జిల్లాలలోని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఎలాంటి నిధులను కేటాయిస్తారో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం తిరిగి తిరిగి మళ్ళీ పాత విధానానికే పోయింది. మొదట కేరెట్ చూపించింది, తరువాత స్టిక్ చూపిస్తోంది. మొదట ఆ ప్రాంతాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. అయితే తరువాత తెలుగుదేశం ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొందో ఆ నిర్ణయానికే మేము వచ్చామని చెప్పడం జరుగుతోంది. మళ్ళీ పాత పద్ధతులనే ఆపలంభించడం జరుగుతోంది. ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయానికి వచ్చి నక్సలైట్ల బెదరను నిరోధించకపోతే భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రం నక్సలైట్ల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. ప్రజాస్వామ్యమనేది కనపడకుండాపోతుందని మీకు హెచ్చరికచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఈ రాష్ట్ర పరిపాలనలో రెండే రెండు అంశాలు చాలా ముఖ్యమైనవి. అవేమిటంటే ఒకటి లా అండ్ ఆర్డర్, రెండవది డెవలప్‌మెంట్. ఈ రెండూ సమానంగా ప్రయాణమైతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, ప్రజలకు సౌఖ్యం కలుగుతుందన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఈ రోజు మనం శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నాం. నాకంటే ముందు మాట్లాడిన మిత్రులు చాలామంది రాష్ట్రంలో ఏమి జరిగిందో సంఘటనలతో సహా చెప్పారు. రాష్ట్రంలో ఏమి జరగనున్నదో, రాష్ట్రంలో ఏవిధంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తున్నదో వారు చెప్పడం జరిగింది. నేను తిరిగి వాటి గురించి చెప్పదలచుకోలేదు. అయితే శాంతిభద్రతల విషయంలో ఇనిస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సి.ఐ.డి. హైదరాబాదు అందించిన ఫిగర్స్‌ను వెంకటేశ్వరరావుగారు చదివారు. వాటిని మళ్ళీ నేను చదవదలచుకోలేదు. కాని ఒక అంశం మాత్రం చెప్పదలచుకొన్నాను. అదేమిటంటే గత పది సంవత్సరానుంచి అంటే 1980 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు, ఆ తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఫిగర్స్ పాల్చిచూస్తే ప్రతి సంవత్సరం దుస్సంఘటన సంఖ్య పెరుగుతూపోతోందే తప్ప తగ్గుముఖం పట్టడంలేదని మనవిచేస్తున్నాను.

7.40 రా॥ దీనిని బట్టి తెలుసుకోవబడింది, కనుగొనబడింది- శాంతి భద్రతలు సక్రమంగా కాపాడాలి సక్రమంగా ఉండాలి అనుకుంటే, కేవలం ఒక్క ప్రభుత్వం మాత్రమే అనుకుంటే, శాంతి భద్రతలు కాపాడబడతాయి అనే భావన నాకు లేదు. ప్రజలు కూడా తప్పకుండా శాంతికాముకులు అయి ఉంటేనే, ప్రజలు తెలుసుకుంటేనే, ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తేనే రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడగలుగుతాము. అంతేగానీ ఏ ఒక్కరో అనుకుంటే కాపడగలమని అనుకుంటే పొరపాటు. ఈ సమస్య ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు. భారతదేశంలో ఉండే అన్ని రాష్ట్రాలలో, ఏ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రమయినా కానీ. ఈ సమస్య జఠిలింగా, తీవ్రంగా ఉంది. కేంద్రపాలిత రాష్ట్రాలు, కాశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాలలోనే కాకుండా, ఇంకా దూరం పరిశీలించి, ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుంటే దినదినానికి డిటరియరేట్‌గా ఉంది కాని ఎక్కడా కూడా అభివృద్ధి చెందడం లేదు. శాంతి భద్రతలను కాపాడే ప్రయత్నంలో సఫలీకృతం అవుతున్నామని నాకు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఈ రోజు మన రాష్ట్రంలో ఉండే కాంగ్రెస్ పార్టీ సరిగ్గా చేస్తుందనే అభిప్రాయం నాకు లేదు. మనం

చేయవలసింది చాలా ఉంది. చేయవలసింది చెయ్యలేకపోతున్నాము గమనించవలసిందిచాలా ఉంది. గమనించలేకపోతున్నాము. చక్కదిద్దుకోవలసింది చాలా ఉంది. చక్కదిద్దుకోవలసిన అవరసరం ఉంది. మన రాష్ట్రంలో ఉండే పోలీసు వ్యవస్థలో, పరిపాలనా విధానంలో మార్పు తేవలసిన అవసరముంది. ఇది ఎంత వరకూ మనం తీసుకురామో, అంతవరకూ శాంతి భద్రతలను కాపాడేందుకు అవకాశం ఉండదు. ఇంకా దినదినానికి చెడిపోతుంది. ముఖ్యంగా పోలీసు వ్యవస్థను చూస్తే, స్వాతంత్ర్యం సంపాదించిన ఈ 47 సంవత్సరాల తరువాత కూడా, ఈ నాటి వరకూ, ఆ రోజు పోలీసు ఎట్లా ఉన్నారో అట్లాగే ఉన్నారు. అవే నిక్కరూ, అదే పర్సూ, తుపాకీ లొట్ట అట్లాగే ఉంది. ప్రపంచం ఎంతో మారినా, వారిలో మాత్రం ఎటువంటి మార్పు ఈ రోజు వరకూ కనిపించడం లేదు. నాకు తెలుసు. నా చిన్నతనంలో, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ఊరికి వస్తున్నాడంటే" ఈ రోజు సబ్ ఇన్స్‌పెక్టరు వస్తున్నాడు, ఏ తప్ప పట్టుకుంటారో, ఎక్కడ పారపాటు చేస్తామో" అనే వాతావరణం గ్రామాలలో ఉండేది.

శ్రీ పి.హెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, ఒక్క విషయం. వారు చెప్పేది ఎవరియినా వింటున్నారా? బాపిరాజుగారు, మిగతా వారూ ఎదో సబ్‌కమిటీ మీటింగ్ పెడితే ఎట్లా? లా అండ్ ఆర్డర్ సీరియస్ ఇష్యూ.....

చైర్మన్:- ప్లీజ్ మెయిన్‌టెయిన్ డిసిప్లిన్.

శ్రీ. సి. నర్సరెడ్డి:- సీరియస్‌నెస్ లేకపోతే కష్టం అధ్యక్షా. అయితే ముఖ్యమంత్రిగారు వింటున్నారు. సంతోషం కానీ శాంతి భద్రతలు కాపాడాలి అంటే అందరూ కలిసి పనిచేయాలి. అందరూ శ్రద్ధ వహించాలి. దానికి కనుక కాంగ్రెస్ వారు సహకరించకపోతే, అధికారంలో ఉండే రోజులు దగ్గరకు వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలి. ఇది చాలా ముఖ్యమైన విషయము, అనుకున్నప్పుడు ఈ విషయాన్ని గురించి చర్చించుకుంటున్నప్పుడు, మనమందరం దీని పైన చాలా దీర్ఘంగా ఆలోచించి, నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. పోలీసు వ్యవస్థ గురించి మనవి చేశాను. 47 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడ పోలీసు వారు ఈ నాటికీ గతంలో మాదిరగానే ఉన్నారు తప్ప మార్పు పెద్దగా లేదు. ఆ రోజున గల జనాభాకీ, ఈ రోజున గల జనాభాకీ, ఆ నాటి సంఖ్యకీ, ఈ నాటి సంఖ్యకీ పోల్చి చూస్తే, అవసరమయినంతగా ఈ రోజున సిబ్బంది లేరు. పోలీసు స్టేషన్స్‌ని పెంచాము. మండలానికి ఒక పోలీసు స్టేషన్ పెట్టాము. అంటే దాదాపు 20, 30 గ్రామాలకు ఒకటి చొప్పున పెట్టాము. అయితే ఆ పోలీసు స్టేషన్స్‌లో ఎవరున్నారు? కేవలం అయిదారుగురు కానిస్టేబుల్స్ మాత్రమే ఉన్నారు. ఒక్క ఎస్.ఐ. ఉన్నారు. అది కూడా ఎట్లా? ఉన్న వారికి వ్రాయడానికి రాదు. వస్తే. మర్యాద ఇచ్చి కూర్చోబెట్టడం రాదు. ఒక అర్జీ ఇస్తే తీసుకోడానికి రాదు. దానిని రిజిస్టర్ చేసుకోవడం రాదు. రిజిస్టర్ చేసుకున్నా, తరువాత ఎంక్వయిరీ చేయడానికి రాదు. అవసరమయితే క్లోజ్ చెయ్యడానికి రాదు. చార్జిషీటు చేయడానికి కూడా రాదు. అటువంటి సిబ్బంది పోలీసు స్టేషనులో ఉన్నారు. ఇది చాలా విచారకరంగా ఉంది. ఇంత కాలం తరువాత కూడా మనం మన వ్యవస్థలో మార్పు తెచ్చే ఆలోచన కలగకపోతే ఉపయోగమేమిటి? వారికి ఇచ్చే ట్రెయినింగ్, వారికిచ్చే ఆయుధాల విషయంలో మార్పు తేవలసిన అవసరం ఎంతో ఉంది. ఈ రోజున నేరస్థులు చాలా చాకచక్యంతో నేరాలు చేస్తున్నారు. ఎక్కడా పట్టుపడకుండా, పోలీసులకు దొరకకుండా చేస్తున్నారు.

ఎట్లా చేయాలి. పట్టుబడకుండా అనే ఆలోచనలో ముందుకు పోవడం జరిగింది. కానీ వారిని పట్టుకోడానికి ఏ విధానాలను ఉపయోగించాలి, వేటి ఆధారంగా ఎస్టాబ్లిష్ చేయాలి. ఏ విధంగా పట్టుకోవడం నేర్చుకోవాలి, ఏ శిక్షణకు అలవాటు పడాలి అనే దానిలో చాలా వెనుకబడి వున్నాము. నేరస్థులు మాత్రం ముందుకు పోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాల్సిన అవసరం చాలా ఉందని మనవిచేస్తున్నాను. వెంకటస్వామి, ఎం.పి గారి మనుమడిని హైదరాబాదులో ఎత్తుకుపోతే ఈ నాటికీ కూడా క్లూస్ కూడా కనీసం దొరకలేదు. ఎవరు ఎత్తుకుపోయారు. ఎక్కడకు ఎత్తుకుపోయారు. ఎందుకు ఎత్తుకుపోయారు. అనేది ఈ రోజు వరకూ తెలసుకోలేకపోయాము. దానిని బట్టి మన ఎఫిషియెన్సీ ఎంత వరకూ ఉందో, ప్రభుత్వానికి ఎంత వరకూ ఇంట్రెస్ట్ ఉందో ఈ విషయాలలో అనేది కనుక్కోవచ్చు. అట్లాగే ఈ రోజుల్లో బస్సులు తగలబెడుతున్నారు. ప్రభుత్వం ప్రాపర్టీ అవి. మనం ఉపయోగించుకునే ప్రాపర్టీ. మనకే లాభదాయకమైనది. వాటిని కాల్చివేస్తుంటే, కనీసం కాల్చకుండా చెయ్యడానికి కూడా లేదు. వాటిని కాపాడుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. అంటే ఎంత అధ్వాన్న స్థితిలో ప్రభుత్వం ఉందో? ఇది సిగ్గుచేటు కాదా? బస్సులలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులను ఎక్కడ పడితే అక్కడ బస్సులు అపేసి దోచుకునే సందర్భాలు చాలా ఉన్నాయి. మామూలు రోడ్ల మీద కాని, బస్సులలో కానీ, ట్రెయిన్స్‌లో కానీ రక్షించుకోలేని స్థితిలో, ప్రభుత్వం ప్రాపర్టీని రక్షించుకునే స్థితిలో లేకపోతే, ఒక సాధరణ వ్యక్తిని ఏ విధంగా రక్షించగలమనే ఆవేదన నాలో ఉంది. ఒక సంఘటన మీ దృష్టికి తీసుకువస్తాను. బహుశా మీకు తెలిసే ఉంటుంది. ఆర్.డి.ఎస్ కెనాల్ ఉంది. తుంగభద్ర హెడ్‌వర్క్స్ అనికట్ కట్టి, దాని నీరు దిగువ ప్రాంతమైన మహబూబ్‌నగర్‌కు మళ్ళించాలని ఉంది. హెడ్‌వర్క్స్ ఉన్నాయి. వాటిని 500 నుండి 1000 వరకూ జనం వచ్చి, ఎంతో కష్టపడి నిర్మించిన గవర్నమెంటు ఆనకట్ట. వేలమంది లాభపడేది. నీరు మళ్లించే ఆనకట్టను తెంచితే, ఈ నాటి వరకూ చర్య తీసుకోలేదే? ఆగస్టు 2 వ తేదిన జరిగితే ఈ నాటి వరకూ ఎన్ని సార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా, సక్రమంగా నిర్మించే ఏర్పాట్లు జరగలేదే? వెయ్యి మందిపైన ఎటువంటి కేసు కూడా పెట్టలేదే? ఈ రకంగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటే ఎట్లా? ఎంతసేపూ ప్రభుత్వం ఒక్కటే, ముఖ్యమంత్రిగారు ఒక్కరే ఇదంతా కాపాడాలి అంటేకాదు. మనమొక్కరమే ఇదంతా కాపాడాలి అంటే కాదు. లా అండ్ ఆర్డర్ క్రింద అప్పుడప్పుడూ సమీక్ష అనేది ఉండాలి. సమీక్ష జరగాలి అంటే ముఖ్యమంత్రిగారు, వారి కేబినెట్ సబ్ కమిటీతోనే జరగదు. అవసరమయితే అపోజిషన్ నాయకులను కూడా కొందరిని సభ్యులుగా ఏర్పాటుచేసి, రెండు, మూడు నెలలకు ఒకసారి లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏమిటి? తీసుకోవలసిన జాగ్రత్తలేమిటి, ఏం చేస్తున్నాము, ఏ విధంగా దీనిని అపగలము, ఎట్లా శాంతి భద్రతలను కాపాడగలము అనే విషయాలను చర్చించి నిర్ణయాలు తీసుకోడానికి ఒక కమిటి వేస్తే చాలా వరకూ బాగుంటుంది. అందులో తప్పు లేదు. సలహాలు మాత్రం ఇవ్వడం జరుగుతుంది. ఇదొక మంచి సాంప్రదాయం. ఎంతో అనుభవం గల ముఖ్యమంత్రిగారు దీనిని పాటించి, అమలు చేసే ప్రయత్నం చేయ్యాలని కోరుతున్నాను. ఈ నాడు చాలా మంది పోలీసులను కలిస్తే, ప్రమోషన్స్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయని, ఎంతోమంది జూనియర్ ప్రమోట్ అయి సీనియర్స్ అవుతున్నారనీ, డి.ఎస్.పి.గా ఉన్నవారి క్రింద ఉండే ఏ.ఐ. లేదా ఎస్.ఐ.గా ఉన్న వారికి కూడా దీనివల్ల సలాము పెట్టే సందర్భాలున్నాయని, వారు మొరపెట్టుకుంటున్నారు.

వారికెన్నో మెడల్స్ ఉన్నాయి. రివార్డ్స్ వచ్చాయి. అయినా కూడా ప్రమోషన్ రాకుండా క్రిందనే ఉంటున్నారు. ఇష్టం వచ్చిన వారికి ప్రమోషన్ ఇచ్చి కూర్చోబెడుతున్నారు. ఈ నిరుత్సాహం కూడా వారిలో ఉంది. ఇటువంటివి చలా ఉన్నాయి. ఆ రకంగా వారికి నిరుత్సాహం కలుగకుండా, వారికి న్యాయం చేసి, కర్తవ్య బద్ధులుగా చేసి, వారిలో డిసిపీన్ వచ్చేలాగా ప్రయత్నం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. అటువంటి పొరపాట్లు, తప్పులు జరగకుండా చేసినప్పుడే. పోలీస్ కూడా స్పందించి, వారి కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించడానికి ముందుకి వస్తారు. అట్లా లేకుండా, వారికి ఎటువంటి మర్యాద లేకుడా, సంఘంలో వారిని ఎవరూ లెక్కచెయ్యకుండా, వారిని ఎవరూ పట్టించుకోని రోజులు వచ్చాయి. దాని వల్ల కూడా లా అండ్ ఆర్డర్ దెబ్బతింటున్నదని నేను భావిస్తున్నాను. పోలీసులకు తగిన గౌరవం, మర్యాద వచ్చేలా, సక్రమంగా, సరైన విధంగా వారు డ్యూటీలను డిస్‌చార్జీ చేసే అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ బాధ్యత మనందరం కలిసి, స్వీకరించి, ఆ పనది రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉంచగలమని, లేకపోతే చాలా ఇబ్బందులు వస్తాయని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను. దేశంలో ఎక్కడకు వెళ్ళినా కూడా లా అండ్ ఆర్డర్ లేదు, పనిచేస్తేనే, రాష్ట్రంలో కూడా లేదు అని ఒకవేళ అంటే, అది డాక్టర్ చెన్నారెడ్డిగారి వంటి అనుభవం గల వ్యక్తికి మంచిదికాదు. వారికి 50 ఏళ్ల అనుభవం ఉంది. అది వారికి హుందాతనంగా ఉండదు. ఎట్లా సరిచేయాలి అనే ఆలోచనకు పూనుకోవాలి. సక్రమంగా తీరిద్దిది, శాంతి భద్రతలను కాపాడే ప్రయత్నం చెయ్యాలి. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు, ధన్యవాదములతో సెలవు తీసుకుంటున్నాను.

7.50 రా॥ **శ్రీ జె. కోదండరామిరెడ్డి** :- అధ్యక్షా, శాంతి భద్రతల సమస్య మీద పెద్దలు, గౌరవ సభ్యులు వివరంగా చర్చించారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది కొరత గురించి అందరూ ప్రస్తావించారు. గత ఆరేడు సంవత్సరాలుగా తగిన శ్రద్ధ తీసుకోక, ఉన్న ఖాళీలను భర్తీ చేయక, ఈనాటి అవసరాలకు తగిన సిబ్బంది పెంచకపోవడం వల్ల ఈ సమస్య వచ్చింది. ఇప్పుడైనా తప్పకుండా తగిన శ్రద్ధ తీసుకుని చేయాలి. తెలంగాణాలో అవసరమైతే, కొస్తా నుంచి కానిస్టేబుల్స్‌ను పిలిచే పరిస్థితి రాకుండా. ఎక్కడికక్కడ సరిపోయేట్లుగా, ఒక్కొక్క జోన్‌లో ఒక్కొక్క డివిజన్‌లో ఎక్కువ మందిని రిక్రూట్ చేసుకొని, అన్ని స్థాయిలలో కూడా ఖాళీలను భర్తీ చేయ్యాలి. ఆర్.టి.సి. బస్సులు నైట్ సర్వీసెస్ పాసెంజర్స్ లేక, ఖాళీగా పోయే పరిస్థితి వచ్చింది. దీనిని ఎట్లా కంట్రోల్ చెయ్యాలి? దారిదోపిడీలు ఇంకా ఎన్నో రకాల సమస్యలను గురించి ప్రస్తావించారు. వాటన్నిటి మిదా కూడా తీవ్రంగా ఆలోచించవలసిన సమయం ఆసన్నమయింది. పోలీసు శాఖను పటిష్టంగా తయారు చేయాలి. పోలీసు శాఖ అధికారులను, జిల్లా అధికారులను, ఉన్నతాధికారులను ఒక నెలకో, రెండు నెలలకో సమావేశపరిచి, వారి యొక్క సాధక బాధకాలేమిటి, ఎందుకు విఫలం అవుతున్నారు, వారికి కావలసిన సౌకర్యాలేమిటి అనేది ఆలోచించి, సౌకర్యాలు కల్పించాలి. అవరసరైన వాహనాలు ఇవ్వాలి. వాహనాలు సరిగ్గా సప్లయి చేయలేని పరిస్థితిలో ఉన్నాము అని వింటున్నాము. కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ, సిబ్బంది సంఖ్య పెంచి. వారు వారి డ్యూటినీ సమర్థంగా నిర్వహించేలా ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించాలి. ముఖ్యంగా రాజకీయ నాయకుల సహకారం కూడా కావాలి. పోలీసువారు వారి డ్యూటీ వారు చేయాలి అంటే ఎన్నో ఆటంకాలు, జోక్యాలు

ఉంటాయి. ఉన్నతాధికారులను జిల్లాలకు పంపండి. అన్ని స్థాయిలలో, ఎస్. సి. నుంచి ఎస్.ఐ . వరకూ కూడా ఉన్నంతలో ఉత్తమమైన వారిని ఎంపిక చేసి పంపవలసిన అవసరం ఉంది. రాజకీయ జోక్యం లేకుండా, పరిస్థితిని అదుపులో పెట్టడానికి, సరైన న్యాయం ప్రజలకు జరగడానికి మనందరం కూడా సహకరించాలి. ఈ మధ్యన మా జిల్లాలోని కనిగిరి మండలం హెడ్ క్వార్టర్స్ లో స్నూవర్ట్‌పురం ప్రాంతం నుంచి 8 మంది దొంగలు రావడం, అక్కడ దొంగతనం చేసే ప్రయత్నంలో విఫలం అయి పారిపోయే సమయంలో, పాలంలో ఒక వ్యక్తికి కరెంటు షాకు తగిలి చనిపోవడం జరిగిన సందర్భంగా, తెల్లారి మళ్లీ కార్లు వేసుకుని వచ్చి, పోలీసుస్టేషనులో "రాత్రి మా వాళ్లు దొంగతనానికి ఇక్కడకు వచ్చారు, వారిలో ఒక మనిషి కనిపించడం లేదు. వెతికి పెడతారా లేదా?"అని పోలీసులనే వారు నిర్భంధించారు. పోలీసు స్టేషను మీద ఇంచుమించు దౌర్జన్యం చేసినంత పని చేశారు. " చూసి, ఎక్కడున్నాడో తెలియ చేస్తాము" అని సర్ది చెప్పి వెనక్కి పంపే పరిస్థితి వచ్చింది. ఇటువంటి పరిస్థితి ఈనాడు పోలీసు స్టేషన్లలో ఉంటే, వారికి మనం ఎంత విలువ ఇస్తున్నామో, వారికి సమాజంలో ఎంత గౌరవం ఉందో ఆలోచించాలి. ఒకరి మీద ఒకరం చెప్పుకోవడం కాదు. ఈ సమస్యను ఎట్లా పరిష్కారం చేయాలనేది పెద్దలు సూచనలు చేశారు. డిపార్ట్‌మెంటు అధికారులతో ఒక సుదీర్ఘ సమావేశం ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలను తీసుకుని చేయాలి. పోలీసులలో సమర్థత కలిగిన అధికారులు చాలా మంది ఉన్నారు. వారిని ఏదో సిటీకి దగ్గరగా ఏ కార్పొరేషన్ కో వేయడం కాదు. వారి సేవలను శాంతి భద్రతల సమస్యకు వినియోగించుకోవాలి. మంచి అధికారులను ఎంకరేజ్ చేసి, ప్రభుత్వం వారి సేవలను చక్కగా వినియోగించుకోవాలని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలతో, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ :- రెండు నిముషాలు మాట్లాడండి. సి.ఎం. గారు రిప్లయ్ కావాలి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- నక్సలైట్స్ విషయం గురించి చాలా మంది చాలా అభిప్రాయాలు చెప్పారు. ముఖ్యమంత్రిగారికి కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. అసలు ఈ నక్సలైట్స్ సమస్యమీద మాట్లాడడానికి నా వంటి వారికి రెండు నిముషాలు టైం ఇవ్వడమంటే పనిష్‌మెంట్ తప్ప మరొకటి కాదు. నేను వివరాలకు పోను. పాయింట్స్ మాత్రమే చెబుతాను. ప్రభుత్వానికి ఉపయోగపడే విషయాలు చెబుతాను. గత చరిత్రలోకి వెళ్లను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు వచ్చిన తరువాత, ఆయన డిసెంబరులో నక్సలైట్స్ విషయాల గురించి చాలా సీరియస్‌గా ఆలోచించి కాబినెట్ సబ్ కమిటీని, చాలా అనుభవం గల వారితో వేశారు. వేస్తూ పత్రికలకు ఆయన ప్రకటన ఇచ్చారు. అసెంబ్లీలో కూడా చెప్పారు. 10, 15 రోజులలో ఈ కమిటీ నిర్ణయాలు వెల్లడించబడతాయని చెప్పారు. ఆ తరువాత నక్సలైట్స్‌కి సంబంధించి ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలను పరిష్కారం చేయ్యడం తప్ప, శాంతి భద్రతల సమస్యను శాంతి భద్రతల సమస్యగానే పరిష్కారం చెయ్యలేము. అనీ, లాఠీలతో, తూటాలతో, నల్లచట్టాలతో, జైళ్లతో పరిష్కారం చెయ్యలేము అనీ, 'నేను క్రొత్త చెన్నారెడ్డిని, పాత చెన్నారెడ్డిని కాను' అంటూ ఆ సబ్ కమిటీని వేశారు. 10. 15 రోజులలో ప్రకటిస్తామని, 10 నెలలు అయినా ఆ కమిటీ నిర్ణయాలు ఈనాటికీ వెలుగు చూడలేదు.

ఎందుకు బయటకు వచ్చాయో కానీ ఆంధ్రజ్యోతి పత్రికలో వరుసగా మూడు రోజులు కేబినెట్ సబ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలు, బయటకు వెలుగు చూడని నిర్ణయాలు, ప్రకటించాడు. ఇది వాస్తవంగా కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రధానంగా కేబినెట్‌లో వచ్చిన అభిప్రాయ బేధాల వల్ల వచ్చిందా? ఈ నాటికి వాటిని శాసన సభలో పెట్టలేదు. ప్రజలకు ఇవ్వలేదు. కానీ పత్రికలలో వచ్చాయి. చెన్నారెడ్డిగారు చెప్పిన ఎన్ని మాటలు వాస్తవంగా నిజరూపానికి వచ్చాయి? ఈ రోజున శాంతి భద్రతలు ఆ నాడు చెన్నారెడ్డిగారు ఏమి ఆశించారో, ఏమి అభిప్రాయపడ్డారో, అందరికీ ఒక రకమైన సంతృప్తిని ఏ విధంగా కలిగించారో, వాటిలో కనీసం ఒక శాతం అయినా అమలు జరిగిందా అని నేను ప్రత్యేకంగా చెన్నారెడ్డి గారిని డైరెక్టుగా అడుగుతున్నాను.

8.00 అంతే కాదు అధ్యక్షా, నక్సలెట్లకు వారు చెప్పారు. మీరు చట్టబద్ధమైన విషయాలు రా॥ సాగించేటపుడు ప్రభుత్వం మీ జోలికి రాదు. చట్టవ్యతిరేకమయిన విషయాలలో తప్పనిసరిగా ప్రభుత్వం మీ జోలికి వస్తుంది అన్నారు. సాంఘిక, ఆర్థిక విషయాలలో ప్రభుత్వం అన్ని రకాలుగా వెనుకబడిన ప్రాంతాలను ప్రధానంగా తెలంగాణా ప్రాంతాలను అభివృద్ధిచేస్తాము అన్నారు. అయితే ఇంతవరకూ ఏమి అభివృద్ధి చేసారు?

ఒకటి, రెండు విషయాలు మీ దృష్టికి తీసుకు వస్తాను. పబ్లిక్ మీటింగ్సు జరుపు కోవడానికి అవకాశం ఇచ్చారు. చెన్నారెడ్డి గారు. ఒకసారి నాకు అవకాశం ఇవ్వక పోయినా నేను ఆయనను కలిసినపుడు ఆయన వెంటనే ఫోన్ చేసి చెప్పారు మంచిర్యాలకు, పబ్లిక్ మీటింగుకు అవకాశం ఇవ్వమని.

పోయిన నెల 10 వ తేదీన పీపుల్స్‌వార్ మీటింగు పెట్టుకున్నపుడు వారిని మీటింగుకు రానివ్వకుండా హైదరాబాదు చుట్టూ ఒక 20 కి.మీ. దూరంలో మొత్తం పోలీసులను పెట్టి లోపలకు రానివ్వకుండా చేసారు. వాళ్లేం చేసారు? 15 మందిని కిడ్‌నాప్ చేసారు. ఆ తరువాత ఇరు పక్షాలూ మాట్లాడుకుని వాళ్లను వదిలేసారు. తరువాత పబ్లిక్ మీటింగ్ జరిగింది. పోయిన నెల 21 వ తేదీన ప్రధాన మయిన 3 విప్లవ రాజకీయ పార్టీలు ఇక్కడ సమావేశమయ్యాయి. 20 వ తేదీ అసెంబ్లీ ప్రారంభం అయింది. 21 వ తేదీ పెద్ద ఊరేగింపుతో బహిరంగ సభ జరిపిన సందర్భంలో 10.9.90 న నేను సి.ఎం. గారికి నేను లెటరు వ్రాసాను. అయ్యా 21 వతేదీన వస్తున్నాము. మధ్యాహ్నం 3, 4 గంటల మధ్య మీరు మాకు అవకాశం ఇస్తే మా మూడు రాజకీయ పార్టీలు సి.పి.ఎం.ఎల్., సి.పి.ఎం.ఎల్ ప్రజాబంధ, ఇ.సి.సి.ఆర్. ఎం.ఎల్. వస్తున్నాము నక్సల్స్ సమస్య మీదా, ఈ రాష్ట్ర సమస్యమీదా, శాంతి భద్రతల సమస్యమీదా ఒక వివరణ ఇస్తాము. మెమోరాండం ఇస్తామని చెప్పి ఒక లెటరు వ్రాస్తే కనీసపం నాకు రిప్లయి ఇవ్వలేదు. 21 వ తేదీన ఉదయం నేనూ మరొక శాసన సభ్యుడు, నర్సయ్య అని ఇంకాకాయానా రైతు కూలీ సంఘ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి గారి ఇంటిలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటలవరకూ కూర్చుంటే మాకు ఇంటర్‌వ్యూ దొరకలేదు. పై పెచ్చు ఏం జరిగిందీ? ఆరోజు 21 వ తేదీన ప్రధానంగా తెలంగాణాలో భూ పోరాటాలనుంచీ హైదరాబాదుకు జనాన్ని రాకుండా కరీంనగర్ చుట్టుపట్ల పోలీసులను పెట్టారు. మొత్తం పోలీసులను పెట్టి కరీంనగర్, పిరిసిల్లలో 100

లారీలను ఆపారు. కరీంనగర్ రూరల్ పోలీసు స్టేషన్‌లో వన్ టౌన్ పోలీసు స్టేషను లో మరొక వంద లారీలను ఆపారు. మొత్తం వరంగల్లు జిల్లాలో ములుగులో 20 లారీలను చేరనివ్వకుండా దించి పోలీసువాళ్లు లాఠీ చార్జీ చేసారు. కొట్టారు. ఒక పిల్లవాడిని చంపారు. అనేక మందిని అనుపత్రి పాలు చేసారు. 22వ తేదీన ఇక్కడ మీటింగు జరుపుకొవడానికి అవకాశం ఇచ్చి. ఊరేగింపులు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి పోలీసులు ఈ రకమయిన ప్రయత్నాలు చేస్తున్నారంటే ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు ఆయన ఇచ్చిన వాగ్దానం ఏమిటి? చట్టపరమయిన కార్యక్రమాలు జరుపుకోవడానికి మాకు అవకాశం ఇచ్చినట్లా? అధ్యక్షా, నేను గెలిచిన సిరిసిల్ల నియోజక వర్గంలో, వేములవాడలో నా ఆఫీసు మీద ఇప్పటికీ పోలీసులు 8 సార్లు దాడి చేసారు.

చైర్మన్:- టైం ఈజ్ ఓవర్...

శ్రీ ఎన్.వి కృష్ణయ్య :- మేము చట్టబద్ధమయిన కార్యక్రమాలు తెలంగాణాలో అమలు జరుపుకోకూడదా? బీడీ కార్మికుల ఆఫీసు బోర్డులు పీకేస్తున్నారు. ఆ ఆఫీసుల మీద దాడి చేస్తున్నారు. బీడీస్ నుంచీ ఎంటసి వైటసి వస్తే దానిని కూడా చట్టబద్ధమైన పని చేస్తుంటే పోటీసులు అనేక మందిని కొడుతున్నారు. అరెస్టు చేస్తున్నారు. ఈ రకంగా కరీంనగర్ జిల్లాలో వందలాది మంది కార్మికులను అనేకమందిని అరెస్లు చేసారు. మేము చట్టబద్ధమయిన కార్యకలాపాలు చట్టబద్ధగా చేస్తుంటే మీరు ఆ విధంగా మమ్ములను చూస్తుంటే అధ్యక్షా నేను ఒకటి అడుగుతున్నాను - పీపుల్స్ వార్ మాదిరి మమ్ములను కిడ్నాపు చేయమంటారా? మమ్ములను కూడా ఎత్తుకు పొమ్మంటారా? బస్సులను తగల బెట్టమంటారా. దీనికి నిరసనగా ఏమి చేయమంటారో చెప్పండి. నాలుగో తేదీన కరీంనగర్ జిల్లాలో బంద్ జరిగింది. ఈ బంద్ ఎంతో ప్రశాంతంగా జరిగింది. మిగతా కరీంనగర్ కు సంబంధించిన ఎం. ఎల్.ఏ. లను కూడా అడగండి. ఒక రిక్షా కూడా తిరగకుండా ఎంతో ప్రశాంతంగా బంద్ చేస్తే మొత్తం కరీంనగర్ ప్రాంతంలో మా కార్యకర్తలను 1000 మందిని అరెస్టు చేశారు. సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, మెటుపల్లి. ..

చైర్మన్:- యు హావ్ రైజ్‌డ్ ఆల్ ది పాయింట్స్. ఇక ఆపేయండి. ప్లీజ్. ప్లీజ్...

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- శాంతి భద్రతల సమస్యలు పోలీసులవల్ల పరిష్కారం కాదు. దాని వెనుకవున్న ఆర్థిక, రాజకీయ, సాంఘిక, పరిస్థితులను అర్థం చేసుకుని చెయ్యాలి తప్ప లాఠీలతో పరిష్కారం కాదు.

చైర్మన్:- ప్లీజ్ స్టాప్ దేర్..... ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. ఇప్పుడు సి.ఎం. గారు రిప్లై యిస్తారు.

శ్రీ కె. విద్యాధర రావు:- అదేమిటి అధ్యక్షా, వైండింగ్ ఆఫ్ లేకుండా ఎట్లా?

చైర్మన్ :- నో వైండింగ్ ఆప్. టైం లేదు. అన్ని పాయింట్స్ కవర్ చేసారు.

శ్రీ కె. విద్యాధర రావు:- అదేమిటి అధ్యక్షా? కావాలంటే పోస్టపోన్ చేయండి. ఇదేమి సంప్రదాయం?

(ఇంటరప్షన్)

చైర్మన్ :- ఇటీజ్ నాట్ ది వే.

శ్రీ కె. విద్యాధర రావు:- ఎవరయితే ఇనిషియేట్ చేస్తారో వైండింగప్ కూడా వారే చేస్తారు. ప్రతి పక్షానికి ఎప్పుడూ ఆ ఆనవాయితీ ఉంది. ఈ సభలో కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి. ఎన్నో సంవత్సరాలుగా చూస్తున్నాము. మీరు ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా ఇనీషియేషన్, వైండింగప్ జరిగింది. వైండింగప్ లేకుండా ఎన్నడూ జరుగ లేదు. 5 నిమిషాలు మాట్లాడనివ్వండి. మెయిడన్ స్పీచ్, మొట్టమొదటి సారిగా ఆ సభ్యుడు మాట్లాడబోతున్నారు. హి ఈజ్ ఏ న్యూ మెంబర్. ఫస్ట్ టైం మాట్లాడబోతున్నారు అవకాశం యివ్వండి.

చైర్మన్:- ఓకే.

శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట) :- అధ్యక్షా, ఈనాడు శాంతిభద్రతల గురించి అనేకమంది గౌరవ సభ్యులు చర్చించారు. కాంగ్రెసు పరిపాలన వచ్చిన నాటినుంచి ఈ పది నెలల కాలంలో శాంతి భద్రతల పరిస్థితి చూసినట్లయితే అవి దినదినము ఏరకంగా క్షీణిస్తున్నాయో అన్నది తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. నల్గొండ జిల్లాలో బడాయి గడ్డ తండాలో ముగ్గురు గిరిజనుల మహిళలపైన భర్తల ముందే మానభంగాలు చేసిన సందర్భంలో

(అంతరాయం)

అనాడు అసెంబ్లీలో అనేకంగా గగ్గోలు పెట్టినా కూడా ఇప్పటి వరకూ కూడా ఎవరి మీద ఏ రకమైన చర్య తీసుకోలేదు. అదే విధంగా గుంటూరు జిల్లాలో ఆత్మకూరు మండలంలో హరిజనుల మీద దాడి, ఇక్కూరులో ముగ్గురు సజీవ దహనం ఎడపల్లిలో తుపాను సందర్భంగా భీభత్సం సృష్టించిన సందర్భంలో - అక్కడి ప్రజలు అన్నమో రామచంద్రా అని ఆర్తనాదాలు చేస్తున్న సందర్భంలో ఆ ప్రజలపైన ఈ ప్రభుత్వం వారు తుపాకీ గుండ్ల వర్షం కురిపించారని తెలియ జేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ఏరకమైన కనికరం లేకుండా దయా దాక్షిణ్యాలు లేకుండా కాల్పులు సాగించిన సంగతి తెలియ జేస్తున్నాను. అంతే కాదు నగిరిలో ముగ్గురు హరిజనులను హత్యచేస్తే ఆ కిరాయి శక్తులపైన ఈనాటికీ ఏ చర్యలూ తీసుకోలేదు. ఎల్లారెడ్డి పేటలో లంబాడీ స్త్రీలపైన జరిగిన మానభంగాలు కంచికచర్లలో హరిజన హత్యలు గావించిన సందర్భాలలో ఏ చర్యలూ తీసుకోలేదు. బలహీన బడుగు వర్గాల పైన హత్యలు చేస్తూ లాఠీలు చేయబడితే ఈ ప్రభుత్వం ఏరకమైన చర్యలు తీసుకోలేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. నల్గొండ జిల్లాలో సూర్యాపేట నియోజక వర్గం దాని ప్రక్కనేవున్న తుంగతుర్తి ఎన్నడూ కూడా స్వతంత్రం వచ్చినా ఈ 47 సంవత్సరాలలో 10 హత్యాలు కూడా కావించబడలేదు. అలాంటిది కాంగ్రెసు కార్యకర్తలు శాసన సభ్యుల తోటి ఏ రకంగా ప్రవర్తిస్తున్నారో, వారిని ఏ రకంగా ప్రోత్సహిస్తున్నారో తెలుస్తుంది. అక్కడ ఉన్నటువంటి రాజకీయ దాడులకు వచ్చినప్పుడు నిన్న గాక మొన్న నాచారంలో మా నాయకుడైన శ్రీ ఎన్.టి. రామారావు గారిపైన, వారికి ప్రజలలో ఉన్న పలుకుబడిని తగ్గించటానికి, ఓర్వలేక కక్ష తోటి మీ పత్రికయిన ఆంధ్రభూమి లో ఏ రకంగా ప్రచురించుకాని, ఎవరూ

ఫిర్యాదు చేయకుండా దర్యాప్తు చేయమని ఎవరూ కోరకుండానే దర్యాప్తు చేసిన సందర్భం గమనించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

8.10 మా శాసన సభ్యులు ఇంద్రారెడ్డి గారి పైన కాంగ్రెసు కార్యకర్తలు చేసిన రా॥ హత్యాప్రయత్నంలో ఆయన వెంబడి ఉన్న అంగరక్షకులు పేల్చిన సందర్భంలో కూడా మరి ఆయన పైన అక్రమ కేసులు బనాయించిన సందర్భం కూడా గుర్తు చేస్తున్నాను. అంతే కాదు అక్కడ ఉన్న పాలక పక్షం వారు అంతకు ముందు సభలో అనేక సార్లు చర్చ చేసిన సందర్భాలు కూడా మరోక సారి తెలియ జేస్తున్నాను. మరి సమరసింహారెడ్డి గారి పైన అయితే ఏమి, మోహన్ రావుగారి పైన అయితే ఏమి ఏ రకంగా కేసు ఎత్తి వేసిన సందర్భం కూడా గుర్తు చేస్తున్నాను. శాంతిని కాపాడవలసిన ప్రభుత్వం ఈ రకమైన అశాంతిని ప్రోత్సహిస్తున్నది. దీనికి ప్రజలే అతి త్వరలో బుద్ధి చెబుతారని తెలియ జేస్తున్నాను. అంతే కాదు ఇంతకు ముందు వంగవీటి మోహనరంగా హత్యా సమయంలో కృష్ణా, గుంటూరు జిల్లాలో ప్రజలు ధన. మాన. ప్రాణాలను, ఆస్తులను నష్ట పోయారు. ఈ నియోజక వర్గంలో ఈనాడు కమ్మ కాపు, అని 8 మంది హత్య చేయపడ్డారు.

అంతరాయం

Chairman :- That is not correct. Your training is given too much. That is enough. Please resume your seat. The Hon'ble Chief Minister is going to give reply. You have been given ample opportunities.

(ఇంటరప్షన్)

శ్రీ పి.సుదర్శన్:- ఏది ఏమయినా సరే ఇప్పుడయినా ఈ శాంతి భద్రతలను కాపాడకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలియ జేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Chairman :- No, That is not correct. I will not allow you to speak any further. Please sit down. You are given an opportunity. It is not good on your part to interrupt the Chief Minister. Maintain some discipline and decorum of the House. That is not the way. Please sit down. The Chief Minister is on his legs.

డా. ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయ శాసన సభ్యులు శాంతి, భద్రతల పైన చెప్పిన అనేకమైన విషయాలు చాలా బాధాకరమైనవి. నిజంగా అవి మనలను ఇంకా ముందుకు బాగా ఆలోచించి కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడతాయని అందరితో మనవి చేస్తున్నాను. ఈనాడు ఇండివిడ్యువల్ కేసుల గురించి చెప్పారు వాటి గురించి నేను చెప్పడం సాధ్యం కాదు. నేను ఎక్కువ వివరాలలోకి వెళ్లను. ప్రధానంగా రెండు విషయాలు స్పష్టంగా కనబడుతున్నాయి. శాంతి, భద్రతలు లేక పోలీసు అడ్మినిస్ట్రేషన్‌లో మూతనమైన మార్పులు

తేవాలని వారు చెప్పిన మాటలు, ఏ విధంగా మాట్లాడినా, కోపపడి మాట్లాడినా, లేక విమర్శ చేసి మాట్లాడినా వారందరి భావాలు వున్నాయని నేను ఆశిస్తున్నాను. ఏమయినా ఈ పరిస్థితులు మారాలి. ప్రపంచం అంతా ఈనాడు పెద్ద ఎత్తున మారుతున్నది. ఇక్కడ మనం నక్సలైట్స్ రూపంలో, మరొక చోట మరొక రూపంలో హింసా విధానాన్ని ప్రజా కార్యక్రమాలలో కానీ, పబ్లిక్ లైఫ్ లోకానీ, రాజకీయాలలో కానీ ప్రవేశపెడుతున్న సంగతి చూస్తున్నాము. మన భారత దేశంలో కూడా పంజాబ్, కాశ్మీరు, అస్సాం ఇంకా ఇతర రాష్ట్రాలలో ఒక రకంగా కాకపోతే మరొక రకంగా ఈ విధమైన స్వరూపం మనకు కనబడుతున్నది. అమెరికా బాగా అభ్యున్నతి చెందింది అనుకున్న దేశంలో కూడా ప్రెసిడెంట్ కెనెడీని హత్య చేశారు. ప్రత్యేకించి కొన్ని, కొన్ని స్టేట్‌లలో ఇలాంటి అరాచక పనులు జరుగుతున్నవి. కాబట్టి ఇది ఏదో మానవ సమాజంలో మార్పు కనబడుతున్న సమయం. ఆ విధంగా మారుతున్నది. కాబట్టి ఇప్పుడు మనం తృప్తి పడి, సంతోషపడి కాంప్లిమెంట్‌గా వుండాలని కానీ లేక మేము చేసేదంతా చాలా బాగుందని చెప్పి నేను అనడం కానీ, లేక అర్థించి, ప్రార్థించి వారి దగ్గర సర్టిఫికేట్ తీసుకోవాలనే సిద్ధాంతం లేదు. పరిస్థితులు చాలా తీవ్రంగా మారుతున్నాయి. వీటిని మనం రాజకీయంగా చెప్పవలయునో, ఆర్థికంగా చెప్పవలయునో, సాంఘికంగా చెప్పవలయునో అర్థం గావడం లేదు. నక్సలైట్స్ గురించి ఆలోచించినప్పుడు వారి గురించి ఇది, అది అనే అభిప్రాయం నేను ఎప్పుడు, ఎక్కడా చెప్పలేదు. చెప్పదలచుకోలేదు. వారికందరికీ ఎంత అర్థం అయిందో కానీ నాకు ఇంకా అర్థం కాలేదు. ఆ విధమైన పరిస్థితిలో మనం వున్నాము. నక్సలైట్స్ కార్యక్రమం ఎలా జరిగిందనేది నిజంగా ఒక సిద్ధాంత రూపంగా జరిగిందని అనుకొనడానికి ఆస్కారం వుండేది. కానీ రాను, రాను ఇతర రాజకీయ పార్టీలలో కూడా వచ్చిన మార్పుల వల్ల క్రమశిక్షణ కాపాడాలంటే హింసాయుత సంస్థలు, హింసా మార్గాలు సాధ్యం గాకుండా చేస్తుంది. పెద్ద ఎత్తున ఆనాడు మహాత్మా గాంధీ ఆంగ్లేయ సామ్రాజ్యంతో పోరాటం చేసిన నాడు ఒక నూతనమైన పిలుపు ప్రపంచానికి ఇచ్చి అహింసా మార్గాన అనుకోనటువంటి పద్ధతులలో, ఎవరూ ఊహించని పద్ధతులలో స్వాతంత్రం సంపాదించడంలో వారు సఫలీకృతులు అయినారు. ఆనాడు క్రమశిక్షణ వుండేది. అప్పుడు కూడా క్రమశిక్షణలో కొన్ని లోటు పాట్లు లేవని కాదు. అయినా కూడా అహింసా విధానంలో పరిస్థితులు ఎప్పుడు అదుపులో ఉండడానికి సాధ్యం అవుతుందనే మాట మనం అర్థం చేసుకోవచ్చు. ఈనాడు నక్సలైట్ల విషయం ప్రత్యేకించి చాలా మంది పెద్దలు గౌరవ శాసన సభ్యులు నేను అవలంబించిన పద్ధతి, నా పేరుతో జరిగిన పద్ధతి అని చెప్పారు. అంత పెద్ద క్రెడిట్ నాకు ఇవ్వకండి. అది మా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వ్యవహారం చేసింది. ఆనాడు నూతన మంత్రి వర్గం ఏర్పడి ఒక నెలరోజులు పూర్తి కానప్పుడు ఒక గౌరవనీయ సభ్యుడు, ఇంతకుముందు వెంకటేశ్వరరావుగారు నిజామాబాదు జిల్లాకు చెందిన వారు కిడ్నాపు చేయబడడం. దానితో మారాష్ట్ర ప్రభుత్వానికి ఆలోచన చేసుకునే అవసరం 3 రోజుల వరకు మంత్రి వర్గ సమావేశాలు 5, 6 పర్యాలు జరిగాయి. ఆలోచనలు చేశాము. ప్రతిపక్షనాయకులను కూడా పరామర్శ చేసినాము. అయోమయ స్థితిలో ఆ విధంగా కిడ్నాప్ చేయబడ్డ వారి ప్రాణ రక్షణ జరాగాలనే అదుర్దా ఆపార్టీ, ఈ పార్టీ అని కాదు. ఆనాడు తెలుగుదేశం వారికి జరిగిన ఎవరికి

జరిగినా, మనం ఆదుర్దా చూపిన ఉదయం నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. దానితో పాటు ఒక కాంగ్రెసు, అసెంబ్లీ సభ్యుడు కూడా కిడ్నాపు చేయబడ్డారు. కాబట్టి ఆ విధంగా ఆ పార్టీ, ఈ పార్టీ అని లేకుండా మేము చేయదల్చుకున్నది ఎంత ఆలోచించినా, సరియైన ఆలోచన రాలేదేమో। నాకు తెలియదు కానీ, 3 రోజుల తరువాత తిరిగి మరల క్యాబినెట్ సమావేశం అయిన తరువాత ఒక ఆలోచనకు వచ్చి ఆ ఆలోచనను నేను ఆనాడు పత్రికల వారి ముందు చెప్పాను. చెప్పిన దానిలో మూడే మూడు విషయాలు. నక్సలైట్స్ మంచి వాళ్లు. లేక బ్రదర్స్ అనో, లేక హీరోలనో, లేక దొంగలనో నేను ఏమీ చెప్పలేదు అప్పుడు. ఆవిధంగా మనం నిర్వచనం చేయడానికి పూనుకుంటే మంచిది కాదు. వారు కూడా ఒక పని చేస్తున్నారు. వారిని ఎప్పుడు ఎదుర్కోవాలి. ఏవిధంగా ఎదుర్కోవాలి అన్నపుడు మొట్టమొదట మాకు ఈ నక్సలైట్ల వ్యవహారంలో, ఈ కిడ్నాపు వ్యవహారంలో మనం ఏ పద్ధతి అవలంబిస్తే బాగుంటుంది. అనే విషయంలో కొందరు పెద్దలు చెప్పారు. మీరు బాగా కూంబింగ్ చేయండి అని బాగా పోలీసులను పంపించండి అని అవిధమైన సలహాలు మాకు నచ్చలేదు. పంజాబ్‌లో అడవులు ఏమీ లేని చోట ప్లెయిన్ చోట వేల మంది పోలీసులు, లేక ఇంకా ఎక్కువ మంది వేలకువేలు మించి పోయినారేమోనని నాకు అన్పిస్తున్నది. అలాంటి చోట వేల మంది పోలీసులు చేసిన పనులు కూడా అక్కడ వుండే టెర్రరిజంలను కంటెయిన్ చేయడానికి ఏది కష్ట సాధ్యమైనదో ఈనాడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు జరపాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇప్పుడు చేద్దామని చెప్పి ఆలోచనలు చేసినా అందరూ మంచి భావంతోనే ఆ ఆలోచనలు చేశారు. కానీ అవి సాధ్య పడలేదు.

8-20 రా॥ So, that is not a simple thing, that we can think of that we can contain it in no time. What we thought was that... మేము అనుకున్నదేమంటే. మాకు కనబడుతున్నది - మేము నక్సలైట్స్ గురించి ఏమీ ఆలోచించినా నక్సలైట్సు గురించి ఏమీ చర్య తీసుకోవడానికి పూనుకున్నా వెంటనే పబ్లిక్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా - ఆ ప్రభుత్వం ఈనాడు కాంగ్రెసు కావచ్చు, నిన్న తెలుగు దేశం కావచ్చు, లేకపోతే అంతకు పూర్వం కాంగ్రెసు వేరే ప్రభుత్వాలు కావచ్చు. - ఏదైనా మీరు కఠినంగా పోతున్నారు. వీరు మహా అన్యాయం చేస్తున్నారు. వారు పాపం బీదవారి కొరకు ప్రయత్నం చేస్తుంటే వీరు యీ విధంగా ఎందుకు చేస్తున్నారనే మాట వుంది. డెమొక్రసీలో మా విశ్వాసం ఏమంటే, ప్రజాభిప్రాయము, సదభిప్రాయము తెచ్చుకోడానికి ప్రయత్నం చేయాలి, ఫేయిల్ కావచ్చు, మేము కూడ ఫేయిల్ అయినామని చెబితే నేను పెద్దగా దాని మీద వాదోపవాదాలకు దిగను. After all, this is an effort and human effort has to be done. ఇది చిన్న రెగ్యులర్ యీజీ మేడ్ సొల్యూషన్‌గా వుండి - ఎగ్జామినేషనప్పుడు టెక్స్ట్ బుక్స్ గాకుండా యీజీ మేడ్ ఆన్సర్సు యిచ్చే పద్ధతిన - యిది సాధ్యం కాదు. మేము ఏమి అనుకున్నామంటే, అందుకని Let us first see that our adverse public opinion is to change to favourable public opinion. ఆ విధంగా చేయడానికి మేము చేసింది. వారు లీగల్‌గా ఏమి చేసినా అడ్డం రాకూడదు. మమ్ములను తిట్టినా సరే అడ్డం

రాకూడదు అనే పద్ధతి అవలంభించాము. వారు అతిక్రమించారో, వారు దురుపయోగపరిచారో, ఆ రోజుల్లో అన్ని విషయాలు బాగా పోలీసువారు సరిగా అర్థం చేసుకున్నారా లేదా దానిని బట్టి మేము యింకా రెండు మాటలు అన్నాము.

Full chance in exercising their democratic rights and also on the same lines we shall curb their illegal activities. ఈ రకాలుగా మనము యిప్పుడు వచ్చిన వీడియో రికార్డర్‌తో ఒక ఛానల్ యింకొక ఛానల్ అన్ని కలిపి వస్తాయి కానీ ప్రజల మైండ్‌లో, పోలీసులవారి మైండ్‌లో సరిగా ఒకేసారిగా రెండు ఛానల్స్ అంతా హార్మోనియంగా పనిచేయడానికి కూడా కొంత టైం పడుతుంది. అవిధంగా కావచ్చు. నిజంగా నేను కూడా ఒప్పుకుంటాను. కొంతమంది పోలీసులవారికి అపోహ కలిగింది. అనేకమైనటువంటి కాన్ఫరెన్సులు చేశాము. వారికి నచ్చచెప్పాము, వారికి మేము ఫ్రీడమ్ యిస్తున్నామంటే It is only a chance. Let them come out. వారికి కూడా డెమొక్రటిక్ రైట్ వుందనే మాట కూడా చెప్పాము. దానికి మించి ఇల్లీగల్‌గా ఫోర్సబుల్‌గా వసూలు చేసి డబ్బులు తీసుకుని ఆయుధాలు పెట్టుకొని గ్రామాలలో-తిరుగుతూవుంటే, హత్యలు చేస్తూవుంటే, ప్రజా కోర్టులు పెడుతూవుంటే మేము ఏమి చేయకూడదని చెప్పే మాట ఎక్కడైనా, ఎప్పుడైనా చెప్పినానేమో, వారి దృష్టికి వస్తే,వారు ఎవరైనా చెప్తే నేను సర్దుకోడానికి లేకపోతే జరిగిన దానికి క్షమాపణ కోరుకోడానికి తయారుగా వున్నాను. కాబట్టి మా ప్రశ్న - ఈనాడు ఈ రెండింటిని కలిపి చేద్దామని చెప్పి అంతటితో తృప్తి పడకుండా జనరల్‌గా వుండేటటువంటి సోషల్, ఎకానామికల్ అండ్ పొలిటికల్ తో పాటు, ఎకానామికల్ యాక్టివిటీస్ లో కూడా ప్రత్యేకత యివ్వాలని ప్రయత్నం చేశాము. ఈ సంవత్సరం 1, మే, నాడు మేము ఈ కార్యక్రమాలు రూపొందించినప్పుడు రిమోట్ ఏరియాస్ ప్రోగ్రాం అన్నాం, రిమోట్ ఏరియాస్ ప్రోగ్రాం. నాదృష్టిలో కేవలం నక్సలైట్స్ ఏరియాస్ కొరకే లిమిట్ చేయలేదు. అయితే అనుభవం కొరకు మేము తీసుకుని, యాజ్ ఎ పైలెట్ స్కీమ్. ఈ ఏరియాస్‌లో పనిచేస్తూ, ఈ మాట కూడా పదే పదే చెప్పాను - ఏరియాస్ జిల్లాలో కూడా ఆవిధంగా రిమోట్ ఏరియాస్‌లో, నక్సలైట్స్ లేకున్న, దూరంగా వుండే అడవి ప్రాంతాలలో - అవి యించుమించు అన్ని జిల్లాల్లో వున్నవి. -.వాటి సౌకర్యం కొరకు వాటిని అభివృద్ధి చేయడానికి కూడా మేము కార్యక్రమం పెట్టుకోవాలని, యిది మొదట చేశాము. దాని తర్వాత మెల్లమెల్లగా ఎక్స్‌టెండు చేద్దామని వుంది. ఈ కార్యక్రమం చెప్పాలంటే థ్రీ ప్రోజ్డ్ ప్రోగ్రాం. ఈ మూడు కలిపి చేయాలి. అవి కష్టమైనటువంటి పని అని వాకు తెలుసు. మేము ప్రయత్నం మాత్రం చేశామని మనవి చేస్తున్నాను. ఎంతవరకు సఫలీకృతం అయినారని అడిగితే, దానికి కొన్ని ఉదాహరణలు చెబుతాను. మేము 9 జిల్లాలలో మొదలు పెట్టినపుడు ఆ గ్రామలలో, ఆ ప్రాంతాలలో ఎవరు ఆఫీసర్సుగా గాని, లేకపోతే వేరే రాజకీయ పార్టీ నాయకులుగా గానీ, కార్యకర్తలుగా గాని పోయిచూసే వాతావరణం లేకుండా పోయింది. నిజంగా మనం వాటిని ఆ విధంగానే వదలి పెట్టడం మంచిది కాదు, ఆ ప్రాంతాల అభివృద్ధికి మిగతా ప్రజలకు ఆసక్తి లేదనే అప్రతిష్ట మనకు ఉండకూడదని అది మొదలు పెట్టాము. కొంత మంది అన్నారు.

ప్రోగ్రాం యిచ్చారు. కొంత టైము పట్టింది. ఆలస్యం అయిందని, కొంత మంది డబ్బు లేదన్నారు. నిజానికి మాకు తృప్తి లేదు. మేము యీ కార్యక్రమం మొదలు పెట్టగానే పాపం, పెద్ద సైక్లోను అడ్డం వచ్చింది. దానితో పాటు వర్షాకాలం వచ్చింది. ఈ జిల్లాల్లో ఉండే కొంత మంది పిబ్బందిని మేము ప్రక్క జిల్లాలకు సైక్లోను ఎఫెక్టెడ్ డిస్ట్రిక్ట్స్‌కు పంపించాము. వారు అక్కడ బాగా పని చేశారు. పట్టుదలతో పని చేశారు. ఈనాటికి 5 కోట్లకు పైగా కార్యక్రమాలు మేము తీసుకున్నాము. ఆ కార్యక్రమాల వివరాలు, సరిపోయిందని చెప్పడానికి కాదు. కాని మీకు తెలియచేయడానికి అని చెబుతున్నాను. ఆ కార్య క్రమాలలో మేము మొత్తం చేసింది - టోటల్ టీమ్స్ 937 పెట్టాము. ల్యాండు రెవిన్యూ ఏమీ చేయలేదు. ల్యాండు గురించి పట్టించుకోలేదు. అనే మాట గురించి యీ రంగములో చేసిన కృషి కొంత వరకు తెలియ చేయడనాకి అంకెలతో సహా మీకు మనవి చేస్తున్నాను. 937 టీమ్స్‌ను యీ గ్రామాల్లోకి అక్కడక్కడకు పంపించి 12, 657 గ్రామాలకు తిరిగి, దానితోపాటు ప్రాబ్లమ్స్ సాల్వ్ చేసింది 37,201. కేసెస్ ఆఫ్ ఫ్రెష్ ఎసైన్‌మెంటు ఆఫ్ ల్యాండ్ - అది చాలా యింపార్టెంట్. మేము ఫ్రెష్‌గా చేసింది - 6,306. కేసెస్ యిన్‌వాల్వింగ్ బ్రౌండీ డిస్ప్యూట్స్. అటువంటి ప్రాంతాలలో బౌండ్రీ డిస్ప్యూట్స్ పరస్పర తగాదాలతో అనిశ్చితమైనటువంటి వాతావరణం వుండడం వల్ల వారు ప్రజా కోర్టులు పెట్టి వారు ఆవిధంగా చేసే ప్రయత్నం ఒక ప్రక్క చేస్తూ వుంటే, దానికి శాసనం లేదు. ఆ ప్రజా కోర్టు వారు యిచ్చే తీర్పు, వారి పద్ధతి చాలా మంచిదే, అక్కడ వుండే ప్రజలలో వుంటారు, వారికి విశ్వాసం కలిగే వారు వుంటారనే పద్ధతిలో చేశారు. కాని దానికి లీగల్ బేసిస్ లేక చేసిన దానికి సరిగా స్వరూపం రాలేదు. అందులో రాను రాను హింసతో కూడి, ఆ చోట్ల యిన్‌డిసిప్లిన్ ఎక్కువ అవుతూ వచ్చింది. ఆ విధంగా వుండడం వల్ల క్రింద ఎంతో మంది - పైన చాలా దళాలు వున్నవి మన రాజకీయ పార్టీలు వున్నట్లుగా - వారి దళాలు కూడా వేర్వేరుగా వున్నవి, వింగ్స్ వున్నవి పీపుల్స్ వార్ వింగ్ వుంది, మిగతా వింగ్స్ వున్నవి. దానిలో క్రిందకు వచ్చేసరికి, క్రింది స్థాయిలో కావాలంటే, తుపాకి చూపించి డబ్బు తీసుకోవడం, అత్యాచారాలు చేసినా ఎక్కడికైనా పోవచ్చునని, అంత విధి లేకపోతే యీ దళాలు విరిగిపోయి అనేక ముక్కలు అయి, అనేకమైనటువంటి దళాలుగా ఏర్పడిన పరిస్థితి యిది అచారక పరిస్థితికి ఒక రకంగా కారణం. ఆ కారణంబట్టే ప్రజా కోర్టులు ఎంత మంచి ఆలోచనతో పెట్టుకున్నా ఆచరణలోకి వచ్చే వరకు మాత్రము ఆ ప్రజా కోర్టులు వక్ర రూపములోకి పోయినవి. కొన్ని చోట్లకు పోయి ఒక వూరి భూమిని యింకొకరిని తీసుకొమ్మనడం యింకొక చోట, ఒక భార్యను తన భర్తను వదిలిపెట్టి యింకొకరిని పెండ్లి చేసుకొమ్మని చెప్పడం. ఇటువంటివి అనేకం - ఇన్‌స్టాన్సెస్ యివ్వాలంటే కాళ్ళు కొట్టివేయడం, అలాంటిది మరొక దేశములో వుంటుంది. మన దేశంలో అటువంటిది లేదు. Law should take its own course. వీరు యిక్కడ అమలులో పెట్టకూడదు. అట్లా చేస్తే దేశములో ఉన్నత స్థాయిలో వున్న సుప్రీంకోర్టు గాని హైకోర్టు గాని అని మనము ఎందుకు అన్నాము - అంటే వారందురు బాగున్నారా లేదా అనే సమస్య కాదు. మనము ఆవిధంగా అనుకొని ఒక సంస్థను పెట్టాము. ఆ సంస్థ మీద మనకు యిష్టం వున్నా లేకపోయినా విశ్వాసం చూపించాలి. ప్రజా స్వామ్యములో ప్రజలు చేసిన ప్రతి నిర్ణయం బాగానే వుందని మనము అనగలమా? లేకున్నా కూడా ప్రజలు, స్వాములు , గాబట్టి లేకపోతే ప్రజాస్వామ్యంలో King does no

wrong. అనే భావముతో మనము శిరసావహిస్తాము., ఒక పార్టీకి మెజారిటీ వస్తే వారు రాజ్యానికి వస్తారు. ఇంకొక పార్టీ మైనారిటీ అయితే వారు ప్రక్కకు కదిలి పోతారు. భారతదేశ ప్రజాస్వామిక చరిత్రలో యిదొక అపూర్వమైనటువంటి విషయము. అందుకని ఆవిధంగా కోర్టు వున్నవి. దేశ స్వాతంత్ర్యం తరువాత రాజ్యాంగములో జ్యుడిషియరీకి పెద్ద ప్రాముఖ్యత వుంది. అటువంటి ప్రాముఖ్యతను కాపాడకుండా చేసిన డెసిషన్ను కుదరవని, తప్పకుండా అది మంచి పద్ధతి కాదని చెప్పడం - ఇన్ని టీమ్స్ వారికి సర్వ సాధారణంగా స్థానిక సంస్థలలో సహాయం చేయడానికి పంపిస్తే Cases involving boundary disputes are 1083. Cases involving demarcation of field boundaries are 1575. Cases of the encroachers evicted were 751. Cases in which land assignment were to be in possession are 2749. Land assigned to landless poor is 1,18,314. Government land assigned is 4,43, 624. I do not calim that this is exhaustive and full and we have yet to do many things. After all, it is human life and human society. After all, we may do it patiently and tactfully. ఆవిధంగా చేయడానికి ప్రయత్నం చేశాము. You may accuse the Government as such. You may acccuse our Officers that we are not successful. I am prepared to concede. We have made an attempt and this is the direction which we had. On the one side, we had given freedom. రెండవ ప్రక్క అరాచకం చేస్తూ వుంటే దానిని ఆపుదాము అని చెప్పేది మేము ఆపినటువంటి పరిణామాలు ఒకే ఒకటి. ఎన్నో చోట్ల మేము ఆపాము, ఆయుధాలు తగ్గించాము. డబ్బులు వసూలు చేస్తున్న మాట నిజమే. ఇప్పటికి చేస్తున్న మాట కూడా నిజమే.

8.30 రా॥ మేము మొట్ట మొదట సభ జరిగినప్పుడు అండర్ గ్రౌండు పీపులు వచ్చారు. వారు ఎవరెవరు ఉన్నారో తెలుసు, వీడియో తీస్తున్నాము, కాని పోలీసువారు వారి జోలికి పోరు, వారికి ఆ ఫ్రీడం ఇస్తాము అని చెప్పి ఆచరణలో, అనుభవంలో ఉండాలని మేము ప్రయత్నం చేస్తాము. ఆ హద్దు వరకు చేస్తూ ఉంటే కొన్ని చోట్ల బలవంతంగా డబ్బులు తీసుకొనడం, కొంతమందిని మీటింగ్సుకు బలవంతగా తీసుకొని రావడం, లేకపోతే నీవు ఇంతమందిని మీటింగుకి తీసుకొని రాకపోతే మీ పంచాయితీ ప్రెసిడెంటుని చంపివేస్తామనడం అటువంటి బెదిరింపులు ఉంటే అన్ని చోట్ల మేము కలుగ జేసుకోలేదు కాని కొన్ని చోట్ల మాత్రం పోలీసులు కలుగ చేసుకొనడానికి ప్రయత్నం చేసింది. ఆ ప్రయత్నం చేసినప్పుడు కొంత మందికి బాధ కలుగవచ్చు. ఇది మేము ఇంటర్ ఫియర్ అయ్యామంటే అనుకోవచ్చు కాని Interference to the only possible extent when illegal acts are being done and we have done like that

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, ఒక క్లారిఫికేషను కావాలి.

(ఇంటరప్షను)

Chairman :- No interruptions when the Chief Minister is replying.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :- ఇప్పుడు ఈ మూండిని కలిపి మేము నడిపిస్తున్నాము. ఇవన్నీ చేస్తూ ఒక పరిణామం కోసం ఆశించాము. పబ్లిక్ ఒపీనియన్ మా ఫేవరులో రావాలని చెప్పి ఆశించాము. మొట్ట మొదటిసారి నిజామాబాద్ జిల్లా. కామారెడ్డి తాలూకాలోని ఒక గ్రామంలో వారంతా గుంపులుగా వచ్చి ఇద్దరు పోలీసులను పట్టుకొని బందీలుగా తీసుకొని పోతూ వారిని జెండా ఎత్తుకోమని, నడవమని ఇవన్నీ నిర్బంధ పెడితే సహనం దాటిపోయిన తరువాత, హద్దులు మీరిపోయిన తరువాత అప్పుడు పోలీసు వారు వారి మీద ఫైరింగు చేశారు. ఫైరింగు చేస్తే అప్పుడు ఇద్దరు నక్సలైట్లు చనిపోయారు. I was the first man when I heard about this, I thought that that is a good thing we have done.

కనుక వారు ఏమీ చేసినా చేసుకోమనే యాటిట్యూడ్ మాత్రం మాది కాదు. మేము తప్పుగా పోతూ ఉంటే ధైర్యంగా మంచి పని చేసారు పోలీసులు అని చెప్పాలని నేను అనుకుంటే లాభం లేదు. ఇక్కడున్నటువంటి ప్రజలు ఏమి అంటున్నారు, పత్రికల వారు ఏమి అన్నారు? పత్రికలలో రియాక్షను ఉంటుంది. ప్రజలు ఏమి అనుకుంటున్నారని నా రీడింగు నేను ఇదివరకు ఈ హౌసులో ఒకసారి మనవి చేసాను. That is the public opinion. There was no single voice raised. I am happy we are going in a right direction.

నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ తాలూకాలో మామూలుగా ఒక పంచాయతీ ప్రెసిడెంటు చేస్తున్న ఒక కార్యక్రమానికి - పహల్వానుల కుస్తీలు అన్నీ పెట్టుకున్న కార్యక్రమంలో చివర రెండు గంటలలో వారు బాగా ఒకరికి ఒకరు పోటీపడి కొట్టుకొని చివరకు పోలీసు మీద రాళ్ళుకొట్టి నప్పుడు ఫైరింగు చేస్తే నలుగురు చనిపోయారు అనాడు. Please see the papers. మీరు పత్రికలు చూడండి. ఉదాహరణకు ఈనాడు పత్రిక చూడండి వారు ఎన్నో ఎడిటోరియల్సు వ్రాసారు. బాగా చేసారని అన్నారు. ఇది పైనల్ అనే మాట ఎక్కడా ఉండదు. This is the moving Society, this is the growing society, and this the dynamic society.

ఈ విధంగా నడుస్తూ ఉంటుంది. కనుక మేము చేపేది చిన్న పని ఈవిధంగా ఫలితం ఇవ్వడానికి. నేను పేర్లతో చెప్పడానికి వివరాలు ఉన్నాయి. ఏ ఏరియాలో ఎంతమంది నక్సలైట్లను పట్టి ఇవ్వడానికి వచ్చారో వారం రోజులు పూర్వం నక్సలైట్లు ఒక గ్రామానికి వచ్చి డబ్బులు కావాలని బలవంతం చేస్తే గ్రామస్తులు ఇవ్వలేదు. దానిమీద కక్షకట్టి పెద్ద ఎత్తున వచ్చి వారిమీద మళ్ళీ ఎటాక్ చేస్తే గ్రామ ప్రజలంతా పడి ఐదుగురిని తరిమితే వారు పారిపోయారు. ఒకడు మిగిలిపోతే ఆ ఒక్కడిని చనిపోయే వరకు కొట్టారు. మామూలుగా కొట్టారంటే మనమంతా అనుకుంటాము. కాని ఊరకంగా జరిగినప్పుడు ధైర్యంగా చేసావురా అని మనం చెప్పుకుంటాము. ఇటువంటివి 10, 15, 20 గ్రామాల పేర్లు చెప్పి ఇటువంటి సంఘటనలు చెప్పడానికి అవకాశం ఉంది. ఒకచోట ప్రజా కోర్టుకు అని వచ్చినటువంటి వారిని గురించి గ్రామస్థులు చెప్పడం వల్ల పోలీసులు, గ్రామస్థులు కలిసి పట్టుకొని వారిని జైలులో పెట్టడం జరిగింది. పబ్లిక్ కో ఆపరేషను ఈ విధంగా రావడం జరిగింది. You will give any number of marks when we are in the right direction. అనే తృప్తి మాకు కలిగింది. ఇప్పుడు అంతా తగ్గిపోయిందని అంటున్నారు.

నిజంగా తగ్గిపోయిందని చెప్పడానికి నేను మీకు ఫిగర్సు చెప్ప జాలతాను . పోయిన రెండు మూడు సంవత్సరాలలో ఏమి అయింది. బీహారు రాష్ట్రంలో కూడా నక్సలైట్సు వ్యవహారం జరుగుతున్నది. మన ఆంధ్ర చాలా పాపులరైజు అయింది. అనేకమంది విమర్శలు చేసేవారు. మాపార్టీ వారు కూడా విమర్శలు చేసారు. మేము అవన్నీ సహించు కున్నాము ఈ త్రీ పాయింట్సు ప్రోగ్రాం మీద నిశ్చలంగా ఉన్నామని చెప్పి మా పార్టీవారు కూడా విమర్శ చేసినా మేము సహించడం జరిగింది. ఇప్పుడు ఆ విధమైన యాక్షను మొదలైంది. ఫేవరబుల్ యాటిట్యూడ్ వస్తున్నది. చివరకు నక్సలైట్సు పరిష్కారం లేకపోతే బెర్రరిస్టు సమస్య పరిష్కారం కావాలని అంటే అదికేవలం ప్రజలే చేయగలుగుతారు, పోలీసు కాని ప్రభుత్వం కాని రాజకీయ నాయకులు కాని సహాయం చేయగలుగుతారు. సపోర్టు చేయగలుగుతారు కాని యాక్చువల్ పని మాత్రం ప్రజలు చేసినప్పుడే మనకు సంపూర్ణమైన విజయం సాధించడానికి వీలౌతుందని చెప్పి నాకు ఉన్నటువంటి అనుభవం. ఈ కార్యక్రమం గురించి నేను ఇంతకన్నాఎక్కువ చెప్పి మిమ్ములను శ్రమ పెట్ట దలచుకోలేదు. ఇది సరిపోలేదని నేను ఇప్పటికి అంటున్నాను. ఏ 20 గ్రామాలలోనో వస్తే ఏమి అయింది. వివిధ గ్రామాలు ఎప్పుడు బాగు పడాలి, ఇది పడకుండా ఎట్లాగ ఉండాలి అనేటువంటిది అంతా ఆలోచన చేస్తున్నాము. డిపార్టుమెంటును బాగా గట్టిగా చేసాము. సెంట్రల్ గవర్నమెంటును పోలీసు ఫోర్సును ఇమ్మని అడిగాము లేకపోతే వేరే స్టేటును పోలీసు ఫోర్సు ఇమ్మని అడిగాము. ఎన్నెన్ని సమస్యలు. నిన్న కాక మొన్న గణేష్ ఉత్సవాలు. తరువాత బతుకమ్మ పండుగ, తరువాత ఇంకొక పండుగ, తరువాత స్ట్రాడెంట్సు అరెస్టు. తరువాత మండల కమిషను గురించి. నిన్ననే ఒక ఇన్సిడెంటు జరిగింది. అది జరిగి 24 గంటలు అవుతున్నది. ఒక విద్యార్థి నార్త్ ఇండియాకు పోయి ప్రేరణ తెచ్చుకొని - మేము నార్త్ ఇండియాలో ఇట్లాగ చేస్తున్నాము, మీరు ఏమీ చేయడం లేదని వారు చెబితే - దానితో రోషానికి వచ్చి కిరసనాయిలు పోసుకొని అంటించుకున్నాడు. ఈనాడు ఆయన డయింగు డిక్లరేషను ఇచ్చాడు. ఆయన చాలా ప్రెజన్సు ఆఫ్ మైండుతో డయింగు డిక్లరేషనుగా ఆ స్టేటుమెంటు చెప్పాడు. I want to tell the Prime Minister that we cannot rule the country in this manner. కాని సౌత్‌లో మనం ఒక రకంగా అదృష్టవంతులం. మనం ఈ తుఫానులో పడకుండా చాలా ముందు నుంచి బలహీన వర్గాలను గుర్తించి వీలైనంతవరకు వారిని కలుపుకొని వారిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. అది కూడా పూర్తి కాలేదు. ఇంకా వారిని మీదికి లేపాలి. అట్టడుగున ఉన్న బలహీన వర్గాలలో ఇప్పటికీ పెద్ద మార్పు ఉన్నట్లుగా అనుకోలేని స్థితిలో ఉన్నారు. కొతమంది మీదికి రావచ్చు కాని మొత్తానికి ఇంకా చేస్తే కాని సాధ్యం కాదు. ఈ మండల్ కమిషనుతో నిమిత్తం లేకుండా ఆగస్టు 15న - ఇండిపెండెన్సు డే నాడు నేను ఈ టరం బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు not clearly in services ఎందుకంటే యోగ్యుడు కావాలి . సమర్థుడు కావాలి. దానికి ఉద్యోగాలు వచ్చినంత మాత్రాన సరిపోదు మనం వారిని యోగ్యులుగా చేస్తే వారు మిగిలిన పిటిజన్సుతో బాటు దేశ సేవలో, దేశ బాధ్య నిర్వహణలో ముందుకు రాగలుగుతారని మన రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో ఇది ఆలోచనచేసినది ఇప్పుడు స్మూత్‌గా ఆలోచన చేస్తున్నాము. 1979 లో అప్పటికి ఇది మొదలు పెట్టి 4,5 సంవత్సరాలు మాత్రం అయింది. వారికి సంపూర్ణమైన రూల్సు ఇవన్నీ చేయడంలో సమయం పోయింది.

1979లో నేను ముఖ్యమంత్రిగా ఉండి నేను ఎనైన్సు చేసాను. ఈ రిపోర్టు వ్రాసిన పెద్ద మనిషి మండల్‌గారు ఇప్పుడు లేడు అనుకోండి. ఆయన నాడు మా మహాసభకు వచ్చాడు. మేము లాల్‌బహదూర్ స్టేడియంను పండుగగా తయారు చేసాము. ఎలక్ట్రిసిటీ పెట్టించాము. భోజనాలు పెట్టించాము, ఆ కాన్ఫరెన్సుకు కొన్ని వేలమంది డెలిగేట్సు వచ్చారు. ఇవన్నీ చూసి మండల్‌గారు అన్నమాట ఒకటి మనవి చేస్తాను. It is a great compliment to South India. He paid great compliments to South India. ఆయన బీహారుకు చెందినవాడు -. ఇది బీహారులో జరిగితే రాళ్ళ వర్షం కురిసేదని చెప్పారు. మన దగ్గర అట్లాగ కాకుండా మంచి పద్ధతిలో జరిగింది. We have been the fore runners ఇక్కడ ఉన్నటువంటి యూంటీ రిజర్వేషన్సు వారితో కానీ ప్రొరిజర్వేషన్సు వారితో కాని - నేను వారుభయులును పిలిచి మాట్లాడాను. నేను 4 గంటలు వారితో గడిపాను. ఇంకా ఏమైనా త్రెట్ వస్తుందేమోననే అందోళన చూపించారు. ఈవేళ విద్యార్థి సెల్ఫు ఇమోలేషను చేసుకొనడానికి ప్రయత్నం చేస్తే హాస్పిటలులో ఎడ్మిట్ అయి ఉన్నాడు. 59 % బరన్సు అయినాయి. ఈనాడు కూడా ఆయన డయింగు డిక్లరేషను చెబుతాడు. Not because for the change but beause of the students అందుకనే ఆయన చెప్పే మాటలలో అంత అర్థం ఉంది. ఈ పరిస్థితులలో మేము మళ్ళీ కొంత పోలీసును పెట్టాము. ప్రత్యేకంగా పోలీసు ఉండవలసి వచ్చింది. గత రెండు మాసాలలో ఇన్సడెంటు అయినా కొన్ని బస్‌లు తగుల బెట్టారు. కొన్ని రాళ్ళు కొట్టినారు. 8.40 తరువాత తగ్గింది కుదుట పడింది. నిన్న జరిగింది. అంటే ఏమైనా కావచ్చు.

రా॥ Suppose any unfortunate thing happens naturally students will get agitated . We know our responsibility and we will see that this agitation does not involve the society in violent atmosphere. కాకపోవచ్చు. భద్రంగా ఉంది. మాకు ఉన్న పోలీసు గత ప్రభుత్వ కాలంలో - నేను దూషించను. ఏదైనా పాతది చెబితే పాలిటికల్ క్రిటిసిజం కొరకు అని అంటారు. అది మంచిది కూడా కాదు. దాని వలన మాకు వచ్చే లాభం లేదు. గత ప్రభుత్వం శాంక్షను చేసిన పోస్టులు పోలీసులు గురించి అవి అట్లాగే కాళీగా ఉన్నవి. అవి పిలప్ చేయకుండా - యిప్పుడు మేము పెట్టుకుని చేస్తూ ఉంటే సరిగా పని చేయడం లేదని అంటున్నారు. వారు పని చేయడం లేదని అంటున్నారు. మినిమం రెండు సంవత్సరాల ట్రైనింగు కావాలి వారికి. అయినా పోలీసు డిపార్టుమెంటు కొద్దిమందిని షార్టు ట్రైనింగు బైములో లా అండ్ ఆర్డరు సిట్యుయేషను ఎదుర్కొనేటట్లు ప్రయత్నం చేసి - తిరిగి పంపించి చేయాలని ప్రయత్నం చేసినాము. సెంట్రల్ గవర్నమెంటుతోను ప్రధాన మంత్రి తోను కంటిన్యూస్‌గా ఎన్నో పర్యాయాలు కలిసాను. ఉత్తరాలు వ్రాయడం జరిగింది. మాకు కనీసము అయిదు బెటాలియన్సు కావాలని కోరాను. పంజాబులో, కాశ్మీరులో ఉన్నటువంటి పరిస్థితులను బట్టి మాకే కావాలని వారు అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు వచ్చిన బెటాలియన్సుతోను. మాకున్న బెటాలియన్సుతోను ఆ సిట్యుయేషనును ఎదుర్కొన్నాము. ఒక్కసారి నక్సలైటు బంద్ కాల్ యిచ్చనారు. యింకోనాడు యింకొకరు బంద్‌కాల్ యిచ్చినారు. ఎట్లాగు ఉందంటే పరిస్థితి ఆవాటికి ఆనాడు కొనుక్కుని సంసారం నడిపించినట్లుగా పోలీసులను తీసుకుని ఎదుర్కొన్నాము. యింత చేస్తున్నా - కొంత ప్రభుత్వ ప్రయత్నం చేస్తున్నదని అంటే కొంత తృప్తి కలిగేదా మాకు. పోలీసు వారికి తృప్తి కలిగేది. అది లేకపోయినా

ఫరవాలేదు. ఆ పరిస్థితి వీలైనంతవరకు ఆ విధంగా కంటిన్యూ చేసినాము. But a situation is coming which willdeal with illegal activities but we will see that such activities are curbed with iron hand and to the satisfaction of the people. చుట్టు ప్రక్కల గ్రామాలలో ఉండే ప్రజలలో కొంత మంది యిచ్చటకు వచ్చి ఉంటే ఉండవచ్చు. తలదాచుకోవచ్చు గాని - పెద్దలు మాట్లాడినట్లుగా అందరూ వచ్చినారనే మాట యదార్థం కాదని మనవి చేస్తున్నాను. యిటువంటి పరిస్థితులలో మనం చేయవలసిన అనేక విషయాలు ఉన్నాయి. ఈ విషయంలో మాకు ఆలోచన ఉంది. మీరు అంతా మాట్లాడుతూ ఉంటే - నాకు అనిపించింది నిజంగా - We made a mistake in not involving you in the management of Law and Oder in the organisation of police Department. మాకన్నా మీకు ఓట్లు కొంచెము తక్కువ పడి ఉండవచ్చు. మీకు ముఖ్యమంత్రి కావలసినవారే, మంత్రులు కావలసిన వారే - మీ అనుభవాలు, మీ సలహాలు కావాలనుకునే వాడినే. అట్లాగ అనుకోని వాడిని కాను. అల్ పార్టీస్‌తో ఒక రకమైన సెక్యూరిటీ కమీషను ఏర్పాటే చేస్తే. If all Members agree, we will work out the details. We will form a Committee or a Commission. నేషనల్ పోలీసు కమీషను రిపోర్టు రికమండేషన్సు అట్లాగే ఉన్నాయి. కానిస్టెంబెడ్‌గా గౌరవసభ్యులుగా చెప్పినారు. సంపూర్ణంగా అంగీకరిస్తున్నారు. We want this as a matter of responsibility for all the people. ఈ పోలీసు ఏక్టు ఎప్పటిదో పాతది. 100 సంవత్సరాల క్రితము తయారు చేసినది. మద్రాసు నుంచి కొంత ఆంధ్రలో ఒక రకంగాను, తెలంగాణాలో ఒక రకంగాను, ఒక్కొక్క విషయంలో రెండు మూడు ఏక్టులు వేరు వేరుగా ఉన్నాయి. నాకు మొదటి నుంచి నేను ముఖ్యమంత్రిగా వచ్చినప్పటి నుంచి నేను హోం పోర్టుపోలియో ఉంచుకున్న కారణం - నాకు ఒక ఏంబిషను ఉండేది. The latest and the most scientific amendments in the police Act. కాంప్రెహెన్సివ్ ఏక్టు చేయాలనీ పట్టుదలగా ఉండేది. కాని ఎప్పటికప్పుడు దురదృష్టమో, అదృష్టమో, సైక్లోను ఒక్కప్రక్కన, మరొక ప్రక్కన ఫ్లడ్స్ వచ్చి పడినాయి. అయినా దీనిని వదలి పెట్టలేదు. ఆర్థరు ఆఫ్ ప్రిఫరెన్సు ప్రకారం దీనిని చేయకపోయినా మనే మాట మీకు తెలియచేస్తున్నాను. నక్సలైట్లకు సంబంధించి రిపోర్టు వచ్చినది. ఆరిపోర్టులో కొన్ని లీగల్ ఇంప్లికేషన్సు ఫైనాన్సియల్ ఇంప్లికేషన్సు ఉన్నాయి. We have asked all the concerned Departments to examine this issue. We have not yet taken any decision. The Cabinet and to accept it. ఎవరైనా ఆలస్యమైనదని అంటే నేను ఒప్పుకుంటాను. ఒకటి తరువాత ఒకటి యిబ్బందులు విచ్చునందువలన దీనికి యివ్వవలసిన ప్రయారిటి యివ్వలేదని మనవి చేస్తున్నాను. అందులో ఏంఫిపివ్ - 3 బౌండు పోగ్రాము పద్ధతి అవలంభించాము. 3 బౌండు పోగ్రాము ఆచరణలో పెడుతున్నాము. నక్సలైట్ల గురించి చెప్పినారు. వారిని జైళ్ల నుంచి విడుదల చేశారని చెప్పారు. అక్కడ ఉన్నటువంటి వారి విషయంలో గత వాలుగున్నర సంవత్సరాలుగా జైలులో ఉన్నటువంటి వారిని విడుదల చేయడం జరిగింది. పోలీసు ఎంప్రెహెన్షన్ అని ఏమీ లేదు. గ్రేహౌండ్సు కార్యక్రమం ఉంది. గ్రేహౌండ్సు కార్యక్రమం అనేదిక్షణి ఏమీ కాదు. We have given priorities. The previous Government has done a good thing by giving good training to them. ట్రైనింగు కాకుండా

గ్రేహౌండ్సు వలన చెడ్డ ప్రచారం వచ్చింది. ఆప్రచారం వలన గత ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది. వారు కిరాతకులు, దుర్మార్గులు వారు హింసలు పెడుతున్నారని పేరు వచ్చిందే కాని ఉపయోగ పడలేదు. వారికి ట్రైనింగు కాలేదు. అప్పుడు మేము అనుకున్నాము. గ్రేహౌండ్సు వద్దు, అని డిస్‌మాబలైజ్ చేసి సరియైన పోలీసును పెట్టుకుని చేస్తున్నాము. 8000 మంది పోలీసులు వస్తున్నారు. 10000 మంది సబ్ ఇనెస్పెక్టర్లు వస్తున్నారు. కొన్ని కొన్ని స్టేట్స్‌లో చూసినట్లయితే టోటల్ పోలీసు 8000 కి మించిలేదు. This is the additional force in the police. I want to form the commission as quickly as possible. Keeping in view the people's Representatives also. ఈ రకంగా వచ్చినప్పుడు పరిస్థితులు మెరుగు పడతాయి. గౌరవ సభ్యులు ప్రతిపక్షాలు కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాము. మేము కూడా ఆలోచిస్తున్నాము. Let me frankly tell you. In the name of cast. అది కాకుండా ఒక ఆలోచన ఉందని సవివరంగా మీకు మనవి చేస్తున్నాను. అదే కాకుండా కొందరు అన్నారు. కొందరు రంగా గారి హత్య ప్రస్తావన చేశారు. నేను ప్రస్తావన ధోరణిలో చేయడం లేదు. ఆ తరువాత దుకాణాలు లూటీలు జరిగినవి. యిది జరిగినటువంటి ఆరు నెలలకు అరెస్టులు చేశారు. తరువాత డిస్ట్రిక్ట్ టూరు పోతూ ఉంటే అయ్యా నాకొడకును అరెస్టు చేశారని చెబితే ఎందుకు చేశావయ్యా అని పోలీసు ఆఫీసరును అడిగితే ఫలానా వారు చేయమన్నారు, నేను చేశాను అని వారు జవాబు చెప్పడం జరిగింది. అప్పుడు ఎట్‌మాస్‌ఫియరు బాగు చేయాలని మాకు అనిపించింది. We have taken a decision in the Cabinet to see that కమ్మ, కాపులు, పాపం చనిపోయిన వారు రంగా ఈ తగాదాలు వలన ఎక్కువగా అరెస్ట్ అయినవారు అధిక సంఖ్య కాపులు ఉన్నారు. ఈ పద్ధతి జరిగింది. అది పోవాలని .. చాలా సిస్టమేటిక్‌గా చేశము. వైలెన్సు ఉన్నదా లేదా ఆ కేసులో అది ఎగ్జామిన్ చేయమని చెప్పినాము. ఇన్నోసెంట్ కేసులు ఉంటే చూడమన్నాము. We wanted peace in the society. కమ్మవారికి సంబంధించి ఏ విధంగాను అపెన్సు ధోరణిలో పోలేదు. అందరూ మాకు కావలసిన వారనే భావము మాకు ఉందని మీ ద్వారా ఈ హౌసులోని సభ్యులకు రాష్ట్రంలోని ప్రజలకు ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. అక్కడ ఫెయిల్ అయితే. We really feel ashamed and we feel sorry. పర్టిక్యులరుగా రంగాను హత్య చేశారు - దినికి ఎవరి మీద చెడ్డ ఇంప్రెషను, చెడ్డ వాతావరణం కలగ చేయదలచు కోలేదు. గుంటూరు జిల్లాలో - నీరుకొండ కారంచేడు ఇన్సిడెంట్స్ ఉన్నాయి. We are trying our best to bring peace.

(ఇంటరప్షన్)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు :- మీరు అధికారానికి వచ్చాక ఈ 9 నెలలో లా అండ్ ఆర్డరు గురించి ఏమి చేశారో చెప్పండి.

Chairman :- No interruptions please.

శ్రీ. కె. విద్యాధర రావు :- ఆత్మకూరులో మీరు ఏమి చేశారు. డైనమైట్స్ వేశారు.

(ఇంటరప్షన్)

Chairman :- Please. No interruptions

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఏమి ఏమి, ఏమి మాట్లడుతారండి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- లా అండ్ ఆర్డర్ పరిస్థితి గురించి మాట్లాడుతారా లేక -

(ఇంటరప్షన్)

శ్రీ. కె. విద్యాధరరావు :- గుంటూరు జిల్లాలో సజీవ దహనాలు జరిగితే ఏమి చేశారు చెప్పండి. అనంతపురం జిల్లాలో కుంటి మద్దిలో డైనమైట్స్‌తో

డా. ఎస్. వేణుగోపాలాచారి :- సంగీతం వినకుంటు ..

(ఇంటరప్షన్)

CHAIRMAN :- This is not the way. Let the Chief Minister complete his speech. You have to cooperate with me. Mr. Vidyadhara Rao, please sit down.

Dr. M. CHANNA REDDY :- Here it is with all the emphasis that I command I made absolutely clear that I do not believe in indulging critising any political party. I only mentioned the facts in a very casual way. Otherwise, when I mentioned about Ranga's death, we world have expressed it in a greater sorrow. He was our Hero. He was our M.L.A.

(Interrúptions)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఇపుడు జరుగుచున్నది చెప్పండి. మీరేదో..

(ఇంటరప్షన్)

CHAIRMAN :- You have to co-operate . This is not the way please resume your seats.

(Interruptions)

Dr. M. CHANNA REDDY :- My intention is..

(Interruptions)

CHAIRMAN :- This is not the way. the Chief Minister is on his legs. Let him complete.

Dr. M. CHANNA REDDY :- With all my emphasis that I command. I told this House through you so many times, that my intention is this and nothing more and nothing less. This is just a reference to an historical

incident that has happened some time ago. I want to forget about it పాతది పీడ కలయని మరచి పోదము - మనమందరం మరచిపోతాము. ఎవరు కూడా మిస్ అండర్‌స్టాండ్ కాకూడదు. అందరిని మాతో కలుపుకొని పోవలెననేదే మా ప్రయత్నం. ఫెయిల్ అయితే చెప్పండి గానీ, మాప్రయత్నాన్ని ఎవరూ శంకించజాలరు.

(Interruptions)

CHAIRMAN :- No interruptions please. NO aspersions have been cast on any body or on any party. The Chief Minister the Leader of the House, is on his legs.

Sri K. VIDYADHARA RAO :- That is not the point before us. Please give us assurance that the Chief Minister will give us clarifications.

CHAIRMAN :- Yes Clarifications can be given at an opportune time. I hope, you wil observe greater discipline.

డా. ఎమ్. చెన్నారెడ్డి :- గౌరవ సభ్యులు, చాలా అనుభవం ఉన్న పెద్దలు నాకు చాలా అనుభవం ఉందని చెప్పినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపు తున్నాను. అట్లా చేస్తే చెన్నారెడ్డికి గుండె వుంటే, గుండె మీద చేయి పెడితే, ఏమి అంటుందో అడగమనండి అని అంటున్నారు. గుండె భాషను నేను డాక్టరుగా బాగా అర్థము చేసుకొంటాను. దూరంగా వుండి నాకు గుండె లేదని అనుకొంటారు . అది వేరేమాట. మేము ఈ విధంగా త్రికరణ శుద్ధిగా చేస్తున్నాము. కొంత మంది సొంత ప్రాపర్టీ కాదు అసెంబ్లీ. ప్రజలందరికి ఇది అని మనవి చేస్తున్నాను. ఈ పద్ధతిలో మేము చేస్తున్నాము. చివరకు కోరేది, 'రామమోహనరావు'. ఆయన చెప్పింది. 'డెత్ డిక్లరేషన్' దాన్ని గురించి కొందరు సభ్యులు అపార్థం చేసుకొన్నారు. ఆయన ఏమన్నారంటే బాధతో ఎంఫెసిస్ చేసే పద్ధతి రామమోహన రావు గారిది. ఆ అలవాటుగా సహజమైన ధోరణిలో చెప్పారు గాని, డెత్ డిక్లరేషన్ అంటే బయటికి పోవాలి, ఎవరో వచ్చి చంపుతారు. కాబట్టి ఇపుడే ఏదో చెప్పాలి అనే మాట కాదు. ఎవరికిగాని, ఇపుడు రాంబాబు కేసు గాని .. (ఇంటరప్షన్)

ఒక గౌరవ సభ్యుడు గురించి హాస్టల్లో ఉంచే, అక్కడ ఆట్లా వారికి వుంది అని అన్నారు. పాపం, నెహ్రూగారికి కూడా ఇబ్బందిగా ఉండవచ్చు. ఆయన వుండే పరిస్థితులలో ఎక్కువ మంది ప్రయివేటు గార్డ్‌ను పెట్టుకోవచ్చు. దానివల్ల అక్కడుండే హాస్టల్ ఫైల్‌లో గేటు పెట్టేస్తారు. ప్రభుత్వ జీపు వస్తుందనే మాట చెప్పాను. నేను తెలుగు దేశం నాయకులతో కూడా నేను ఈ మాట చెప్పాను. ఎప్పుడయితే అపాజిషన్ లీడరుతో మీటింగు జరిగిందో వారితో కూడా ఈ మాటలు అన్నారు. వారు చాలా మంచిగా మర్యాదగా చెప్పారు. చారునాతో ఏకీభవించారు. అటువంటప్పుడు, అది ఏమైనా, మీకు అంటే స్పీకరు, డిప్యూటీ స్పీకరుకు కొన్ని సంపూర్ణంగా అధీనంలో వుండే వ్యవహారం. ప్రభుత్వం జోక్యము చేసుకోజాలదు. కానీ నేను హౌస్ ద్వారా ఆవిషయాన్ని నిజంగా ఆలోచన చేయండి. ఆయనను సాకర్యంగా వుండనీయండి. వారు ఏమిచేయమన్నా అపోహలు కలుగకుండా. వుండేట్లు చేయమని వారిని యింకో క్వార్టర్సులోనో లేక బయటనో వుంచే ఎలవెన్స్ ఇవ్వడమో అది అంతా. That

will be interfering in your domain. I appeal to you on behalf of this House, to see that if you can intervene and see to set right these things. Constant friction should not arise on account of this. ఈ విధంగా నేను చెబుతూ, మిగతా విషయాలు ఎన్నో చెప్పారు. కాని హత్యలు స్కూలులో జరిగినవి, బిజెపి వారు చెప్పారు. యింకొకరు చెప్పారు. ఇపుడు ఏట్‌మాస్ ఫియర్ చాలా టెన్షన్ గా వుంది. 30, అక్టోబరు గురించి చాలా అందోళన పడుతున్నారు. బొంబాయిలో ఏడుగురు చనిపోయారు. బొంబాయిలో కమ్యూనల్ రైట్ వచ్చాయి. I congratulate all the Leaders here including MIM and BJP that they are syaing that this atmosphere is much better than what is prevailing in other states. యు.పి. ఇంకా భయంకరంగా వుంది. అటువంటప్పుడు మరల ప్రార్థించేది ఏమంటే. I appeal to all the people and Opposition Parties, please help us; there- by you are helping the people. We will try to work in that direction so that there should not be any communal riots or confusion as a flow of this Manal Report and there should not happen any unto ward incident. About the 30 th incident, people have appreahensions. ఏమి జరుగుతుందోనని అంటున్నారు. ఏమైనా వున్నాయని జరుగుతుందా? లేక అద్వాని గారు ఏమన్నారు ? వారి యాత్ర గురించి ఏమి వుందో అది చెప్పే ఉద్దేశము నాకు లేదు. వారి పార్టీ వారు నిర్ణయించేసుకొన్నారు. కానీ అంతాకోరేది భారతదేశ ప్రజలందరూ కోరేది - ఏది ఏమైనా. అందరూ కలిసేటట్లుగా ఆనాడు మహాత్మా గాంధీగారు పెట్టినటువంటి సెక్యులరిజంను కాపాడేందుకు లేక ఇది వాదేశం కాదురా అనే భావం కలిగించకుండా అందరిని మన దేశంలోని పౌరులుగా, సమాన ప్రతిపత్తితో గౌరవంగా వుండేట్లు చేయాలని వుంది. చేస్తే కాంగ్రెసు పార్టీ బలానికి రాని రాకపోని లెక్కలేదు. ఆనాడు రాజీవ్ గాంధీ గారుభగల్‌పూరులో ఎలెక్షన్ రేపో మాపో అన్నప్పుడు కూడా ఈ మాటను సిద్ధాంతంగా చెప్పారు. కొంత నాకు ఏమి తోస్తున్నదంటే ఆనాడు కాంగ్రెసు ఓడిపోయి రాజీవ్‌గాంధీ గారు ప్రభుత్వము చేయకున్నా ప్రభుత్వానికి వచ్చి. ఇండియా చీలిపోయేట్లు వుంటే ఆ ప్రమాదాన్ని భారత జాతీయ కాంగ్రెసు పార్టీ తప్పించిందని మనవి చేస్తున్నాను. ఇదే ప్రయత్నం మాకుందని చెబుతున్నాను. ఇదే ప్రయత్నములో మేము చేయదలచుకొన్నాము. ఈప్రయత్నములో వారు ఏ పార్టీకి చెందిన వారయినా ప్రజలు కలిసి రావలెనని మేము ప్రార్థిస్తూ ప్రజలు ప్రశాంతంగా వుండాలని ఈస్టేట్ లో వారి టూర్ వల్ల కాని, దీనివల్ల గాని, ఏ విధమైన చెడ్డ వాతావరణం కాకూడదు. కాకుండా వుండడానికి అందరూ ప్రయత్నము చేయాలి. ఈ రోజు ఒక చిన్నమాట మీద, మీరు చూచారో లేదో పాపం తగాదా పడ్డారు. నేను భోజనానికి పోతే తగాదా పడ్డారు. అనరబుల్ మెంబర్స్ ఆఫ్ పార్లమెంటు, మేము ఎన్నో చోట్లకు పోయాము. It was my good fortune that the Leader like Sri Advani came and saw me in my office. కుట్రలు ఏమీ పన్న లేదు.

On that occasion, both, the Leader of the House of the BJP and the President of State BJP Sri Venkaiah Naidu were also present there. మనము ఎంత కలిసి మెలసి వుంటే అంత మంచిది. ఎందుకంటే. Social relations and personal reasons should nad sweetness to the political struggles. ఆ అవకాశం ఉంది. మేము ఆయన దగ్గర భోజనము చేసినా రేపు ఎప్పుడైనా దయలచి విద్యాసాగర రావుగారు నన్ను

భోజనానికి పిలిస్తే అధ్యక్షా, నేను తప్పకుండా పోతాను. తెలుగు దేశం వారితో సహా ఎవరి కైనా సరే నేను గెస్టుగా ఉండవలసి వస్తే తప్పక ఉంటాను. విద్యాధర రావు గారు నన్ను భోజనానికి పిలిస్తే ఆయన దగ్గరికి కూడ పోతాను. కాబట్టి నన్ను అర్థము చెసుకొవాలని కోరుతున్నాను. నేను మొదలే మనవి చేశాను. This discussion is not really the property of any one man. I agree with that. But in the discussions, the whole thing came round nexalites which is very important in the State of Andhra Pradesh. ఇవి అన్ని చూస్తూ గౌరవనీయ సభ్యులందరికి విమర్శించిన వారికి. పొగిడిన వారికి అందరికి కృతజ్ఞతలు తెలుపు కుంటూ శలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షను)

శ్రీ కె. విద్యాధరరావు :- మాకుక్లారిఫికేషన్సు కావాలి. మీరు అవకాశం ఇస్తాము అన్నారు.

శ్రీ కె. బాపిరాజు :- అది అంత ముఖ్యమనుకుంటే మీ అప్పాజిషన్ లీడరు రాలేక పోయినారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ముఖ్యమంత్రిగారు గ్రీవెన్సు సెల్ ఒకటి ఆల్ పార్టీ డెలిగేషన్‌తో పెట్టి లా అండ్ ఆర్డరు మెంటెయిన్ చేయడం కోసం కమిటిని వేయడానికి సుముఖంగా ఉందని చెప్పడం జరిగింది. దానిని నేను అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారికి తెలయ చేసేది పోయిన పది నెలలు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో గ్రామాలలో దాడులు జరిగాయి.నగరి, గరుగుపల్లి, ఆత్మకూరు. పులి వెందల మొదలైన చోట్ల నిన్న కూడ జరిగింది. కొంచె మర్రి. బడాయి గడ్డ ఇన్సిచొట్ల ఈ ఇన్సిడెంట్సులో ప్రభుత్వం ఏమి ఏక్షను తీసుకుంది. నిజంగా ప్రభుత్వానికి సిన్సియారిటీ ఉంటే చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా అడిగేది. ఆల్ పార్టీ కమిటీ వేయమనండి. ఆ కమిటీకి అవి అన్ని రిపరు చేయమనండి. ప్రభుత్వం కరెక్టుగా ఏక్టు చేసిందా లేదా మొత్తం ఎగ్జామిన్ చేయమనండి దాని వల్ల లా అండ్ ఆర్డర్ మెంటెనెన్సుకు అవకాశం ఉంటుంది. ఏవైతే ముఖ్యమంత్రిగారు చెబుతున్నారో అవి అన్ని కూడా సిన్సియర్‌గా ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికే మేము ఎన్నో కంప్లయింట్సు ఇవ్వడం జరిగింది. ఆల్ పార్టీ డెలిగేషన్ ఇచ్చాము. పెర్సనల్‌గా ఎన్నో చెప్పాము. అసెంబ్లీలో రెయిజు చేశాము. వీటి అన్నిటిపైన ఆన్సరు చేయకుండా ఇంకా కూడ పాతవి కారంచేడు, నీరుకొండ ఇవి అన్నీ చెప్పకుంటే ఎవరూ నమ్మరు అధ్యక్షా, ఈ ఇస్యూష్ పైన ప్రభుత్వం ఏమి ఏక్షన్ తీసుకుంది, తీసుకుంటుంది, ఎంతమందికి ఎక్స్‌గ్రేసియా ఇచ్చారు, ఏ యే గ్రామాలకు ఇచ్చారు. అట్లాగే 5 లక్షల ఎకరాలు ఇచ్చామని చెప్పడం జరిగింది ఎక్కడెక్కడ ఇచ్చారో అది అసెంబ్లీ ముందు

CHAIRMAN :- The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjuourned at 9.05 p.m. to meet again at. 8.30 a.m. on 7th October , 1990.)